6-12Pg1exHMNWJQE.qxd:6-12Pg1exHMNWJQE.qxd 1/1/02 6:58 AM Page 1




ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం fb.com/vaartha

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

6-12-2024 శుక్రవారం సంపుటి: 30 సంచిక: 308 పేజీలు: 16 వెల: 6.50


**11 మందితో సోరెన్ కేబినెట్ విస్తరణ**

**బంగ్లా జైళ్ల నుంచి 700 మంది పరార్**

5లో




శ్రీహరికోట నుంచి అంతరిక్షంలోకి దూసుకెళ్లిన పిఎస్ఎల్‌వి-సి59 రాకెట్


**శ్రీహరికోట, డిసెంబరు 5, ప్రభాతవార్త:** అడ్డంకులు అధిగమించి పిఎస్ఎల్‌వి-సి59 రాకెట్ అంతరిక్షంలోకి దూసుకెళ్లింది. గురువారం సాయంత్రం 4.04 గంటలకు శ్రీహరికోటలోని సతీష్‌థవన్ స్పేస్‌సెంటర్ ఫస్ట్ లాంచ్‌ప్యాడ్ నుంచి యూరోపియన్ శాటిలైట్ల శ్రేణి ప్రోబా-3ని ఈ రాకెట్ అంతరిక్షంలోకి ప్రవేశపెట్టింది. సూర్యుడి మీద మరిన్ని విస్తృత పరిశోధనల కోసం ప్రోబా3లోని రెండు ఉపగ్రహాలు ఉపయోగపడనున్నాయి. ఇంతకుముందు ఇస్రో శాస్త్రవేత్తలు స్వయంగా నిర్మించి ప్రయోగించిన ఆదిత్య-ఎల్1 ఉపగ్రహం ఇప్పటికే సూర్యుని పరిశోధించేందుకు లాగ్రాంజ్-1 పాయింట్‌లో ఉంది. ప్రస్తుతం ఇస్రో రాకెట్ పిఎస్ఎల్‌వి-సి59 ద్వారా ప్రయోగించిన కరోనా గ్రాఫ్ స్పేస్ క్రాఫ్ట్, ఆక్యుటర్ స్పేస్ క్రాఫ్ట్‌అనే రెండు ఉపగ్రహాలు యూరోపియన్ స్పేస్ ఏజన్సీ వారు నిర్మించారు. ఇవి సూర్య పరిశోధనల కోసం అత్యంత ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం కలిగి ఉన్నాయి. కృత్రిమ సూర్యగ్రహం ఏర్పాటు చేసుకోవడంతో పాటు భవిష్యత్‌లో సౌరతుపాను వలన భూమికి జరిగే అవాంతరాలను పసిగట్టే సామర్థ్యం కూడా ఇవి కలిగి ఉన్నాయి. ప్రపంచానికి ఈ శాటిలైట్లు ఎంతో మేలు చేస్తాయని శాస్త్రవేత్తలు చెప్తున్నారు. ఇందులో కరోనాగ్రాఫ్ ఉపగ్రహం 310 కిలోలు >>2

# రెవెన్యూ సమూల ప్రక్షాళన

## ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో విస్తృత సేవలు

## తప్పు చేసే అధికారులకు శిక్షలు తప్పవు

## సమస్యలకు తావు లేకుండా రీసర్వే: సిఎం చంద్రబాబు



**విజయవాడ,డిసెంబరు 5,ప్రభాతవార్తప్రతినిధి:** రెవెన్యూ రంగంలో ఆధునిక సాంకేతిక సేవలు, ఆన్‌లైన్‌లో అన్ని సర్వీసులు అందుబాటులోకి రావాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. టెక్నాలజీ కాలంలో కూడా సర్టిఫికేట్ల కోసం ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి ఉండకూడదని సిఎం అన్నారు. బర్త్ సర్టిఫికెట్, డెత్ సర్టిఫికెట్, క్యాస్ట్ సర్టిఫికెట్, ఇన్ కం సర్టిఫికెట్ వంటి సర్వీసుల కోసం ప్రజలు ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే అవసరం లేకుండా ఆన్ లైన్‌లో సేవలు పొందేలా చేయాలన్నారు. రెవెన్యూ శాఖకు సంబంధించి ప్రజల నుంచి వస్తున్న వినతులు, వాటి పరిష్కారం తీరుపై చంద్రబాబు సమీక్షించారు. సిఎంవో కార్యాలయం నుంచి అందిన సమాచారాన్ని నుంచి ఈ సమావేశంలో రాష్ట్ర వ్యాప్తంగా వివిధ సమస్యలపై అన్ని శాఖలకు సంబంధించి 1,74,720 అర్జీలు రాగా అందులో 67,928 అర్జీలు కేవలం రెవెన్యూ విభాగం నుంచే వచ్చాయని స్పష్టం చేసారు.మొత్తం అర్జీలలో 1,32,572 పరిష్కరించగా...ఇందులో 49,784 రెవెన్యూ సమస్యలకు సంబంధించి ఉన్నట్లు అధికారులు తెలిపారు. రెవెన్యూ రికార్డులు, భూ కబ్జాలు, అసైన్మెంట్ భూములు వంటి సమస్యలపై ఎక్కువ ఫిర్యాదులు వస్తున్నాయని అధికారులు వివరించారు. ప్రజల నుంచి వచ్చే వినతులపై సత్వర, పూర్తి స్థాయి పరిష్కారం చూపాల్సిన అవసరం ఉందని సిఎం అన్నారు.

తమ వినతులు, సమస్యలపై ప్రజలను అక్కడికి, ఇక్కడికి తిప్పే పరిస్థితి ఇకపై ఉంటే సహించేది లేదని సిఎం వ్యాఖ్యానించారు. ఒక దరఖాస్తు వస్తే దాన్ని పూర్తి స్థాయిలో పరిష్కరించాల్సిన అవసరం ఉందని... మొక్కుబడి తంతుకుదరదని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ విధానాల కారణంగా ఎప్పుడూ లేనంతగా రెవెన్యూ శాఖ పరిధిలో పెద్దమొత్తంలో సమస్యలు తలెత్తాయని...వీటి పరిష్కారం కోసం ప్రజలు కాళ్లు అరిగేలా కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారని సిఎం అన్నారు. ప్రజలు సులభంగా రెవెన్యూ సేవలు పొందేందుకు అవసరమైన ప్రక్షాళన చేపట్టాలని సిఎం అభిప్రాయపడ్డారు. ఏ తరహా ఫిర్యాదును ఎలా పరిష్కరిస్తున్నారు, ఎంత సమయం తీసుకుంటున్నారు, ప్రజల నుంచి సంతృప్తి వ్యక్తం అవుతుందా లేదా అనే అంశాలపై థర్డ్ పార్టీ ద్వారా ఆడిట్ చెయ్యాలని సిఎం అన్నారు. గత 5 ఏళ్లలో జరిగిన భూ కబ్జాలు, తప్పుడు లావాదేవీలు, వివాదాలపై శాఖా పరంగా తీసుకుంటున్న చర్యలను, నివేదికలను అధికారులు వివరించారు. రాష్ట్రంలో గత 5 ఏళ్లలో 13,59,805 ఎకరాలను ఫ్రీ హోల్డ్ చేశారని...వీటిలో 4,21,433 ఎకరాలు నిబంధనలకు విరుద్ధంగా ఫ్రీ హోల్డ్ చేసినట్లు గుర్తించామని అధికారులు తెలిపారు. మొత్తం ఫ్రీ హోల్డ్ భూముల్లో 25,284 ఎకరాలు రిజిస్ట్రేషన్ అవ్వగా... అందులో 7,827 ఎకరాల భూముల రిజిస్ట్రేషన్ లో నిబంధనల ఉల్లంఘన జరిగిందని గుర్తించి >>2

## నేటి నుంచి రెవెన్యూ సదస్సులు

### జనవరి 8 దాకా కొనసాగింపు

**విజయవాడ, డిసెంబరు 5, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 6వతేదీ నుండి వచ్చే జనవరి 8వ తేదీ వరకూ రెవెన్యూ సదస్సులు ప్రారంభమవుతున్నాయి. గ్రామ స్థాయిలో భూములకు సంబంధించిన సమస్యలను పరిష్కరించే ప్రాథమిక ఉద్దేశ్యంతో ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తోంది. రెవెన్యూ సదస్సుల సందర్భంగా స్వీకరించే ఫిర్యాదులన్నిటినీ రియల్ టైమ్ గవర్నెస్ సొసైటీ రూపొందించిన గ్రీవెన్స్ రిడ్రెసల్ పోర్టల్లోని ప్రత్యేక విండోలో ఆన్‌లైన్లో పొందుపర్చి ఉంచడం జరుగుతుందని రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా ఇప్పటికే వెల్లడించారు..షెడ్యూల్ ప్రకారం,రెవెన్యూ సదస్సులు ప్రతి రోజు ఉదయం 9.00 గంటలకు రెవెన్యూ గ్రామంలో నిర్దేశించిన ప్రదేశంలో నిర్వహించాలని సిసోడియా తెలిపారు. ఈనెల 6వతేదీన రెవెన్యూ సదస్సుల ప్రారంభోత్సవ కార్యక్రమంతో మొదలై జనవరి 8వతేదీ వరకు నిర్వహిస్తారు.ఈరెవెన్యూ సదస్సులకు జాయింట్ కలెక్టర్‌ను సమన్వయకర్తగా ఉంటారని, సబ్ కలెక్టర్లు,రెవెన్యూ డివిజనల్ అధికారులు, తహసీల్దార్లను వారివారి డివిజన్‌ల్లో ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సుల నిర్వహ >>2



ప్రధాని మోడీతో మహారాష్ట్ర కొత్త సిఎం ఫడ్నవీస్, డిప్యూటీలు షిండే, అజిత్ పవార్

# ఎఐతో వినూత్న ఆవిష్కరణలు

## అంతర్జాతీయ స్థాయి అవకాశాల కోసం యువతకు నైపుణ్య శిక్షణ

## ప్రభుత్వంతో గూగుల్ సంస్థ కీలక ఒప్పందం



రాష్ట్ర ప్రభుత్వంతో మంత్రి లోకేష్ సమక్షంలో గూగుల్ సంస్థ కీలక ఒప్పందం దృశ్యం

**విజయవాడ,డిసెంబరు5,ప్రభాతవార్తప్రతినిధి:** ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ రంగంలో అంతర్జాతీయంగా వస్తున్న మార్పులకు అనుగుణంగా అవకాశాలను అందిపుచ్చుకునేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలకమైన తొలి అడుగు వేసింది. కృతిమ మేధో(ఎఐ)రంగంలో అధునాతన ఆవిష్కరణల కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గూగుల్ సంస్థ మధ్య కీలక ఒప్పందం జరిగింది. రాష్ట్ర ఐటి, ఎలక్ట్రానిక్స్, ఆర్టిజి శాఖల మంత్రి నారా లోకేష్ సమక్షంలో గూగుల్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ అండ్ గూగుల్ క్లౌడ్ ఇండియా ఎండీ బిక్రమ్ సింగ్ బేడీ, ఎపి రియల్ టైమ్ గవర్నెన్స్ శాఖ కార్యదర్శి సురేష్ కుమార్ నడుమ సచివాలయంలో అవగాహన ఒప్పందం జరిగింది. ఈ ఒప్పందంప్రకారం అంతర్జాతీయంగా ఎఐ రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ఆంధ్రప్రదేశ్ లోని పాఠశాలలు, కళాశాలల్లో గూగుల్ సంస్థ నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తుంది. దీంతోపాటు స్టార్టప్‌లు, సాంప్రదాయ పరిశ్రమలు, చిన్న వ్యాపార సంస్థలకు అవసరమైన ఎఐ ఆధారిత సేవల కోసం శిక్షణ కార్యక్రమాలను చేపడుతుంది. ఆరోగ్య సంరక్షణ, పర్యావరణ సుస్థిరత వంటి కీలకమైన అంశాల్లో ఎఐ ఎంఎల్ సొల్యూషన్స్‌ను ఏకీకృతం చేయడానికి గూగుల్ సంస్థ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి సహకరిస్తుంది.

ఎంఓయు సందర్భంగా అమరావతి సెక్రటేరియట్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో ఇడిబి సిఇఒ సాయికాంత్‌వర్మ, ఆర్టీజిఎస్ సిఇఒ దినేష్ కుమార్, ముఖ్యమంత్రి కార్యాలయ కార్యదర్శి కార్తికేయ మిశ్రా, ఎపి ప్రభుత్వ ఇన్వెస్టిమెంట్స్ విభాగం ఉన్నతాధికారి యువరాజ్ పాల్గొన్నారు.పరిపాలన వ్యవస్థలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్‌ను ఉపయోగించడం ద్వారా ప్రజలకు వేగవంతమైన, మెరుగైన సేవలు అందించాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచనా విధానానికి అనుగుణంగా ఈ ఒప్పందం చేసుకుంటున్నామని గూగుల్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ బిక్రమ్ సింగ్ బేడీ, గూగుల్ మ్యాప్స్ ఇండియా జనరల్ మేనేజర్ లలితా రమణి తెలిపారు. తాము ఎపి >>2

# రాష్ట్రాలలో పెరుగుతున్న నిరుద్యోగం

**న్యూఢిల్లీ, డిసెంబరు 5:** అభివృద్ధిలో శరవేగంగా దూసుకునిపోతూ శరవేగంగా అభివృద్ధిచెందుతున్న దేశంగా భారత్ ప్రపంచ రికార్డులకెక్కినా దేశంలో నిరుద్యోగం మాత్రం అదేస్థాయిలో పెరుగుతున్నట్లు తెలుస్తోంది. 2022-23 సంవత్సరం నాటికి జాతీయ నిరుద్యోగిత రేటులో తగ్గుదల ఉంది. 15 ఏళ్ల అంతకంటే ఎక్కువ వయసు కల వ్యక్తుల్లో నిరుద్యోగితరేటు 3.2శాతంకు చేరింది. 2020-21లో 4.2శాతం అయితే 2021-22లో అయితే 4.1శాతంగా ఉంది. నిరుద్యోగం ఎక్కువ ఉన్న రాష్ట్రాల్లో కేంద్రపాలిత ప్రాంతం లక్షద్వీప్ ఎక్కువ ఉంది. ఇక్కడ 11.1శాతం నిరుద్యోగిత రేటు ఉంది. గోవా అండమాన్,నికోబార్ దీవులు 9.7శాతం, నిరుద్యోగిత రేటును నమోదుచేసాయి. కాలానుగుణ ఉపాధి, ప్రభుత్వరంగ ఉద్యోగాలపై ఆధారపడటం తదితరమైనవి నిరుద్యోగాన్ని సవాల్‌చేస్తున్నాయి. ప్రభుత్వరంగంల పరిమిత అవకాశాలవల్లనే నిరుద్యోగం పెరుగుతున్నట్లు తేలింది. ఇక నాగాలాండ్,కేరళ రాష్ట్రాలు వరుసగా 9.1శాతం,7.0శాతంరేట్లతో రెండోస్థానంలో ఉన్నాయి. కేరళలో అధిక అక్షరాస్యత తక్కువ ఉపాధి అవకాశాలనే వైరుధ్యంతో ఉంది. >>2

# 'మహా' సీఎంగా ఫడ్నవిస్ ప్రమాణం

## డిప్యూటీలుగా షిండే, అజిత్‌పవార్

**ముంబయి, డిసెంబరు 5:** అత్యధిక మెజార్టీతోగెలిచినా సిఎం పదవి ఎంపికపై 11 రోజులపాటు కొనసాగిన ఉత్కంఠకు తెరపడింది. మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా మూడోసారి దేవేంద్ర ఫడ్నవిస్ ప్రమాణ స్వీకారంచేసారు. ఆయనతోపాటే ఇద్దరు డిప్యూటి సీఎంలుగా షిండే శివసేన ఏక్‌నాథ్‌షిండే, ఎన్సీపీ అజిత్ వర్గం అధినేత అజిత్‌పవార్‌లు ప్రమాణ స్వీకారంచేసారు. దక్షిణ ముంబయిలోని ఆజాద్‌మైదాన్‌లో గవర్నర్ సిపి రాధాకృష్ణన్ వీరు ముగ్గురిచేత ప్రమాణస్వీకారం చేయించారు. బిజెపి అతిరథమహారథులు అందరూ హాజరయిన ఈ ప్రమాణస్వీకార కార్యక్రమానికి బాలివుడ్, క్రికెట్‌ప్రముఖులు కూడాహాజరయ్యారు. అంతకుముందు ఆయన స్వగృహంలో తల్లి ఆశీస్సులను అందుకున్నారు. తర్వాత సిద్ధివినాయకదేవాలయానికి వెళ్లిప్రత్యేకపూజలు చేసారు. మహారాష్ట్రలోని విధానమంత్రాలయలో అంబేద్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పించి అనంతరం ఆజాద్‌మైదాన్‌కు >>2

## నటి జత్వాని కేసులో తీర్పు రిజర్వు

**విజయవాడ డిసెంబరు 5 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో సంచలనం సృష్టించిన ముంబై నటి జత్వాని కేసులో నిందితుడు కుక్కల విద్యాసాగర్ బెయిల్ పిటిషన్‌పై హైకోర్టు తీర్పును రిజర్వ్ చేసింది. ఈ కేసులో వాదనలను హైకోర్టు ముగించింది.నిందితుడు విద్యాసాగర్,ప్రభుత్వం తరపు న్యాయవాదుల వాదనలు పూర్తిగా విన్న తరువాత తీర్పు రిజర్వు చేసినట్లు తెలిపింది. ఈ కేసుల నిందితుడు.వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత విద్యాసాగర్ జత్వాని కేసులో తనకు బెయిల్ మంజూరు చేయాలని పిటిషన్ దాఖలు చేశారు. కుక్కల విద్యాసాగర్ ఇక హైకోర్టులో >>2

## విజయసాయికి సిఐడి లుకవుట్ నోటీసులు

**విజయవాడ,డిసెంబరు5,ప్రభాతవార్త ప్రతినిధి:** వైఎస్సార్సీ ఎంపీ విజయసాయి రెడ్డిపై ఆంధ్రప్రదేశ్ సిఐడి విభాగం లుక్ ఔట్ నోటీసులు జారీ చేసింది. ఆయనతోపాటు వైవీ సుబ్బారెడ్డి కుమారుడు విక్రాంత్ రెడ్డి, అరబిందో యజమాని శరత్ చంద్ర రెడ్డి పై ఎల్వోసీ ఇచ్చింది. ఈ ముగ్గురూ విదేశాలకు పారిపోకుండా ముందు జాగ్రత్తగా ఈ సర్క్యూలర్ జారీ చేసింది. కాకినాడ సీ పోర్ట్ లిమిటెడ్, కాకినాడ సెజ్‌లోని రూ. 3,600 కోట్ల విలువైన వాటాలను కర్నాటి వెంకటేశ్వరరావు, కెవి రావు నుంచి గత ప్రభుత్వ హయంలో >>2

## భవన నిర్మాణ అనుమతులకు ఇక

# సింగిల్ విండో విధానం

### రాజధానిలో ఐకానిక్ భవన నిర్మాణాల పనులు త్వరలో మొదలు: మంత్రి నారాయణ



**విజయవాడ, డిసెంబరు5, ప్రభాతవార్తప్రతినిధి:** భవనాలు,లేఅవుట్ల అనుమతులు సులభతరం చేస్తూ ఎపి సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది.టౌన్ ప్లానింగ్ విభాగంలో సంస్కరణలపై వేసిన కమిటీ రిపోర్ట్‌కు సిఎం ఆమోద ముద్ర వేశారు.15 మీటర్ల ఎత్తు వరకూ భవనాల నిర్మాణాల ప్లాన్‌లకు మున్సిపల్ శాఖ అనుమతి అవసరం లేదు.రాష్ట్రంలో వచ్చేనెల 31 నుండి వివిధ భవన నిర్మాణాలకు సంబంధించిన అనుమతులను మరింత సులభతరం చేయడం ద్వారా సింగిల్ విండో విధానంలో అనుమతులిచ్చేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖామాత్యులు పి.నారాయణ వెల్లడించారు.

మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబు నాయుడు భవన నిర్మాణాలకు సంబంధించిన వివిధ అనుమతులను వేగవంతంగా సులభంగా ఇచ్చే అంశంపై మున్సిపల్‌శాఖకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారన్నారు. వివిధ రాష్ట్రాల్లో అమలు చేస్తున్న భవన నిర్మాణ అనుమతులు పరిశీలనకై 7 కమిటీలను ఏర్పాటు చేయగా వారు 10 రాష్ట్రాల్లో అధ్యయనం చేసి వచ్చి నివేదిక సమర్పించారని మంత్రి నారాయణ వివరించారు.భవన నిర్మాణ అనుమతులకై నిర్మాణదారులు వివిధ శాఖల అనుమతులకై రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్,అగ్నిమాపక శాఖలతో పాటు గనులు,రైల్వే,విమానాశ్రయ ప్రాంతాల సమీపంలో అయితే ఆయా శాఖల చుట్టూ అనుమతులకై తిరిగడం నెలల తరబడి వేచి ఉండాల్సిన అవసరం లేకుండా స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో భాగంగా అన్ని అనుమతులు ఒకేచోట సింగిల్ విండో విధానంలో పొందే విధంగా చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు.ఇందుకు సంబంధించి ఆయా శాఖల సర్వర్లను మున్సిపల్ పరిపాలనశాఖ సర్వర్‌తో ఇంటిగ్రేట్ చేయనున్నట్టు తెలిపారు. ఈవిధానం వచ్చే నెల 31 నుండి అమలులోకి తెచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు మంత్రి నారాయణ వివరించారు.

లైసెన్డ్ సర్వేయర్లు భవన నిర్మాణ అనుమతులకు సంబంధించిన ప్రతిపాదనలను ఆన్‌లైన్లో అప్లై చేస్తే అందుకు సంబంధించిన అనుమతులను సకాలంలో మంజూరు చేయడం జరుగుతుందని మంత్రినారాయణ వెల్లడించారు. ఈ అను >>2

## అంతరిక్ష ప్రయోగాలలో సరికొత్త చరిత్ర: సోమనాథ్

5లో



# రాష్ట్రం అన్నిరంగాల్లో వెనకబాటు

### వైద్య, వ్యవసాయ రంగాల పరిస్థితి మరింత దయనీయం

### ప్రజల తరఫున నిలబడదాం

### పార్టీ నేతలతో మాజీ సిఎం జగన్

**విజయవాడ,డిసెంబరు 5,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో వ్యవస్థలన్నీ పూర్తిగా నీరుగారిపోతున్నాయని మాజీ సిఎం, వైకాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహనరెడ్డి వ్యాఖ్యానించారు. వైద్య రంగం పరిస్థితి దయనీయంగా ఉంది, వ్యవసాయ రంగం కూడా కుదేలైందన్నారు. విచ్చలవిడిగా అవినీతి పెరిగిపోయిందన్నారు.ప్రతి నియోజకవర్గంలో పేకాట క్లబ్బులు, లిక్కర్ మాఫియా, శాండ్ మాఫియా విజృంభిస్తున్నాయన్నారు. నియోజకవర్గాల్లో మైనింగ్ సహా ప్రతిదానికి ఎమ్మెల్యేలకు మామూళ్లు ఇవ్వాలన్నారు. రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోందన్నారు. తొలిసారిగా మేనిఫెస్టోలో హామీలను మనం తూచ తప్పకుండా అమలు చేశామన్నారు. బడ్జెట్ ప్రవేశపెట్టినప్పుడే సంక్షేమ కేలండర్ ఇచ్చామన్నారు. మనం కుటుంబం మొత్తానికి సహాయం చేశాం. టిడిపి ఇంటిలో ఉన్న ప్రతి ఒక్కరికీ సాయం చేస్తామని అబద్దాలు చెప్పారు. మనం ప్రజల తరపున నిలబడాల్సిన సమయం వచ్చిందన్నారు. తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా చెందిన పార్టీ స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతో మాజీ ముఖ్యమంత్రి వైయస్.జగన్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన రాష్ట్రంలో టిడిపి, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వం వచ్చి దాదాపు ఆరునెలలు కావస్తోంది. ఆరునెలల కాలంలోనే ఇంత తీవ్రమైన వ్యతిరేకత వచ్చిన పరిస్థితులు గతంలో ఎప్పుడూ లేదు. తొలిసారిగా చూస్తున్నాం. ఇలాంటి నేపథ్యంలో మనమంతా కలిసికట్టుగా ఏం చేయాలని ఆలోచన చేసి ఆ దిశగా అడుగులు ముందుకు వేస్తున్నాం.కేవలం వైయస్సార్సీ ప్రభుత్వం మాత్రమే ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తూచ తప్పకుండా అమలు చేసిందని మనం సగర్వంగా చెప్పగలం. బడ్జెట్ ప్రవేశపెట్టినప్పుడే ఏ పథకం ఏ నెలలో ఇస్తామో ముందుగానే బడ్జెట్‌తో పాటు సంక్షేమ కేలండర్‌ను విడుదల చేసి క్రమం తప్పకుండా ఆ నెలలో బటన్ నొక్కి లబ్దిదారుల ఖాతాల్లో నేరుగా జమ చేశాం. ఆ రకమైన మంచి మనం చేశాం. ఆ రకమైన మంచి చేసినా కూడా ప్రతిపక్షంలో కూర్చోవాల్సి వచ్చింది. అందుకు కారణాలు ఏమైనా వాటిని పక్కనపెడితే... మనకు గత ఎన్నికల్లో 50 శాతం ఓట్ షేర్ వస్తే ఈ సారి 40 శాతం వచ్చింది. ఇవాల్టికి నా దగ్గరకు వచ్చిన మన ఎమ్మెల్యేలు, ఇన్ ఛార్జీలు.. మీ దగ్గర అతి మంచితనం, అతి నిజాయితీ ఈ రెండూ మనకు సమస్యలు అంటున్నారు. కానీ రేపు మరలా మనం ఈ గుణాలతోనే అధికారంలోకి వస్తాం.

మరోవైపు వ్యవస్థలన్నీ పూర్తిగా నీరుగారిపోతున్న పరిస్థితులు. స్కూళ్లలో నాడు నేడు లేదు. ఇంగ్లిషు మీడియంలేదు. మన హయాంలో రోజుకొక మెనూతో భోజనం పెట్టే గోరుముద్ద >>2



న్యూఢిల్లీలోని పార్లమెంట్ ఆవరణలో గురువారం వినూత్న రీతిలో నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ ఎంపీలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ఇతర ఎంపీలు

# సింగిల్ విండో విధానం

>> మ తులు మంజూ రుకు సంబంధించి ఎవరైనా లైసెన్సుదు సర్వేయర్లు అవకతవకలు పాల్పడితే ఆలాంటి వారి లైసెన్సును రద్దు చేయడం తోపాటు వారిపై చట్టపరమైన క్రిమినల్ చర్యలు కూడా తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు.దీనిపై ఏర్పాటైన టాస్కుఫోర్సు కూడా ఆన్లైన్ నిరంతరం పర్యవేక్షణ చేస్తుందని తెలిపారు.

రాష్ట్రంలో వివిధ లేఅవుట్లలో ప్రస్తుతం 12 అడుగుల వరకూ స్థలాన్నిరోడ్లకు కేటాయించాల్సి ఉందని అయితే వివిధ రాష్ట్రాల్లో అది 9 అడుగులుగా ఉందని అదే విధానాన్ని రాష్ట్రంలో కూడా అనుసరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ పేర్కొన్నారు.అదే విధంగా 500 చదరపు మీటర్ల కంటే ఎక్కువ విస్తీర్ణంలో నిర్మించే వాణిజ్య భవనాలు,నివాస భవనాలకు సంబంధించి సెల్లార్ ఏర్పాటుకు అనుమతులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.హై రైజ్ భవనాలకు సంబంధించి సెట్ బ్యాక్ ఏరియా ఎంత ఉండాలనే దానిపై కూడా స్పష్టమైన అనుమతులు ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. టిడీఆర్ బాండ్లకు సంబంధించి కూడా సిఎంతో జరిగిన సమావేశంలో చర్చకు రావడం జరిగిందని దానిపై పూర్తి వివరాలు సేకరించి రావాలని 15 రోజుల్లో మరలా సమీక్షిస్తానని సిఎం చెప్పారని అన్నారు.మెప్మాకు సంబంధించి ప్రస్తుతం సుమారు 28లక్షల మంది సభ్యులుగా ఉన్నారని వారి ఆర్థున్నతికి పి4 విధానంలో రానున్న రోజుల్లో మరిన్ని చర్యలు తీసుకుంటామని చెప్పారు.రాష్ట్రంలో అమృత్ 2.0 ను రెండేళ్లలో పూర్తి చేయాలని సిఎం ఆదేశించారని ఆమేరకు తగిన చర్యలు తీసుకుంటున్నట్టు మంత్రి నారాయణ చెప్పారు. అమరావతి రాజధానికి సంబంధించి మంత్రి నారాయణ మాట్లాడుతూ రాజధాని అమరావతి అని పార్లమెంటులో కేంద్రం గతంలోనే స్పష్టంగా చెప్పిందని కేంద్రం అధికారిక గెజిట్ను జారీ చేసేలా రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు చేపడుతుందని చెప్పారు.ఐదు ఐకానిక్ టవర్లు,అసెంబ్లీ, హైకోర్టు డిజైన్లను నార్మన్ పోస్టర్ సంస్థ గతంలో రూపొందించిందని అయితే గత ప్రభుత్వం నార్మన్ పోస్టర్స్ సంస్థ టెండర్లను, వారి డిజైన్లను రద్దు చేసిందని గుర్తు చేశారు. అందుకే మళ్లీ ఈభవనాల డిజైన్ల కోసం టెండర్లు పిలవగా ఆ టెండర్లు మరలా నార్మన్ పోస్టర్స్ సంస్థకే దక్కిందని ఇటీవలే సిఆర్డిఎ సమావేశంలో వాటికి ఆమోదించడం జరిగిందని అన్నారు.త్వరలోనే వీటి తుది డిజైన్లకు సంబంధించిన ఉత్తర్వులు ఇస్తామని,గత ప్రభుత్వం ఎలాంటి నోటీసు లేకుండా టెండర్లు రద్దు చేయటంతో నార్మన్ పోస్టర్స్ ఆర్బిట్రేషన్ వేసిందని అన్నారు.కానీ అంతర్జాతీయ ఆర్బిట్రేషన్ కేంద్రంలో వారికి రూ.9 కోట్లు పరిహారం చెల్లించాలని తీర్పు వచ్చిందని ఆ కారణంగానే ఇప్పుడు మళ్లీ రీటెండర్ పిలవాల్సి వచ్చిందన్నారు. రాజధాని ప్రాంతంలో నిర్మాణాలకు సంబంధించిన పనులు త్వరలోనే మొదలు అవుతాయని ప్రపంచ బ్యాంకు రుణానికి ఎలాంటి ఇబ్బంది లేదని దశలవారీగా రుణం ఇచ్చేందుకు ప్రపంచ బ్యాంకు ఇప్పటికే ముందుకు వచ్చిందని మున్సిపల్ శాఖమంత్రి పి.నారాయణ స్పష్టం చేశారు.

# తీర్పు రిజర్వు

>> జత్వానీ, పోలీసుల తరపు న్యాయవాది నర్రా శ్రీనివాస్ పిపి లక్ష్మీ నారాయణ వాదనలు వినిపించారు. బెయిల్ మంజూరు చేస్తే నిందితులకు కేసును ప్రభావితంచేస్తారని కోర్టుకు తెలిపారు. విద్యాసాగర్ తరుపు న్యాయవాది నిరంజన్ రెడ్డి మంగళవారం రోజు కూడా కుక్కల విద్యాసాగర్ పిటిషన్‌పై వాదనలు కొనసాగాయి. అయితే, తదుపరి విచారణను బుధవారానికి వాయిదా వేసిన హైకోర్టు ఈ రోజు కూడా ఈ కేసులో ఇరువర్గాల వాదనలు వింది. ఇరుపక్షాల వాదనలు పూర్తి కావడంతో కుక్కల విద్యాసాగర్ బెయిల్‌పై తీర్పును రిజర్వ్ చేసింది. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఈ నెల 9 వ తేదీన కుక్కల విద్యాసాగర్ బెయిల్ ఆర్డర్స్‌పై ఇవ్వనుంది.

THE GOVERNMENT OF BODOLAND
Results of 05/12/2024
M.R.P. ₹.2/-

THE GOVERNMENT OF BODOLAND
Results of 05/12/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:23
1st Prize Rs.100000/- 340401
2nd Prize Rs.7000/- 81440
3rd Prize Rs.3500/-
04368 33532 38467 42912 42978
47101 51579 67183 72862 95950
4th Prize Rs.200/-
0112 0260 1071 3676 3701
3809 4817 5023 6997 7414
5th Prize Rs.100/-
1379 2060 2221 2412 2885
2973 4691 4702 6968 9350
6th Prize Rs.50/-
0046 2159 3696 5368 7673 8897
0123 2421 3851 5479 7734 9035
0137 2456 4044 5572 7805 9065
0214 2553 4141 5676 7937 9168
0220 2746 4249 5702 7964 9183
0453 2761 4251 5732 8086 9224
0494 2784 4370 5760 8106 9254
0518 2906 4414 5906 8138 9633
0630 2924 4661 6169 8203 9677
0768 3015 4726 6230 8217 9692
0831 3297 4854 6537 8276 9719
1387 3402 4941 6607 8319 9846
1483 3435 5045 6990 8365 9887
1616 3459 5066 7266 8526 9953
1784 3505 5139 7453 8576 9989
1786 3538 5208 7558 8608
1898 3565 5323 7611 8666

SINGAM SERIES Dr No:23
1st Prize Rs.100000/- 253458
2nd Prize Rs.7000/- 60930
3rd Prize Rs.3500/-
22073 26023 45923 55026 55552
61329 61596 86720 88015 96880
4th Prize Rs.200/-
2513 4216 4247 5798 6541
7160 7221 7389 7571 9186
5th Prize Rs.100/-
1471 1899 4819 5125 6974
7060 7095 7336 7754 8053
6th Prize Rs.50/-
0202 1796 3187 4621 6559 8151
0472 1893 3258 4978 6610 8521
0613 1897 3427 5119 6843 8537
0677 1906 3579 5302 6926 8761
0776 1914 3589 5361 7286 8783
0782 2218 3613 5415 7294 8991
0798 2293 3645 5645 7477 9066
0841 2350 3667 5692 7522 9144
1056 2421 3668 5839 7592 9455
1074 2501 3885 5947 7612 9500
1177 2510 4003 6071 7661 9726
1280 2659 4008 6277 7700 9728
1417 2812 4101 6425 7763 9742
1420 2905 4369 6433 7793 9800
1435 2914 4471 6457 7884 9995
1667 2929 4553 6499 7969
1717 3113 4571 6502 8005

ABBLE SERIES Dr No:23
1st Prize Rs.100000/- 577408
2nd Prize Rs.7000/- 30012
3rd Prize Rs.3500/-
13180 25008 41327 54162 55195
61544 67408 74673 83346 88750
4th Prize Rs.200/-
0901 2313 3081 3370 3591
5964 7036 7342 7976 8540
5th Prize Rs.100/-
1822 2150 4239 4665 4771
5559 5850 7548 8802 9589
6th Prize Rs.50/-
0026 1387 2740 4378 6361 8006
0030 1483 2797 4400 6447 8060
0070 1516 2939 4843 6542 8067
0162 1526 2999 4952 6671 8100
0169 1641 3191 4993 6875 8392
0235 1759 3318 5118 7018 8440
0271 1816 3395 5131 7415 8771
0410 1903 3446 5277 7461 8860
0433 1956 3494 5347 7578 9321
0511 1968 3594 5355 7631 9336
0811 2096 3608 5684 7648 9417
0909 2098 3648 5757 7723 9596
0998 2350 3871 5929 7781 9628
1009 2411 3973 6044 7803 9677
1012 2489 4024 6115 7843 9981
1255 2532 4240 6161 7856
1325 2543 4243 6304 7938

NALLANERAM SERIES Dr No:23
1st Prize Rs.100000/- 223113
2nd Prize Rs.7000/- 37929
3rd Prize Rs.3500/-
00246 04888 21875 53594 54227
57598 68993 79028 84838 89337
4th Prize Rs.200/-
1606 1753 4784 5708 6690
7205 7493 8729 9253 9866
5th Prize Rs.100/-
2040 2053 2164 3467 3918
4672 6378 6692 8568 9729
6th Prize Rs.50/-
0318 2087 3758 5734 7064 8627
0342 2104 3848 5778 7120 8710
0383 2186 3894 5823 7133 8768
0471 2232 3981 5898 7199 8877
0627 2245 4206 6166 7431 8935
0738 2284 4277 6247 7523 8945
0802 2540 4328 6305 7584 9041
0909 2564 4363 6308 7850 9096
0992 2740 4435 6422 7899 9126
1076 3079 4914 6505 8014 9231
1155 3122 5218 6575 8363 9234
1294 3331 5350 6639 8391 9366
1313 3440 5414 6677 8395 9406
1343 3456 5618 6681 8437 9439
1496 3533 5650 6749 8465 9573
1739 3554 5668 6947 8539
2061 3725 5678 6976 8606

KUIL SERIES Dr No:23
1st Prize Rs.100000/- 187733
2nd Prize Rs.7000/- 06866
3rd Prize Rs.3500/-
02419 17185 25596 32884 58926
68493 76303 84996 93960 96304
4th Prize Rs.200/-
0158 0324 0403 3700 4474
4970 6456 6559 7958 8243
5th Prize Rs.100/-
0317 0435 0457 2852 5617
6571 6787 7216 9231 9811
6th Prize Rs.50/-
0038 1524 3015 4971 6672 8217
0048 1669 3162 5012 6798 8394
0057 1927 3234 5014 7041 8420
0161 1961 3405 5037 7168 8441
0342 2134 3507 5038 7183 8897
0414 2149 3606 5242 7227 8977
0446 2244 3613 5244 7266 9019
0456 2253 3796 5334 7280 9156
0632 2473 3906 5384 7444 9161
0645 2482 4077 5521 7808 9204
0694 2697 4121 5781 7842 9296
0875 2774 4210 5847 7904 9482
0941 2849 4268 5877 7913 9565
1174 2853 4459 5887 7924 9627
1247 2879 4703 6206 7953 9916
1346 2955 4932 6468 8048
1463 2975 4934 6581 8206

ROSA SERIES Dr No:23
1st Prize Rs.100000/- 168588
2nd Prize Rs.7000/- 10391
3rd Prize Rs.3500/-
16591 33198 34320 37867 38723
55474 66313 87935 88130 98069
4th Prize Rs.200/-
1979 1993 2055 3564 4187
4589 5596 6608 7331 7930
5th Prize Rs.100/-
0321 2858 2877 3409 4413
7479 8986 9556 9768 9798
6th Prize Rs.50/-
0033 1641 2998 5120 6974 8219
0184 1752 3084 5278 7029 8361
0269 1810 3324 5363 7070 8363
0417 1812 3387 5409 7237 8393
0485 1824 3404 5495 7269 8453
0596 1959 3694 5730 7326 8611
0708 2015 3737 5943 7385 8815
0761 2168 3872 5955 7475 8847
0965 2186 3883 5962 7510 9037
1096 2209 3913 6035 7619 9066
1153 2224 4065 6184 7651 9355
1237 2244 4468 6343 7742 9505
1337 2311 4804 6348 7882 9559
1397 2679 4805 6446 8048 9714
1408 2768 4888 6447 8076 9961
1449 2950 4928 6688 8077
1471 2976 5119 6733 8133

KUMARAN SERIES Dr No:23
1st Prize Rs.100000/- 826164
2nd Prize Rs.7000/- 62328
3rd Prize Rs.3500/-
05294 34040 41464 50152 50916
59054 76446 88328 95961 98084
4th Prize Rs.200/-
2519 3159 4077 4292 4654
6366 7134 7448 7680 8236
5th Prize Rs.100/-
0393 1289 1529 2197 3048
3779 6579 7919 8014 8622
6th Prize Rs.50/-
0159 1916 3537 4847 7107 8301
0257 1929 3581 4882 7162 8306
0267 1945 3613 4889 7209 8313
0397 1946 3619 5214 7230 8472
0439 1990 3656 5423 7284 8679
0540 2186 3959 5446 7417 8737
0614 2190 3960 5818 7509 8770
0854 2221 4004 5828 7603 8785
0994 2283 4033 5848 7609 8817
1272 2294 4187 5952 7779 8953
1403 2402 4203 5990 7783 9044
1446 2405 4237 6190 8019 9332
1612 2423 4384 6386 8083 9449
1648 2650 4510 6413 8158 9641
1768 2828 4659 6496 8178 9998
1806 3015 4761 6584 8248
1885 3449 4783 6913 8274

VISHNU SERIES Dr No:23
1st Prize Rs.100000/- 335721
2nd Prize Rs.7000/- 58261
3rd Prize Rs.3500/-
00318 22400 36078 49564 59311
60513 64740 65927 67255 87136
4th Prize Rs.200/-
0522 0739 1411 2108 2665
3393 3818 4250 7271 8689
5th Prize Rs.100/-
3217 3505 3986 4040 4567
5245 5563 6241 7088 9278
6th Prize Rs.50/-
0185 1572 3058 5000 6600 8799
0376 1582 3379 5266 6758 8803
0382 1598 3425 5293 6938 9079
0384 1691 3489 5334 6972 9156
0420 1710 3574 5468 7173 9212
0501 1836 3765 5481 7621 9232
0527 1896 3908 5513 7633 9408
0577 1916 4003 5738 7766 9423
0580 1922 4015 5740 8068 9489
0637 2157 4025 5838 8236 9508
0645 2431 4045 5843 8344 9538
0771 2460 4050 5909 8548 9542
0816 2551 4368 6070 8605 9549
1254 2666 4399 6092 8683 9574
1276 2782 4520 6168 8706 9610
1335 2801 4572 6443 8714
1391 2862 4723 6576 8786

DEAR SERIES Dr No:23
1st Prize Rs.100000/- 431576
2nd Prize Rs.7000/- 24560
3rd Prize Rs.3500/-
10796 44809 53636 54635 61921
67738 78256 90780 92013 95718
4th Prize Rs.200/-
0340 0450 0837 1066 1696
3147 5510 5988 8388 8948
5th Prize Rs.100/-
0206 2528 3090 4061 5898
6551 7044 7105 8213 9171
6th Prize Rs.50/-
0077 1786 3673 5042 7414 9110
0128 2161 3732 5313 7493 9161
0319 2218 3847 5628 7563 9185
0330 2224 3989 5992 7658 9195
0521 2243 3996 6386 7676 9205
0605 2433 3999 6446 7961 9213
0679 2539 4217 6532 7997 9223
0736 2612 4326 6577 8150 9423
0811 2614 4339 6637 8192 9438
0821 2667 4359 6745 8240 9457
0899 2839 4463 6771 8400 9594
1016 3062 4538 6871 8434 9598
1147 3246 4708 7070 8824 9628
1160 3293 4724 7074 8880 9659
1183 3416 4755 7076 8932 9927
1458 3639 4757 7146 8967
1516 3670 4798 7223 9106

THANGAM SERIES Dr No:23
1st Prize Rs.100000/- 397814
2nd Prize Rs.7000/- 94243
3rd Prize Rs.3500/-
29493 32809 37450 38802 42732
51157 56081 61966 65958 68986
4th Prize Rs.200/-
1494 2107 2215 2762 3629
5960 8294 8588 9455 9974
5th Prize Rs.100/-
2342 3116 3161 3377 5027
5434 5978 6473 7520 9046
6th Prize Rs.50/-
0087 2129 3534 5677 7962 9200
0329 2192 3602 5707 7974 9272
0355 2217 3693 5904 8175 9296
0852 2242 3788 5988 8342 9361
1041 2291 3865 6210 8387 9424
1081 2755 3906 6867 8446 9472
1118 2880 3907 6965 8485 9485
1362 2924 4218 7005 8497 9515
1533 3004 4245 7160 8509 9576
1562 3008 4880 7275 8524 9651
1706 3243 5204 7335 8689 9699
1736 3333 5244 7391 8690 9753
1947 3383 5511 7500 8736 9865
1989 3399 5521 7539 8741 9903
2036 3428 5578 7542 8895 9913
2071 3437 5604 7629 9147
2082 3468 5674 7825 9197

SWARNALAXMI SERIES Dr No:23
1st Prize Rs.100000/- 672789
2nd Prize Rs.7000/- 37443
3rd Prize Rs.3500/-
15159 26529 37687 48522 59517
61247 61551 72292 83341 94618
4th Prize Rs.200/-
1084 3528 4240 4773 5136
6803 7742 7918 8455 9539
5th Prize Rs.100/-
0360 0413 3467 3837 4924
5749 6985 9257 9454 9716
6th Prize Rs.50/-
0131 1594 2973 4401 6001 8018
0170 1625 2992 4678 6235 8023
0230 1678 3185 4873 6270 8049
0328 1703 3219 4904 6548 8107
0332 1709 3225 4908 6594 8245
0597 1891 3682 4973 6713 8346
0771 2139 3740 5072 6775 8573
0936 2367 3829 5374 6884 8649
1001 2454 3883 5393 6974 8756
1106 2521 3920 5466 7260 8784
1127 2539 3971 5495 7435 8870
1164 2553 4087 5690 7448 8934
1327 2604 4124 5711 7463 9205
1421 2630 4225 5755 7595 9351
1509 2658 4237 5854 7693 9691
1531 2723 4354 5873 7710
1541 2902 4392 5943 7790

LION SERIES Dr No:23
1st Prize Rs.100000/- 647915
2nd Prize Rs.7000/- 71835
3rd Prize Rs.3500/-
14406 14916 25866 36462 47316
58541 69589 82145 82632 93818
4th Prize Rs.200/-
0535 0903 1358 2310 3815
3911 4239 4610 5249 5733
5th Prize Rs.100/-
0391 0478 0868 3081 3594
3871 4404 5339 7488 8969
6th Prize Rs.50/-
0336 2176 4146 6034 7072 8687
0479 2459 4321 6091 7245 8833
0513 2529 4492 6164 7496 9014
0542 2725 4512 6262 7497 9146
0562 2770 4546 6287 7581 9204
0754 2806 4611 6295 7596 9226
1073 3184 4663 6312 7632 9308
1340 3277 4740 6320 7660 9334
1395 3292 4905 6465 7671 9540
1449 3298 4939 6492 7907 9554
1457 3338 4981 6717 8112 9629
1486 3426 5569 6742 8180 9758
1895 3802 5640 6743 8289 9776
1913 3885 5692 6754 8428 9802
2055 3944 5718 6776 8434 9814
2086 4104 5837 6813 8476
2132 4115 5843 6841 8644

# రెవెన్యూ సమూల ప్రక్షాళన

>> నట్లు అధికారులు తెలిపారు. ఈ 7,827 ఎకరాలకు సంబంధించి జరిగిన అవకతవకల్లో రెవెన్యూ అధికారుల, సిబ్బంది సహా ఎవరి పాత్ర ఉంది, కారకులు ఎవరు, తెరవెనుక ఉన్న వాళ్లు, బినామీలు, రాజకీయ నేతల ప్రమేయాన్ని కూడా తేల్చాలని సిఎం ఆదేశించారు.

**రీ సర్వే సమస్యల సత్వర పరిష్కారం**

మొత్తం 16,816 గ్రామాలకు గాను 6,698 గ్రామాల్లో 85 లక్షల ఎకరాల్లో రీ సర్వే పూర్తి అయ్యింది. అయితే ఆ రీ సర్వేలో తప్పులపై ప్రజల నుంచి 2,79,148 ఫిర్యాదులు వచ్చాయి. వీటిని పరిష్కరించడంతో పాటు...ఇప్పటికే రీ సర్వే జరుగుతున్న గ్రామాలతో పాటు....రీ సర్వే మొదలవ్వని గ్రామాల్లోనూ పారదర్శకంగా, సమస్యలు తలెత్తకుండా సర్వే పూర్తి చెయ్యాలని సిఎం ఆదేశించారు. అనంతరం రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ... గత ప్రభుత్వం 77,98,516 సరిహద్దు రాళ్లు నాటి వాటిపై బొమ్మలతో ముద్రించింది. కూటమి ప్రభుత్వం వీటిని తొలగించి సరిహద్దు రాళ్లు ఇస్తామన్న మాట మేరకు...ఆ రాళ్లపై బొమ్మల తొలగింపు జరుగుతోంది. దీనిలో భాగంగా ఇప్పటి వరకు 4,40,651 రాళ్లపై బొమ్మలు తొలగించాం. ఒక్కో రాయిపై బొమ్మ తొలగించేందుకు రూ. 15 ఖర్చు అవుతుంది. మొత్తం అన్ని రాళ్లపై గత పాలకుల బొమ్మలు తొలగించేందుకు రూ. 12 కోట్లు ఖర్చు అవుతుందని...జనవరి నాటికి ఈ పనులు పూర్తి చేస్తామని ముఖ్యమంత్రికి వివరించారు. వివరాల సిఎం మాట్లాడుతూ.....రెవెన్యూ శాఖ సమూల ప్రక్షాళన ద్వారా, కఠిన నిర్ణయాల ద్వారా ప్రజల ఇబ్బందులు తగ్గించాలని అన్నారు. భూముల బలవంతంగా లాక్కునేందుకు 22ఏలో పెడతామని బెదిరించి చేసిన కబ్జాలు అనేకం ఉన్నాయని వీటిపై వచ్చిన ఫిర్యాదుల ఆధారంగా కూడా చర్యలు తీసుకోవాలన్నారు.

# రెవెన్యూ సదస్సులు

>> ఖకు పర్యవేక్షణ చేస్తారు. ఈసదస్సుల సందర్భంగా సంబంధిత శాఖల అధికారుల బృందం ప్రతి రెవెన్యూ గ్రామాన్ని సందర్శించి ఫ్రీహోల్డ్ మరియు సెక్షన్ 22ఏ కు సంబంధించిన భూఆక్రమణ సమస్యలతో ప్రభావితమైన వారి నుండి ముందస్తు సమాచారంతో వినతులను స్వీకరించడం జరుగుతుందన్నారు.జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ జిల్లా షెడ్యూల్‌ను ఖరారు చేసి,గ్రామ,మండల స్థాయి పిటిషన్ల స్వీకరణ,పరిష్కార విధానాన్ని పర్యవేక్షించి సజావుగా ఆయా ఫిర్యాదుల పరిష్కారానికి చర్యలు తీసుకుంటారని తెలిపారు.ప్రతి రెవెన్యూ గ్రామంలో రోజంతా .చిన్న రెవెన్యూ గ్రామాలకు ఒకపూటలో రెవెన్యూ సదస్సు నిర్వహణకు తగినంత కూర్చొనగలిగే సామర్థ్యంతో ఉన్న నిర్దిష్ట ప్రదేశాలను ఎంపిక చేసుకోవాలని చెప్పారు.రెవెన్యూ సదస్సుల గురించి ప్రజలకు తెలియ జేయడానికి స్థానిక మీడియాను ఉపయోగించుకొని విస్తృత ప్రచారం కార్యక్రమాన్ని చేపట్టాలని తెలిపారు. ఈసమావేశాల ఉద్దేశ్యం,సదస్సులు జరిగే తేదీలు,వేదిక వివరాలతో కూడిన కరపత్రాలు మరియు పోస్టర్లను అన్ని గ్రామ పంచాయతీల్లో పంపిణీ చేయాలని కలెక్టర్లను ఆదేశించారు.రెవెన్యూ సదస్సుల తేదీ మరియు స్థలాన్ని టాంటాం ద్వారా గ్రామస్తులకు తెలియజేయాలని గ్రామ పంచాయతీ కార్యాలయం,పాఠశాల,గ్రామ సచివాలయం,ఐకెపి,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వంటి ముఖ్యమైన ప్రదేశాల్లో ప్రదర్శించాలని తెలిపారు.

తహసీల్దార్,రెవెన్యూఇన్స్పెక్టర్,సంబంధిత గ్రామాల వి.ఆర్.ఓ.,మండల సర్వేయర్, రిజిస్ట్రేషన్ శాఖప్రతినిధి, అవసరమైన చోట్ల అటవీ,దేవాదాయ శాఖ,వక్ఫ్ బోర్డు సిబ్బందితో కూడిన ఈఅధికార బృందాలు ఆయా గ్రామాల సందర్శన గురించి గ్రామస్తులకు ముందస్తుగా తెలియజేసి విస్తృత ప్రచారం చేయాలని సిసోడియా జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. జిల్లా స్థాయి అధికారులను మండల నోడల్ అధికారులుగా నియమించి వారి ఆధ్వర్యంలో ఈరెవెన్యూ సదస్సులు విజయవంతంగా నిర్వహించాలని రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పి సిసోడియా జిల్లా కలక్టర్లను ఆదేశించారు.

# ఎఐతో వినూత్న ఆవిష్కరణలు

>> ప్రభుత్వంతో కలిసి చేపట్టే కార్యక్రమాలు భవిష్యత్తు ఎఐ ఆధారిత సేవల్లో సాధికారిత సాధించడానికి ఆలంబనగా నిలుస్తాయని అన్నారు. మేము ప్రపంచంలోని అత్యంత ముఖ్యమైన సమస్యలకు పరిష్కారాల కోసం ప్రాథమిక పరిశోధనకు ప్రాధాన్యతనిస్తాం. ఎఐ ద్వారా సమాజానికి సానుకూల ప్రయోజనాలను పెంచడానికి గూగుల్ కట్టుబడి ఉంది. మేము ప్రపంచంలోని అత్యంత ముఖ్యమైన సమస్యలకు పరిష్కారాల కోసం ప్రాథమిక పరిశోధనకు ప్రాధాన్యతనిస్తాం. విభిన్న కమ్యూనిటీల సహకారంతో వేగవంతమైన పురోగతి సాధించాలన్నది తమ లక్ష్యమని లలిత రమణి చెప్పారు.గూగుల్ సంస్థతో కృతిమ మేధోరంగంలో ఒప్పందం సందర్భంగా రాష్ట్ర ఐటి, ఎలక్ట్రానిక్స్, ఆర్టీజి శాఖల మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... ఈజ్ ఆఫ్ లివింగ్ తమ ప్రభుత్వ విధానమని తెలిపారు. దైనందిక జీవితంలో ప్రజలు తమకు అవసరమైన వివిధ రకాల సర్టిఫికేట్లు, సేవల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా వారికి అందుబాటులోఉండే సెల్ ఫోన్ వంటి సాధనం ఆయా సేవలను అందుబాటులోకి తేవాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.

**సిఎం చంద్రబాబును కలిసిన గూగుల్ సంస్థ ప్రతినిధులు**

సిఎం చంద్రబాబు నాయుడు గారిని గూగుల్ క్లౌడ్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ అండ్ కంట్రీ ఎండీ బిక్రమ్ సింగ్ బేడీ ఉండవల్లి నివాసంలో గురువారం కలిశారు. ఎఐలో రాష్ట్ర ప్రభుత్వం, గూగుల్ సంస్థ మధ్య మంత్రి నారా లోకేష్ సమక్షంలో జరిగిన ఒప్పందానికి ముందు గూగుల్ ప్రతినిధులు సిఎంను కలిశారు. గూగుల్, రాష్ట్ర ప్రభుత్వం మధ్య ఒప్పందం ఒక గొప్ప ముందడుగని సీఎం చంద్రబాబు అన్నారు. కృతిమ మేధో రంగంలో కచ్చితంగా ఏపీ అంతర్జాతీయ స్థాయిలో ముందంజన నిలుస్తోందన్నారు.

# పిఎస్ఎల్వి సి-59 ప్రయోగం సక్సెస్

>> బరువు కాగా, ఆక్యుటర్ ఉపగ్రహం 240 కిలోల బరువు కలిగి ఉంది. మొత్తం 550 కిలోల బరువు ఉన్న ఉపగ్రహాలను ప్రయోగించాల్సి రావడంతో పిఎస్ఎల్వి-సి59 రాకెట్‌ను ఆరు స్ట్రాపాన్ బూస్టర్లతో ఎక్స్ఎల్ తరహాలో నిర్మించారు. ప్రోబా3 ఉపగ్రహాల శ్రేణిలో సాంకేతిక లోపం తలెత్తిన కారణంగా బుధవారం సాయంత్రం జరగాల్సిన ప్రయోగం ఒకరోజు ఆలస్యంగా జరిపారు.

**4 నిమిషాలు ముందు ఎందుకంటే..**

బుధవారం ఈ ప్రయోగాన్ని సాయంత్రం 4.08 గంటలకు జరపడానికి శాస్త్రవేత్తలు సమాయత్తం అయ్యారు. అయితే ఉపగ్రహంలో సాంకేతిక సమస్యను యూరోపియన్ శాస్త్రవేత్తలు గుర్తించారు. ఆ సమయంలో ప్రయోగం జరిగితే నిర్ణీత కక్ష్యకి చేర్చడం కష్టమని, సుమారు 45 నిమిషాల ముందే కౌంట్‌డౌన్ నిలిపేసి ప్రయోగాన్ని వాయిదా వేశారు. ఆ తర్వాత గురువారం సాయంత్రం 4.12 గంటలకు ప్రయోగం జరుగుతుందని ఇస్రో ప్రకటించింది. అయితే రాత్రి ఈ సమయాన్ని మళ్లీ సాయంత్రం 4.04 గంటలకు జరపనున్నట్లు ప్రకటించారు. ఈ సమయం ఎందుకు నిర్ణయించారంటే.. ఉపగ్రహాన్ని కక్ష్యలో ప్రవేశపెట్టేటప్పుడు యాంగిల్ ఆఫ్ ఇంజక్షన్ సరిగ్గా ఉండేలా శాస్త్రవేత్తలు అంచనా వేశారు. సూర్యుడిని పరిశీలించేందుకు ఆ సమయం ఆ కక్ష్యకు అనుకూలంగా ఉన్నప్పుడు మాత్రమే రాకెట్ ప్రయోగం జరగాల్సి ఉంది. ముందుగానే కక్ష్యను నిర్ణయించడం, సమయం నిర్దేశించుకోవడం వలన శాస్త్రవేత్తలు నిశితంగా పరిశీలించి ప్రయోగం 4.04 గంటలకు జరిపారు. ఇది గురితప్పకుండా శాస్త్రవేత్తలు అంచనా వేసినట్లే ప్రోబా3 కక్ష్యలో ప్రవేశించింది. రాకెట్ ప్రయోగం జరిగిన అనంతరం 1122 సెకన్లకు ప్రోబా3 రాకెట్‌లోని నాలుగో దశ నుంచి విడిపోయింది. ఆ క్షణాన షార్‌లోని మిషన్ కంట్రోల్ సెంటర్‌లో ఉన్న యూరోపియన్ శాస్త్రవేత్తలు ఆనందంతో చప్పట్లు చరిచారు. ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ కూడా తన సహచర శాస్త్రవేత్తలతో కరచలనాలు చేసి ఇస్రో బృందాన్ని, ఈసా బృందాన్ని అభినందించారు. ఇది జరుగుతుండగానే పిఎస్ఎల్వి-సి59లోని నాలుగో దశను శాస్త్రవేత్తలు మళ్లీ మండించారు. ఆ దశ అంతరిక్ష కక్ష్యలో పరిభ్రమిస్తోంది. నాలుగో దశ వేగాన్ని నియంత్రించడం, అవసరమైతే అందులోని ఇంధనం ద్వారా కొన్ని పరిశోధనలు చేయడానికి ఇస్రోకు సహకరిస్తుందని నమ్ముతున్నారు.

**అత్యంత ఎక్కువ దూరం నుంచి పరిశోధన**

ప్రోబా3 ఉపగ్రహాల శ్రేణి భూమికి అత్యంత ఎక్కువ దూరంలో పరిభ్రమిస్తూ పరిశోధన చేస్తుంది. సాధారణంగా ఇస్రో ప్రయోగించిన ఉపగ్రహాలు భూమికి తక్కువ దూరం 250 కిలోమీటర్ల నుంచి 600 కిలోమీటర్లు కాగా, భూమికి ఎక్కువదూరం 30వేల కిలోమీటర్ల నుంచి 36 వేల కిలోమీటర్ల దీర్ఘ వృత్తాకార కక్ష్యలో పరిభ్రమిస్తూ సమాచారం అందిస్తాయి. అయితే ఈ ప్రోబా3 ఉపగ్రహాన్ని సూర్యుడిపై పరిశోధనల కోసం భూమికి తక్కువ దూరం (పెరిజి) 600 కిలోమీటర్లు, భూమికి ఎక్కువ దూరం (అపోజి) 60,530 కిలోమీటర్ల దూరంలోను దీర్ఘ వృత్తాకార కక్ష్యలో పరిభ్రమించేలా ప్రవేశపెట్టారు. ఇంత ఎక్కువదూరంలో ఉపగ్రహాలు ప్రవేశపెట్టేందుకు ఇస్రో పిఎస్ఎల్వి-సి59 రాకెట్‌లోని ఆన్‌బోర్డు సాఫ్ట్‌వేర్‌లో మార్పులు చేయాల్సి వచ్చింది. నాలుగు దశల నిర్మాణం కలిగిన పిఎస్ఎల్వి-సి59 రాకెట్‌లో ఒక్కొక్కటి 12 టన్నుల బరువు ఉన్న ఆరు స్ట్రాపాన్ బూస్టర్లు, 139 టన్నుల బరువు ఉన్న మొదటి దశ సక్రమంగా పనిచేయడంతో రాకెట్ నిర్దేశించిన మార్గంలో వడివడిగా దూసుకెళ్లింది. ఈ మొదటి దశ మొత్తం ఘన ఇంధనంతో ఉండగా, ఇందులోని మొదటి నాలుగు స్ట్రాపాన్ బూస్టర్లు మొదటి దశతో ఒకేసారి పయనించాయి. అనంతరం కొన్ని నిమిషాల వ్యవధిలో మరో రెండు స్ట్రాపాన్ బూస్టర్లు కూడా వీటికి జత కలిసి పయనించాయి. ఆ తర్వాత రెండవ ద్రవ ఇంధన దశ, మూడవ ఘన ఇంధన దశ త్వరగా ముగియగా, నాలుగో దశను ఎప్పటికప్పుడు నియంత్రిస్తూ నిర్ణీత కక్ష్య వైపు మళ్లించారు. ఈ దశ కొనసాగుతున్నప్పుడు శాస్త్రవేత్తలు ఉత్కంఠతో వీక్షించారు. మొత్తం 320 టన్నుల బరువు, 44.5 మీటర్ల ఎత్తు కలిగిన పిఎస్ఎల్వి-సి59 మరోసారి ఘన విజయం సాధించి ఇస్రో శాస్త్రవేత్తల నమ్మకాన్ని నిలబెట్టింది. ఇప్పటికి ఈ సిరీస్‌లో 61 ప్రయోగాలు జరగ్గా, ఇది 59వ విజయం కావడం విశేషం. ఈ ఉత్సాహంతో 62వ పిఎస్ఎల్వి ప్రయోగాన్ని పిఎస్ఎల్వి-సి60 పేరుతో ఈ నెలలోనే ప్రయోగిస్తామని, దీనిద్వారా స్పేస్ ఎక్స్ ఇస్రో ఉపగ్రహాన్ని అంతరిక్షంలోకి చేరుస్తామని ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ తెలిపారు. ఆయనతో పాటు మిషన్ డైరెక్టర్ జయకుమార్, ఈ ప్రాజెక్టుకు కారణమైన న్యూ స్పేస్ ఇండియా లిమిటెడ్ డైరెక్టర్ రాధాకృష్ణన్‌లు కూడా భవిష్యత్ ప్రయోగాలపై మాట్లాడారు. ప్రధానమంత్రి నరేంద్రమోడి ఇస్రో బృందాన్ని అభినందించారు. దేశంలోని మరికొందరు ప్రముఖులు సైతం విదేశీ ఉపగ్రహాలను అంతరిక్షంలోకి చేర్చి వాణిజ్య ప్రయోగాలు విజయవంతం చేసిన శాస్త్రవేత్తలకు అభినందనలు తెలిపారు.



ముంబయిలో సిఎంగా ప్రమాణస్వీకారానికి ముందు తల్లి ఆశీర్వాదం తీసుకుంటున్న ఫడ్నవీస్

# 'మహా' సిఎంగా ఫడ్నవీస్ ప్రమాణం

>> వెళ్లారు. ప్రమాణస్వీకారానికి ప్రధానమంత్రి నరేంద్రమోడీ, కేంద్ర మంత్రులు అమిత్‌షా, జెపినడ్డా, రాజ్‌నాథ్‌సింగ్, నితిన్ గడ్కరీ, నిర్మలా సీతారామన్, శివరాజ్‌సింగ్‌చౌహాన్, రాందాస్ అథవాలే, ఏపీ సీఎం చంద్రబాబునాయుడు, బీహార్‌సీఎం నితీశ్‌కుమార్, యుపిసీఎంయోగి ఆదిత్యనాథ్, రాజస్థాన్ సీఎం భజన్‌లాల్‌శర్మ, ఎంపి సీఎం మోహన్‌యాదవ్ తదితరులతోపాటు ఇతర ఎన్డీయేపాలిత రాష్ట్రాలముఖ్యమంత్రులు అందరూ హాజరయ్యారు.

వ్యాపారవేత్త ముకేష్ అంబాని, మాజీ క్రికెటర్ సచిన్ టెండూల్కర్ అంజలి దంపతులు, బాలీవుడ్‌నటులు షారుక్‌ఖాన్, సల్మాన్‌ఖాన్,సంజయ్‌దత్; రణబీర్‌కపూర్, రణ్‌వీర్‌సింగ్ ఇతర ప్రముఖులు తరలివచ్చారు.

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో మహాయుతి కూటమి 230 స్థానాలు గెలుచుకున్న సంగతి తెలిసిందే. బిజెపి ఒక్కటే 132 సీట్లతో అతిపెద్దపార్టీగా వచ్చినా షిండే సేనకు 57, అజిత్‌పవార్ పార్టీకి 41 సీట్లు దక్కాయి. కాగా ముఖ్యమంత్రి ఫడ్నవిస్ వరుసగామూడోసారి చేసారు. 2019లో ప్రమాణస్వీకారంచేసినా మెజార్టీకి కలిసిరాకపోవడంతో ఐదురోజులకే రాజీనామాచేయాల్సి వచ్చింది. 22 ఏళ్లకే కార్పొరేటర్, 27 ఏళ్లకే నాగ్‌పూర్ మేయర్‌గాను, 44 ఏళ్లకే రాష్ట్రముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిననాయకుడిగా ఫడ్నవిస్‌కు రికార్డు ఉంది. 1999నుంచి వరుసగా గెలుస్తూ వచ్చిన ఆయన 2014లో మొదటిసారి మహారాష్ట్ర సీఎంగా ఎన్నికయ్యారు. 2022 జూన్‌లో షిండే శివసేనలో తిరుగుబాటుచేసి సీఎంగా బాధ్యతలుచేపట్టారు. షిండేకేబినెట్‌లో ఫడ్నవిస్ డిప్యూటి సిఎంగా బాధ్యతలు నిర్వర్తించారు.

# రాష్ట్రం అన్నిరంగాల్లో వెనకబాటు

>> ఉండేది. ఇవాళ అధ్వాన్న పరిస్థితుల్లో మధ్యాహ్న భోజనం ఉంది. మూడో తరగతి నుంచి సబ్జెక్టు టీచర్లు, టోఫెల్ ఎత్తివేశారు. 8వతరగతి పిల్లల చేతుల్లో ట్యాబులు కూడా గాలికి ఎగిరిపోయిన పరిస్థితులు కనిపిస్తున్నాయి. వైద్యరంగం పరిస్థితి కూడా అంతే దయనీయంగా ఉంది. ఆరోగ్యశ్రీ సేవలు అందించే నెట్ వర్క్ ఆసుపత్రులకు మార్చి నుంచి ఇంతవరకు బిల్లులు చెల్లింపులేదు. మార్చి నుంచి నవంబరు వరకు లెక్కిస్తే.. ఇప్పటికీ ఇంకా రూ.2400 బకాయిలు ఉన్నాయి.

వ్యవసాయ రంగం కూడా కుదేలైంది. దళారీ వ్యవస్థ లేకుండా ధాన్యం నేరుగా రైతు వద్దకే వచ్చి కొనుగోలు చేసే కార్యక్రమం మనం చేస్తే... ఈరోజు ఏ రైతుకూ ధాన్యానికి కనీస మద్దతు ధర రావడం లేదు. రూ.200 నుంచి రూ.300 తక్కువ ధరకు అమ్ముకుంటున్నారు. ఇంత దారుణమైన పరిస్థితులు. మళ్లీ పథకాలు ఎలా ఉన్నాయని హాలో అని ఫోన్ చేసి అడుగుతామంటున్నారు... అసలు పథకాలుంటే కదా. ఆరు నెలల ప్రభుత్వ పాలన వేగంగా నడిచిపోయింది. జమిలి అంటున్నారు. అందరం చురుగ్గా ప్రజల తరపున పనిచేయాలి. ప్రజల తరపున గళం వినిపించాలి. మీ అందరినీ నేను ఒక్కటే కోరుతున్నాను. ప్రతిఒక్కరూ ప్రజలకేం కావాలి, వారికి తోడుగా అండగా ఉండాలి. ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత పెరుగుతోంది. ఇలాంటి సమయంలోనే మనం ప్రజలకు అందుబాటులో ఉండాలి. ప్రతి ఒక్కరూ దీన్ని గుర్తుపెట్టుకోవాలి. నా జిల్లాల పర్యటన కార్యక్రమం సంక్రాంతి తర్వాత జనవరి మూడో వారం నుంచి ప్రారంభం అవుతుంది.అక్కడే నిద్ర చేస్తాను. ప్రతి బుధవారం, గురువారం ఒక్కో పార్లమెంటు నియోజకవర్గంలో రెండు రోజులు అక్కడే ఉంటాను. కార్యకర్తలతో మమేకం అవుతాను. మోసంతో అధికారంలో వచ్చిన వీళ్లు ప్రజల కోపానికి గురికాకతప్పదన్నారు.

# లుకవుట్ నోటీసులు

>> బలవంతంగా లాగేసుకున్నారంటూ సీఐడీ నమోదు చేసిన కేసులో కీలక నిందితులుగా వీరున్నారు. వాటాలు రాసివ్వకపోతే అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపిస్తామని కేవీ రావును బెదిరించి, భయపెట్టి అత్యధిక షేర్లను అరబిందో సంస్థ సొంతం చేసుకుందనేది ప్రధాన అభియోగం.ఈ అంశంపై నిందితులు ఎవ్వరైనా చర్యలు తీసుకుంటామని ఇప్పటికే సీఎం చంద్రబాబు ప్రకటించారు.ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్,పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌లు నేరుగా కాకినాడ పోర్టుకు వెళ్ళి ఈ వ్యవహారంపై తీవ్రస్థాయిలో స్పందించారు.

## పెరుగుతున్న నిరుద్యోగం

>> ఉత్తరభారత దేశంలో హర్యానా పారిశ్రామిక కేంద్రంగా ఉన్నప్పటికీ 6.1శాతం నిరుద్యోగితరేటు నమోదుచేసింది. పారిశ్రామికవృద్ధి ఒక్కటే ఉపాధి హామీ ఇవ్వదని ఈ వైరుధ్యం స్పష్టంచేస్తోంది. ఇక చండీగఢ్ మేఘాల రాష్ట్రాలు 6శాతం నిరుద్యోగిత రేటుతో ఉన్నాయి. చండీఘఢ్ కేంద్రపాలిత ప్రాంతం, మేఘాలయలు పలు సవాళ్లున్నాయి. అక్కడి సేవా రంగాలు పూర్తిస్థాయిలో ఉపాధి కల్పించలేకపోతున్నాయి.

## వారం - వర్జ్యం

**తేది : 06-12-2024, శుక్రవారం**
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయనం,
హేమంత ఋతువు, శుక్లపక్షం,
పంచమి మ.12.08
శ్రవణం సా.5.17
వర్జ్యం : రా.9.13-10.47
దు.ఉ.8.46-9.31, 2) మ.12.29-1.14
శుభసమయం : ఉ.9.30-10.15,
సా.6.00-7.00
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం :** పెట్టుబడులకు తగిన సహాయం లభిస్తుంది. సన్నిహితుల నుండి ధన లాభాలు పొందుతారు.

**వృషభం :**స్థిరాస్తి వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదుర్చుకుంటారు. వస్తు కొనుగోలు.

**మిథునం:** ఇంటర్వ్యూలు, పోటీ పరీక్షలలో విజయం సాధిస్తారు. వృత్తి, వ్యాపారాలు లాభిస్తాయి.

**కర్కాటకం :** గణితంలోని లోపాలను వెలుగు చూస్తాయి. ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు పొందుతారు.

**సింహం:** వృద్ధాశ్రమలు వాటి నిర్వహణ బాధ్యతలను చేపట్టవలసి వస్తుంది. శ్రమ ఫలిస్తుంది.

**కన్య :** చట్టపరమైన చిక్కుల నుండి బయట పడగలుగుతారు. రాజకీయ రంగాలలో ప్రోత్సాహం లభిస్తుంది.

**తుల :** అనుమానాలు ఎప్పటికప్పుడు నివృత్తి చేసుకోవడం మంచిది. పూర్వపు మిత్రుల కలయిక.

**వృశ్చికం:** నూతన భాషలను అభ్యసించాలనుకునే మీ అభిలాష నెరవేరుతుంది. వాహన సౌఖ్యం.

**ధనుస్సు:** రాజకీయవేత్తల తోటి పరిచయాలు ఉపకరిస్తాయి. చర్చలు ఫలవంతంగా సాగుతాయి.

**మకరం:** కాగల కార్యం గంధర్వులే తీర్చారన్న విధంగా ఒక పని అనాయాసంగా సానుకూల పడుతుంది.

**కుంభం:** కొత్త పరిశ్రమలు, సంస్థలు ప్రారంభిస్తారు. గృహనిర్మాణ ఆలోచనలు కలిసి వస్తాయి.

**మీనం :** సంఘంలో గౌరవం, పలుకుబడి పెరుగుతుంది. నూతన పెట్టుబడులకు ఎక్కువ ప్రాముఖ్యత నిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

06-12Pg3exHMNWJQE.qxd OK:06-12Pg3exHMNWJQE.qxd 1/1/02 6:13 AM Page 1



# గన్నవరం విమానాశ్రయంలో బుల్లెట్ల కలకలం

**గన్నవరం, డిసెంబర్ 5, ప్రభాతవార్త :** ప్రశాంతంగా ఉండే గన్నవరం విమానాశ్రయంలో ఓప్రయాణికుడి వద్ద గురువారం తుపాకీ తూటాలు పట్టుబడటం కలకలం సృష్టించింది. గన్నవరం సిఐ బి.వి.శివప్రసాద్ కధనం ప్రకారం గురువారం ఉదయం గన్నవరం నుండి న్యూఢిల్లీ వెళ్ళేందుకు విమానాశ్రయానికి వచ్చిన ఓయువకుడి బ్యాగ్ తనిఖీ చేయగా అందులో రెండు బుల్లెట్లు ఉండటాని న్ విమానాశ్రయంలోని తనిఖీ సిబ్బంది గుర్తించారు. వెంటనే అతనిని అదుపులోకి తీసుకుని విమానాశ్రయం భద్రతాధికారులకు అప్పగించారు. విమానాశ్రయం భద్రతాధికారులు గన్నవరం పోలీసులకు సమాచారం అందించి పట్టుబడిన యువకుడిని, బుల్లెట్లను గన్నవరం పోలీసులకు అప్పగించారు. సదరు యువకుడిని అదుపులోకి తీసుకున్న గన్నవరం పోలీసులు విచారించగా యువకుడు విజయవాడలోని కెఎల్. యునివర్శిటీలో బిటెక్ కంప్యూటర్ సైన్స్ రెండవ సంవత్సరం చదువుతున్న ఆర్యగా నిరా ్ధరించారు. ఆర్య వివరాలను ఆరా తీయగా హర్యానా కు చెందిన ఆర్య తండ్రి హర్యానాలోని ఓబ్యాంకులో సెక్యూరిటీ సిబ్బందిగా విధులు నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. తన తండ్రికి గన్ లైసెన్స్ ఉందని, తన తండ్రి బ్యాగును తాను తీసుకురాగా అందులో బుల్లెట్‌లు ఉన్న విషయం తనకు తెలియదని ఆర్య పోలీసుల విచారణలో వెల్లడించారు. తుపాకీ లైసెన్స్ లేని వ్యక్తులు తూటాలు కలిగి ఉండటం నేరం కాబట్టి ఆర్యపై అక్రమ ఆయుధాల కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా పట్టుబడిన రెండు బుల్లెట్‌లు రెండు వేర్వేరు తుపాకీలలో వినియోగించేవి కావటంతో పోలీసులు ఈకేసును లోతుగా విచారిస్తున్నారు.



విమానాశ్రయంలో విద్యార్థి వద్ద పట్టుబడిన బుల్లెట్‌లు

కృష్ణాజిల్లా గన్నవరం మండలం సూరంపల్లి గ్రామంలోని ఓగోదాములో అక్రమంగా నిలువ ఉంచిన 550 బస్తాలు(255 క్వింటాళ్ళు) రేషన్ బియ్యాన్ని గన్నవరం సిఐ శివప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసులు గురువారం పట్టుకున్నారు. గ్రామంలోని ఓగోదాములో రేషన్ బియ్యం నిలువ చేసారన్న సమాచారం మేరకు పోలీసులు దాడి చేసి పట్టుకున్నారు.



గంజాయిని స్వాధీనం చేసుకున్న అధికారులు, శ్రీకాళహస్తి సబ్‌డివిజన్ పోలీసులు

# పుణ్యక్షేత్రంలో గంజాయి బ్యాచ్‌పై దాడి

## 17 మంది అరెస్టు

## 32 కిలోల గంజాయి స్వాధీనం

**శ్రీకాళహస్తి,డిసెంబర్ 5 ప్రభాతవార్త** గంజాయిని అరకు,పాడేరు నుంచి తిరుపతి మీదుగా రవాణా చేస్తున్న గంజాయి బ్యాచ్‌పై గంజాయి టాస్క్‌ఫోర్సు బృందాలు దాడులు జరిపి 17 మందిని అదుపుతీసుకొని వారి నుంచి 32 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పి సుబ్బరాయుడు గురువారం తెలిపారు. మూడు వేర్వేరు ప్రాంతాల్లో ఆకస్మిక దాడులు జరిపి స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. శ్రీకాళహస్తి ఒకటవ పోలీసుస్టేషన్ సమీపాన గల బృందమ్మ కాలనీ వద్ద,శ్రీకాళహస్తి ఒరెండవ పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలోని రాజీవ్ నగర్ పనస కోన సమీపంలో తొట్టంబేడు పోలీసు స్టేషన్ పరిధిలోని పెద్దకనపర్తి గ్రామం స్వర్ణముఖి వంతెన వద్ద కలసి 17 మందిని ఆరెస్టు చేసి 32కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పి తెలిపారు. తిరుపతిజిల్లా ఎస్పి సుబ్బరాయుడు జిల్లాలో గంజాయి బ్యాచ్‌పై నిఘా ఏర్పాటు చేసారు. ఆయన ఆదేశాల మేరకు శాంతి భద్రతల ఆదనపు ఎస్పి రవిమరోహాచారి పర్యవేక్షణలో శ్రీకాళహస్తి డివైయస్పి నరసింహామూర్తి శ్రీకాళహస్తి పోలీసు డివిజన్ పరిధిలోని డి.గోపి,వెంకటేశ్వర్లు, తిమ్మయ్య, రవినాయక్‌లతో ప్రత్యేకంగా మూడు బృందాలుగా పంపి నిషేధిత గంజాయి విక్రేతలపై నిఘా పెట్టి శ్రీకాళహస్తి పరిసరాల్లో దృష్టిసారించారు.ఇప్పటికే గంజాయిని రవాణా చేసే వారిపై,అమ్మేవారిపై కఠిన చర్యలు తీసుకున్నట్లు ఎస్పి వివరించారు. నాత నేరస్తులపై కూడా నిఘా ఉంచి గంజాయి కేసులున్న వారిపై పిడి ఆక్టు నమోదు చేసి చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు.ప్రత్యేక బృందాల్లో సిఐలతో పాటు ఎస్ఐ ఎల్ సుధాకర్‌రెడ్డి, సిబ్బంది జే.హేమాద్రి, శంకరయ్య, పి.ప్రసాద్, కే.బాలకృష్ణ, ఈ గంగాధరమ్ భరత్, హరీష్, నాగభూషణం, బాబు, నరేష్, ప్రవీణ్‌లు బృందాలుగా ఏర్పడి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసారు.వారు పకడ్బందీగా నిఘా వేసి పట్టుకున్నారు. గంజాయి కేసులో అరెస్టు చేసిన వారి వివరాలు ఇలా ఉన్నట్లు ఎస్పి తెలిపారు. గొడ్ల గుంట సాయి సందీప్(21), పులకుల జశ్వంత్(20), గాది గణేష్(24), కుంచాల నాగరాజు(21), సొంగుల అనంత్‌రామ్(29), ఇసకమట్ల మనోజ్‌కుమార్(19), కనుకూరు తేజ(26), షక్ వసీం(24), ఎలిరిహేమంత్ (24), కోంబేటి రాజా(20), పెనమల రాజు(20), బత్తిని కుమార్ రాజ(26), ఆవల ఆకాష్(24),కారణి సాయికుమార్(24), కుప్పం శశి(20), విచాంగుల శివ అనే వైకో శివ(24),చెరుకుట్టి వంశి అనే పిట్ట కూది(22)లను అరెస్టు చేసినట్లు వివరించారు. వీరిలో శ్రీకాళహస్తికి చెందిన 14 మంది, వెంకటగిరికి చెందిన ఇద్దరు,పాడేరు జిల్లా నుంచి ఒకరిని అరెస్టు చేసినట్లు వివరించారు.

# చంద్రబాబు, లోకేష్ కన్నా పవన్ కళ్యాణ్ మంచి నాయకుడిగా ఎదుగుతారు

## ఎంపి విజయసాయిరెడ్డి

**విశాఖపట్నం, డిసెంబర్ 5, ప్రభాతవార్త:** చంద్రబాబు, లోకేష్ కంటే పవన్ కళ్యాణ్ మంచి నాయకుడిగా ఎదుగుతారని ఎంపీ విజయసాయిరెడ్డి వెల్లడించారు. ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ కాకినాడ పోర్టును కేవీ రావుకు కట్టపెట్టే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. ప్రభుత్వ రంగ పోర్టును చంద్రబాబు ప్రైవేట్ పరం చేశారని అన్నారు. కాకినాడ పోర్టు వ్యవహారంపై 1997 నుంచి సిబిఐతో దర్యాప్తు జరిపించాలని విజయ సాయి రెడ్డి డిమాండ్ చేశారు. సంక్షేమ పథకాలు అమలు చేయకుండా ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చంద్రబాబు నాయుడు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. చంద్రబాబు తనపై లుక్ అవుట్ నోటీసు ఇవ్వాల్సిన అవసరం లేదని విజయసాయిరెడ్డి స్పష్టం చేశారు. తాను విదేశాలకు వెళ్లాలంటే సిబిఐ కోర్టు అనుమతి ఇవ్వాలని, ఆ మాత్రం తెలుసుకోకుండా చంద్రబాబు తనపై లుకౌట్ నోటీస్ ఇవ్వడం హాస్యాస్పదంగా ఉందని విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. తన ఇమేజ్ను దెబ్బతీయడానికి చంద్రబాబు కుట్ర చేస్తున్నారని విజయసాయిరెడ్డి ఆరోపించారు. . జగన్మోహన్ రెడ్డి పై పగతో ఆయనపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని విజయసాయిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.

# అమరావతి నిర్మాణానికి మంత్రాలయం పీఠాధిపతి విరాళం

- రూ.50 లక్షల చెక్కు సిఎంకు అందజేత
- చంద్రబాబు,లోకేష్‌కు ప్రత్యేక ఆశీర్వచనాలు

**మంత్రాలయం,డిసెంబర్ 5,ప్రభాతవార్త:** ఏపిరాష్ట్ర రాజధాని నగరమైన అమరావతి నిర్మాణానికి మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు గురువారం రూ.50 లక్షల విరాళం అందించారు. అమరావతిలోని సిఎంక్యాంపు కార్యాలయంలో పీఠాధిపతి సిఎం చంద్రబాబునాయుడిని ప్రత్యేకంగా కలిసి ఈ విరాళం నగదు చెక్కును అందజేశారు. అమరావతి నిర్మాణంలో తమ వంతు సాయంగా ఈవిరాళం అందించినట్లు పీఠాధిపతి తెలియజేశారు.అనంతరం సిఎం చంద్రబాబు,మంత్రి నారాలోకేష్‌కు శ్రీ రాఘవేంద్రస్వామి మొమెంటోలను అందజేశారు. పట్టువస్త్రాలు,పరిమళ ప్రసాదం,ఫల,పుష్ప,మంత్రాక్షితలతో ప్రత్యేకంగా ఆశీర్వదించారు.వీరివెంట ఏఏఓ మాధవశెట్టి,అసిస్టెంట్ మేనేజర్ ఐపి నరసింహామూర్తి తదితరులు ఉన్నారు.



చెక్కును చంద్రబాబుకు అందిస్తున్న పీఠాధిపతి

# నేడు ఒడిశాకు ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, డిసెంబర్ 05, ప్రభాత వార్త:** ప్రస్తుత పండుగల సీజన్ లో ప్రయాణీకులరద్దీని దృష్టిలో ఉంచుకుని తెలుగు రాష్ట్రాల నుంచి వివిధప్రాంతాలకు వెళ్లే ప్రయాణీకుల సౌకర్యార్థం దక్షిణ మధ్య రైల్వే ఈనెల 06 నుంచి పండుగ ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. డిసెంబర్ 06,13, 20,27 తేదీల్లో సికింద్రాబాద్ నుంచి బరంపురంకు బయలుదేరే నెంబర్ 07027 ప్రత్యేక ఎక్స్ ప్రెస్ ప్రతి శుక్రవారం రాత్రి 07 15 గంటలకు సికింద్రాబాద్ నుంచి బయలుదేరి, శనివారం మధ్యాహ్నం 0245 గంటలకు బరంపురం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో బరంపురం నుంచి సికింద్రాబాద్ వెళ్ళే నెంబర్ 07028 ప్రత్యేక ఎక్స్ ప్రెస్ డిసెంబర్ 07,14,21,28 తేదీల్లో శనివారం సాయంత్రం 0445 గంటలకు బరంపురం నుంచి బయలుదేరి, ఆదివారం ఉదయం 1135 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది.

# 14 నుండి సాగునీటి సంఘాలకు ఎన్నికలు

## మంత్రి నిమ్మల రామానాయుడు



**సచివాలయం,డిసెంబరు5,ప్రభాతవార్త:** ఈ నెల 14 నుండి సాగునీటి సంఘాలకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డా.నిమ్మల రామానాయుడు తెలిపారు. గురువారం రాష్ట్ర సచివాలయం పబ్లిసిటీ సెల్లో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ వ్యవసాయం, రైతాంగమే రాష్ట్రానికి ప్రాణం అనే ఉద్దేశ్యంతో ప్రతి నీటి బొట్టును ఒడిసిపట్టి, చివరి ఎకరం వరకూ సాగు నీరు అందజేయాలనే లక్ష్యంతో సాగునీటి సంఘాలను పునరుద్దరించాలనే నిర్ణయాన్ని ప్రభుత్వం తీసుకోవడం జరిగిందన్నారు. సాగునీటి సంఘాలకు మూడు అంచెల్లో ఎన్నికలు జరుగుతాయని, తొలి రోజు సాగునీటి సంఘాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులను, రెండో రోజు డిస్ట్రిబ్యూషన్ కమిటీకు, మూడో రోజు ప్రాజెక్టు కమిటీలకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందన్నారు. సేవా దృక్పధంతో పనిచేసే వ్యక్తులు ఈ సంఘాలకు ప్రతి నిధులుగా ఉండటం ఎంతో అవసరమని, అటు వంటి ఎన్నికల్లో ఎటు వంటి వర్గ, పార్టీ పోరు లేకుండా సాధ్యమైనంత మేర ఏకగ్రీవంగా ప్రతి నిధులను ఎన్నుకోవాలని అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. దేశానికి వెన్నెముఖ అయిన రైతాంగం సంక్షేమాన్ని కాంక్షిస్తూ 2015 లో తమ ప్రభుత్వం సాగునీటి సంఘాలను ఏర్పాటు చేసి ఎన్నికల ద్వారా ప్రతి నిధులను ఎన్నుకోవడం జరిగిందన్నారు. అయితే గత ప్రభుత్వం వాటి విలు వను గుర్తించకుండా 2020లో సాగు నీటి సంఘాలను అన్నింటినీ రద్దు చేయడం జరిగిందన్నారు. రైతులు, వ్యవసాయం పై గత ప్రభుత్వానికి ఉన్న నిర్లక్ష్యదోరణికి ఇది నిదర్శనం అన్నారు. గత ప్రభుత్వం సాగు నీటి పారుదల ప్రాజెక్టుల నిర్వహణకు ఎటు వంటి నిధులు విడుదల చేయకుండా ప్రాజెక్టులను అన్నింటినీ గాలికి వదిలేసిందన్నారు. ఫలితంగా గుండ్లకమ్మ, పులిచింతల, అన్నమయ ప్రాజెక్ట్ గేట్లు కొట్టుకు పోవడం జరిగిందన్నారు. ఈ మద్య రైవస్ కెనాల్ గేటు కూడా కొట్టుకు పోయినట్లు ఆయన తెలిపారు. అటు వంటి పరిస్థితులు తిరిగి పునరావృతం కాకుండా ఉండేందుకై తమ ప్రభుత్వం సాగునీటి ప్రాజక్టుల నిర్వహణకు అత్యధిక ప్రాధాన్యత నిస్తున్నట్లు ఆయన తెలిపారు.

# రైల్వే ఎన్నికల్లో రెండవ రోజు 83.94 శాతం పోలింగ్

**గుంతకల్లు రైల్వే, ప్రభాతవార్త, డిసెంబర్ 5:** తెలుగు రాష్ట్రాలతో సహా, దక్షిణ మద్య రైల్వే జోన్ పరిధిలో రైల్వే కార్మిక సంఘాల గుర్తింపుకై జరుగుతున్న ఎన్నికల రెండవ రోజు పోలింగ్ ముగిసే సమయానికి 83.94 శాతంగా నమోదైంది. గురువారం సాయంత్రం పోలింగ్ ముగిసే సమయానికి అత్యధికంగా పోలింగ్ నమోదై గత రికార్డులను బ్రేక్ చేసింది. ఎపి, తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ రాష్ట్రాల పరిధిలోని దక్షిణ మద్య రైల్వే జోన్ పరిధిలో మొత్తం 10 డివిజన్‌లలో మొత్తం 170 పోలింగ్ కేంద్రాలలో 78,293 మంది ఓటర్లకుగాను, తొలిరోజు 41,342 మంది ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకోగా, రెండవరోజు పోలింగ్ ముగిసే సమయానికి అదనంగా 24,529 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడంతో 83.94శాతం పోలింగ్ నమోదైంది. రైల్వే జిఎం కార్యాలయంలో 2,584 ఓట్లు పోల్ కాగా, సికింద్రాబాద్ డివిజన్‌లో 16,626 ఓట్లు, హైదరాబాద్ - 5,480, విజయవాడ - 15,117, గుంతకల్లు డివిజన్ -11992 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడంతో 83.51 శాతం రికార్డు అయింది. గుంటూరు - 3,954, నాందేడ్ - 4,294, తిరుపతి వర్క్ షాప్ -1,275, గుంటుపల్లి వర్క్ షాప్ - 1,902, లాలాగూడ వర్క్‌షాప్ - 2,644, చొప్పున మొత్తం రెండు రోజులకు కలిపి 65,871 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడంతో ఓటింగ్ శాతం 83.94గా నమోదైంది.

# రాష్ట్రంలో ఆందోళనలు సృష్టించేందుకు జగన్ కుట్ర: యనమల రామకృష్ణుడు

**విజయవాడ డిసెంబర్ 5 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రజా సమస్యలపై ఆందోళనలకు జగన్ పిలుపునివ్వడం హాస్యస్పదమని తెదేపా సీనియర్ నేత, మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు అన్నారు. ఆయన గత అయిదేళ్ళలో అనేక అవినీతి,అక్రమాలతో పాలన చేసి,ప్రజల చీత్కారంతో కనీసం విపక్షనేతగా కుడా నిలవలేకపోయారన్నారు.గత ప్రభుత్వంలో చోటు చేసుకున్న తప్పిదాలను ప్రస్తుత ప్రభుత్వానికి ఆయన బదిలీ చేయాలనకుంటున్నారని విమర్శించారు. ఖజానాను ఖాళీ చేసిన జగన్. అధికారం లేకుండా ఉండలేకపోతున్నట్లుందని వ్యాఖ్యానించారు. అరాచక పాలనను కొద్ది నెలల క్రితమే ప్రజలు తిరస్కరించారని ఈ విషయాన్ని జగన్ గుర్తించాలని యనమల హితవు పలికారు. వైకాపా ప్రభుత్వంలో పడిన అష్టకష్టాలను ప్రజలు ఇంకా మర్చిపోలేదని యనమల అన్నారు. వైకాపా ఆందోళనలతో రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్య సృష్టించేందుకు జగన్ కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. గతంలో చెన్నారెడ్డి పాలనలో ఇలాగే చేసిన అనుభవం వైఎస్ఆర్ కుటుంబానికి ఉందని గుర్తుచేశారు.

# కాకినాడ సెజ్, పోర్టు ఆక్రమణ కేసులో జగన్‌ను ఎ1గా చేర్చాలి

## - ఆనం వెంకటరమణారెడ్డి



**విజయవాడ డిసెంబర్ 5 ప్రభాతవార్త ప్రతినిధి:** కాకినాడ సెజ్ , పోర్టు ఆక్రమణ కేసు ఎఫ్ఐఆర్‌లో వైకాపా అధ్యక్షుడు జగన్‌ను ఏ1గా చేర్చాలని రాష్ట్ర ఆక్వా కల్చర్ అథారిటీ ఛైర్మన్ ఆనం వెంకటరమణారెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు సీఐడీని ఆయన కోరారు. తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆనం మాట్లాడారు. 8320 ఎకరాల కాకినాడ సెజ్‌ను వైకాపా నేతలు దోపిడీ చేశారన్నారు. వాటాదారుగా ఉన్న కేవీ రావును అన్నివిధాలా బెదిరించి 4వేల ఎకరాల భూమిని అప్పనంగా కొట్టేశారని ఆరోపించారు. దేశంలో ఎక్కడా ఎకరా రూ.29వేలకు దొరకని భూమి జగన్ వర్గీయులకు కాకినాడ సెజ్‌లో ఎలా దొరుకు తుందని నిలదీశారు. ప్రముఖ కన్సల్టెంట్ రోహిత్ చతుర్వేది ఇచ్చిన నివేదిక ప్రకారం ఇక్కడ ఎకరా రేటు రూ.50 లక్షల పైచిలుక ఉందన్నారు. రూ.2 వేల కోట్ల రూపాయల విలువైన కేవీరావు వాటా భూమిని రూ.12కోట్లు ఇస్తామని చెప్పి కొట్టేశారన్నది సుస్పష్టమని చెప్పారు. చెక్ రూపంలో ఇచ్చిన రూ.12 కోట్లు కూడా 6 నెలల తర్వాత బ్యాంకులో జమ చేసుకోమనటాన్ని దోపిడీ? దొంగతనమనాలా అని నిలదీశారు.

# 7న మెగా పేరెంట్స్, టీచర్స్ మీట్

## హాజరుకానున్న సిఎం చంద్రబాబు

**విజయవాడ,డిసెంబరు5,ప్రభాతవార్తప్రతినిధి:** తల్లిదండ్రుల సహకారం, భాగస్వామ్యంతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపర్చాలనే ఉద్దేశంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 45,094 ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో ఒకే సారి ఈ నెల 7 వ తేదీన భారీ తల్లిదండ్రుల ,ఉపాధ్యాయుల సమావేశం (మెగా పేరెంట్ - టీచర్ మీట్ )ను నిర్వహించనున్నట్లు రాష్ట్ర విద్యా శాఖ కార్యదర్శి కోన శశిధర్ తెలిపారు. బాపట్ల మున్సిఫల్ హై స్కూల్ లో జరిగే కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రినారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ హాజరు అవుతారన్నారు. తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు, సంబంధిత పాఠశాలల్లో చదివిన ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, పాఠశాల నిర్వహణ కమిటీ సభ్యులు, దాతలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ సూచనల మేరకు మెగా పేరెంట్ - టీచర్ మీట్ ను నిర్వహించనున్నట్లు తెలిపారు. విద్యార్థులను పెద్ద ఎత్తున ప్రభుత్వ పాఠశాలలకు ఆకర్షించే విధంగా ప్రైవేటు పాఠశాలల కంటే ఉత్తమంగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఈ మెగా పేరెంట్ - టీచర్ మీట్ ను నిర్వహిస్తున్నా మన్నారు. ఇటు వంటి కార్యక్రమాన్ని ఇప్పటికే చిన్న రాష్ట్రమైన డిల్లీలో నిర్వహించడం జరిగిందని, పెద్ద రాష్ట్రాల్లో తొలిసారిగా ఆంధ్రప్రదేశ్ లోనే నిర్వహించడం జరుగుచ ఎన్నదన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు మరియు విద్యా ప్రమాణాలను పెద్ద ఎత్తున మెరుగు పర్చాలనే లక్ష్యంతో మౌలిక వసతులు మరియు విద్యా ప్రమాణాల ఆధారంగా ప్రతి పాఠశాలకు స్టార్ రేటింగ్ ఇచ్చే కార్యక్రమాన్ని రాష్ట్రంలో వినూత్నంగా అమలు చేయనున్నట్లు ఆయన తెలిపారు. 05 స్టార్ రేటింగ్ విధానాన్ని ప్రతి పాఠశాలలో అమలు పరుస్తామని, ప్రతి పాఠశాలకు తొలుత ప్రకటించిన స్టార్ రేటింగ్ క్రమంగా ఏడాదికి ఏడాది వృద్ధి అయ్యే విధంగా ఆయా పాఠశాలల్లో మౌలిక వసతులు మరియు విద్యా ప్రమాణాలను మెరుగుపరుస్తూ గరిష్టంగా 5 స్టార్ రేటింగ్ లోకి అన్ని ప్రభుత్వ పాఠశాలలను తీసుకువెళ్లేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ నెల 7 వ తేదీన ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు రాష్ట్ర వ్యాప్తంగా నున్న 45,094 ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో ఈ మెగా పేరెంట్ - టీచర్ మీట్ ను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో 35,84, 621 మంది విద్యార్థులు, 71,60,000 మంది తల్లి దండ్రులు, 1,88,266 మంది ఉపాధ్యాయులు, 50 వేలకు పైగా ప్రజా ప్రతినిధులు వివిధ పాఠశాలల్లో పాల్గొంటారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రితో పాటు ఇతర మంత్రివర్యులు, పార్లమెంట్ సభ్యులు, శాసన మండలి సభ్యులు, శాసన సభ్యులు, మేయర్లు, మున్సిపల్ చైర్మన్లు, కార్పొరేటర్లు, జెడ్పీ చైర్మన్లు, ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు, సర్పంచులు తదితర ప్రజాప్రతినిధులు తమ తమ దగ్గరలో ఉన్న పాఠశాలలో పాల్గొంటారన్నారు.

# ఉమ్మడి తూర్పు-పశ్చిమగోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికకు 92.62శాతం పోలింగ్

## - రిటర్నింగ్ అధికారి, కాకినాడ కలెక్టర్ షణ్మోహన్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, డిసెంబర్ 5, ప్రభాతవార్త:** ఉమ్మడి తూర్పుగోదావరి-పశ్చిమగోదావరి జిల్లాల పరిధిలోని ఆరు జిల్లాల్లో ఉన్న 16,737 మంది ఉపాధ్యాయ ఓటర్ల నిమిత్తం 116 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని గురువారం నిర్వహించిన ఎన్నికల్లో 92.62శాతం మంది ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు. పోలింగ్ ముగిసిన అనంతరం పోలింగ్ సిబ్బంది బ్యాలెట్ బాక్సులను సురక్షితంగా కాకినాడ జేఎన్టీయూ, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సెంట్రల్ లైబ్రరీ వద్ద ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌కు తరలించడం జరుగుతుందన్నారు. డిసెంబర్ 9న ఓట్ల లెక్కింపు అనంతరం ఫలితాలు వెల్లడి చేయడం జరుగుతుందని తెలిపారు. ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పూర్తి బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు కంట్రోల్ రూమ్ నుంచి నిరంతరం ఓటింగ్ సరళిని పర్యవేక్షించడం జరిగిందని తెలిపారు. పిఠాపురం, శంఖవరం మండలాల ఉమ్మడి తూర్పు- పశ్చిమగోదావరి జిల్లాల ఉపాధ్యాయ నియోజకవర్గ ఎన్నికలకు సంబంధించి కాకినాడ జిల్లా పిఠాపురం, శంఖవరం మండలాల పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లును ఓటింగ్ ప్రక్రియను తూర్పు-పశ్చిమ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు కె.హర్షవర్ధన్ పరిశీలించారు. కాకినాడ కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌ను తూర్పు-పశ్చిమ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, కాకినాడ జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకట్రావు సందర్శించి ఓటింగ్ సరళిని పర్యవేక్షించారు. కాకినాడ జిల్లాలో 22 పోలింగ్ కేంద్రాల్లో 3,418 ఓటర్లకు గానూ 3,118 మంది ఓటు హక్కును వినియోగించుకోగా 91.22 శాతం పోలింగ్ నమోదైందన్నారు. తూర్పుగోదావరి జిల్లాలో 20 పోలింగ్ కేంద్రాల్లో 2,990 మంది ఓటర్లకు గానూ 2,753 మంది ఓటు హక్కు వినియోగించుకోగా 92.07శాతం పోలింగ్ నమోదైందన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 22 పోలింగ్ కేంద్రాల్లో 3,296 ఓటర్లకు గానూ 3,138 మంది ఓటు హక్కు నియమించుకోగా 95.21 శాతం పోలింగ్ నమోదైందని తెలిపారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో 12 పోలింగ్ కేంద్రాల్లో మొత్తం 637 మంది ఓటర్లకు గానూ 565 మంది ఓటుహక్కు వినియోగించుకోగా 88.70 శాతం పోలింగ్ నమోదైందని పేర్కొన్నారు. పశ్చిమగోదావరి జిల్లాలో 20 పోలింగ్ కేంద్రాల్లో మొత్తం 3,729 ఓటర్లకు 3,484 మంది ఓటు హక్కు వినియోగించుకోగా 93.43శాతం పోలింగ్ నమోదైందన్నారు. ఏలూరు జిల్లాలో 20 పోలింగ్ కేంద్రాల్లో మొత్తం 2,667 ఓటర్లకు గాను 2,444 మంది ఓటు హక్కు వినియోగించుకోగా 91.64 శాతం పోలింగ్ నమోదైందన్నారు. మొత్తం ఉమ్మడి తూర్పుగోదావరి- పశ్చిమగోదావరి జిల్లాలో 116 పోలింగ్ కేంద్రాల్లో 16,737 మంది ఓటర్లకు 15,502 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారన్నారు.



# దివ్యాంగులకు ఉచితంగా త్రిచక్ర వాహనాలు

**విజయవాడ డిసెంబర్ 05 ప్రభాతవార్త ప్రతినిధి:** దివ్యాంగులకు ఏపీ ప్రభుత్వం ఉచితంగా త్రిచక్ర వాహనాలను అందిస్తుంది.వారికి 100 శాతం రాయితీతో త్రిచక్ర వాహనాలు అందించాలని నిర్ణయించింది.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దివ్యాంగుల సంక్షేమం పై దృష్టి సారించింది. ఈ ఏడాది 1750 మందికి త్రిచక్ర వాహనాలు అందిం చడంతోపాటు ఏటా ఇదే స్థాయిలో అర్హులను ఎంపిక చేసి ఉచితంగా పంపిణీ చేయాలని నిర్ణయించింది. త్రిచక్ర వాహనాల పంపిణీకి దివ్యాంగుల అర్హతలను ప్రభుత్వం నిర్ధారించింది. డిగ్రీ ఆపై ఉన్నత విద్య అభ్యసించే విద్యార్థులకు కనీసం ఏడాదికి పైబడి స్వయం ఉపాధి రంగంలో ఉన్నవారికి ఎంపికలో తొలి ప్రాధాన్యం ఇవ్వనున్నారు. 70 శాతం అంతకంటే ఎక్కువ వైకల్యం ఉన్నవారు అర్హులు 18-45 ఏళ్ల మధ్య ఉన్నవారికి అందిస్తారు. రూ. 3 లక్షలలోపు ఆదాయ పరిమితి ఉండాలి. ఇప్పటికే దీనికి ముఖ్య మంత్రి చంద్రబాబు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.దీంతో సంబంధిత అధి కారులు ప్రతి పాద నలు సిద్ధం చేసి ఆర్థికశాఖకు నివేదిం చారు. ఓటాన్ ఎకౌంట్ బడ్జెట్ నుంచి నిధులు విడుదలైన వెంటనే తదుపరి చర్యలు తీసుకో నున్నారు. 20 24-25 ఏడాదికి, నియోజకవర్గానికి 10మంది చొప్పున 1740 మంది దివ్యాంగులకు త్రిచక్ర వాహనాలు అందించనున్నారు. ఒక్కో వాహనం ఖరీదు రూ.లక్ష వరకు ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. మొత్తం వాహనాల పంపిణీకి రూ.17.50 కోట్ల వ్యయం అవుతుందని ప్రాథమికంగా నిర్ధారించారు. ప్రభుత్వం నుంచి అనుమతి లభించిన వెంటనే టెండర్ల ప్రక్రియ నిర్వహించి నాలుగు నెలల్లో లబ్ధిదారులను ఎంపిక చేసి పంపిణీ చేసేలా అధికారులు కసరత్తు చేస్తున్నారు. త్రిచక్ర వాహనాలకు సంబంధించి భారీగా డిమాండ్ ఉంది.



త్రిచక్ర వాహన నమూనా

# వైఎస్సార్సీ నేతలకు వ్యవసాయంపై చర్చించే ధైర్యం ఉందా?: అచ్చెన్నాయుడు

**విజయవాడ డిసెంబర్ 5 ప్రభాతవార్త ప్రతినిధి:** వ్యవసాయంతో పాటు అనుబంధ సంస్థలను వైకాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నాశనం చేసిందని మంత్రి అచ్చెన్నాయుడు ఆరోపించారు. వ్యవసాయ రంగాన్ని గాడిలో పెట్టేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. వ్యవసాయంపై చర్చకు వచ్చే ధైర్యం వైకాంగ్రెస్‌పార్టీ నేతలకు ఉందా? అని ప్రశ్నించారు. గతంలో ధాన్యం సేకరించి రైతులకు డబ్బులు ఇచ్చే పరిస్థితి లేదని ఇప్పుడు ప్రకృతి విపత్తులు, తుపానులకు దెబ్బతిన్న ధాన్యాన్ని సైతం కూటమి ప్రభుత్వం సేకరిస్తోందన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా కూటమి ప్రభుత్వం అండగా ఉంటుం దని మంత్రి భరోసా ఇచ్చారు. వ్యవసాయానికి గత అయిదేళ్ళ జగన్ చేసిందేమి లేదన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రహదారులు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
NIT No.200/EE/R&B/VZM/2024-25, తేది: 04.12.2024
విజయనగరం జిల్లాలో (అర్ & బి) డివిజను పరిధిలో కలెక్టర్ ఆఫీసు రూఫ్ ట్రీట్మెంట్ లీకులు అరికట్టుటకు ఒక పని కొరకు టెండరు పిలువబడినది. పని విలువ: రూ.7.65 లక్షలు. టెండరు స్వీకరణ కొరకు ఆఖరు తేది: 26.12.2024, సా.4.00 గం. వరకు. తదుపరి వివరాలను www.apeprocurement.gov.in లో చూడవచ్చును.
సం/- కార్యనిర్వాహక ఇంజనీరు (అర్ & బి), విజయనగరం
DIPR.No.14774/CL/Advt/1/1/2022-23, తేది: 05.12.2024

6-12Pg6exHMNWJQE.qxd:6-12Pg6exHMNWJQE.qxd 1/1/02 6:40 AM Page 1



# వైవి సుబ్బారెడ్డి కుమారుడు విక్రాంత్‌రెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్

**- కాకినాడ సెజ్, పోర్టు లాక్కొన్నారన్న కేసులో తనను బలవంతంగా ఇరికించారంటూ అభియోగం**

**విజయవాడ,డిసెంబరు 5,ప్రభాతవార్తప్రతినిధి::** కాకినాడ సెజ్, పోర్టు లాక్కొన్నారన్న కేసులో ఏ1గా ఉన్న వైవీ సుబ్బారెడ్డి కుమారుడు విక్రాంత్‌రెడ్డి హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ వ్యవహారంలో తనకు సంబంధం లేదని పిటిషన్‌లో పేర్కొన్నారు. తమతో పాటు తమ కుటుంబసభ్యులపైనా అక్రమ కేసులు పెడతామని, అరెస్టు చేసి జైలుకు పంపిస్తామని, తమ వ్యాపారాల్ని మూయించేస్తామని బెదిరించి ఆస్తులు రాయించుకున్నారని బాధితుడు కర్నాటి వెంకటేశ్వరరావు (కేవీ రావు) సీఐడీకి ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు ఆధారంగా దర్యాప్తు చేపట్టిన సీఐడీ జగన్‌మోహన్‌రెడ్డికి వరుసకు సోదరుడైన వై.విక్రాంత్‌రెడ్డి, వైఎస్సార్సీపీ ఎంపీ వి.విజయసాయిరెడ్డి, ఆయన అల్లుడి సోదరుడు, అరబిందో సంస్థ ప్రతినిధి పి.శరత్‌చంద్రారెడ్డి, పీకేఎఫ్ శ్రీధర్ అండ్ సంతానం ఎల్ఎల్‌పీ ఆడిట్ సంస్థలు, అరబిందో రియాల్టీ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్, దాని డైరెక్టర్లు, ఇతరులను ఈ కేసులో నిందితులుగా చేర్చింది. ఈ క్రమంలో కేవీరావు ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన సీఐడీ విక్రాంత్ రెడ్డిని ఏ1గా ఎఫ్ఐఆర్ లో చేర్చింది. కాకినాడ సీ పోర్ట్స్ లిమిటెడ్, కాకినాడ సెజ్‌లోని 3,600 కోట్ల రూపాయలు విలువైన వాటాలను కర్నాటి వెంకటేశ్వరరావు (కేవీ రావు) నుంచి గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో బలవంతంగా లాగేసుకున్నారంటూ సీఐడీ నమోదు చేసిన కేసులో వీరు కీలక నిందితులుగా ఉన్నారు. వాటాలు రాసివ్వకపోతే అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపిస్తామంటూ కర్నాటి వెంకటేశ్వరరావును బెదిరించి, భయపెట్టి అత్యధిక శాతం షేర్లను అరబిందో సంస్థ పరం చేశారనేది వీరిపై ప్రధాన అభియోగంగా ఉంది.

ఇప్పటికే ఈ కేసులో వైఎస్సార్సీపీ ఎంపీ విజయసాయిరెడ్డిపై ఏపీ సీఐడీ విభాగం లుక్ అవుట్ సర్క్యులర్ జారీ చేసింది. ఆయనతో పాటు ఆ పార్టీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి కుమారుడు విక్రాంత్‌రెడ్డి,

అరబిందో యజమాని పెనక శరత్‌చంద్రారెడ్డి పైనా ఎల్‌వోసీ ఇచ్చింది. వీరు ముగ్గురూ విదేశాలకు పారిపోకుండా ముందు జాగ్రత్తగా ఈ సర్క్యులర్ జారీ చేసింది. ఈ నేపథ్యంలో ముందస్తుబెయిల్ కోసం విక్రాంత్‌రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు.

# రైతుల నుండి నిరంతరంగా ధాన్యం కొనుగోలు

## సిఎం చంద్రబాబునాయుడు



పౌరసరఫరాల శాఖ ద్వారా ధాన్యం కొనుగోలు ప్రక్రియపై వర్చువల్‌గా సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి

రైతుల నుండి ధాన్యం కొనుగోలు క్రమం తప్పకుండా నిరంతరం చేపడతామని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. పౌర సరఫరాల శాఖ, వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేసి రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. చిన్నచిన్న సమస్యలు సాకుగా చూపి రైతులను ఇబ్బందులకు గురి చేస్తే ఊరుకునేది లేదన్నారు. ఉండవల్లి నివాసం నుంచి పౌరసరఫరాల శాఖ ద్వారా ధాన్యం కొనుగోలు ప్రక్రియపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించారు.వర్చువల్‌గా నిర్వహించిన ఈ సమావేశంలో 26 జిల్లాల కలెక్టర్లు, సివిల్ సప్లై శాఖ అధికారులు పాల్గొన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్, నాదెండ్ల మనోహర్, అచ్చెన్నాయుడు సీఎం చంద్రబాబుకు వివరించారు. సమావేశంలో చోటు చేసుకున్న అంశాలను సీఎంవో మీడియాకు శుక్రవారం విడుదల చేసింది. ఏ ఒక్క చోటా ధాన్యం కొనుగోలు జరగలేదన్న మాట ఉత్పన్నం కాకూడదని స్పష్టం చేశారు. అధికారులు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడానికి కూడా వెనుకాడమని హెచ్చరించారు. గత ప్రభుత్వంలో ధాన్యం కొనుగోలు సమయంలో రైతులు పడ్డ ఇబ్బందులు అన్నీఇన్నీ కావని అన్నారు. నాటి పరిస్థితులు పునరావృతం కాకుండా చక్కదిద్ది రైతుల నుండి సకాలంలో ధాన్యం కొనుగోలు చేయాలన్నారు. గత ప్రభుత్వంలో కొనుగోలు చేసిన నెలకు కూడా ధాన్యం డబ్బులు రైతులకు అందేవి కావని, కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 24 గంటల్లోపే ధాన్యం డబ్బులు రైతులు ఖాతాల్లో వేస్తున్నామని, దీన్ని పూర్తిస్థాయిలో అమలు చేస్తామని అన్నారు. ధాన్యం సంచుల సమస్యలు కూడా తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదేనన్నారు. గత ప్రభుత్వం గతేడాది 71,002 మంది రైతుల నుండి 4,43,904 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతుల నుండి కొనుగోలు చేయగా....ఈ యేడాది ఇప్పటి వరకు 1,30,580 మంది రైతుల నుండి 9,14,680 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి సకాలంలోనే డబ్బులు రైతులకు అందించామని అధికారులు వివరించారు.రాష్ట్రంలో ఇప్పటికే తొమ్మిది లక్షల 91వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి రైతులకు రూ.2,283 కోట్లు నగదు చెల్లించామన్నారు. ఇందులో రూ.2,067 కోట్లు సొమ్మును ధాన్యం విక్రయించిన రైతులకు 24 గంటల్లోనే చెల్లించినట్లు తెలిపారు. తుఫాను నేపథ్యంలో 40 రోజులపాటు జరగాల్సిన ధాన్యం కొనుగోలు ప్రక్రియ కేవలం మూడు రోజుల్లో హడావిడిగా జరుగుతున్న నేపథ్యంలో ఎదురైన సమస్యలను సమర్ధవంతంగా పరిష్కరిస్తున్నామన్నారు.

# కాకినాడ పోర్టు వ్యవహారంపై సిబిఐతో విచారణ జరిపించాలి

**- వైఎస్సార్సీ ఎంపి విజయసాయిరెడ్డి**

**విజయవాడ,డిసెంబరు 5,ప్రభాతవార్త** ప్రతినిధి: కాకినాడ పోర్టు వ్యవహారంపై 1997 నుంచి దర్యాప్తు జరిపించాలని వైకాంగ్రెస్ ఎంపీ విజయసాయి రెడ్డి డిమాండ్ చేశారు. జగన్‌తో పాటు,తనపై పగతోనే అక్రమ కేసులు పెడుతున్నారని విజయసాయి ఆరోపించారు. విజయసాయి రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా సంచలన వ్యాఖ్యలు చేశారాయన. కాకినాడ పోర్టును ఏడీబీ నిధులతో ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. ప్రభుత్వ రంగ పోర్టును చంద్రబాబు ప్రైవేటుపరం చేశారని విజయసాయి రెడ్డి ఆరోపించారు. కాకినాడ పోర్టును కేవీరావుకు కట్టబెట్టారని ఆరోపించారు. కేవీరావును దొడ్డిదారిన సీఎండీ స్థానంలో కూర్చోబెట్టారన్నారు. సంక్షేమ పథకాలు అమలు చేయకుండా ప్రజలను మభ్యపెడుతున్నారంటూ కూటమి ప్రభుత్వం విమర్శలు గుప్పించారు.

అన్యాయం జరిగితే నాలుగున్నరేళ్ల నుంచి కేవీరావు ఏం చేస్తున్నారని విజయసాయి ప్రశ్నించారు. చంద్రబాబు రాగానే ఫిర్యాదు చేయడంలో ఆంతర్యం ఏంటని ప్రశ్నించారు. చంద్రబాబు మరో నాలుగున్నరేళ్లు అధికారంలో ఉంటారన్న విజయసాయి.. తాము అధికాం లోకి వచ్చాక ఆయనకు జైలు తథ్యం అని వ్యాఖ్యానించారు. సింగపూర్‌లో బ్రోకర్ పనులు చేసే వ్యక్తి కేవీరావు అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబు, కేవీరావుపై హైకోర్టులో పరువునష్టం కేసు వేస్తానని అన్నారు విజయ సాయి. తనకు లుకౌట్ నోటీసులు ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు. తాను బయటకు వెళ్లాలంటే సీబీఐ అనుమతి అని గుర్తు చేశారు.

# ఏడుగంగమ్మల జాతరకు దక్షిణకైలాసం ముస్తాబు

## కొత్త కమిటీలు: ఏర్పాట్లలో ఉత్సాహం

**శ్రీకాళహస్తి, డిసెంబర్ 5 ప్రభాతవార్త** ఓ వైపు తుఫాను ప్రకటనలు దడపుట్టిస్తుంటే మరో వైపు జారత కమిటిలు ఏర్పాట్లులో తలమునకలై ఉన్నారు.ఈ ఏడాది కొత్త ప్రభుత్వం కొత్త అధికారులు,కొత్త జాతర కమిటిలతో యువకులు ఉత్సహాంగా పరుగులు తీస్తున్నారు. అప్పుడే రోడ్ల మీద జయరామారావు వీది, రిపబ్లిక్‌క్లబ్ వద్ద చలువు పందిళ్లు వెలిసాయి. ఈ నెల 8 రాత్రి చాటింపు కార్యక్రమాలకు సిద్దం చేస్తున్నారు. ముత్యాలమ్మగుడివీధిలో విద్యుత్ శాఖ లైన్లకు అడ్డుగా ఉన్న చెట్లను తొలగించారు.ఇప్పటికే ఏడుగంగమ్మలు నిల్చు స్థలంలో కన్నులు మిరుమిట్లు కొల్పొనట్లు ముస్తాబు చేస్తున్నారు. రంగు రంగుల పూల అలంకారాలతో ముస్తాబు చేస్తున్నారు. క్షేత్రంగా దక్షిణకైలాసంగా భాసిల్లుతున్న శ్రీకాళహస్తిలో ఏడుగంగమ్మల జాతర అత్యంత వైభవంగా నిర్వహించడానికి సన్నాహాలు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈనెల 12,13వ తేదీల్లో ఏడుగంగమ్మల జాతర అంగరంగ వైభంగా జరుగుతుంది. రాష్ట్రంలోనే శ్రీకాళహస్తి పట్టణంలో నిర్వహించే ఏడుగంగమ్మల జాతర అత్యంత ప్రసిద్ది చెందింది. ఎక్కడైనా జాతరలు వేసవికాలంలో నిర్వహించడం ఆనవాయితీ. అయితే శ్రీకాళహస్తిలో ఏడుగంగమ్మల జాతరను శీతాకాలంలో డిసెంబర్ మొదటి, లేదా రెండోవారంలో నిర్వహించడం ప్రత్యేకత. అంతేకాక జాతర అంటే మూలస్థానంలో అమ్మవారిని కొలువుదీర్చి పూజలు నిర్వహించి సంబరాలు నిర్వహించుకోవడం జరుగుతుంది. అయితే గంగాజటాధరుడు కొలువుదీరిన దక్షిణకైలాసంలో గంగమ్మతల్లి ఏడు రూపాలుగా భక్తులకు దర్శనమిస్తూ ఏడు ప్రాంతాల్లో కొలువుదీరి భక్తజన కొంగుబంగారంగా భాసిల్లుతూ కోరిన కోర్కెలుతీర్చే అమ్మవారిగా విశ్వరూపిణిగా దర్శనమివ్వడం ఈ ఏడుగంగమ్మల జాతర ప్రత్యేకత. ఏడు గంగమ్మల జాతరను ఆయా జాతర కమిటీలు ఏర్పడి పోటాపోటీగా గంగమ్మలను అలంకరించేందుకు చర్యలుతీసుకుంటున్నారు. ఈనేపథ్యంలో ఆయా జాతర కమిటీల ఆధ్వర్యంలో పట్టణంలో వివిధ ప్రాంతాల్లో గంగమ్మ కొలువుదీరే మూలస్థానాలందు ప్రత్యేకంంగా చలువపందిళ్ళు వేసి విద్యుత్ దీపాలంకరణలతో ముస్తాబుచేస్తున్నారు. అలాగే అమ్మవారు కొలువుదీరిన ఏడుగంగమ్మల ఆలయాన్ని ఇప్పటికే సర్వాంగ సుందరంగా రంగులతో తీర్చిదిద్ది ఆకర్షణీయంగా విద్యుత్ దీపాలతో వెలుగులు నింపుతున్నారు.. చలువుపందిళ్ళు వేసి భక్తులకోసం ప్రత్యేక సదుపాయాలను కల్పిస్తున్నారు. అలాగే ఆయా జాతర కమిటీల ఆధ్వర్యంలో తమ తమ గంగమ్మలను ప్రత్యేకంగా విభిన్నంగా ఉండేలా భక్తులను ఆకట్టుకునేలా చేసేందుకు అమ్మవారి వాహనాలను రూపుదిద్దుతున్నారు. ఈఏర్పాట్లతో శ్రీకాళహస్తి పట్టణంలో జాతర సంబరాలు నెలకొన్నాయి.

**జాతర చాటింపు:** ఏడుగంగమ్మల జాతర సందర్భంగా ఆదివారం అర్ధరాత్రి దాటిన తర్వాత పట్టణంలో చాటింపు వేయనున్నారు. గంగమ్మ ఆలయంలోను మరియు ముత్యాలమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. అనంతరం నగరివీధిలో ఉన్న తెట్టురాయి వద్ద పూజలు జరిపి కుంభం వేసే కార్యక్రమాలు భక్తి శ్రద్దలతో నిర్వహిస్తారు.. అనంతరం పట్టణ పురవీధుల్లో జాతర చాటింపును సంప్రదాయ పద్దతుల్లో నిర్వహిస్తారు. చాటింపు తర్వాత పట్టణం విడిచి బయటి ప్రాంతాల్లో నిద్రచేయరాదన్న సంప్రదాయాన్ని స్థానికులు పాటిస్తున్నారు.

# బిఆర్ఎస్‌పై ప్రజలకు నమ్మకం పోయింది

## మంత్రి కోమటిరెడ్డిని విమర్శించే స్థాయి బిజెపి ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డికి లేదు


## హుజూరాబాద్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ఏం మాట్లాడతారో ఆయనకే తెలీదు : మంత్రి కొండా సురేఖ

**హైదరాబాద్, డిసెంబరు 5, ప్రభాతవార్త :** తెలంగాణ ప్రజలకు బీఆర్ఎస్ పార్టీపై ఎప్పుడో నమ్మకం పోయిందని రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యానించారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డిని విమర్శించే స్థాయి బీజేపీ ఎమ్మెల్యే రాకేశ్ రెడ్డికి లేదనీ, హుజూ రాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఎప్పుడు ఏం మాట్లాడతారో ఆయనకే తెలియదని ఎద్దేవా చేశారు. గురువారం జూబ్లీహిల్స్‌లోని నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో మంత్రి కొండా బీఆర్ఎస్, బీజేపి నేతలు కాంగ్రెస్ ప్రజాప్రతినిధులపై చేస్తున్న చౌకబారు విమర్శలపై కౌంటర్ ఇచ్చారు. ప్రజల నమ్మకాన్ని పొందేందుకు కేటీఆర్ రకరకాల జిమ్మిక్కులు చేస్తూ ప్రజల ఛీత్కారాన్ని ఎదుర్కొంటున్నారనీ, బీఆర్ఎస్ అవినీతి, అక్రమాల కేసుల విషయంలో చట్టబద్ధంగానే ముందుకు వెళుతున్నామని స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ హయాంలో ఎంతో అణచివేతకు గురైనప్పటికీ ముఖ్యమంత్రి అయ్యాక ప్రతీకార చర్యలకు దిగలేదని స్పష్టం చేశారు. సీఎం ప్రతీకార చర్యలకు దిగాలని భావిస్తే బీఆర్ఎస్ హయాంలో జరిగిన అవినీతి, అక్రమాలకు అందరికంటే ముందు జైల్లో ఊచలు లెక్కించాల్సి వస్తుందని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం సాధిస్తున్న విజయాలతో కేటీఆర్‌కు శాంతి కరువైందనీ, రాజ్యాంగబద్ధంగా ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వం పడిపోతుందనడం ప్రజస్వామ్యం పట్ల కేటీఆర్‌కు ఉన్న అవగాహన లేమిని తేటతెల్లం చేస్తున్నదన్నారు. గత పదేళ్లలో యువతకు బీఆర్ఎస్ ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించకపోవడంతో వారి భవిష్యత్ అంధకారమయమైందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే వేలాదిగా ఉద్యోగాలిచ్చి యువతకు ఓ దారి చూపిందని తెలిపారు. ఇప్పటికీ బీఆర్ఎస్ పార్టీ ఉద్యోగాల పేరుతో యువతను రెచ్చగొడుతూ పబ్బం గడుపుకునే ప్రయత్నాలు చేస్తున్నదని మండి పడ్డారు. ఎర్ర చందనం వ్యాపారం చేసే బీజేపి ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డి మంత్రి కోమటిరెడ్డిని ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు హేయమైనమని మంత్రి సురేఖ పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో మంత్రి పదవిని వదులుకున్న వ్యక్తిని రారా పోరా మడచిపెట్టుకో అంటూ పరుషంగా సంబోధించడం కుసంస్కారమన్నారు. మీ అవినీతి అక్రమాలతో ఓ వైపు నిధులు లేక అప్పులు చేస్తూ ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేస్తుంటే మరోవైపు, సీఎం రేవంత్ రెడ్డి ఫ్యామిలీ దోచుకుంటున్నదని కేటీఆర్ అర్థం లేని విమర్శలు చేస్తున్నాడని వ్యాఖ్యానించారు.

ప్రతిపక్షంగా మీరిచ్చే సలహాలు, సూచనలను తప్పనిసరిగా పాటిస్తామనీ, మీరెన్ని కుట్రలు చేసినా ప్రజస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రజా ప్రభుత్వం ఐదేళ్ల కాలం పాటు సంపూర్ణంగా పాలించి రాష్ట్రాన్ని పురోగామిగా తీర్చిదిద్దుతుందని ఈ సందర్భంగా మంత్రి సురేఖ స్పష్టం చేశారు.

# విద్యార్థినుల ఆత్మహత్యలపై ఓ కార్పొరేట్ కళాశాలకు మహిళా కమిషన్ నోటీసులు

**హైదరాబాద్, డిసెంబరు 5, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఓ ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలలకు మహిళా కమిషన్ నోటీసుల జారీ చేసింది. విద్యార్థినుల వరుస ఆత్మహత్యలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ విద్యార్థుల వరుస ఆత్మహత్యలపై వివరణ ఇవ్వాలని ఆదేశించింది. ఇటీవలే హైదరాబాద్ బాచుపల్లి ఓ ప్రైవేట్ కాలేజీలో ఇంటర్ ఫస్ట్ ఇయర్ చదువుతున్న అనూష(16) అనే విద్యార్థిని ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. ఆ ఘటన మరువక ముందే మాదాపూర్‌లోని సదరు కాలేజీలో మరో విద్యార్థిని ఫ్యాన్‌కి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. ముఖ్యంగా కార్పొరేట్ కళాశాలలోనే ఇలాంటి ఘటనలు చోటు చేసుకోవడంతో ప్రభుత్వం ఆగ్రహం వ్యక్తం చేస్తుంది. ఈ నేపథ్యంలో విద్యార్థులు ఆత్మహత్య చేసుకోవడం పై మహిళా కమిషన్ సైతం ఆగ్రహం వ్యక్తం చేస్తూ సీరియస్ అయింది. అసలు ఎందుకు విద్యార్థులు బలవన్మరణాలకు పాల్పడుతున్నారో వివరణ ఇవ్వాలని తెలంగాణ మహిళా కమిషన్ సదరు కార్పొరేట్ కాలేజీలకు నోటీసులు ఇచ్చింది.



తొక్కిసలాటలో మరణించిన మహిళ(ఫైల్), చిత్రంలో భర్త పిల్లలు ఉన్నారు

# ప్రేక్షకురాలి మృతికి బాధ్యులపై కఠినచర్యలు

**పుష్ప-2 సినిమా ప్రదర్శించిన థియేటర్ వద్ద తీవ్రగందరగోళం, తొక్కిసలాట**

**హైదరాబాద్ (చిక్కడపల్లి), డిసెంబరు 5, ప్రభాతవార్త:** పుష్ప2 ప్రీమియర్ షో నేపథ్యంలో అపశ్రుతి చోటు చేసుకుంది. ఆర్‌టీసీ క్రాస్ రోడ్డులోని సంధ్య థియేటర్‌లో ఈ సినిమాను వీక్షించడానికి హీరో అల్లు అర్జున్ వచ్చారు. దాంతో ఆయనను చూసేందుకు అభిమానులు భారీ సంఖ్యలో ఎగబడ్డారు. అల్లు అర్జున్‌ను చూసేందుకు ఫ్యాన్స్ ఒక్కసారిగా ముం దుకు తోసుకుంటూ రావడంతో పోలీసులు వారిని చెదరగొట్టేందుకు లాఠీఛార్జి చేశారు. సినిమా ప్రీమియర్ షోకి.. భారీగా ఫ్యాన్స్ రావడంతో.. థియేటర్ గేట్లు మూసి ఉంచారు. ఐతే.. ఈ సినిమా చూసేందుకు అల్లు అర్జున్ రావడం, అదే సమయంలో గేట్లు తెరవడంతో.. అభిమానులు ఒక్కసారిగా ఎగబడ్డారు, దాంతో తొక్కిసలాట జరిగింది. దాంతో తొక్కిసలాట చోటు చేసుకోగా దిల్‌సుఖ్ నగర్‌కు చెందిన భాస్కర్, రేవతి, శ్రీతేజ, సాన్విక (7) ఫ్యామిలీ వచ్చింది. తొక్కిసలాటలో రేవతి (39) అక్కడికక్కడే మృతి చెందగా, ఆమె తొమ్మిదేళ్ల కుమారుడు శ్రీతేజ్ కింద పడిపోయి జనం కాళ్ల మధ్య నలిగిపోయారు. ఇద్దరూ తీవ్ర గాయాలతో స్పృహ తప్పారు. వెంటనే ఆ సమయంలో అక్కడే విధులు నిర్వహిస్తోన్న చిక్కడపల్లి ఎస్సై మౌనిక తమ సిబ్బందితో కలిసి వారికి రక్షణగా నిలిచి సీపీఆర్ చేశారు. ఆ తరువాత వారిని సమీపంలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ రేవతి మృతి చెందింది. శ్రీతేజ్ పరిస్థితి విషమంగా ఉండడంతో పోలీసులు ప్రకాశ్‌నగర్‌లోని కిమ్స్‌కు తరలించారు. కుటుంబంతో కలిసి రేవతి దిల్‌సుఖ్‌నగర్ నుంచి ఆర్టీసీ క్రాస్‌రోడ్డులోని సంధ్య థియేటర్‌కు వచ్చింది. మరికాసేపట్లో సినిమా చూస్తామనగా ఇలా అనుకోని పరిస్థితుల్లో ప్రాణాలు కోల్పోవడం విషాదకరం. తొక్కిసలాటలో మరికొందరు స్వల్పంగా గాయపడ్డారు. ఈ ఘటనపై చిక్కడపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అర్ధరాత్రి కావడంతో ఎక్కడ ఏమి జరిగిందనే వార్తలు బయటకు రాలేదు.మరోవైపు సంధ్య థియేటర్‌కు హీరో అల్లు అర్జున్ రావడంతో సుమారు 200 మంది పోలీసులను మోహరించారు. ఆర్టీసీ క్రాస్ రోడ్డు వద్ద అర్ధరాత్రి 12 గంటల సమయంలోనూ అభిమానుల కోలాహలం నెలకొంది.

**అల్లు అర్జున్ టీంపై చిక్కడపల్లి పోలీసులు కేసు నమోదు**

మహిళ మృతికి ప్రత్యక్షంగా, పరోక్షంగా కారణమైన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరుతూ తిరుపతి వర్మ నేతృత్వంలో న్యాయవాదులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. హీరో అల్లు అర్జున్‌తో పాటు డైరెక్టర్ సుకుమార్, మైత్రి మూవీ మేకర్స్‌పై కేసులు నమోదు చేయాలని కోరారు. చనిపోయిన బాధితుల కుటుంబానికి చిత్ర యూనిట్ అండగా నిలవాలని, చనిపోయిన బాధితురాలి కుటుంబానికి కోటి రూపాయల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. లేకపోతే హైకోర్టులో న్యాయపరమైన పోరాటం చేస్తామని హెచ్చరించారు.

**బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటాం: డిసిపి**

ఈ కేసుకు సంబంధించిన వివరాలను సెంట్రల్జోన్ డిసిపి అక్షాంశ యాదవ్ బుధవారం రాత్రి జరిగిన మీడియా ప్రతినిధులు సమావేశంలో వెల్లడించారు. బుధవారం రాత్రి.9.40 గంటలకు పుష్ప2 ప్రీమియర్ షోను ఆర్టీసీ క్రాస్ రోడ్ లోని సంధ్య థియేటర్లో ఏర్పాటు చేశారు. దీనికి అధిక సంఖ్యలో అభిమానులు హాజరయ్యారు. అభిమానులతో పాటు సినిమాలో నటించిన కీలక నటులు థియేటర్కు వస్తారని సమాచారం మాకు లేదని డిసీపీ వివరించారు.

కనీసం థియేటర్ యాజమాన్యం కూడా తమకు సమాచారం ఇవ్వలేదని, సమాచారం ఇవ్వకపోగా యాజమాన్యం కూడా ఎలాంటి ముందస్తు జాగ్రత్తలు తీసుకోలేదని తెలిపారు. పబ్లిక్ ను అదుపు చేసేందుకు థియేటర్ ఎంట్రీ, ఎగ్జిట్ లో ఎలాంటి ప్రైవేట్ సెక్యూరిటీని ఏర్పాటు చేయలేదని, రాత్రి 9:40 గంటలకు వ్యక్తిగత భద్రత సిబ్బందితో సంధ్యా థియేటర్ వద్దకు అల్లు అర్జున్ వచ్చారని, ఆ సమయంలో భద్రత సిబ్బంది ప్రేక్షకులను అదు పు చేసే క్రమంలో నెట్టివేయడం ప్రారంభించారని పేర్కొన్నారు. అప్పటికే థియేటర్ లోపల, బయట ప్రేక్షకులతో కిక్కిరిసిపోయి ఉందని, ఈ క్రమంలో తోపులాట జరిగిందని డిసిపి తెలిపారు. కాగా ఈ వ్యవహారంపై చిక్కడపల్లి పోలీసులకు తెలంగాణ న్యాయవాదులు ఫిర్యాదు చేశారు. మహిళ మృతి కారకులపై చర్యలు తీసుకోవాలని కోరారు. అనేక ఫిర్యాదులు వచ్చిన నేపథ్యంలో పోలీసులు ఈ కేసు నమోదు చేశారు.విలేకరుల సమావేశంలోఅదనపు డీసీపీ ఆ నంద్, చిక్కడపల్లి ఏసీపీ రమేష్‌కుమార్‌కూడా పాల్గొన్నారు.

**సంధ్య థియేటర్ ఘటనపై మైత్రీ మూవీ మేకర్స్ స్పందన**

పుష్ప2 ప్రీమియర్ షో సందర్భంగా హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్స్ లోని సంధ్య థియటర్ వద్ద తొక్కిసలాట జరగడం... రేవతి అనే మహిళ మృతి చెందడం తెలిసిందే. రేవతి కుమారుడు శ్రీతేజ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఆ బాలుడి పరిస్థితి విషమంగా ఉన్నట్టు తెలుస్తోంది. ఈ ఘటనపై పుష్ప2 చిత్ర నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ స్పందించింది. ఇది ఎంతో విషాదకర ఘటన అని, దీని పట్ల తాము చాలా బాధపడుతున్నామని వెల్లడించింది. చికిత్స పొందుతున్న బాలుడు క్షేమంగా బయటపడాలని కోరుకుంటున్నట్టు తెలిపింది. బాధిత కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని మైత్రీ మూవీ మేకర్స్ స్పష్టం చేసింది.

# అసిస్టెంట్ రిజిస్ట్రార్ భీంరాజ్ సేవలు చిరస్మరణీయం

## గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

**చేవెళ్ల, డిసెంబరు 5, ప్రభాతవార్త:** సహకార శాఖలో అసిస్టెంట్ రిజిస్ట్రార్‌గా ఉద్యోగ భాద్యతలు స్వీకరిస్తున్న డాక్టర్ డి.భీంరాజ్ చేసిన సేవలు చిరస్మరణీయమని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు.ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా డాక్టర్ డి.భీంరాజ్‌ను తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ మాట్లాడుతూ 1988లో ఉమ్మడి అంధ్రప్రదేశ్ వికలాంగుల క్రికెట్ అసోసియోషన్ అఖిల భారత క్రికెట్ అసోసియోషన్‌కు ప్రధాన కార్యదర్శిగా సేవలు అందించడమే కాకుండా ఎంతో మంది క్రికెట్ అటగాళ్లను జాతీయ స్థాయిలో క్రికెట్ అడటానికి ప్రోత్సహించారన్నారు.మంద క్రిష్ణా మాదిగ నాయకత్వంలో వికలాంగుల హక్కుల పోరాట సమితిని ఏర్పాటు చేసి తల్లిదంద్రుల ప్రేమకు నోచుకోని సమాజంలో ప్రోత్సాహం, ఆదరణ లేని వికలాంగులకు 2000 రూఎపాయల పెన్షన్‌ను ఇవ్వాలని పోరాటం చేశారన్నారు. 2008లో రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించి వికలాంగులను ఏకం చేసి ఉద్యమ దీక్ష చేసి నాటి సిఎం వైఎస్ రాజేశేఖర్‌రెడ్డి హయంలో 1500 రూపాయల పించన్‌లు ఇప్పించారన్నారు. తెలంగాణలో 4000, ఆంధ్రప్రదేశ్‌లో 6000 రూపాయల పెన్షన్‌ను 100 శాతం వైకల్యం ఉన్న వారికి 15000 రూపాయలనఉ సుమారు 18 లక్షల మంది దివ్యాంగులకు పెన్షన్‌ను ఇప్పించారన్నారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవంను పురస్కరించుకుని ప్రభుత్వం దివ్యాంగులకు చేసిన సేవలను గుర్పించి డాక్టర్ బీంరాజ్‌ను ఘనంగా సన్మానించారు

# వాణిజ్య పన్నుల అడిషనల్ కమిషనర్లపై వేటు

**హైదరాబాద్, డిసెంబరు 5, ప్రభాతవార్త :** రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖలోని ఇద్దరు అదనపు కమిషనర్లపై తెలంగాణ సర్కార్ వేటు వేసింది. పరిపాలన కారణాలతో మరో నలుగురు జాయింట్ కమిషనర్లు, ఒక డిప్యూటీ కమిషనర్‌ను బదిలీ చేసింది. ప్రధానంగా ఐజీఎస్‌టీ అక్రమాల నేపథ్యంలో చర్యలు తీసుకోవడంలో భాగంగా వారిని వాణిజ్య పన్నుల శాఖ నుంచి తప్పించి గ్రామీణాభివృద్ధి శాఖకు అటాచ్ చేసింది. ఈ మేరకు వాణిజ్య పన్నులు, ఎక్సైజ్‌శాఖ ముఖ్యకార్యదర్శి ఎస్ఏఎం రిజ్వీ ఉత్తర్వులను జారీ చేశారు. ప్రస్తుతం కమిషనరేట్‌లో లీగల్ విభాగం అదనపు కమిషనర్‌గా ఉన్న కాశీ విశ్వేశ్వరరావు, అలాగే ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగంలోని మరో అదనపు కమిషనర్ సాయికిశోర్‌ను గ్రామీణాభివృద్ధి శాఖకు పంపించింది. కాగా గతంలో ఇంటిగ్రేటెడ్ జీఎస్టీలో పెద్ద ఎత్తున అక్రమాలు చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. అధికారుల లాలూచీ కారణంగా డీలర్లు దాదాపు రూ.1,000 కోట్లకు పైగా ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ (ఐటీసీ)ను క్లెయిమ్ చేశారు. అప్పటి ప్రభుత్వ ప్రధానకార్యదర్శి సోమేశ్ కుమార్ హయాంలో ఈ మోసాలు జరిగినట్లు ప్రచారం జరిగింది. ఇందులో కాశీ విశ్వేశ్వరరావుపై ఆరోపణలు వచ్చాయి. ఈ మోసాలపై వచ్చిన ఫిర్యాదులను సాయి కిశోర్ సరిగా పట్టించుకోలేదని అధికారులు గుర్తించారు. దీంతో ఈ ఇద్దరు అధికారులను వాణిజ్య పన్నుల శాఖ నుంచి తప్పిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

# రేపు కాంగ్రెస్ విజయోత్సవ సభ

## ఐఎన్‌టియుసి తెలంగాణ అధ్యక్షుడు జనక్‌ప్రసాద్

**హైదరాబాద్, డిసెంబరు 5, ప్రభాతవార్త:** తెలంగాణలో కాంగ్రెస్ పాలకులు చేసిన అభివృద్ధి దేశానికి తెలుపాల్సిన బాధ్యత ఐఎన్‌టియుసి తీసుకోవానలి తెలంగాణ ఐఎన్‌టియుసి అధ్యక్షుడు జనక్ ప్రసాద్ అన్నారు. గురువారం గాంధీభవన్‌లోవిలేఖరులతోమాట్లాడుతూ ఐఎన్‌టియుసి ఆధ్వర్యంలో కాంగ్రెస్ సంవత్సర పాలన విజయోత్సవ సభను ఈ నెల 7న ఆదివారం నిర్వహిస్తున్నామని దీనికి ఐఎన్‌టియుసి జాతీయ అధ్యక్షుడు ముఖ్యఅతిథిగా వస్తున్నారని ఆయన తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకిరావడానికి కార్మికులే కారణమని ఆయన భాష్యం చెప్పుకున్నారు. ఆరుగ్యారెంటీలను కాంగ్రెస్ అమలుచేసిందని,రుణమాఫీ రైతులకు చేసిందని ఆయన తెలిపారు. సింగరేణిని కాంగ్రెస్ అక్కున చేర్చుకొందని కెసిఆర్ సింగరేణి డబ్బులు 30వేల కోట్లు వాడుకొని కార్మిక ద్రోహం చేశారని ఆయన ఆరోపించారు. కెసిఆర్ వరివేస్తే ఉరి అని భయపెట్టారని గుర్తుచేశారు. కాంగ్రెస్ అంటేనే కార్మికులు,రైతులు, అణగారిని వర్గాలు అందుకే 11నెలలలో 60వేల కోట్ల అభివృద్ధి సిఎం రేవంత్‌రెడ్డి చేశారని ఆయన తెలిపారు.

# మిస్ అమెరికా.. మన తెలంగాణ అమ్మాయి

**హైదరాబాద్, డిసెంబరు 5, ప్రభాతవార్త:** ప్రతిష్టాత్మక మిస్ అమెరికాగా తెలంగాణకు చెందిన అమ్మాయి ఎంపికైంది. అమెరి కాలో నిర్వహించిన అందాల పోటీల్లో తెలంగాణకు బాలిక సత్తా చాటింది. నేషనల్ అమెరికన్ మిస్ జూనియర్ టీన్ టైటిల్‌ను సాధించి మన రాష్ట్రానికి వన్నె తెచ్చింది. అమె రికాలోని నార్త్ కరోలినాలో జరిగిన నేషనల్ మిస్ అమెరికన్ పోటీల్లో తెలంగాణలోని వన పర్తికి చెందిన హన్సిక నసనల్లి (16) పాల్గొంది. అమెరికాలోని 50 రాష్ట్రాల నుంచి వచ్చిన 118 మంది బాలికలతో పోటీపడి మిస్ జూనియర్ టీన్ క్యాటగిరీలో విజేతగా నిలిచింది. అమెరికాలో స్థిరపడ్డ హన్సిక తండ్రి శేఖర్, భరతనాట్య కళాకారిణి అయిన తల్లి ప్రశాంతిని ప్రోత్సాహంతో హన్సిక పలు పోటీల్లో విజేతగా నిలిచింది.

6-12Pg5exN.qxd:6-12Pg5exN.qxd 1/1/02 5:47 AM Page 1



# అంతరిక్ష ప్రయోగాలలో సరికొత్త చరిత్ర

## పిఎస్ఎల్వి-సి59తో పాటు ప్రోబా-3 ఉపగ్రహాలు కూడా ఎంతో విభిన్నం



శాస్త్రవేత్తలను అభినందిస్తున్న ఇస్రో చైర్మన్ సోమనాథ్

**శ్రీహరికోట (తడ), డిసెంబరు 5 ప్రభాతవార్త :** అంతరిక్ష ప్రయోగాల్లో గురువారం ఇస్రో సరికొత్త చరిత్ర సృష్టించింది. విభిన్న ప్రయోగాలతో ఇప్పటికే స్వదేశీ, విదేశీ ఉపగ్రహాలను అంతరిక్షానికి చేర్చి ప్రపంచ దేశాలతో పోటీపడిన ఇస్రో పిఎస్ఎల్వి-సి59 ద్వారా మరో చరిత్రకు శ్రీకారం చుట్టింది. భూమికిఏకంగా 60వేల కిలోమీటర్లకు పైగా దూరంలో ఉపగ్రహాన్ని ప్రవేశపెట్టడం ఇది తొలిసారి. ఇందుకు సంబంధించి ఎప్పటికప్పుడు ఆన్‌బోర్డు సాఫ్ట్‌వేర్‌లను మార్పులు చేస్తూ ఇస్రో శాస్త్రవేత్తలు ముఖ్యంగా పిఎస్ఎల్వి రాకెట్లు రూపొందిస్తున్నారు. తక్కువ బరువు ఉన్న ఉపగ్రహాలను ప్రయోగించేటప్పుడు స్ట్రాపాన్లు లేకుండా పిఎస్ఎల్విలు తయారు చేస్తారు. కొంత తేలికైన ఉపగ్రహాలను ప్రయోగించే సమయంలో నాలుగు స్ట్రాపాన్ బూస్టర్లతో రాకెట్ తయారు చేస్తారు. 500 కిలోల బరువు కలిగిన ఉపగ్రహాలను ప్రవేశపెట్టేటప్పుడు ఆరు స్ట్రాపాన్ బూస్టర్లతో శక్తివంతమైన పిఎస్ఎల్విలు తయారు చేస్తారు. అనంతరం రాకెట్ నుంచి అంతరిక్షంలో వేర్వేరు కక్ష్యలలోకి ఉపగ్రహాలను ప్రవేశపెట్టడం కూడా ఇస్రోకి సాధ్యమవుతుంది. నాలుగో దశను మళ్లీ భూకేంద్రాల నుంచి నియంత్రించి దానిని ఒక ప్రయోగశాలగా కూడా చేసుకుంటున్నారు. ప్రపంచ ప్రఖ్యాతి చెందిన ప్రైవేటు సంస్థ ఎలాన్ మస్క్ రాకెట్లు సైతం ఒకే కక్ష్యలోకి చేర్చిన సందర్భాలు ఎక్కువగా ఉన్నాయి. అయితే మన ఇస్రో రూపొందించే రాకెట్లు విభిన్నమైన సాఫ్ట్‌వేర్లు కలిగి సరికొత్త పరిశోధనలకు దారులు చూపిస్తున్నాయి. ఇదిలా వుంటే పిఎస్ఎల్వి-సి59 అంతరిక్షంలో ప్రవేశపెట్టిన ప్రోబా3 ఉపగ్రహాల శ్రేణి సైతం ఎంతో విభిన్నమైనది. ఈ ఉపగ్రహాలు సూర్యుడిపై పరిశోధనలు మాత్రమే కాకుండా మానవాళిని రక్షించగలిగే శక్తి కలిగి ఉన్నట్లు శాస్త్రవేత్తలు అంటున్నారు.

సూర్యుని చుట్టూ భూమి తిరిగేటప్పుడు ఒక్కోసారి సౌరతుపాను ప్రమాదం ఏర్పడుతుంటుంది. అటువంటి సమయాన సౌర తుపానులను కొంత ముందే పసిగట్టి భూకేంద్రా లకు సమాచారం అందించే సామర్థ్యం ప్రోబా3 లోని శక్తివంతమైన ఉపకరణాలకు ఉంది. అంటే అయస్కాంత తుపానులు వచ్చేటప్పుడు ముందుగా పసిగట్టిగలిగిన సామర్థ్యం వీటికి ఉంది. దీనివలన ప్రపంచంలోని శాస్త్రవేత్తల సూచనలతో కొన్ని ఎలక్ట్రానిక్ వ్యవస్థలను నిలిపివేసి అయస్కాంత తుపాను ఆగిన తర్వాత మళ్లీ సరిచేసుకునే అవకాశం దొరుకుతుందని అంటున్నారు.



# వయనాడ్‌ను ఆదుకోండి

## హోంమంత్రి అమిత్‌షాను కలిసిన ప్రియాంక

**న్యూఢిల్లీ, డిసెంబరు 5:** ప్రకృతి బీభత్సంలో తీవ్రంగా నష్టపోయిన వయనాడ్ ప్రజలను ఆదుకోవాలని ఎంపి ప్రియాంక గాంధీ ఆధ్వర్యంలో ఎంపిలు కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు వినతిపత్రం అందించారు. కుండపోత వర్షాలతో ఈ ఏడాది జులై 30న వయనాడులో మట్టిపెళ్లలు విరిగిపడి సుమారు 400 మందికి పైగా మృతిచెందిన విషయం తెలిసిందే. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ వయనాడును సందర్శించి బాధితులతోమాట్లాడారని ఆయన నుంచి సహాయం అందుతుందని స్థానికులు ఆశించినా ఇంతవరకూ ఏమీ అందలేదని ప్రియాంక మీడియాకు తెలిపారు. వయానడు వరదలకు పాఠశాలలు, ఇళ్లు, వ్యాపారాలు అన్నీ కొట్టుకుపోయాయని బాధితులకు కేంద్రం కాకమరెవరు సాయం చేస్తారని ఆమెప్రశ్నించారు. రాజకీయాలు పక్కనపెట్టి వయనాడు వరద బాధితులకు సహాయం చేయాలని కేంద్ర హోం మంత్రి అమిత్‌షాను అభ్యర్థించినట్లు తెలిపారు. వివరాలు రప్పించి 24 గంటల్లోనే ఏవిషయం తెలియజేస్తానని అమిత్‌షా చెప్పారని ప్రియాంక విలేకరులకు తెలిపారు.

# బంగ్లా జైళ్ల నుంచి 700 మంది పరార్

**ఢాకా, డిసెంబరు 5:** బంగ్లాదేశ్ విద్యార్థి ఉద్యమం సమయంలో జైళ్లను బద్ధలు కొట్టడంతో పెద్ద సంఖ్యలో కరుడుగట్టిన ఉగ్రవాదులు, ఉరిశిక్ష పడిన హంతకులు పరారయ్యారు. వారిలో 700 మంది ఆచూకీ ఇప్పటికీ తెలియలేదు. ఈ విషయాన్ని ఆ దేశ అధికారులే బుధవారం వెల్లడించారు. నాటి ప్రధాని షేక్ హసీనాపై తిరుగుబాటు సందర్భంగా జరిగిన ఆందోళనల్లో దేశవ్యాప్తంగా 2,200 మంది ఖైదీలు తప్పించుకొన్నారు. ఈ విషయాన్ని జైళ్ల శాఖ చీఫ్ సయీద్ మహమ్మద్ మోతెర్ హొస్సైన్ ధ్రువీకరించారు. వీరిలో దాదాపు 1500 మందిని భద్రతా దళాలు తిరిగి అదుపులోకి తీసుకొన్నాయని పేర్కొన్నారు. పరారీలో ఉన్న 700 మంది ఖైదీల్లో 70 మంది వరకు కరుడుగట్టిన ఉగ్రవాదులు, ఉరిశిక్ష పడిన ఖైదీలు ఉన్నట్లు వెల్లడించారు. జూలై 19న అల్లర్ల సందర్భంగా ఢాకా నగరానికి తూర్పున ఉన్న నార్సింగిలోని జైలుపై వందల మంది దాడిచేసి నిప్పుపెట్టారు. అనంతరం పెద్దసంఖ్యలో ఖైదీలను విడిపించారు. ఆ తర్వాత వారాల్లో మరో నాలుగు జైళ్లపైకూడా దాడులుజరిగాయి. వీటిల్లో కరడుగట్టిన నేరస్థులను ఉంచే కషిమ్‌పుర్ జైలు కూడా ఉంది. పోలీసు శాఖ ప్రతినిధి ఇమామ్ హొస్సైన్ సాగర్ మాట్లాడుతూ పరారీలో ఉన్న ఖైదీల కోసం తీవ్రంగా గాలిస్తున్నట్లు వెల్లడించారు. ఇప్పటికే వీరి సమాచారం దేశంలోని అన్ని పోలీసు స్టేషన్లకు పంపామన్నారు.

# వాయునాణ్యత మెరుగుపడటంతో ఆంక్షల సడలింపు

**న్యూఢిల్లీ, డిసెంబరు 5:** వాయుకాలుష్యకోరల్లో చిక్కుకున్న దేశ రాజధాని ఢిల్లీలోప్రజలు నిత్యం తీవ్ర సమస్యలు ఎదురొనకంటున్నారు. కాలుష్య నియంత్రణకు గ్రేడెడ్‌రెస్పాన్స్ యాక్షన్‌ప్లాన్-4 నిబంధనలు విదించడం కాస్త సత్ఫలితాలు ఇచ్చాయి. దీనితో గ్రాప్ యాక్షన్‌ప్లాన్ నిబంధనలు కొంతమేర సడలించింది. ఢిల్లీ ఎన్సీఆర్‌పరిధిలో వాయుకాలుష్యాన్ని అరికట్టేందుకు తీసుకున్నచర్యలపై న్యాయస్థానం విచారణ చేపట్టింది. గతనెల రోజులుగా కాలుష్యం కారణంగా జనజీవనం అస్తవ్యస్తంగామారింది. తాజాగా గాలి నాణ్యత సూచీలో మెరుగుదల కనిపించింది. దీనితో గ్రాప్-4 ఆంక్షల సడలింపునకు న్యాయస్థానం అనుమతినిచ్చింది. పంజాబ్, హర్యానాల్లో వరికంకులు కాల్చడం వల్లనే కాలుష్యంపెరిగిందని అధికారులు చెపుతున్నారు.

# గాజాపై తీర్మానంలో ఉగ్రవాదం, హమాస్ అంశాలుండాలి

## విదేశాంగ మంత్రి జైశంకర్



**న్యూఢిల్లీ, డిసెంబరు 5:** గాజా సమస్యకు ద్విదేశ పరిష్కారానికి భారత్ మద్దతు ఇస్తుందని విదేశాంగ మంత్రి జైశంకర్ స్పష్టం చేశారు. ఆయన పార్లమెంట్‌లో నేడు ప్రశ్నోత్తరాల సమయంలో మాట్లాడుతూ ఈ విషయాన్ని వెల్లడించారు. గాజాపై చేసే ఏ తీర్మానంలో అయినా ఉగ్రవాదం, హమాస్ బందీల అంశం ప్రస్తావించకపోతే అది వాస్తవిక పరిస్థితిని ప్రతిబింబించదు, సమతౌల్యంగా ఉండదని చెప్పారు. భారత్ స్వయంగా ఉగ్రవాద బాధిత దేశం. అలాంటిది మనమే ఉగ్రవాదాన్ని విస్మరించడం, తక్కువగా చూపడం వంటివి మన ప్రయోజనాలకు విరుద్ధం. ఎటువంటి తీర్మానాన్ని అయినా అందులో వాడిన పదాలతో సహా పరిపక్వతతో భారత్ చూస్తుంది. ఉగ్రవాదాన్ని, ప్రజలను బంధించడాన్ని న్యూఢిల్లీ ఖండిస్తుంది. ఇలాంటి పరిస్థితుల్లో ఏ దేశానికి సాధారణ పౌరుల ప్రాణాలను కూడా దృష్టిలో ఉంచుకోవాలి. మానవీయ చట్టాలకు, కాల్పుల విరమణకు, హింస ముగింపునకు భారత్ మద్దతు ఇస్తుంది అని విదేశాంగ మంత్రి పేర్కొన్నారు.

ఇక ఇజ్రాయెల్‌లో రక్షణ సహకారంపై ఆయన మాట్లాడుతూ దీనికి సంబంధించిన నిర్ణయాలు జాతీయ భద్రతా ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని తీసుకొంటామన్నారు. జాతీయ భద్రతా ప్రయోజనాల విషయంలో ఇజ్రాయెల్‌తో బలమైన బంధం ఉంది. మన భద్రత ప్రమాదంలో పడిన సందర్భాల్లో అండగా నిలిచిన దేశం అది. మనం జాతీయ భద్రతా ప్రయోజనాలను బట్టి ఓ నిర్ణయం తీసుకొంటాం అని పేర్కొన్నారు. ఇజ్రాయెల్‌లో యూఎన్ఆర్‌ఎడబ్ల్యు సంస్థను బ్యాన్ చేయడంపై భారత్ వైఖరిని టిఎంసి నేత సాకేత్ గోపాల్ ప్రశ్నించారు. ఆ సమయంలో వెస్ట్‌బ్యాంక్‌లో అక్రమ సెటిల్మెంట్లపైనా విదేశాంగ మంత్రి స్పందించాలని కోరారు. దీనికి జైశంకర్ సమాధానమిస్తూ యూఎన్ఆర్ ఎడబ్ల్యూకు మద్దతు ఇవ్వడంతోపాటు సహకరించాలని భారత్ నిర్ణయించింది. దీనికే కట్టుబడి ఉంటాము.

తాజాగా ఆ సంస్థకు సాయం కూడా పంపించాము అని పేర్కొన్నారు. ఆ సంస్థకు ఏటా అయిదు మిలియన్ డాలర్ల సాయం పంపిస్తున్న విషయాన్ని గుర్తుచేశారు. పాలస్తీనా ప్రజలకు అవసరమైన సాయం భారత్ నుంచి అందుతోందన్నారు. 70 మెట్రిక్ టన్నుల సహాయ సామగ్రి, 16.5 మెట్రిక్ టన్నుల ఔషధాలను పంపించినట్లు చెప్పారు.

# సామాజిక విభజనకు పాల్పడే వ్యక్తులతో ప్రమాదం

## యుపి సిఎం యోగి ఆదిత్యనాథ్



**న్యూఢిల్లీ, డిసెంబరు 5:** ఉత్తరప్రదేశ్‌లోని సంభల్ అల్లర్ల అంశం రాజకీయ దుమారం రేపుతున్న వేళ ఆ రాష్ట్ర సిఎం యోగి ఆదిత్యనాథ్ కీలక వ్యాఖ్యలు చేశారు. గతంలో అయోధ్య, ఇటీవల సంభల్, బంగ్లాదేశ్‌లో చోటు చేసుకున్న పరిణామాలను ఉటంకిస్తూ ప్రజల మధ్య చిచ్చుపెట్టి, సామాజిక విభజనకు పాల్పడే వ్యక్తులు అన్ని చోట్ల ఉన్నారని, వాళ్లతో చాలా ప్రమాదమని అన్నారు. అయోధ్యలో నిర్వహించిన రామాయణ్ మేళాలో ఆయన మాట్లాడుతూ సమాజాన్ని ఏకతాటిమీదకు తీసుకొచ్చిన వ్యక్తి రాముడని కొనియాడారు. సమాజాన్ని విభజించే కుట్రలను మనం గతంలోనే తిప్పి కొట్టి ఉంటే, ఈ దేశం వలస రాజ్యమై ఉండేది కాదు. మన మధ్య విభేదాలు సృష్టించిన వారు విజయం సాధించారు. కులం పేరుతో ప్రజల మధ్య విభజనలు సృష్టించి ఐక్యతను నీరుగారుస్తున్న వ్యక్తులు ఇప్పటికీ సమాజంలో ఉన్నారు అంటూ కుల గణన చేపట్టాలని డిమాండ్ చేస్తున్న ప్రతిపక్ష పార్టీలపై ఆదిత్యనాథ్ విరుచుకుపడ్డారు. ఈ సందర్భంగా పొరుగుదేశం బంగ్లాదేశ్‌లో చోటు చేసుకున్న పరిస్థితులను యోగి ప్రస్తావించారు. అక్కడి మైనారిటీలైన హిందువులపై జరుగుతున్న దాడులను ఖండించారు. హిందూ సాధువు చిన్మయ్ కృష్ణదాస్‌పై దేశద్రోహ నేరారోపణలు మోపి అరెస్టుచేయడాన్ని తప్పుబట్టారు. అక్కడి మైనారిటీలకు తగిన రక్షణ కల్పించాల్సిన అవసరముందన్నారు. సంబల్‌లో అల్లర్ల వెనుక బిజెపి ప్రమేయం ఉందంటూ ప్రతిపక్ష సమాజ్‌వాది పార్టీ నేత అఖిలేశ్ యాదవ్ ఆరోపణలపైనా ఆదిత్యనాథ్ స్పందించారు. సమాజ్‌వాది పార్టీ నేతలు సోషలిస్ట్ సిద్ధాంత కర్త రామ్ మనోహర్ లోహియా గురించి మాట్లాడతారని, కానీ ఆయన భావజాలాన్ని మాత్రం అనుసరించరని విమర్శించారు. రాజకీయ నాయకులకు లోహియా ఓ దిక్సూచి లాంటివారు. నిజమైన సోషలిస్టు. తన వారసులపైనా, సంపదపైనా ఏ మాత్రం వ్యామోహం లేని వ్యక్తి. కానీ ఇప్పటి సోషలిస్టులు రాజవంశీయులు. గూండాలు, నేరస్తుల మద్దతు లేకుండా వారు ముందుకు ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేరు. అవి లేకపోతే నీటి నుంచి తీసిన చేపపిల్లలా గిలగిలా కొట్టుకుంటారు అని ఎద్దేవా చేశారు.

# నాసా చీఫ్‌గా ప్రైవేట్ వ్యోమగామి జేర్డ్ ఐజాక్‌మెన్

## మస్క్‌కు బిజినెస్ ఫ్రెండ్.. ట్రంప్ మరో కీలక ఎంపిక



**వాషింగ్టన్, డిసెంబరు 5:** అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టేందుకు సిద్ధమవుతున్న రిపబ్లికన్ నేత డొనాల్డ్ ట్రంప్ తన పాలకవర్గంలో నియామకాల జోరు కొనసాగిస్తున్నారు. తాజాగా అగ్రరాజ్య అంతరిక్ష పరిశోధనా సంస్థ నాసా తదుపరి చీఫ్‌గా బిలియనీర్, ప్రైవేట్ వ్యోమగామి జేర్డ్ ఐజాక్‌మెన్‌ను నామినేట్ చేస్తున్నట్లు ప్రకటించారు. ఈయన స్పేస్‌ఎక్స్ అధినేత ఎలాన్‌మస్క్ వ్యాపార సహచరుడు కావడంతో ఈ ఎంపిక చర్చనీయాంశంగా మారింది. 'వ్యాపారవేత్త, దాత, పైలట్, వ్యోమగామి అయిన జేర్డ్ ఐజాక్‌మెన్‌ను నేషనల్ ఏరోనాటిక్స్ అండ్ స్పేస్ అడ్మినిస్ట్రేటర్‌గా నామినేట్ చేస్తున్నందుకు ఆనందంగా ఉంది. ఆయన నాయకత్వంలో నాసా మిషన్ మరింత పురోగతి సాధిస్తుంది. స్పేస్‌సైన్స్, టెక్నాలజీలో సరికొత్త లక్ష్యాలను చేరుకుంటుందని విశ్వసిస్తున్నా' అని ట్రంప్ తన ట్రూత్ సోషల్ ఖాతాలో రాసుకొచ్చారు.

**ఎవరు ఈ జేర్డ్ ఐజాక్‌మెన్?**

'షిఫ్ట్ 4 పేమెంట్స్' కంపెనీ సిఇఒగా ఉన్న 41 యేళ్ల ఐజాక్‌మెన్.. తన 16వ యేటలోనే ఈ కంపెనీని ప్రారంభించారు. ప్రభుత్వం, రాజకీయాలతో పెద్దగా పరిచయాలు లేని ఆయనకు రెండుసార్లు అంతరిక్షంలోకి వెళ్లిన అనుభవం ఉంది. అంతరిక్షంలో స్పేస్‌వాక్ చేసిన తొలి ప్రైవేట్ వ్యోమగామిగా గుర్తింపు సాధించారు. ఈ యేడాది సెప్టెంబరులో స్పేస్‌ఎక్స్ సంస్థ 'పొలారిస్ ప్రాజెక్టు కింద ఫాల్కన్-9 రాకెట్‌లో నలుగురు వ్యోమగాములను నింగిలోకి పంపిన సరికొత్త చరిత్ర సృష్టించిన సంగతి తెలిసిందే. వారిలో ఒకరైన ఐజాక్‌మెన్ క్యాప్సుల్ నుంచి బయటకు వచ్చి స్పేస్‌వాక్ చేశారు. ప్రొఫెషనల్ వ్యోమగాములు కాకుండా.. అంతరిక్షంలో స్పేస్‌వాక్ నిర్వహించిన తొలి వ్యక్తిగా ఆయన చరిత్ర సృష్టించారు.

ఇక, స్పేస్‌ఎక్స్ కార్యకలాపాల్లోనూ ఐజాక్‌మెన్ కీలక పాత్ర పోషిస్తున్నట్లు సమాచారం. 2021లో ఈ కంపెనీ చేపట్టిన ఇన్స్పిరేషన్ 4 ఆర్బిటల్ మిషన్‌కు ఈయన సొంతంగా 200 మిలియన్ డాలర్లు ఇచ్చినట్లు సమాచారం. ఈ ప్రాజెక్టుకు కమాండర్‌గానూ వ్యవహరించి తొలిసారి అంతరిక్షంలోకి వెళ్లొచ్చారు.

# భారత్‌లో పెట్టుబడులు, ఉత్పత్తియూనిట్లు స్థాపిస్తాం: పుతిన్

**మాస్కో, డిసెంబరు 5:** ప్రధానిమోడీ విధానాలు ప్రణాళికలు పెట్టుబడిదారులను ఆకర్షించేవిధంగా ఉన్నాయని, ఇకపై రష్యా కూడా భారత్‌లో మేకిన్ ఇండియాను ఫాలో అవుతుందని, రష్యాకంపెనీల ఉత్పత్తి కేంద్రాలను భారత్‌లో కూడా ఏర్పాటుచేస్తామని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్ అన్నారు.

ప్రధాని మోడీ నేతృత్వంలో స్థిరమైన పాలసీ విధానాలు భారత్‌ను మరింత ముందుకు నడిపిస్తున్నట్లు పుతిన్ వ్యాఖ్యలుచేసారు. ప్రధాని మోడీ భారత్ ఫస్ట్ విధానాలు ఎంతో మంచివని అన్నారు. మాస్కోలో జరిగిన పెట్టుబడుల సదస్సులో పుతిన్ మాట్లాడుతూ ప్రధానిమోడీ మేకిన్ ఇండియా కార్యాచరణ భారత్‌ను అంతర్జాతీయ స్థాయిలో నిలబెట్టిందని అన్నారు. రష్యా కంపెనీ రోస్నెట్ ఇటీవలే 20 బిలియన్ డాలర్ల మేర భారత్‌లోపెట్టుబడులు పెట్టిందన్నారు.

దేశ అవసరాలకు తగినట్లుగా ప్రధాని విధివిధానాలున్నాయని అందువల్లనే భారత్ శరవేగంగా వృద్ధిని సాధిస్తోందని చెప్పారు. అంతేకాకుండా దేశప్రజల సంక్షేమానికి మోడీ ఎంతో కృషిచేస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా చిన్నమధ్యతరహా పరిశ్రమలకు కూడా మోడీ ప్రభుత్వం ఎంతోప్రోత్సాహం ఇస్తోందని పుతిన్ చెప్పారు. చిన్నపరిశ్రమల వృద్ధికి బ్రిక్స్‌దేశాలు సమిష్టిగా కృషిచేయాలని సభ్యదేశాలు కీలక రంగాలను గుర్తించి వచ్చే ఏడాది బ్రెజిల్‌లోజరిగే సదస్సులో పరస్పర ప్రోత్సాహం అందించుకునేందుకు కృషిచేయాలన్నారు. బ్రిక్స్‌దేశాలకు పెట్టుబడుల ఫోరం వేదికగానే ఈ పిలుపునిస్తున్నట్లు పుతిన్ అన్నారు. బ్రిక్స్‌దేశాలతోకలిసి రష్యా అభివృద్ధి భాగస్వామికంగా ముందుకు వెళుతుందని చెప్పారు. గ్లోబల్‌సౌత్, గ్లోబల్ ఈస్ట్‌ఆర్థికాభివృద్ధికి బ్రిక్స్ కూటమి కృషి కీలకంకాగలదని అన్నారు.





# 11 మందితో హేమంత్‌సోరెన్ కేబినెట్

## మంత్రులుగా రాజ్‌భవన్‌లో ప్రమాణ స్వీకారం

**న్యూఢిల్లీ, డిసెంబరు 5:** రాష్ట్రముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారంచేసిన ఆరురోజులకు జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్‌సోరెన్ తన మంత్రివర్గ విస్తరణచేపట్టారు. మొత్తం 11మంది మంత్రులుగా గురువారం ప్రమాణస్వీకారంచేసారు. కొత్తగా తీసుకున్నవారిలో నలుగురు కాంగ్రెస్; ఆరుగురు జెఎంఎం ఒకరు ఆర్జేడి నుంచి ఉన్నారు. జెఎంఎం కాంగ్రెస్ పార్టీలు పాత మంత్రివర్గంలో తమ సభ్యులు 50శాతం మందిని ఉపసంహరించారు. కొత్తముఖాలకు ఛాన్స్ ఇచ్చారు.

కొత్త మంత్రివర్గంలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు రాధాకృష్ణకిశోర్‌కూడా ఉన్నారు. గవర్నర్ సంతోష్ గాంగ్వార్ రాజ్ భవన్‌లో వీరందరిచేత ప్రమాణంచేయించారు. కాంగ్రెస్ కోటా కింద ప్రమాణాలుచేసినవారిలో దీపికా పాండేసింగ్, శిల్పినేహా టిర్కీ, డాక్టర్ ఇర్ఫాన్ అన్సారిలు ఉన్నారు.

జార్ఖండ్ ముక్తి మోర్చానుంచి ప్రమాణం చేసినవారిలో దీపికా బిరువా, చామ్రా లిండా, రామ్‌దాస్ సోరెన్; హఫీజుల్ హసన్, యోగేంద్ర ప్రసాద్; సుదివ్యకుమార్‌సోనులు ఉంటే సంజయ్ యాదవ్ ఆర్జేడి తరపున సోరెన్ మంత్రివర్గంలో ఉన్నారు. 11 మందిని మంత్రివర్గంలోకి తీసుకోవడంతో ఇక జార్ఖండ్‌లో కేబినెట్ ఏర్పాటు పూర్తిచేసినట్లు యింది. కొత్త ప్రభుత్వంలో నలుగురు ఎమ్మెల్యేలు సంతాల్‌పరగణ ప్రాంతంనుంచి మంత్రు లుగా ఉన్నారు. జెఎంఎం, కాంగ్రెస్ పార్టీలు ఈప్రాంతానికి చెందినవారికే మంత్రి పదవులకు సూచించాయి.

# ప్రత్యక్ష రాజకీయాలనుంచి ఢిల్లీ స్పీకర్ నిష్క్రమణ

## ఆప్ జాతీయ కన్వీనర్‌కు లేఖరాసిన రామ్‌నివాస్ గోయల్



**న్యూఢిల్లీ, డిసెంబరు 5:** ఢిల్లీ అసెంబ్లీ స్పీకర్ షహద్ర ఎమ్మెల్యే రామ్‌నివాస్ గోయల్ గురువారం తాను రాజకీయాలనుంచి రిటైర్ అవుతున్నట్లుప్రకటించారు. ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్‌కేజ్రీవాల్‌కు ఆయన ఈమేరకు లేఖరాసారు. 76 ఏళ్ల గోయల్ స్పీకర్‌గా ఢిల్లీ అసెంబ్లీలో కొనసాగారు. పార్టీకి సేవలందిస్తానని, ఎన్నికల రాజకీయాలనుంచి మాత్రం నిష్క్రమించాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ఢిల్లీ అసెంబ్లీకి వచ్చే ఏడాది ఎన్నికలు జరగనున్న క్రమంలో రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన రామ్‌నివాస్‌గోయల్ నిష్క్రమణం తీవ్ర చర్చకు దారితీసింది. గడచిన పదేళ్లుగా తాను పార్టీకి ప్రభుత్వంలోను సేవలందించానని, ఎమ్మెల్యే స్పీకర్‌గా తన శక్తివంచలేకుండా కృషిచేసానని అన్నారు. మీరంతాకూడా తనకు ఎంతో గౌరవం ఇచ్చారని సేవలందించే అవకాశం కల్పించారని అన్నారు. పార్టీ ఎమ్మెల్యేలుకూడా తనను ఎంతో గౌరవించారని, ఇందుకు సర్వదా కృతజ్ఞుడనని అన్నారు. ప్రస్తుతం వయోభారం రీత్యా తాను ఎన్నికల రాజకీయాలనుంచి తప్పుకోవాలనుకుంటున్నానని, అయితే ఆప్ లోనే కొనసాగుతా నని, పార్టీకి సేవలందిస్తానని చెప్పారు. పార్టీ పరంగా ఎలాంటి బాధ్యతలు అప్పగించినా సేవలందిస్తానన్నారు. రామ్‌నివాస్ నిష్క్రమణం మాకు ఎంతో ఉద్వేఘ్న క్షణాలని ఆయన మార్గదర్శనం తమను సవ్యదిశగా నడిపించిందని కేజ్రీవాల్ వ్యాఖ్యానించారు. ఆయనఆరోగ్యం, వయోభారం వల్లనే ప్రత్యక్షరాజకీయాలనుంచి తప్పుకోవాలని భావించారని ఆయన నిర్ణయాన్ని గౌరవిస్తామని కేజ్రీవాల్ అన్నారు. 2025 తొలినాళ్లలోనే ఢిల్లీ అసెంబ్లీకి ఎన్నికలు జరుగుతాయి. 70 స్థానాల్లో 62 స్థానాలను ఆప్ గెలుచుకుని ఏకైక అతిపెద్దపార్టీగా అవతరించి ప్రభుత్వం ఏర్పాటుచేసింది.

# సిద్ధిఖీ కంటే ముందే సల్మాన్ హత్యకు ప్లాన్

## దర్యాప్తు బృందానికి వెల్లడించిన షూటర్

**ముంబయి:** ఎన్సీపి నేత బాబా సిద్ధిఖీ కంటే ముందే బాలీవుడ్ సూపర్‌స్టార్ సల్మాన్‌ఖాన్‌ను హత్య చేయాలని షూటర్లు ప్లాన్ చేశారట. కానీ అది సాధ్యం కాకపోవడంతో బాబా సిద్ధిఖీని హత్య చేసినట్లు దర్యాప్తు బృందాలు గుర్తించారు. ఈ కేసుకు సంబంధించి నిందితుల ఇంటరాగేషన్‌లో ఈ విషయాలు బయటపడినట్లు తెలుస్తోంది. తమ హిట్‌లిస్ట్‌లో సల్మాన్ ఖాన్ టాప్‌లో ఉన్నట్లుషూటర్ దర్యాప్తు బృందానికి వెల్లడించాడు.

తొలుత ఆయన్నే హత్య చేయాలని తమకు ఆదేశాలున్నాయని చెప్పాడు. ఈ క్రమంలో నిందితులు ఆయన ఇంటి వద్ద రెక్కీ కూడా నిర్వహించారు. కానీ ఆయన భద్రతా వలయంను దుర్భేద్యంగా ఉండటంతో తాము బాబా సిద్ధిఖీని టార్గెట్ చేసినట్లు తెలిపాడు. దీనికి సంబంధించిన వాంగ్మూలాలు, డిసిటల్ ఆధారాలను కూడా అధికారులు సేకరించారు. లారెన్స్ బిష్ణోయ్‌గ్యాంగ్ ఇప్పటికే సల్మాన్‌ఖాన్‌ను హత్య చేస్తామని బెదిరించడంతో ఆయనకు వై ప్లస్ కేటగిరి భద్రతను కల్పించారు. ప్రస్తుతం రెండు ఎస్కార్ట్ వాహనాలతో సహా దాదాపు 60 మంది సిబ్బంది ఆయన రక్షణ బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

అక్టోబర్ 12న ముంబయిలోని బాంద్రా వద్ద జీషాన్ సిద్ధిఖీ కార్యాలయ సమయంలో బాబా సిద్ధిఖీని షూటర్లు కాల్చి చంపిన విషయం తెలిసిందే. వాస్తవానికి ఆ సమయంలో జీషాన్ అక్కడ లేకపోవడంతో ప్రాణాలతో బయట పడ్డాడు. హంతకుల హిట్‌లిస్ట్‌లో అతడు కూడా ఉన్నాడు. మహారాష్ట్ర వ్యవస్థీకృత నేర నియంత్రణ చట్టం కింద అన్మోల్ బిష్ణోయ్ పేరును అధికారులు చేర్చారు. ప్రస్తుతం అతడు అమెరికాలోని జైల్లో ఉన్నట్లు సమాచారం. ఇతడే ముగ్గురు షూటర్లకు బ్రెయిన్ వాష్ చేసి బాబా సిద్ధిఖీ హత్యకు ప్రేరేపించినట్లు తెలుస్తోంది.

# హత్యాయత్నంతో బాదల్‌కు జడ్‌ప్లస్ భద్రత

**చండీఘర్, డిసెంబరు 5:** తనపై హత్యాయత్నం జరిగిన తర్వాత మరుసటిరోజు కూడా శిరోమణి అకాలిదళ్ నాయకుడు టంఖా విధులు నిర్వహించారు. అలాగే స్వర్ణదేవాలయం బయట సేవాదార్ విధులు కూడా నిర్వహించారు. ఈసారి కేంద్ర బలగాలు భారీ ఎత్తున బందోబస్తు ఏర్పాట్లుచేసాయి. తక్త్ కేశ్‌ఘర్‌సాహిబ్‌వద్ద సేవాదార్ విధుల సందర్భంగా భారీ బందోబస్తు ఏర్పాటుచేసారు. పంజాబ్‌లోని రూప్‌నగర్ జిల్లాలోని మందిరవద్ద ఈ సేవాదార్ విధులు నిర్వహించారు. సుఖ్‌బీర్‌సింగ్ బాదల్‌కు ఇప్పటికే జడ్‌ప్లస్ కేటగిరీ భద్రత ఉంది. గురువారం ఆనంద్‌పూర్ సాహిబ్ మందిరం వద్దకు వచ్చారు. చుట్టూగట్టిభద్రతా వలయం, రాష్ట్రపోలీసులు, పారామిలిటరీ సిబ్బంది ఆయనకు రక్షణగా వచ్చారు. బల్లెం చేతపట్టి గురుద్వారా ప్రవేశ ద్వారం వద్దసేవాదార్ యూనిఫాం ధరించి బాదల్ సేవాదార్ విధులు నిర్వహించారు. ఆయన భార్య హార్‌సిమ్రత్‌కౌర్‌తోకలిసి కీర్తనలు విన్నారు. కుమారుడు అనంత్‌వీర్‌సింగ్ బాదల్ మొత్తం కుటుంబం గురుద్వారాలో వంటపాత్రలు శుభ్రంచేసారు. హత్యాయత్నం జరగడంతో రాష్ట్రపోలీసులు గట్టిబందోబస్తు ఏర్పాటుచేసారు. ఎస్ఎస్‌పి రూప్‌నగర్ గుల్నీత్‌సింగ్ ఖురానా మాట్లాడుతూ పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేసామన్నారు. సాదాసీదా దుస్తులో ఉన్న పోలీసులను కూడా నియమించామని, మొత్తం వీరంతా అక్కడిపరిస్థితిని గమనిస్తారన్నారు. బాదల్‌తోపాటు అకాలిదళ్ నాయకులు, కార్యకర్తలు కూడా గురుద్వారాకు వచ్చారు. మతపరమైన శిక్ష అనుభవిస్తున్న బాదల్ స్వర్ణదేవాలయంతోపాటు అనేక సిక్కు గురుద్వారాల్లో కూడా ఆయన సేవాదార్‌విధులు నిర్వహించారు. సుఖ్‌బీర్‌సింగ్‌కు ఇచ్చిన జడ్‌ప్లస్ కేటగిరీలో 36 మంది ఉంటారు. వారిలో పదిమందికిపైగా సిఆర్‌పిఎఫ్ కమాండోలు ఉంటారు.

# పల్లవరం కంటోన్మెంట్‌లో కలుషిత నీటిసరఫరా

## ఇద్దరు మృతి, 35 మందికి అస్వస్థత

**చెన్నై, డిసెంబరు 5:** తమిళనాడులోని పల్లవరం కంటోన్మెంట్‌పరిసరాల్లో రక్షిత మంచినీటిలో కలుషితనీరు కలిసిపోయి ఆ నీటిని సేవించడం వల్ల ఇద్దరు మృతిచెందగా 35 మంది తీవ్ర అస్వస్థతకు లోనయ్యారు. మృతులు తిరువీథి(54), ఎం మోహనరంగం (43)గా గుర్తించారు. పల్లవరంలోని కోయిల్‌వీధికి చెందిన వారు ఒకరు కాగా మంగాడునుంచి వచ్చి కామ రాజనగర్‌లో ఉంటున్న తాత్కాలిక నివాసితుడు మరొకరని రెవెన్యూ అధికారులు తెలిపారు. పల్లవరం కంటోన్మెంట్; మలైమేడు, కామరాజనగర్ ప్రాంతాల్లో ప్రజలకు వాంతులు, విరేచనాలతో బాధపడుతు ఆసుపత్రులకు వచ్చారని వైద్యులు తెలిపారు. ఈలక్షణాలు విషాహారం సేవించడం, కలుషిత నీరుతాగడంవల్లనే జరిగినట్లు ధృవీకరించారు. మృతుల మరణాలకు అసలు కారణం ఏదయినా ఉందా అన్నకోణంనుంచి కూడా పోస్టుమార్టంతో నిర్వహించనున్నట్లు తెలిపారు.

# సీఎం చంద్రబాబునాయుడిని కలిసిన ప్రముఖులు











## ఈప్రకంపనలు హెచ్చరిస్తున్నాయి..జాగ్రత్త

విశాఖపట్నం, డిసెంబర్ 5, ప్రభాతవార్త

రెండు రోజుల కిందట వచ్చిన భూప్రకంపనలు భయపెట్టి వెళ్ళిపోయాయి అనుకుంటే పొరపాటే.. ఈప్రకంపనలు భవిష్యత్తులో రానున్న భీకర భూకంపనలకు ఒక హెచ్చరిక అని గుర్తుపెట్టుకోవాలి ములుగు ప్రాంతం నుంచి ప్రారంభమైన ప్రకంపనలకు సంబంధించి ఆంధ్ర యూనివర్సిటీ కి చెందిన జియాలజీ డిపార్ట్మెంట్ ఆచార్యులు విశ్లేషణాత్మక వివరాలు అందజేశారు. గోదావరి నదీపరివాహక ప్రాంతంలో సుమారు 200కిలోమీటర్లు మేర ఈ ప్రకంపనలు సంభవించాయి గోదావరి పరివాహక ప్రాంతం రిఫ్ట్ వ్యాలీ పరిధిలో ఉంది, ఇది జాగా డిస్టర్బ్ ఏరియా అంటున్నారు ఈ ప్రాంతాన్ని జోన్–3, పరిధిలో ఉంది. భూ అంతర్భాగాన ఉన్న పొరలు కదలికవల్లను ఇటువంటి ప్రకంపనలు సంభవిస్తూ ఉంటాయి. ములుగు వద్ద వచ్చిన భూ ప్రకంపనలు పరిధి కూడా అధికంగా ఉందని ఈసందర్భంగా గుర్తించారు రిఫ్ట్ వ్యాలీ సెడిమెంటేషన్ ఎక్కువగా ఉంటుంది ఫాల్ట్ జోన్లో రిడ్జస్టరింగ్ జరిగినప్పుడు భూప్రకంపనలు లేదా భూకంపాలు సంభవించినప్పుడు విస్తృత ప్రభావాన్ని చూపిస్తాయని అధ్యయనంలో తేలింది అందువలన జూన్ 3పరిధిలో ఉన్న ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జియాలజీ డిపార్ట్మెంట్ నిపుణులు తెలియజేస్తున్నారు. ఫాల్ట్ జోన్ పై విశాఖ ప్రాంతం ఇదిలా ఉండగా గోదావరి పరివాహక ప్రాంతంతో పాటు విశాఖ నగరానికి చుట్టూ ఉన్న సుదీర్ఘమైన ప్రాంతం ఫాల్ట్ జోన్ పరిధిలో ఉందని చాలా కాలం కిందటే ఆంధ్ర యూనివర్సిటీ నిపుణులు గుర్తించారు. బంగాళాఖాతంలో మొదలుకొని అరకు వ్యాలీ వరకు ఉన్న ప్రాంతమంతా ఫాల్ట్ జోన్ పరిధిలోనే వస్తుందని తెలియజేశారు. ఈ ప్రాంతంలోని భూగర్భంలో ఉన్న పలకలు రాపిడి వలన భూకంపాలు లేదా ప్రకంపనలుసంభవిస్తాయని తెలిపారు. ఇప్పటివరకు రెండు తెలుగు రాష్ట్రాల్లో తరచు వస్తే భూ ప్రకంపనలు సంభవించిన వాటిని జనం పెద్దగా గుర్తించలేకపోయారు. కానీ ఇటీవల కాలంలో భవన నిర్మాణాలు ద్యాముల నిర్మాణానికి పెద్ద ఎత్తున భూమిని తవ్వడం వల్ల ప్రమాదాలు ముంచుకు వస్తున్నాయని చెప్తున్నారు. భవననిర్మాణాల్లో మార్పులు అవసరం రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ ఇప్పుడు పెద్దఎత్తున నిర్మాణాలు సాగుతున్నాయి భూమిని చాలా లోతుకుతవ్వి పిల్లర్లు నిర్మిస్తున్నారు. భూ అంతర్భాగంలో పొరలు చేసుకుంటున్న మార్పులకు ఈ తవ్వకాలు మరింత హానికరంగా మారాయి. ఇప్పటివరకు వచ్చిన భూకంపాల రిక్టర్ స్కేల్ పై 4.2 నుంచి 5.3 వరకు తీవ్రతఉందని అంచనావేశారు. భవన నిర్మాణాలకు కావాల్సిన పిల్లర్లను వృత్తాకారంలోనూ లేదా త్రిభుజాకారంలో నిర్మించుకోవాలని ఇవి భారీ భూకంపాలను సైతం తట్టుకోగల సామర్థ్యం కలిగి ఉంటాయని చెప్తున్నారు.

## మార్గశిర మహోత్సవాల్లో మొదటి గురువారం

విశాఖపట్నం, డిసెంబర్ 5, ప్రభాతవార్త

విశాఖ బురుజుపేట లో వెలసిన శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి మార్గశిర మహోత్సవాల్లో భాగంగా మొదటి గురువారం అంగరంగ వైభవంగా జరిగాయి. మొదటి పూజ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ చేతుల మీదుగా ప్రారంభించారు. పంచామృతాలతో ప్రత్యేక పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ మొట్టమొదటిసారిగా నన్ను గెలిపించిన అమ్మ శ్రీకనకమహాలక్ష్మీ అమ్మవారు అని ఆ తల్లికి మొక్కులు తీర్చుకోవడం నా పూర్వ జన్మ అదృష్టం అని అన్నారు. అలానే దేశంలోనే అత్యధిక మెజారిటీ ఇచ్చిన దక్షిణ నియోజకవర్గం ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా ప్రతి గురువారం దర్శించుకునేందుకు లక్ష లాది మంది భక్తులు రావటం జరుగుతుందని అన్నారు. అలానే భక్తులు సౌకర్యం కొలది అన్ని ఏర్పాట్లు దేవస్థానం చేశారన్నారు. ఈకార్యక్రమంలో వీఎంఆర్డీఏ ఛైర్మన్ ప్రణవ్గోపాల్ ఈవో శోభారాణి, ఎతఈ. తిరుమలేశ్వరరావు, ఈ రమణ, ఆలయ అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు.

## 6నుంచి గీతంలో దక్షిణ భారత ..

విశాఖపట్నం, డిసెంబర్ 5, ప్రభాతవార్త

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఆతిధ్యంలో భారతీయ విశ్వవిద్యాలయాల సంఘం డిసెంబర్ 6నుంచి 8వ తేదీ వరకు దక్షిణ మండల పరిధిలోని 5రాష్ట్రాల కు చెందిన అంతర్ విశ్వవిద్యాలయాల మధ్య మహిళల చదరంగం పోటీలను నిర్వహిస్తున్నట్లు గీతం క్రీడ విభాగం డైరెక్టర్ డాక్టర్ యు విజయకుమార్ తెలిపారు గురువారం గీతం విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పోటీల వివరాలను వెల్లడించారు. ఈ పోటీలకు దక్షిణ భారత దేశంలోని 65విశ్వవిద్యాలయాల నుంచి దాదాపు 30మంది చదరంగ క్రీడాకారులు పాల్గొంటున్నారని ఆయన తెలిపారు. వీరిలో ఏపీ నుంచి 72మంది తెలంగాణా నుంచి 48మంది , తమిళనాడు నుంచి 90మంది కర్ణాటక నుంచి 48మంది కేరళ నుంచి 36 మహిళా క్రీడాకారులు ఉన్నారని పేర్కొన్నారు. క్రీడాకారులతో పాటు 100మంది మేనేజర్లు 10మంది అధికారులు పోటీలకు హాజరు కానున్నారని ఆయన వెల్లడించారు. గీతం వైద్య కళాశాలలోని ఎల్లాప్రగడ సుబ్బారావు ఆడిటోరియంలో ఈ పోటీల నిర్వహణకు విస్తృత ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. పోటీలకు ఆర్బిట్రేటర్ గా వ్యవహరిస్తున్న జాతీయ స్థాయి సీనియర్ చదరంగం కోచ్ ఎం వి ఎస్ ప్రసాద్ గీతంలో జరుగుతున్న దక్షిణమండల మహిళల చదరంగం పోటీలను స్విస్ లీగ్ పద్ధతిలో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. పాల్గొంటున్న క్రీడాకారులలో పలువురు జాతీయ స్థాయి ఛాంపియన్ లు ఉన్నారని తెలిపారు. ఈ పోటీలలో విజేతలు త్వరలో జరగనున్న జాతీయ స్థాయి మహిళల చదరంగం పోటీలకు అర్హత సాధిస్తారని వివరించారు. ఈ విలేకరుల సమావేశంలో గీతం క్రీడ విభాగం మేనేజర్ రత్నేష్ సిన్హ గీతం విశాఖ తెలంగాణా కర్ణాటక ప్రాంగణాల నుంచి ప్రతిభ గల క్రీడాకారులను ఈపోటీలకు ఎంపిక చేశామని తెలిపారు.

## వీఎంఆర్డీఏ ఛైర్పర్సన్ ప్రణవ్గోపాల్కి..

విశాఖపట్నం, డిసెంబర్ 5, ప్రభాతవార్త

ఇటీవల వీఎంఆర్డీఏ ఛైర్పర్సన్ గా బాధ్యతలు స్వీకరించిన ఎం వి ప్రణవ్గోపాల్ ని కూటమి పార్టీ ఎమ్మెల్యేలు ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా శాలువా వేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ఉత్తర ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు, వెస్ట్ ఎమ్మెల్యే గణబాబు, సౌత్ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు పాల్గొన్నారు.

## కాకినాడ పోర్టులోనే..

7వ పేజీ తరువాయి..

పీడీయాక్ట్ నమోదు చేస్తాం అని హెచ్చరించారు. కొందరు అధికారులు పాత్ర ఉన్నట్లు సమాచారం ఉందన్నారు. ఇప్పటి వరకు 1,066కేసులు నమోదు చేశాం అని వివరించారు.

## దీపం పథకంకు అద్భుతమైన స్పందన

7వ పేజీ తరువాయి..

వెలిగించి టీ చేసి ఇచ్చిటన్ల చెప్పారు. కుటుంబ సభ్యులతో కలిసి టి త్రాగానన్నారు. గతంలో గ్యాస్ స్టవ్ లేని సమయంలో కట్టెలు తెచ్చి ఆరబెట్టి ఇలా ఎన్నొ కస్టాలు పడేవారమని తెలిపారు. నేడు ఫోన్ చేస్తే ఇంటికే గ్యాస్ వస్తుందన్నారు. ఎన్నికల ముందుమేనిఫెస్టోలో చెప్పిన విధంగా అన్ని హామీలు ఒక్కొక్కటి అమలు చేస్తున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు గా 1కోటి 55ఏబై ఐదు లక్షల గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయని అందులో 81లోలు దీపం–2 పథకం క్రింద సంవత్సారానికి 3సిలిండర్లు చొప్పున ప్రతి ఒక సిలిండర్ కు బుక్ చేసుకున్నారని తెలిపారు. ప్రతి ఇంటికి దీపం–2, పథకం క్రింద ఉచితంగా గ్యాస్ సిలిండర్లు బుక్ చేసుకున్నారని తెలిపారు. ఒక సిలిండర్ కు 850/–రూపాయలు సబ్సిడి 48గంటల్లోనే లబ్ధిదారులు ఖాతాలో పడే విధంగా ఏర్పాట్లు చేసామని అన్నారు. అలాగే అనకాపల్లి జిల్లాలో 2లోల 20వేల గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయని అందులో 1లక్ష 75వేల మంది బుక్ చేసుకున్నారని ఈ పథకం చాలా పారదర్శకంగా ఎటువంటి అవినీతటి ఆలసత్వం లేకుండా అమలు చేతున్నామన్నారు ప్రభుత్వం నుంచే మూడే నిబంధనలు పెట్టమని అందులో ఒకటి గ్యాస్ కనెక్షన్ కలిగి ఉండాలి రెండు ఆధార్ మూడు కనెక్షన్ కలిగి ఉండాలి రెండు ఆధార్ మూడు రైస్కార్డు ఉండాలి అన్నారు పై మూడు రైస్ కార్డుఉండాలి అన్నారు. పై మూడు ఉండి దీపం పథకం రాకపోతే 1967 టోల్ఫ్రీ నెంబర్ కి కాల్ చేసి ఫిర్యాదు చేయ్యాలని వెంటనే అధికారులు స్పందింస్తారని జిల్లా స్థాయిలో అయితే కలెక్టర్ జాయింట్ కలెక్టర్లు పర్యవేక్షిస్తారని తెలిపారు. సంవత్సరానికి 2వేల 8వందల 40కోట్ల రూపాయలు సూపర్ 6లో భాగంగా ఈ పథకానికి ఇస్తున్నాము అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం జాహ్నావి, అనకాపల్లి రెవిన్యూ డివిజనల్ అధికారి షేక్ ఆయుషా, జిల్లా పౌర సరఫరాలు అధికారి కె వి ఎల్ ఎన్ మూర్తి అనకాపల్లి తహసీల్దార్ విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంవి ప్రణవ్గోపాల్ని మర్యాదపూర్వకంగా కలిసిన నాగోతి శివాజీ

మధురవాడ, డిసెంబర్ 5, ప్రభాతవార్త



వీఎంఆర్డీఏ ఛైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన ఎంవి ప్రణవ్గోపాల్ ని టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతి శివాజీ విశాఖ పార్లమెంటరీ కార్యదర్శి నాగోతి సూర్యప్రకాష్ పోతిన ప్రసాద్ పిల్లా మోహన్కృష్ణ టిఎన్ఎస్ఎఫ్ విశాఖ పార్లమెంటరీ అధ్యక్షులు రత్నకాంత్ లు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## విశాఖ సెంట్రల్ జైలు అధికారులపై సస్పెన్షన్ వేటు

### సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన జైలుశాఖ డీజీ కుమార్ విశ్వజిత్

ఆరిలోవ, డిసెంబర్ 5, ప్రభాతవార్త





విశాఖ సెంట్రల్ జైలు అధికారులపై ఉన్నతాధికారులు చర్యలు చేపట్టారు. జైలు సూపరింటెండెంట్గా విధులు నిర్వహించిన ఎస్. కిషోర్కుమార్, అదనపు సూపరింటెండెంట్గా పనిచేసిన ఎం. వెంకటేశ్వర్లును సస్పెండ్ చేస్తూ జైలు శాఖ డీజీ కుమార్ విశ్వజిత్ ఉత్త ర్వ్యులు జారీ చేశారు. ప్రశాంతతకు నిలయంగా ఖ్యాతిగాంచిన విశాఖ సెంట్రల్ జైలుల్లో కారాగారం లోపల నుంచి కొందరు ఖైదీలు రాత్రి వేళ ఫోన్ కాల్స్ మాట్లాడుతున్నట్లు కాల్డేటా రికార్డ్ (సీడీఆర్)లో అధికారులు గుర్తించారు. అదే విధంగా గోదావరి బ్లాక్లో శిక్ష అనుభవిస్తున్న ఖైదీ ఉప్పాడ గౌరీ శంకర్ కారాగారంలో టాయిలెట్ వెంటిలేటర్కు తాడు బిగించి ఆత్యహత్య చేసుకున్నాడు. మరో సంచలన విషయం ఏమిటంటే ఫార్మసిస్ట్ కడియం శ్రీనివాస్ దర్జాగా జైలు లోపలకి గంజాయిని క్యారేజీ బ్యాక్స్లో తీసుకొని వెళ్తుండగా ప్రధాన ద్వారం వద్ద సెక్యూరిటీకి పట్టుబడ్డా విషయం రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం అయిన విషయం తెలిసిందే. వివిధ పత్రికల్లో వరుస కధనలు రావడంలో జైలు అధికారులు అప్రమత్తమై ఈ వైఫల్యాలు అన్నిటిని జైలు శాఖ అధికారులు సీరియస్గా తీసుకొని విచారణ చేపట్టి నాలుగు రోజుల క్రిందటే విశాఖ జైలు నుండి బదిలీపై వెళ్లి బాధ్యతలు చేపట్టిన అనంతపూర్ జైలు సూపరింటెండెంట్ కిషోర్ కుమార్తో పాటు నెల్లూరు జైలు అదనపు సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లును సస్పెండ్ చేశారు. ఇంకా మరికొంత మంది అధికారులపై కూడా వేటు పడే అవకాశమున్నట్లు సమాచారం.

## రహదారి నిర్మించాలంటూ గుర్రాలతో ర్యాలీ

7వ పేజీ తరువాయి..

15కుటుంబాలు 80మంది జీవనం సాగిస్తున్నారు. గురువారం నిర్వహించిన ఈ ధర్నా కార్యక్రమంలో గిరిజనులు మాట్లాడుతూ మా గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించాలని గిరిజమైనే మాకు డేట్ ఆఫ్బర్త్ సర్టిఫికేట్లు ఇప్పించాలని రోడ్డుకు ఫారెస్ట్ అధికారులు అనుమతి ఇవ్వాలని కోరారు. రోడ్డు సౌకర్యం లేనందున మా పిల్లలు స్కూలు చదువుకోవాలంటే గుర్రాలపై జోగంపేట గ్రామానికి రాను పోను ఆరుకిలోమీటర్లు వెళ్లి వస్తున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటన నేపధ్యంలో తమ సమస్యలు ఆయన వరకూ వెళ్లాలని ధర్నా కార్యక్రమం చేపట్టామన్నారు. మాగ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించాలని అనేకసార్లు ఆందోళన చేసామని అధికారులను వేడుకున్నామని అన్నారు. జిల్లా కలెక్టర్ పారెస్ట్ అనుమతులు మంజూరు చేయాలని కోరుతున్నామని అన్నారు. ఈకార్యక్రమంలో సంగం నాయకులు కిల్లో సూరిబాబు సిపిఎం జిలా కార్యవర్గం సభ్యులు కే గోవిందరావు గ్రామస్తులు పాల్గొన్నారు.

## టెక్ కాన్క్లేవ్లో గీతం విద్యార్థులు ప్రతిభ



విశాఖపట్నం, డిసెంబర్ 5, ప్రభాతవార్త

టెక్నోవేట్ ఫర్ ఇండియా ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన టెక్ కాన్క్లేవ్ 2024 లో గీతం విద్యార్థులు ప్రతిభ ను చాటి రన్నరప్గా నిలిచారు. గీతం సిఎస ఇ విభాగం విద్యార్ది పి జగదీష్ సిఎస్బిఎస్ విద్యార్ది ఎస్ గిరీష్ కుమార్ లు బృందంగా ఏర్పడి ఈ ఉపద్పేరిట సరికొత్త ప్రాజెక్టును రూపొందించారు. చిన్న ఐటి ప్రాజెక్టును నిర్వహించే వారికి సులభ తరంగా చెల్లింపు విదానాలలు వీడియోలు ఇతర గుర్తింపు పత్రాలను తేలికగా కృత్రిమ మేధతో ఉపయోగించే పద్దతులను తమ ప్రాజెక్టు ద్వారా అందుబాటులోకి తెచ్చారు. తమ ప్రాజెక్టు ప్రభుత్వ సంస్థలు స్వచ్ఛంద్ధ సంస్థలు శిక్షణ సంస్థలు ఉపయోగించుకోవచ్చునని వారి తెలిపారు. కాగా విజేతలుగా నిలిచిన విద్యార్థులను గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ కె నాగేంద్ర ప్రసాద్ అసోసియేట్ డైరెక్టర్ ప్రొఫెసర్ జివి ఎస్ రాజ్కుమార్ సిఎస్ఇ విభాగం అధిపతి ప్రొఫెసర్ జి లక్ష్మీశ్వరి తదితరులు అభినందించారు.

## ఆర్థిక ఇబ్బందుల్లో వున్న 2నిరుపేద కుటుంబాలకు నెలవారి సరుకులు అందజేత

అగనంపూడి, డిసెంబర్ 5, ప్రభాతవార్త



జివిఎంసీ 85వ వార్డు పెదమడక లో వున్న సర్వహిత చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నెలవారీ నిత్యవసర సరుకులు పంపిణీ జరిగింది. అంతర్జాతీయస్వచ్ఛంద దినోత్సవ సందర్భంగా అగనంపూడి లో నివసిస్తున్న రెండు నిరుపేద కుటుంబాలకు ఒక్కొరికి 25కేజీల బియ్యం పప్పులు పంచదార నూనె చింతపండు తదితర నెలవారీ నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా సర్వహిత సేవలు కూడా అంతర్జాతీయ స్థాయిలోకి ఎదగాలని ప్రజా వేగుపట్టా ఆశాభావం వ్యక్తం చేశారు. నిరంతర సేవల్లో వుండే ట్రస్ట్ అనతి కాలంలో ప్రజా మన్ననలు పొందిందని అన్నారు. ఈకార్యక్రమంలో సర్వహిత చారిటబుల ట్రస్ట్ ఛైర్మన్ మరా మస్తాన్రెడ్డి ప్రధాన సలహాదారు పట్టా రామ అప్పారావు, వ్యవస్థాపక ఛైర్మన్ గుదే సుశీలగజేంద్రరావు కార్యనిర్వాహక అధ్యక్షుడు శీరంశెట్టి గోవిందరావు కోశాధికారి పొనగంటి కొండలరావు, సహాయ కార్యదర్శి లక్కరాజు రాము, డైరెక్టర్లు పిల్లా శ్రీనివాస్ బొండా ఈశ్వరరావు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిశీలించిన హెల్త్ డైరెక్టర్ పద్మావతి

మధురవాడ, డిసెంబర్ 5, ప్రభాతవార్త



రాష్ట్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్ డాక్టర్ పద్మావతి మధురవాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సంద్శరించారు. అనంతరం మధురవాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ప్రశాంతి ని రికార్డులు అడిగి పరిశీలించారు. డాక్టర పద్మావతి కి నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగుల సమస్య కోసం వివరించడం జరిగింది. ముఖ్యంగా ఎఫ్ఆర్ఎస్ ద్వారా జీతాలు కటింగ్ అనే విషయంపై మాట్లాడడం జరిగింది. అలాగే కొన్ని సందర్భాల్లో ఎఫ్ఆర్ ఎస సిగ్నల్ ప్రాబ్లం వల్ల ఎఫ్ఆర్ఎస్ అవడం లేదు దాని వల్ల కూడా జీతాలు కటింగ్ అవుతున్నాయి. ఆ విషయం కూడా వివరించడం జరిగింది. రాష్ట్రా మెడికల్ అండ్ హెల్త్ డైరెక్టర్ డాక్టర్ పద్మావతి తో ఈ విషయాలు చర్చించారు. విశాఖ జిల్లా నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగ సంఘం నాయకులు జిల్లా సెక్రటరీ అలాగే ట్రెజరర్ఎం వి వి గోపీనాథ్ హాజరవడం జరిగింది.

## కూనవరం మండలంలో.. ప్రశాంతంగా ఉపాధ్యాయ ఎంఎల్సీ ఎన్నికలు



### 98.56 శాతం పోలింగ్

కూనవరం, డిసెంబర్ 5, ప్రభాతవార్త

ఉపాధ్యాయ ఎంఎల్సి ఎన్నికలు కూనవరం మండలంలో గురువారం ప్రశాంతంగా జరిగాయి. మండలంలో మొత్తం 41 మంది ఓటర్లు కాగా, వారిలో 40 మంది ఉపాధ్యాయ ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తం 98.56 శాతం ఓటింగ్ నమోదు అయ్యింది. స్థానిక జడ్పి హైస్కూల్లో జరిగిన పోలింగ్ కేంద్రాన్ని ఐటిడిఏ అపూర్వ భరత్ ఎన్నికల ప్రక్రియను పరిశీలించారు. ప్రొసిడింగ్ అధికారిగా ఈఓపిఆరీ రామాంజనేయ ప్రసాద్ వ్యవహరించారు. అసిస్టెంట్ ప్రొసిడింగ్ అధికారిగా ఎపిఓ శ్రీకాంత్ వ్యవహరించారు. స్థానిక ఎస్సై లతాశ్రీ సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు. స్థానిక తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎంపిడీఓ కెఆర్ విజయలు, ఎన్నికల కేంద్రాన్ని పర్యవేక్షించారు.

**ప్రకటన**


ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా, నా కుమార్తె మహమ్మద్ ఆలియా వృత్తి విద్యార్థిని వయసు 21 సంవత్సరాలు. మాది చింతూరు మండలం చట్టి గ్రామం, అల్లూరి సీతా రామరాజు జిల్లా, ఆంధ్ర ప్రదేశ్, నా కుమార్తె అయిన ఆలియా ఆంధ్రప్రదేశ్ ఓపెన్ స్కూల్ బోర్డు అమరావతి వారు నిర్వహిం చిన పబ్లిక్ పరీక్షల్లో జూన్/ జూలై 2021 రోల్ నెంబర్ 2104100098తో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చింతూరులో పరీక్షలు రాసి ఉత్తీర్ణత సాధించింది. పదో తరగతి తర్వాత ఇంటర్ పూర్తి చేసినది. నా కుమార్తె యొక్క 10వ తరగతి ఒరిజినల్ మేమొ విజ యవాడ నుంచి చింతూరుకు బస్సులో ప్రయాణిస్తున్న సమయంలో మార్గమధ్యలో పోయినది.కావున అట్టి మేమో ఎవరికైనా దొరికినచో మాకు సమాచారం ఇచ్చి నచో తమరి వద్దకు వచ్చి తీసుకోగలము. విద్యార్థి యొక్క తదుపరి విద్యాభ్యాసమును దృష్టి లో పెట్టుకొని సహకరించాలని కోరి ప్రార్థిస్తున్నాను. ఇట్లు తండ్రి మహమ్మద్ ఇక్బాల్, చట్టి గ్రామం, చింతూరు మండలం, అల్లూరి సీతారామరాజు జిల్లా, ఆంధ్ర ప్రదేశ్. ఫోన్ నెం.7702248664, 9491151614 9491151614.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
శుక్రవారం, 6 డిసెంబరు, 2024




సీఎం చంద్రబాబుకు స్వాగతం పలుకుతున్న టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్, టీడీపీ నగర అధ్యక్షులు గండిబాబ్జీ, ఎమ్మెల్యే గంటా శ్రీనివాస్

# ఈ ప్రకంపనలు హెచ్చరిస్తున్నాయి..జాగ్రత్త




గోదావరి పరివాహక ప్రాంతంలో పొంచి వున్న ప్రమాదం.. డ్యాములు, భవన నిర్మాణాల్లో మార్పులు అవసరం.. త్రిభుజాకార, వృత్తాకార పిల్లర్లతోనే నష్ట నివారణ

6లో

### కాకినాడ పోర్టులోనే
## భారీగా అక్రమ రవాణా

విశాఖ పోర్టుపైనా దృష్టి పెట్టాలని -మంత్రి నాదెండ్ల మనోహార్ కీలక ప్రకటన



విశాఖపట్నం, డిసెంబర్ 5, ప్రభాతవార్త

కాకినాడ పోర్టులోనే భారీగా అక్రమ రవాణా జరుగుతుందని మంత్రి నాదెండ్ల మనోహార్ కీలక ప్రకటన చేశారు. రేషన్‌బియ్యం అక్రమ రవాణాపై సిడిసిఐడి విచారణకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గంగవరం పోర్టు, కృష్ణపట్నం, విశాక పోర్టుల కంటే కాకినాడ పోర్టులోనే భారీగా అక్రమ రవాణా జరుగుతుందన్నారు. అక్రమార్కులపై మిగతా 6లో

## 6 నుంచి రెవెన్యూ సదస్సులు

### అధికారులు హాజరు కావాలి



10లో

## దీపం పథకంకు అద్భుతమైన స్పందన



రాష్ట్ర పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహార్

అనకాపల్లి, డిసెంబర్5, ప్రభాతవార్త

దీపావళి రోజున ప్రారంభించిన దీపం 2 పథకం రాష్ట్ర వ్యాప్తంగా ఊహించిన దానికంటే అద్భుతమైన స్పందన లభించిందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహార్ అన్నారు. గురువారం అనకాపల్లి మండలం కొత్తూరు గ్రామం రామాలయం వీదిలో దీపం 2 పథకం క్రింద అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ తో కలిసి ఆయన నేరుగా లబ్దిదారుడైన కందులా ఈశ్వరరావు, గృహానికి వెళ్లి గ్యాస్ స్టౌవ్ మిగతా 6లో

## రేషన్ మాఫియాపై ఉక్కుపాదం

### మంత్రి నాదెండ్ల మనోహార్



6లో

### మార్గశిర మహోత్సవాల్లో మొదటి గురువారం
## తొలి పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ



6లో

## రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ గ్రామ సభల ఏర్పాటు

### స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు



నర్సీపట్నం, డిసెంబర్ 5, ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ రెవెన్యూ గ్రామ సభలు నిర్వహించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు డిసెంబర్ 6, 2024 నుంచి జనవరి 8 2025 వరకు సమావేశాలు నిర్వహించనున్నట్లు స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు తెలిపారు. గ్రామ స్ధాయిలో భూమి తగాదాలు రీసర్వే అవకతవకలను పరిష్కరిచండమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ప్రతి మండలంలో ఒక గ్రామంలో రోజుకు ఒకసారి సమావేశాలు జరుగుతాయి చిన్న గ్రామాల్లో ఒక పూట పెద్ద గ్రామాల్లో రోజంతా ఈ సభలు నిర్వహించబడతాయి తహశీల్దార్ రెవెన్యూ ఇన్స్పెక్టర్‌గ్రామ విఆర్ఓ మండల సర్వేయర్ వంటి అధికారులు సమావేశాల్లో పాల్గొంటారు. అవసరమైతేఇతర శాఖల అధికారులను కూడ పిలుస్తారు. ప్రతి మండలానికి డిప్యూటీ కలెక్టర్ పర్యవేక్షిణాధికారిగా వ్యవహరిస్తారు గత ప్రభుత్వంలో భూముల అక్రమాల కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని ఈ సభ ల ద్వారా సమస్యలను పరిష్కరించడమే లక్ష్యమని తెలిపారు. ప్రజలు తమ సమస్యల డాక్యుమెంట్లు ధరకాస్తులు తీసుకురావాలిన రశీదు ఇవ్వబడుతుందని చెప్పారు. 45రోజులో ఓల సమస్యల పరిష్కారం ఉంటుందని స్పష్టం చేశారు సభల అనంతరం రాష్ట్రా స్ధాయిలో పర్యవేక్షణ టీం ఏర్పాటు చేసి సమస్యల పరిష్కారం పరిశీలించి నివేదిక అందజేస్తుందని తెలిపారు. గ్రామ స్ధాయిలో ప్రజల సమస్యలు పరిష్కరించడమే తమ లక్ష్యమ ని పేర్కొన్నారు.

## రహదారి నిర్మించాలంటూ గుర్రాలతో ర్యాలీ



అనకాపల్లి, డిసెంబర్ 5, ప్రభాతవార్త

తమకు రహదారి నిర్మించాలంటూ గిరిజనులు వినూత్నంగా గుర్రాలపై ధర్నా కార్యక్రమం నిర్వహించారు. తమకు డోలుమోతలు లేకుండా చేయండి అంటూ నేరుడు బంద ఆదివాసి గిరిజనులు నినాదాలు చేశారు అనకాపల్లి జిల్లా రావికమతం మండలం చీమలపాడు పంచాయితీ కొండ శిఖర్ గ్రామం నేరడిబంద ఆదివాసీ గిరిజన మూల గ్రామంలో మిగతా 6లో

### విఎంఆర్‌డిఏ చైర్‌పర్సన్ ప్రణవ్‌గోపాల్‌కి
## శుభాకాంక్షలు తెలిపిన కూటమి ఎమ్మెల్యేలు



6లో



సీఎం చంద్రబాబుకు స్వాగతం పలుకుతున్న కలెక్టర్ హరేంధిర ప్రసాద్, పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి, జీవీఎంసీ కమిషనర్ సంపత్‌కుమార్

### 6నుంచి గీతంలో దక్షిణ భారత
## చదరంగ పోటీలు

### -300 మంది క్రీడాకారుల రాక




6లో

# పథకాలు అమలులో కార్యదర్శులదే కీలక పాత్ర

ఆనందపురం, డిసెంబర్ 5, ప్రభాతవార్త



గ్రామాల్లో సంక్షేమ పథకాలు అమలులో కార్యదర్శులు కీలక పాత్ర పోషించాలని ఎంపీడీవో డాక్టర్ వి.జానకి చెప్పారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయితి కార్యదర్శులతో వివిధ పథకాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో డాక్టర్ వి.జానకి మాట్లాడు తూ గ్రామాలలో గల సూక్ష్మ, చిన్న, మధ్య తరగతి పరిశ్రమల వివరాలను సేకరించాలని చెప్పారు. పంచాయితీల పరిధిలో గల ఇళ్ల ఛాయా చిత్రాలు పొందు పరచడంతో పాటు ఇంటి పన్నులను పక్కాగా వసూలు చేయాలని ఆదేశించారు. అధికార, అనధికార లే అవుట్ ల వివరాలు సేకరించాలన్నారు. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఇండియా ద్వారా ఆధార్ లింక్ చేసుకునే విధానం, నిబంధనలు గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఆధార్ ప్రత్యేక కేంద్రాలు ద్వారా ప్రజలకు సేవలు అందే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సచివాలయాల ఉద్యోగులు సకాలంలో విధులకు హాజరయ్యే విధంగా చర్యలు చేపట్టాలని కార్యదర్శులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈవోపిఆర్ డి బి.సత్యనారాయణ పాల్గొన్నారు.

# పైపులైను లీకై తాగునీరు వృధా

ఆనందపురం డిసెంబర్ 5, ప్రభాతవార్త



ఆనందపురం జంక్షన్ నుంచి బోని వెళ్లే మార్గంలో భూలోక మాత గుడి సమీపంలో ఉన్న మలుపు వద్ద పైపులైను లీకై తాగునీరు వృధాగా పోతోంది. దీని వలన త్రాగునీరు కలషితమయ్యే అవకాశంతో పాటు రోడ్డుపై నేరుగా ప్రవహించడంతో వాహన చోధకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బోని గోస్తనీ వాటర్ వర్క్స్ నుంచి విశాఖ నగరానికి తాగునీటిని సరఫరా చేసే పైపులైను అది. గతంలో ఉన్న పాత పైపులైను పూర్తిగా పాడవడంతో ఇటీవల జీవీఎంసీ అధికారులు ఆస్థానంలో కొత్త పైపులు ఏర్పాటు చేశారు. కాగా పాత పైపులైను పంతులు గారి తోట మధ్యలో నుంచి ఉండేది. దీంతో అక్కడ నివాస గృహాలు భారీ ఎత్తున నిర్మించడంతో పైపులు మరమ్మతులకు గురైతే సరిచేసే వీలు లేకుండా పోయేది. దీంతో దాని స్థానంలో పూల మార్కెట్ మీదగా కొత్తగా పైపులైను వేసి ఆనందపురం జంక్షన్ లో పాత లైనుకు అనుసంధానం చేశారు. అలా భూలోకమ్మ గుడి సమీపంలో మలుపు వద్ద వేసిన కొత్త పైపులైను తరచు లీకై నీరు వృధాగా పోతోంది. ఇక్కడ రెండు నెలల నుంచి ఇదే పరిస్థితి నెలకొన్నా జీవీఎంసి అధికారులు పట్టించుకోవడంలేదని స్థానికులు తెలుపుతున్నారు. లీకైన నీరు రోడ్డుపై నేరుగా ప్రవహించడంతో నాచు పట్టి ద్విచక్ర వాహనాలు అదుపు తప్పడంతో ప్రమాదాలకు గురవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పైపులైను లీకేజీని అరికట్టాలని పలువురు కోరుతున్నారు.

# ధాన్యం కొనుగోలులో దళారుల ప్రమేయం లేకుండా చూడాలి..

## పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్




విశాఖపట్నం, డిసెంబర్ 5, ప్రభాతవార్త

ధాన్యం కొనుగోలు ప్రక్రియలో దళారుల ప్రమేయం లేకుండా చూడాలని, రైతులకు అన్ని విధాలుగా అండగా నిలవాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అధికారులను ఆదేశించారు. గురువారం విశాఖపట్నం కలెక్టరేట్ మీటింగు హాలులో ఉత్తరాంధ్ర జిల్లాల పరిధిలోని జాయింట్ కలెక్టర్లు, సివిల్ సప్లై, లీగల్ మెట్రాలజీ, విజిలెన్స్, వ్యవసాయ శాఖల అధికారులతో జరిగిన ప్రాంతీయ సదస్సులో వివిధ అంశాలపై దిశానిర్దేశం చేశారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ అత్యంత సజావుగా, పారదర్శకంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని, సాంకేతిక సహాయాన్ని తీసుకోవాలని సూచించారు. బుకింగ్ దగ్గర నుంచి కొనుగోలు ముగిసే వరకు రైతులకు ప్రతి విషయమూ తెలియపరచాలని, 24 గంటల నుంచి 48 గంటల్లో లోపే రైతు ఖాతాలో నగదు జమయ్యేలా చూడాలని అన్నారు. ఈ ప్రక్రియలో ఎక్కడా చిన్న పొరపాటు కూడా జరగడానికి వీలు లేదని, రైతులకు చిన్నపాటి కష్టం కూడా కలగకుండా జాగ్రత్త వహించాలని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలకు సత్వర పరిష్కార మార్గం కనుగొనాలని, మరీ క్లిష్టమైతే ఉన్నత స్థాయి అధికారుల దృష్టికి తీసుకురావాలని హితవు పలికారు. జిల్లాస్థాయిలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసుకోవాలని, రైతులు, అధికారులతో కూడిన కమిటీని కూడా నియమించుకోవాలని చెప్పారు. లక్ష్యాలకు అనుగుణంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియను నిర్వహించాలని, అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. మధ్యవర్తుల ప్రమేయాన్ని ఎట్టి పరిస్థితుల్లో ప్రోత్సహించవద్దని, అలాంటి చర్యలకు పాల్పడినా, సహకరించినా కఠిన చర్యలు తప్పవని అధికారులను మంత్రి హెచ్చరించారు. కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేందుకు అనుగుణంగా తగినంత మంది సాంకేతిక సిబ్బందిని, గోనె సంచులను అందుబాటులో ఉంచుకోవాలని, ధాన్యం నిల్వలకు సరిపడా గోదాములను, మిల్లులను సిద్ధం చేసుకోవాలని సంబంధిత ఏర్పాట్లు చేసుకోవాలని చెప్పారు.

### రేషన్ బియ్యం అక్రమ రవాణా, తరలింపుపై గట్టి నిఘా ఉంచాలి..


ప్రజలకు చేరాల్సిన రేషన్ బియ్యం అక్రమ రవాణాకు గురవుతుందని, అలా చేసే వారిపై గట్టి నిఘా ఉంచాలని మంత్రి ఆదేశించారు. పోలీసు, రెవెన్యూ, సివిల్ సప్లై, లీగల్ మెట్రాలజీ, విజిలెన్స్ విభాగాల అధికారులతో సంయుక్త తనిఖీ బృందాన్ని నియమించుకోవాలని, నిబంధనలు అతిక్రమించే వారిపై కఠినంగా వ్యవహరించాలని చెప్పారు. 6ఏ కేసులు నమోదు చేయటంతో పాటు పీడీ యాక్టును సమర్థవంతంగా ప్రయోగించాలని సూచించారు.

### దీపం-2 పథకంపై మరింత ఫోకస్ పెట్టాలి..

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న దీపం-2 పథకంపై అధికారులు మరింత ఫోకస్ పెట్టాలని, ప్రయోజనాలు ప్రజలకు చేరువయ్యేలా చర్యలు తీసుకోవాలని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. గ్యాస్ బుకింగ్, డెలివరీ ప్రక్రియలో జాప్యం జరగకుండా చూడాలని చెప్పారు. గ్యాస్ డెలివరీ సమయంలో, ఈ-కేవైసీ సమయంలో గానీ ఎవరైనా ప్రజల నుంచి నగదు తీసుకుంటే కఠిన చర్యలు తప్పవని మంత్రి హెచ్చరించారు. అలా ఎవరైనా చేస్తే సంబంధిత గ్యాస్ ఏజెన్సీని బ్లాక్ లిస్టులో పెట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు అతి సులభమైన రీతిలో దీపం-2 పథకం ప్రయోజనాలు కలిగేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. సమావేశంలో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమిషనర్ వీర పాండ్యియన్, ఎండీ మంజీర్ జిలానీ, విశాఖపట్నం జేసీ కె. మయూర్ అశోక్, అనకాపల్లి జేసీ జాహ్నవి, విజయనగరం జేసీ సేతుమాధవన్, మన్యం జేసీ శోభిక, అల్లూరి డా.ఎం.జె. అభిషేక్ గౌడ, శ్రీకాకుళం జేసీ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, ఉత్తరాంధ్ర జిల్లాల సివిల్ సప్లై, లీగల్ మెట్రాలజీ, విజిలెన్స్, వ్యవసాయశాఖ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఇంజనీరింగ్ విద్యార్థుల సామాజిక సేవా కార్యక్రమాలు ప్రశంసనీయం

గాజువాక, డిసెంబర్ 5 ప్రభాతవార్త



ఇంజనీరింగ్ విద్యార్థులు తమ వృత్తి నైపుణ్యాలతో పాటు, సామాజిక చైతన్య కార్యక్రమాల్లో కూడా ప్రతిభను చూపడం ఆనందదాయకం అని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రామ్ అధికారి ఏ.పి.ఎస్. భాగ్యలక్ష్మి అన్నారు. నబ్బ వరంలోని ఇండియన్ మారిటైం యూనివర్సిటీలో ప్రథమ బి.టెక్. చదువుతున్న విద్యార్థుల సేవా కార్యక్రమాలను ఆమె ప్రశంసించారు. వారు చేపట్టిన రక్తదాన శిబిరాన్ని, జీవన నైపుణ్యాలపై ఏర్పాటు చేసిన శిక్షణ శిబిరాన్ని, సామాజిక సమస్యలపై జరిపిన బృంద చర్చలను, రాజ్యాంగంపై నిర్వహించిన క్విజ్ పోటీని, స్వచ్ఛభారత్ కార్యక్రమాలను, ఎయిడ్స్‌పై నిర్వహించిన అవగాహన కార్యక్రమాలను ఆమె సమీక్షించారు. ముఖ్యంగా రాజ్యాంగంపై వీరు కనబరిచిన ప్రతిభను కొనియాడారు. ప్రతీ ఒక్కరూ సామాజిక సేవా కార్యక్రమాలను జీవితాంతం కొనసాగించాలని అన్నారు. క్యాంపస్ విద్యార్థులను క్యాంపస్ డైరెక్టర్ ఆచార్య వి.కేశవ దేవ్, నేవల్ ఆర్కిటెక్చర్ విభాగాధిపతి డాక్టర్ శిజా జనార్దనన్, అధ్యాపకులు అభినందించారు.

# నేటి నుంచి వార్డులు వారీగా రెవెన్యూ సదస్సులు

## ప్రజలు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి -గాజువాక మండల తహసీల్దార్ తోట శ్రీవల్లి

గాజువాక, డిసెంబర్ 5,ప్రభాతవార్త



రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గాజువాక మండల తహసీల్దార్ తోట శ్రీవల్లి ప్రజలకు సూచించారు. గురువారం ఆమె ఒక ప్రకటన ద్వారా తెలుపుతూ ప్రభుత్వం,జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలో 18 రెవెన్యూ సచివాలయం పరిధిలో ఈ సదస్సులు నిర్వహిస్తున్నామని అన్నారు. నేటి నుంచి 2025 జనవరి 8వ తేదీ వరకు ఈ సదస్సులు జరుగుతాయని ఈ సదస్సుల్లో ప్రజల రెవెన్యూ ఫిర్యాదులను స్వీకరించి సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని అన్నారు. మండల ఉప తహసీల్దార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ లు, విలేజ్ రెవెన్యూ అధికారులు అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. ఈ సదస్సులు గాజువాక, యారాడ, చిన గంట్యాడ, కుర్మన్నపాలెం, అగనంపూడి వడ్లపూడి, దువ్వాడ వడ్లపూడి, తలారివానిపాలెం, పకీర్ తకీయ, తుంగ్లాం, జగ్గరాజు పేట, వెంకటపతి రాజు పేట, కణితి, శనివాడ దాల్చిన నోస్, మింది, అక్కిరెడ్డి పాలెం కొండయ్య వలస సచివాలయం పరిధిలో ఉదయం నుంచి అందుబాటులో ఉంటారని భూ బాధితుల సమస్య పరిష్కారంకోసమే ఈ సదస్సుల ముఖ్య ఉద్దేశ్యం అని ఎంఆర్ఓ తోట శ్రీవల్లి తెలిపారు.

# సీఎం వీసీలో విశాఖ నుంచి పాల్గొన్న మంత్రి, సీఎస్




విశాఖపట్నం, డిసెంబర్ 5, ప్రభాతవార్త

ధాన్యం కొనుగోలు ప్రక్రియపై రాష్ట్ర సచివాలయం నుంచి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గురువారం నిర్వహించిన సమీక్షలో విశాఖపట్నం కలెక్టరేట్ వీసీ హాలు నుంచి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ భాగస్వామ్యమయ్యారు. ఇప్పటి వరకు చేసిన ధాన్యం కొనుగోలు వివరాలను మంత్రి నాదెండ్ల మనోహర్, కమిషనర్ వీర్ పాండ్యియన్ రాష్ట్ర ముఖ్యమంత్రికి వివరించారు. ఈ ఖరీఫ్ సీజన్‌లో 37 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యంగా పెట్టుకోగా, ఇప్పటివరకు 1.51 లక్షల మంది రైతుల నుంచి 10.59 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని చెప్పారు. ధాన్యం సేకరించిన 48 గంటల్లో రైతులకు డబ్బులు చెల్లిస్తున్నామని అన్నారు. నేటికి రూ.2,331 కోట్లు రైతులకు చెల్లించామని, ఇందులో రూ. 2,202 కోట్లు 24 గంటల్లో చెల్లించగా, మిగిలిన రూ.128 కోట్లు 48 గంటల వ్యవధిలో చెల్లించినట్లు వివరించారు. వీసీలో మంత్రి, సీఎస్ తో పాటు రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమిషనర్ వీర పాండ్యియన్, ఎండీ మంజీర్ జిలానీ, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, ఉత్తరాంధ్ర జిల్లాల జేసీలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# హెచ్ఎస్ఆర్పి నంబర్ ప్లేటు అమర్చకుంటే వాహనదారుడు, డీలర్‌పై కేసులు నమోదు

మాధవధార, డిసెంబర్ 5, ప్రభాతవార్త



రవాణా కమిషనర్ ఆంధ్ర ప్రదేశ్ సెక్షన్ 41 (6) మోటార్ వాహనాల చట్టం,1988 ప్రకారము కొత్త వాహనములు డెలివరీ సమయంలో హెచ్ఎస్ఆర్పి హై సెక్యూరిటీ నెంబర్ ప్లేట్లను అమర్చిన తర్వాతే సదరు వాహన యజమానికి వాహనాన్ని డీలర్లు డెలివరీ చేయాలని ఉప రవాణా కమీషనర్ ఆదినారాయణ గురువారం ఆదేశాలు జారీ చేశారు. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఎస్.ఒ 6052 (ఇ) తేదీ 06.12.2018 %ట ూ.ూ%.1018(ఇ) తేదీ 25.02.2019 ఇచ్చిన విధి విధానం ప్రకారము 01.04 2019 నుంచి అన్ని క్రొత్త వాహనాలకు హెచ్ ఎస్ ఆర్ పి నెంబర్ ప్లేటు కలిగి ఉండాలని ఆదేశాలను జారీ చేసి ఉన్నారు. మరియు ట్రాన్స్పోర్ట్ కమీషనర్ ఆదేశాల మేరకు అన్ని క్రొత్త వాహనాలకు హెచ్ ఎస్ ఆర్ పి నెంబర్ ప్లేట్లు కలిగి ఉండాలని ఆదేశాలను జారీ చేసినారు. హెచ్ఎస్ఆర్ పీ నెంబర్ ప్లేటు వాహన తయారీదారులు వారి యొక్క డీలర్లకు ఈ కొత్త వాహనాలకు సంబంధించిన నంబర్ ప్లేట్లను పంపించాలని ఆదేశించారు.అలాగే వాటిని డీలర్లు అమర్చాలన్నారు.వాటి యొక్క ధరను మరియు అమర్చడానికి అయ్యే ఖర్చును వాహనము యొక్క ధరలోనే దాన్ని కూడా కలిపి తీసుకోవాలన్నారు.ఇకపై ప్రతి కొత్త వాహనంను కూడా ప్రతి డీలర్ డెలివరీ ఇచ్చే సమయంలో హెచ్ఎస్ఆర్పి నెంబర్ ప్లేట్‌ని అమర్చిన తర్వాతే వాహన యజమానికి వాహనం డెలివరీ ఇవ్వాలన్నారు.డీలర్లు అందరూ ఈ విషయం గమనించి ప్రతి వాహనాన్ని హెచ్ఎస్ఆర్పి నెంబర్ ప్లేట్ బిగించిన తర్వాతే వాహన యజమానికి వాహనాన్ని అప్పగించాలన్నారు.హెచ్ఎస్ఆర్పి నెంబర్ ప్లేట్ లేకుండా ఏ కొత్త వాహనమైన తిరుగుతున్నట్లు గమనించినట్లయితే వాటిపై కేసు నమోదు చేస్తామని అలాగే డీలర్ పై కూడా కేసు నమోదు చేస్తామని ఉప రవాణా కమీషనర్ ఆదినారాయణ ఒక ప్రకటనలో తెలిపారు.

# జివిఎంసి కౌన్సిల్ అంశాలపై అధికారులతో జీవీఎంసీ కమిషనర్ సమీక్ష

విశాఖపట్నం, డిసెంబర్ 5, ప్రభాతవార్త

డిసెంబర్ 11వ తేదీన జరుగబోయే జివిఎంసి సర్వసభ్య సమావేశానికి సభ్యులు చర్చించబోయే అంశాలకు పూర్తి సమాచారం తో సిద్ధంగా ఉండాలని జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ జీవీఎంసీ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో సమావేశ మందిరం లో డిసెంబర్ 11వ తేదీన జరుగబోయే కౌన్సిల్ సమావేశం అంశాలపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ జివిఎంసి సర్వసభ్య సమావేశం యొక్క అజెండాలో పొందుపరిచిన అంశాలపై అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి సభ్యులు లేవనెత్తిన అంశం పై పూర్తిస్థాయిలో వివరణ ఇచ్చేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. శాఖల వారీగా సంబంధిత అధికారి అజెండాలోని అంశాలకు వివరణ ఇచ్చేందుకు సిద్ధంగా ఉండటంతో పాటు గత కౌన్సిల్ సమావేశం లో లేవనెత్తిన ప్రశ్నలకు ఇవ్వవలసిన సమాధానం పై కూడా వివరణ ఇచ్చేందుకు సిద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ఈ విషయమై అజెండాలోని పొందుపరిచిన ప్రతి అంశంపై సంబంధిత అధికారులతో కమిషనర్ కూలంకుషంగా చర్చించి పూర్తి సమాచారంతో జరుగబోయే జివిఎంసి సర్వసభ్య సమావేశానికి హాజరు కావాలని ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో జీవీఎంసీ అదనపు కమిషనర్లు డి.వి.రమణమూర్తి, ఆర్. సోమనారాయణ, ప్రధాన ఇంజనీరు పి.శివప్రసాద్ రాజు, ప్రధాన వైద్యాధికారి డా.నరేష్ కుమార్, డిసిఆర్ ఎస్.శ్రీనివాస్, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ సి.వాసుదేవ రెడ్డి, జోనల్ కమిషనర్లు 1,3,4,5,8 ప్రేమ ప్రసన్న వాణి, కె.శివప్రసాద్, ఎమ్.మల్లయ్యనాయుడు, బి.రాము, హేమావతి, పర్యవేక్షక ఇంజనీర్లు కె.వి.ఎన్.రవి, శ్యాంసన్ రాజు, రామ్ మోహనరావు, గోవిందరావు, పి.వి.వి. సత్యనారాయణ రాజు, కార్యదర్శి బి.వి.రమణ, పిడి-యుసిడి పి.ఎమ్.సత్యవేణి, సిటీ ప్లానర్లు ధనుంజయ రెడ్డి, మీనా కుమారి, డైరెక్టర్ ఆఫ్ స్పోర్ట్స్ రాజు, కార్యనిర్వాహక ఇంజనీరు శాంతి రాజ్, ఏ.ఎం.ఓ.హెచ్ డా.కిషోర్ కుమార్, తదితర అధికారులు పాల్గొన్నారు.

# రైల్వేస్ సూపర్ విక్టరీ..!

## కేవలం 13.3 ఓవర్లలో లక్ష్యం ఛేధింపు -రవిసింగ్, శర్మ విరోచిత ఇన్నింగ్స్

విశాఖపట్నం, డిసెంబర్ 5, ప్రభాతవార్త



రవిసింగ్, అశితోష్ శర్మ విరోచిత ఇన్నింగ్స్‌తో.. పుదుచ్చేరి జట్టుపై 6 వికెట్ల తేడాతో రైల్వేస్ జట్టు సూపర్ విక్టరీ సాధించింది. 176 పరుగుల లక్ష్యాన్ని 13.3 ఓవర్లలో 4 వికెట్ల కోల్పోయి ఛేధించడం గమనార్హం. విశాఖపట్నంలోని పీఎం పాలెంలో ఉన్న వైఎస్ఆర్ ఏసీఏ-వీడీసీఏ క్రికెట్ స్టేడియంలో గురువారం నిర్వహించిన మ్యాచ్‌లో టాస్ గెలిచి రైల్వేస్ జట్టు తొలుత పుదుచ్చేరి జట్టును బ్యాటింగ్‌కు ఆహ్వానించింది. పుదుచ్చేరి జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 175 పరుగులు చేసింది. జట్టులో ఓపెనర్లు అజయ్ కార్తిక్ 30 (3 ఫోర్లు, 2 సిక్సర్లు), అజయ్ రోహెరా 21 (ఫోర్, రెండు సిక్సర్లు) పరుగులతో మంచి శుభారంభాన్ని అందించారు. వన్‌డౌన్‌లో వచ్చిన ఆకాష్ కార్వే అర్ధసెంచరీతో జట్టు గౌరవప్రదమైన స్కోర్ సాధించేందుకు తోడ్పాటునందించారు. కార్వే 44 బంతుల్లో 6 ఫోర్లు, 3 సిక్సర్ల సహాయంతో 58 పరుగులు చేశాడు. కార్వేతో పాటు శ్రీరాం 21, శర్మ 15, చివరిలో గుర్విందర్ సింగ్ 9 బంతుల్లో 2 ఫోర్లు, సిక్సర్ సహాయంతో 20 పరుగులు చేశారు. రైల్వేస్ బౌలర్లలో కునాల్ యాదవ్ 3, రాహుల్ శర్మ, ఆకాష్ పాండే, చౌదరి చెరో వికెట్ తీసుకున్నారు.

### రవిసింగ్, శర్మ అర్ధసెంచరీలు..

176 పరుగుల లక్ష్యంతో బరిలో దిగిన రైల్వేస్ జట్టులో ఓపెనర్లు శివం చౌదరి, సూరజ్ అహుజ మంచి ఇన్నింగ్స్‌తో జట్టుకు శుభారంభాన్ని అందించారు. శివం చౌదరి 24(ఫోర్, 3 సిక్సర్లు), అహుజ27(3 ఫోర్లు, 2 సిక్సర్లు) పరుగులు చేశారు. మిడిల్ ఆర్డర్ బ్యాట్స్‌మెన్లు రవిసింగ్ 26 బంతుల్లో 5 ఫోర్లు, 4 సిక్సర్ల సహాయంతో 56, అశుతోష్ శర్మ 22 బంతుల్లో ఫోర్, ఆరు సిక్సర్ల సహాయంతో 50 పరుగులతో నాటౌట్‌గా నిలిచారు. వీరిద్దరూ పుదుచ్చేరి బౌలర్లకు చుక్కలు చూపించారు. అవకాశం దొరికినప్పుడల్లా బంతిని సిక్సర్‌గా మలిచి జట్టు అలవోక విజయం సాధించడానికి కృషి చేశారు. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా రవిసింగ్ నిలిచాడు. పాండిచ్చేరి బౌలర్లలో చంద 2, అహ్మద్, సింగ్ చెరో వికెట్ తీసుకున్నారు.

# ఈ నెల 6 నుంచి జనవరి 8వ తేదీ వరకు జిల్లాలో రెవెన్యూ సదస్సులు

## 7 తేదీన మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ సమావేశం : పత్రికా ప్రతినిధుల సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్



విశాఖపట్నం, డిసెంబరు 5, ప్రభాతవార్త

ఈ నెల 6వ తేదీ నుంచి 2025 జనవరి 8వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులను నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ తెలిపారు. గురువారం సాయంత్రం జిల్లా కలెక్టర్ కార్యాలయ వీసి మందిరంలో రెవెన్యూ సదస్సుల నిర్వహణ మరియు మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ సమావేశం పై జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ పత్రికా విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఈ నెల 6వ తేదీ నుంచి 2025 జనవరి 8వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులను నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజలు తమ సమస్యలు పరిష్కరించుకునేందుకు కార్యాలయాలకు వచ్చే కంటే, అధికారులే ప్రజల వద్దకు వెళ్లి గ్రామసభలను నిర్వహించి వారి సమస్యలను పరిష్కరించడం ఈ రెవెన్యూ సదస్సుల యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. ప్రజలు 22%ూ, ఖూ%, వంటి భూ వివాదాలతో పాటు, ఇతర సమస్యలు రెవెన్యూ సదస్సుల ద్వారా పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ఈ సదస్సుల్లో రెవెన్యూ అధికారులతో పాటు, అటవీ, దేవాదాయ, జి.వి.ఎమ్.సి., వి.ఎం.ఆర్.డి.ఏ, రిజిస్ట్రేషన్, వక్ఫ్ బోర్డు అధికారులు ల్యాండ్ కు సంబంధించిన పూర్తి రికార్డులతో హాజరవుతారని కలెక్టర్ తెలిపారు. రెవెన్యూ సంబంధిత సమస్యలను పూర్తి స్థాయిలో పరిష్కరించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం ఈ సదస్సులకు అత్యంత ప్రాధాన్యత నిర్ణయించిందని తెలిపారు. ముఖ్యమంత్రి కార్యాలయం, మంత్రివర్యులు, శాసనసభ్యులు, మండల రెవెన్యూ కార్యాలయం, జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వచ్చిన అర్జీలను ఆయా గ్రామాలకు తీసుకువెళ్లి పరిష్కారం ఏ విధంగా జరిగిందనేది తెలియజేయడం జరుగుతుందన్నారు. ప్రజలు తమ సమస్య పరిష్కారానికై ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. గతంలో కేటాయించిన ప్రభుత్వ మరియు ప్రైవేటు భూముల సమస్యలు కూడా చర్చించి, పరిష్కరించడం జరుగుతుందన్నారు. 22%ూ% లో ఉన్న ప్రభుత్వ, జిరాయితీ భూములకు సంబంధించి వాస్తవాలను పరిగణించి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రతి రెవెన్యూ గ్రామాన్ని సందర్శించి ఫ్రీహోల్డ్ మరియు సెక్షన్ 22%ూ%కు సంబంధించిన భూఆక్రమణ సమస్యలతో ప్రభావితమైన వారి నుండి ముందస్తు సమాచారంతో వినతులను స్వీకరించడం జరుగుతుందన్నారు. రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను ఏరోజుకారోజు ఆన్‌లైన్లో నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సదస్సుల షెడ్యూల్ను, నిర్వహించే విధానాన్ని వివరించారు. రెవెన్యూ సదస్సుల్లో అందే సమస్యలను 45 రోజుల వ్యవధిలో పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకుంటారని తెలిపారు.

### ఈనెల 7న మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ సమావేశం

ఐటి, ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్స్, ఆర్టీజీ, మానవ వనరుల శాఖ మాత్యులు నారా లోకేష్ ఆదేశాలను మేరకు ఈనెల 7న జిల్లాలో గల 595 ప్రభుత్వ పాఠశాలల్లో మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ సమావేశం నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. పాఠశాలల్లో పిల్లలు తయారుచేసిన ఇన్విటేషన్ ను పేరెంట్స్ కి పాఠశాల ప్రధానోపాధ్యాయుల ద్వారా పంపడం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా ప్రధానోపాధ్యాయులు స్వయంగా తల్లిదండ్రులకు ఫోన్ ద్వారా సమావేశంలో పాల్గొనుటకై కోరడం జరుగుతుందన్నారు. పాఠశాలల్లో మెరుగైన విద్యను పిల్లలకు అందించడానికి తల్లిదండ్రుల యొక్క సూచనలను తీసుకోవడం జరుగుతుందన్నారు. అదే విధంగా పిల్లల చదువు , ప్రవర్తన, క్రమశిక్షణ తల్లిదండ్రులు తెలుసుకోవచ్చు అన్నారు. పిల్లల సమస్యలు, అభ్యాసన సామర్థ్యాలు, తల్లిదండ్రులకు వివరించడం జరుగుతుందన్నారు. కావున విద్యార్థుల తల్లిదండ్రులు ఈ సమావేశంలో తప్పక పాల్గొనాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో డిఆర్ఓ భవాని శంకర్ పాల్గొన్నారు.

# ఉత్తరాంధ్ర మాలల గర్జనకు వేలాదిగా తరలిరావాలి



గాజువాక,డిసెంబర్ 5,ప్రభాతవార్త

పారిశ్రామిక ప్రాంతంలో ఏడు వార్డుల్లో ఉన్న మాలలందరూ ఏకమై ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకిస్తూ 2024 డిసెంబర్ 8వ తేదీన జరగబోయే ఉత్తరాంధ్ర మాలల గర్జనకు హాజరు కావాలని ఉత్తరాంధ్ర మాలమహానాయకుడు మార్గాని చిన్నారావు పిలుపునిచ్చారు. ఆదివారం ప్రకాష్ నగర్ ఏడుగులలు వద్ద నిర్వహించిన కార్యక్రమంలో మాలల గర్జన గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చిన్నారావు మాట్లాడుతూ ఆదివారం జరగబోయే మాలల గర్జన మహాసభకు ఆదివారం మధ్యాహ్నం రెండు గంటలకు సుమారు 300 స్కూటర్ బైకులు పారిశ్రామిక ప్రాంతం 7 వార్డుల నుంచి బైక్ ర్యాలీతో బహిరంగ సభకు హాజరవుతున్నామని తెలిపారు. ఏడు వార్డులలో ఉన్న మాలలు అందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాలల సామాజిక వర్గానికి చెందిన నాయకులు గుడాల ఈశ్వరరావు, పీవీ రమణ హనుమంతరావు,రావాడ ఈశ్వర్రావ్ తదితరులు పాల్గొన్నారు.

# రామకృష్ణాపురం గ్రామ సమస్యలపై సీఎం, డిప్యూటీ సీఎంకు లేఖ

ఆరిలోవ, డిసెంబర్ 5, ప్రభాతవార్త

స్థానిక 13వ వార్డ్ ఆరిలోవ రామకృష్ణాపురంలో గ్రామస్తులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆంధ్రరాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గ్రామ అభివృద్ధి సేవా సంఘం కమిటీ ఆధ్వర్యంలో లేఖ ద్వారా సమస్యలను తెలియజేయుటకు రిజిస్టర్ పోస్ట్ చేశారు. గ్రామంలో ఉన్న ప్రధాన సమస్యలు ఇళ్ల పట్టాలు, అదేవిధంగా స్మశాన స్థలం సమస్యలు ఇటువంటి సమస్యలతో ఇబ్బంది పడుతున్నామని 600 మంది కుటుంబ సభ్యులు శ్రీ కృష్ణాపురం పోస్ట్ ఆఫీస్ లో రిజిస్టర్ పోస్ట్ చేశారు. సర్వే నెంబర్ 26 గవర్నమెంట్ ఏరియాలో ఉండగా అధికారులు మాకు ఎటువంటి నిర్మాణాలకు అనుమతులు ఇవ్వడం లేదు. అయితే ఇదే సర్వే నెంబర్ ప్రస్తుతం రైల్వే జోన్ కి 52 ఎకరాలు కేటాయించారు, అదేవిధంగా శ్రీ కృష్ణాపురం, ఎస్ ఎస్ ఎన్ కూడా ఈ సర్వే నంబర్ లోనే ఉందని తెలియజేసి మా గ్రామస్తులందరికీ న్యాయం చేయాలంటూ లేఖలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు వంకర బాబూరావు, గౌరవ అధ్యక్షులు కాకర గోవింద, కార్యదర్శి సింహాచలంతో పాటు మహిళలు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## బదిలీపై వెళుచున్న డిఆర్‌ఓను సత్కరించిన వివిధ పార్టీల నాయకులు



అనకాపల్లి, డిసెంబర్ 5, ప్రభాతవార్త

జిల్లా రెవిన్యూ అధికారి బి దయానిధి విశాఖపట్నం వీఎంఆర్డీఏ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా బదిలీపై వెళుతున్న సందర్భంగా వివిధ పార్టీల నాయకులు ఆయనను సత్కరించారు. తెలుగుదేశం పార్టీ జిల్లా పార్లమెంటు కార్యాలయం కార్యదర్శి బొలిశెట్టి శ్రీనివాసరావు, సిపిఎం బీజేపీ ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు సాలువతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా బొలిశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ సంవత్సరం కాలంగా ఎన్నికల విధుల్లోను ఈవీఎంలు మిషన్లు చెకింగ్ విషయంలోనూ డే అండ్ నైట్ పనిచేశారని అన్నారు. ఓటర్ నమోదు మార్పులు చేర్పులు అనేక అంశాలుపై పూర్తిగా రాజకీయ పార్టీలకు సహాయ సహకారాలు అందించారని, ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఆనాటి కలెక్టర్ తో పాటు మీరు కూడా చక్కగా విధులు నిర్వహించారని మీతో ప్రయాణం కుటుంబ సభ్యుల మాదిరిగా సాగిందని అన్నారు. అనంతరం బి దయానిధి మాట్లాడుతూ ఎన్నికల విధుల్లో అన్ని రాజకీయ పార్టీల నాయకులు ప్రజలు అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు సహాయ సహకారాలతో పని చేయగలిగానని అన్నారు.

## రెవెన్యూ సదస్సులను విజయవంతం చేయాలి

అనకాపల్లి, డిసెంబరు 5, ప్రభాతవార్త



రెవెన్యూ సదస్సులను విజయవంతం చేయుటకు రాజకీయ పార్టీలు, స్వచ్ఛంద సంస్థలు వారి సహకారాన్ని అందించాలని జిల్లా రెవెన్యూ అధికారి బి.దయానిధి తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలతో నిర్వహించిన సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం నిర్వహిస్తున్న రెవిన్యూ సదస్సులు వినియోగించుకునేలా ప్రజలను చైతన్య పరచాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భూ సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులు ఎక్కువగా వస్తున్నాయని, కావున గ్రామస్థాయి రెవెన్యూ సదస్సులో సమస్యలను పరిష్కారం చేసుకుంటే ప్రజలకు చాలా ప్రయోజనకరంగా ఉంటుందని తెలిపారు. రెవిన్యూ సదస్సులుహొడిసెంబరు 6 నుండి జనవరి 8వ తేదీ వరకు జరుగుతాయని సదస్సులు నిర్వహణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవడం జరిగిందని, షెడ్యూల్ ను ప్రకటించడం జరిగిందని, షెడ్యూల్ ప్రకారం ముందుగా ప్రజలకుతెలియజేయాలని అన్నారు. గ్రామంలో రీ-సర్వే చేసి ఉంటే, కొత్తగా తయారు చేసిన ఆర్‌ఓఆర్‌ను గ్రామంలో చదివి, అభ్యంతరాలు ఏవైనా ఉంటే పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. వివాదాలను సామరస్యంగా పరిష్కరించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నుండి డి పరమేశ్వరరావు, కొండబాబు, పి నాగేశ్వర రావు, బి అప్పారావు, ఐ ఎన్ సి పార్టీ నుండి మీసాల సుబ్బన్న, సిపిఎం పార్టీ నుండి గంటా శ్రీరామ్, పి వెంకన్న, బి రాజేంద్రప్రసాద్, జనసేన పార్టీ నుండి కె కనకరాజు, బి అప్పారావు, ఆప్ పార్టీ నుండి కె హరినాథ్ బాబు, స్వచ్ఛంద సంస్థల నుండి గాడి శ్రీను, గాడి బాలు తదితరులు పాల్గొన్నారు.

## జగన్...నీ చెల్లి షర్మిళ ప్రశ్నలకు జవాబు చెప్పు

అనకాపల్లి, డిసెంబర్ 5, ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు జగన్ రెడ్డి చెల్లెలు షర్మిల వేసే ప్రశ్నలకు సమాధానం చెప్పాలని శాసనమండలి మాజీ సభ్యులు బుద్ద నాగ జగదీశ్ డిమాండ్ చేశారు. జగన్ రెడ్డి ఆమె వేసే ప్రశ్నలకు సమాధానాలు చెప్పలేక ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై తాను పోరాటం చేస్తానని చెప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు. ఎన్నికలకు ముందు విద్యార్థులకు ఇవ్వవలసిన ఫీజు రియంబర్స్ మెంట్ నిధులు, వసతి దీవెనకి ఇవ్వాల్సిన నిధులు 3500 కోట్లు వైసిపి కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించి, నేడు కూటమి ప్రభుత్వంపై అబద్ధాలు, బొంకు మాటలు చెప్పడం జగన్ రెడ్డికే సాధ్యమని అన్నారు. వైసిపి పాలనలో విద్యుత్ చార్జీలను తొమ్మిది సార్లు ప్రజలపై 72,000 కోట్లు మోపి వారి నడ్డి విరిచి పైసా కూడా నేను పెంచలేదని నిస్సిగ్గుగా చెప్పడం సిగ్గుచేటని అన్నారు. మార్చిలో ఈఆర్సి చైర్మన్ జస్టిస్ సి వి నారాయణ రెడ్డి 11 వేల కోట్లు డిస్కంలు చెల్లించవలసిన బకాయిలు వినియోగదారులపై వేస్తే ఎన్నికల్లో పరాభవం తప్పదని జగన్ రెడ్డి గ్రహించి ఆపివేసి నేడు చంద్రబాబు నాయుడు విద్యుత్ చార్జీలు పెంచినట్లుగా ప్రజలకు వివరించడానికి జనవరి నుండి పోరుబాటు పెడతామని చెప్పడం ఇంకా జగన్ మాటలు ప్రజలు నమ్ముతారనే అనుకోవడం అమాయకత్వం అని అన్నారు. నాటి విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అసమర్థత కారణంగా బీటెక్ పూర్తిచేసిన విద్యార్థులకు చెల్లించవలసిన ఫీజు రీఎంబర్స్మెంట్ చెల్లించకపోవడం వల్ల ఉన్నత విద్యకు దరఖాస్తు చేసుకొని అవకాశాలు కోల్పోతున్నారని, ముమ్మాటికి బొత్స సత్యనారాయణ దీనికి బాధ్యత వహించాలని అన్నారు. విలేకరుల సమావేశంలో పార్లమెంట్ కార్యనిర్వాక కార్యదర్శి కుప్పిలి జగన్, తెలుగుదేశం పార్టీ సీనియర్ బోడి వెంకట్రావు, పార్లమెంట్ వాణిజ్య విభాగం సెక్రటరీ సాలాపు నాయుడు, అనకాపల్లి పార్లమెంట్ టిఎన్టియుసి ఉపాధ్యక్షులు దొడ్డి జగదీష్ పాల్గొన్నారు.

## 13,14 తేదీలలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా మహాసభలు...

ఎలమంచిలి, డిసెంబర్ 5, ప్రభాతవార్త



ట్టణములో ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా మహాసభలు 13, 14 తేదీలో జరుగుతాయని జిల్లా ఉపాధ్యక్షుడు బాలాజీ తెలిపారు. జిల్లా మహాసభల పోస్టర్లను విడుదల చేశారు. ఎస్‌ఎఫ్‌ఐ అనకాపల్లి జిల్లా ఉపాధ్యక్షుడు ఎం.బాలాజీ మాట్లాడుతూ ఎస్‌ఎఫ్‌ఐ నిరంతరం విద్యార్థుల సమస్యల కోసం పోరాడుతుంది అని, ఎస్‌ఎఫ్‌ఐ పోరాటాల వల్ల విద్యార్థులకు ఎంతోమందికి న్యాయం జరిగిందంటూ మన ఎలమంచిలి ప్రాంతంలో దాదాపుగా 10 ఏళ్ల తర్వాత జిల్లా మహాసభలు మన ఎలమంచిల్లో నిర్వహించడం చాలా ఆనందంగా ఉంది అని, రానున్న రోజుల్లో ఎస్‌ఎఫ్‌ఐ మరింత బలంగా విద్యార్థుల సమస్యల పరిష్కారానికి పోరాడుతుందని, విద్యార్థులకు అండగా ఉంటుందని అన్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులు మీడియా మిత్రులు తల్లితండ్రులు ప్రజలందరూ కూడా ఈ ఎస్‌ఎఫ్‌ఐ మహాసభలు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ ఎలమంచిలి డివిజన్ సెక్రెటరీ కె.మణికంఠ, రవి రాము, అజయ్, రాజు, సునీల్, కృపానంద, రాజేశ్వరి, లహరి, లలిత, అలేఖ్య, భవాని, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



## అయోధ్య శ్రీరాముని ధనస్సు..

ఎలమంచిలి, డిసెంబర్ 5, ప్రభాతవార్త

శ్రీ కోదండ రాముడు ధనస్సు కు పట్టణములోని శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు కోదండ రాముని ధనస్సును దర్శించుకుని పూజలు నిర్వహించారు. చల్లా శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో వెండి 13 కిలోలు బంగారం ఒక కిలో ఈ ధనస్సును తయారు చేసినట్లు తెలిపారు. ప్రముఖ పుణ్యక్షేత్రాలలో దేవాలయాలలో ఈ ధనస్సుకు ప్రత్యేక పూజలు నిర్వహించి, జనవరిలో అయోధ్యలో శ్రీరాముని చెంతకు చేరుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ ఆడిటర్ బండారు సత్య బంగారు శెట్టి, తదితరులు పాల్గొన్నారు.

## సర్వాంగ సుందరంగా రూపుదిద్దుకుంటున్న తేగాడ దత్తాత్రేయ స్వామి వారి ఆలయం


కసింకోట, డిసెంబర్ 5, ప్రభాతవార్త:



మండలంలోని తేగా వద్ద వెలసియున్న శ్రీ దత్తాత్రేయ స్వామి వారి ఆలయం సర్వాంగ సుందరంగా రూపు దిద్దుకుంటుంది. ఈ ఆలయ అభివృద్ధికి ప్రముఖ పారిశ్రామికవేత్త, ఆధ్యాత్మికవేత్త సత్తి వీర వెంకట సత్యనారాయణ (శ్రీనురెడ్డి) తన సొంత నిధులతో సర్వాంగ సుందరంగా రూపు దిద్దుతున్నారు. స్వామి వారి ఆలయ ప్రాంగణం చుట్టూ సిమెంటుతో వేసిన దారి, ఆలయం లోపలకు భక్తులు రావడానికి రహదారి వంటి కార్యక్రమాలు చేపట్టారు. ఈనెల 14న శ్రీ దత్తాత్రేయ స్వామి వారి వార్షికోత్సవ వేడుకలకు సుందరంగా సమయత్వం చేస్తున్నారు. 14న శ్రీ దత్తాత్రేయ స్వామి వారికి అభిషేకాలు, హోమాలు, ప్రత్యేక పూజలు భారీ ఎత్తున అన్న సమారాధన కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ఆలయ అర్చకులు శివకుమార్ తెలిపారు.

## సర్వ జీవులకు మట్టి ఆధారం

అనకాపల్లి, డిసెంబర్ 5, ప్రభాతవార్త



సర్వ జీవులకు మట్టి ఆధారమని పబ్లిక్ స్వచ్ఛంద సేవా సంస్థ జాతీయ సమన్వయ కర్త, పర్యావరణ పరిరక్షణ అవార్డు గ్రహీత ఆడారి కుమారస్వామి అన్నారు. ప్రపంచ నేల దినోత్సవం సందర్భంగా గాంధీ నగర్‌లో మట్టి ప్రాముఖ్యతను తెలిసే విధంగా పిల్లల్లో ఒక అవగాహన సదస్సు ను నిర్వహించారు. కుమారస్వామి ఈ కార్యక్రమంలో పాల్గొని నేల ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియపరిచిరి. మట్టి లేకపోతే ఆహారం లేదు ఆహారం లేకపోతే జీవం లేదు ఈ మట్టి సర్వజీవులకు ఆధారమని అన్నారు. విలువ తెలియనివారికి నేలమట్టిగానే కనిపిస్తుందని, తెలిసినవాళ్లు దైవంగా భావిస్తారని అన్నారు. ప్రపంచ నేల దినోత్సవం సందర్భంగా ఈ అవగాహన కార్యక్రమం. నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## చోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సందర్శించిన ఆర్జెడి



చోడవరం, డిసెంబర్ 5, ప్రభాతవార్త:

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలని జోన్ 1,జోన్ 2 రీజినల్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ ఎస్ శోభారాణి గురువారం సందర్శించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి కిరణ్ కుమార్ అధ్యక్షతన, కళాశాలలో జరుగుతున్న వివిధ కార్యక్రమాలు ఆర్జెడికి వివరించారు. కళాశాల అధ్యాపక ,అధ్యాపకేత్ర బృందంతో కళాశాల అభివృద్ధికి తీసుకోవలసిన చర్యలపై చర్చించారు. అలాగే అలాగే కళాశాల రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులతో మాట్లాడుతూ కళాశాలలోఉన్న అధ్యాపక బంధాన్ని విద్యార్థులుగా మీరు ఉపయోగించుకొని ఉన్నత స్థానానికి ఎదగాలన్నారు. ప్రతి విద్యార్థి ఏదో ఒక స్కిల్స్ కలిగి ఉండాలని, కరికులంలో ఉన్నదని, ఈ అవకాశాన్ని చక్కగా ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ఆఫీసర్స్ డి మాల్యాద్రి, బి బిచ్చమ్మ, వి అప్పలనాయుడు, ఎస్ఎం రఫుద్దీన్ , హెచ్ సుధీర్, ఇంగ్లీష్ హెచ్వోడి డాక్టర్ మల్లి బాబు , డాక్టర్ రాధాకృష్ణ డాక్టర్ కృష్ణారావు ,డాక్టర్ నారాయణమూర్తి , డాక్టర్ జ్యోతి, సరస్వతి, రామలక్ష్మి, కోమల, జి వెంకటేష్, పిడి మూర్తి, కామర్స్ శ్రీనివాస రావు, బోటనీ తాతారావు , కంప్యూటర్ రాజేష్ ,సంతోష్ , తదితర అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## జాతీయ స్థాయికి ఎంపికైన హాకీ టీములు

నక్కపల్లి,డిసెంబర్ 5, ప్రభాతవార్త:



జాతీయస్థాయిలో ఆడేటట్లు నక్కపల్లి నుంచి ఎంపికైన హాకీ జట్లను గురువారం ఎటిరో ప్రతినిధులు అభినందించారు. నక్కపల్లి హాకీ క్రీడా ప్రాంగణంలో గల స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జాతీయ హాకీ జట్టుకు ఎంపికైన వారికి అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. గత నెల 8నుండి 10 వరకు నక్కపల్లి లో జరిగిన రాష్ట్ర స్థాయి అండర్ 14 బాలికల హాకీ పోటీలలో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులు ఉమ్మడి 13జిల్లాల నుండి పాల్గొన్న క్రీడాకారులు ల్లో జాతీయ స్థాయి బాలికల అండర్ 14 హాకీ జట్టును ఎంపిక అయ్యారని బలిరెడ్డి సత్యవతి హాకీ క్లబ్



ప్రతినిధులు సూరిబాబు కోల్నాటి తాతాజీలు ప్రతినిధులకు పరిచయం చేశారు. ఈ ఎంపిక చేయబడిన జట్లు ఈనెల 9నుండి 13 తేది వరకు మధ్య ప్రదేశ్ మాండా సూర్ లో నిర్వహించబోయే జాతీయ హాకీ పోటీలులో పాల్గొంటారని ఎస్. జి. ఎఫ్ జిల్లా కార్యదర్శి నాగేశ్వరావు పరిచయం చేశారు. ఈ జాతీయస్థాయి హాకీ క్రీడలకు ఎంపికైన జట్లను హెటిరో గ్రూప్ జిఎంలు హెచ్.ఆర్ రాజారెడ్డి,ఎస్. కుళ్లారెడ్డి,ఎమ్.ఎన్. ఎస్ సత్య నారాయణ రెడ్డిలు చేతుల మీదుగా జాతీయ జట్టుకు ట్రాగ్ సూట్, యూనిఫామ్, షూస్ క్రీడాకారులకు అందజేశారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ ముందుగా అభినందనలు తెలుపుతూ సమిష్టి కృషి తో విజయం సాదించాలని నక్కపల్లి నుండి ఆంధ్రప్రదేశ్ కు మంచి పేరు తీసుకోని రావాలని ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంతంలో ఇంత చక్కని రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహించడమే కాకుండా జాతీయ జట్టుకు మరింతగా ప్రోత్సాహం అందిస్తున్న కోచ్లకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. క్రీడాకారులు అభివృద్ధికి హెటిరో చైర్మన్, రాజ్యసభ సభ్యులు డాక్టర్ బండి పార్థసారథి రెడ్డి ప్రోత్సాహం తోనే ఆయన ఆధ్వర్యంలో ఇటువంటి కార్యక్రమాలు చేయడం జరుగుతుందని చెప్పారు. యాజమాన్యం ఎప్పుడు సహాయ సహకారం అందించడానికి ఎప్పుడు సిద్ధంగా ఉన్నామని అన్నారు. హాకీ సభ్యులు హెటిరో ప్రతినిధులను ఘనంగా సత్కరించారు. మండల విద్యా శాఖ అధికారులు నరేష్, వేమగిరి నూకరాజు.జిల్లా ఎస్.జి.ఎఫ్ కార్యదర్శి ఎమ్. నాగేశ్వరావు. హైస్కూల్ పీడీ బిబి. బాలికలు ఉన్నత పాఠశాల పీడీ లక్ష్మి,బియస్ హాకీ క్లబ్ ఫౌండర్ బలిరెడ్డి సూరిబాబు అధ్యక్షులు చిన్న అప్పారావు. కోచ్ రాంబాబు. తాతాజీ.నానాజీ. రమణ శివాజి.మౌళి. ప్రశాంత్ పాల్గొన్నారు.

## శ్రీ సత్యనారాయణ స్వామి ఆలయ హుండీ లెక్కింపు

అనకాపల్లి, డిసెంబర్ 5, ప్రభాతవార్త



శ్రీ సత్యనారాయణమూర్తి దేవస్థానం సుంకర మెట్ట ఆలయంలో గురువారం హుండీ లెక్కింపు జరిగింది. కార్తీక మాసంలో భక్తులు హుండీలో వేసిన కానుకలు, లెక్కింపుకు దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆదేశాలతో చైర్మన్ బొడ్డేడ మురళి ధర్మకర్తలు భక్తులు సమక్షంలో ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ బి మురళి పర్యవేక్షణలో లెక్కింపు జరిగింది. భక్తులు హుండీలో వేసిన కానుకలు లెక్కింపు జరగగా 1,43,455 రావడం జరిగిందని, గత సంవత్సరం కార్తీక మాసంలో 92,404 హుండీ ఆదాయం వచ్చిందని, గత సంవత్సరం కంటే 51,051 ఎక్కువగా దేవస్థానానికి ఆదాయం వచ్చిందని చైర్మన్ మురళి తెలిపారు. అలాగే హుండీలో విదేశీ కానుకలు కూడా భక్తులు వేశారని 2 సింగపూర్ డాలర్స్, 2 దుబాయ్ ధీరమ్స్ కాయిన్స్, థాయిలాండ్ బట్స్ వచ్చాయని తెలిపారు. ఈ కార్తీకమాసాని భక్తులకు సౌకర్యాలు కల్పించి గతంలో కంటే స్వామివారి వ్రతాలకు గ్రామీణ ప్రాంతాల నుండి రావడం జరిగిందని, దేవాలయంలో ఉన్న సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తున్నామని, మురళి తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు పెంటకోట చంద్రరావు, సూరిశెట్టి బల్లమ్మ, శ్రీకాకుళం గణపతి, మారిశెట్టి భాస్కరరావు, తురకలపూడి హేమ, దొడ్డి భరత్, దేవాలయ ఇన్స్పెక్టర్ మురళి సిబ్బంది అనపర్తి శంకర్రావు పాల్గొన్నారు.

## ఉత్తమ బోధనకు ఎప్పుడు సహకారం ఉంటుంది...






నక్కపల్లి,డిసెంబర్ 5, ప్రభాతవార్త:

గ్రామీణ ప్రాంతంలో ఉన్న పాఠశాలల్లో ఉత్తమ విద్యా బోధన కోసం అందులో టెక్నికల్ రంగంలో ఉపయోగపడేటట్లు విద్యార్థులకు ప్రోత్సాహం అందించడమే ప్రధాన లక్ష్యంగా ఈ ప్రాంతంలో హెటిరో గ్రూప్స్ పనిచేస్తుందని, అందుకు ప్రోత్సాహం చైర్మన్, రాజ్యసభ సభ్యులు ,డాక్టర్ బండి పార్థసారథి రెడ్డి అందిస్తున్నారని సంస్థ జిఎంలు ఎస్. కుల్లయ్య రెడ్డి, ఎన్. రాజారెడ్డి, ఎన్. వీర వెంకట సత్యనారాయణ రెడ్డిలు సంయుక్తంగా అన్నారు. గురువారం సాయంత్రం మండలంలోని రాజయ్యపేట శివారు బోయపాడు ఎలిమెంటరీ పాఠశాలతో పాటు వేంపాడు ఉన్నత పాఠశాలకు కంప్యూటర్లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని విద్యా రంగం అభివృద్ధికి పేద విద్యార్థుల ఉన్నత చదువులు కోసం సంస్థ చైర్మన్ డాక్టర్ బండి పార్థసారథి రెడ్డి ఎప్పుడు ముందుంటున్నారని, ఆ విధంగా అనేకమైన కార్యక్రమాలను చేపడుతూ వస్తున్నామని చెప్పారు. సి ఎస్ ఆర్ సేవా కార్యక్రమాల్లో భాగంగా మండల లోని ఇప్పటికే పలు ప్రభుత్వ రంగ సంస్థలకు కంప్యూటర్లను అందజేయడం జరిగిందని, అందులో పోలీస్ స్టేషన్, మండల పరిషత్ కార్యాలయం, తాసిల్దార్ కార్యాలయం లతోపాటు పలు సంస్థలకు అందజేశామని, దీనికి ప్రధాన కారణం మండలంలోని అన్ని రంగాలు అభివృద్ధి పథంలో నడాలని ఉద్దేశంతోనే పనిచేస్తూ వస్తున్నామని అన్నారు విద్య వైద్య రంగాలకు పెద్దపీట వేశామని చెప్పారు. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు సంస్థ చేపట్టనున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఎస్ఆర్ టీం ప్రతినిధి శ్రీనివాస్‌తో పాటు స్థానికులు ఎస్. అప్పలరాజు తదితరులు ఉన్నారు.

## మట్టిని సంరక్షించుకోవాలి..

చోడవరం, డిసెంబర్ 5, ప్రభాతవార్త



వ్యవసాయదారులంతా మట్టిని సంరక్షించుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి మోహన రావు విజ్ఞప్తి చేశారు. గురువారం చోడవరం మండలం వెంకన్నపాలెం గ్రామంలో మట్టి సంరక్షణ దినోత్సవం (వరల్డ్ సాయిల్ హెల్త్ డే) నిర్వహించారు. ముఖ్యఅతిథిగా జిల్లా వ్యవసాయ అధికారి బి.మోహన్ రావు పాల్గొని మాట్లాడుతూ వ్యవసాయదారులంతా మట్టిని సంరక్షించు కోవాలని ప్లాస్టిక్ లాంటి వ్యర్థాలను మట్టిలో కలవకుండా చూసుకోవాలని అలాగే భూసార పరీక్ష ఫలితాలను అనుసరించి మాత్రమే ఎరువుని వాడాలనీ సూచించారు. అనవసరంగా ఎరువులను అధిక మోతాదులో వాడకూడదని దీనివల్ల మట్టిని సారవంతం చేసే సూక్ష్మజీవులు సంఖ్య తగ్గిపోయి మట్టి నిస్సారంగా మారి దిగుబడులు తగ్గే అవకాశం ఉంటుందన్నారు. కాబట్టి మట్టిని ఎంత ఆరోగ్యవంతంగా ఉండేటట్లు చూసుకుంటే అంత మంచి పంట పండుతుందని, మంచి దిగుబడులు వస్తాయని, అలాగే క్యాన్సర్ వంటి రోగాలు కూడా రాకుండా ఉంటాయని, పర్యావరణం కూడా కాలుష్యం అవకుండా ఉం టుందన్నారు. కాబట్టి మట్టిని ఎల్లప్పుడూ సారవంతంగా ఆరోగ్యవంతంగా ఉండేటట్లు చూసు కోవాలన్నారు. చోడవరం డివిజన్ సహాయ సంచాలకులు వి.రవీంద్రనాథ్, చోడవరం మండల వ్యవసాయ అధికారి ఈ.పావని, వెంకన్నపాలెం సర్పంచి మొల్లి ఈశ్వరరావు, ఎంపీటీసీ సభ్యులు మురికితి రమణ, మాజీ సర్పంచ్ బూరా రమణ తదితరులు మరియు గ్రామ ఉద్యాన సహాయ కులు టి.మంజువాణి వెంకన్నపాలెం గ్రామ రైతులు, వ్యవసాయ విస్తరణ అధికారి లక్ష్మణ్ పాల్గొన్నారు.




## చెట్టుపై నుంచి పడిన గొర్రెలు కాపరి మృతి..!



నక్కపల్లి,డిసెంబర్ 5, ప్రభాతవార్త:

ప్రమాదవశాత్తు చెట్టుపై నుంచి జారిపడి గొర్రెల కాపరి మృతి చెందిన సంఘటన మండలంలోని గొడిచెర్ల గ్రామంలో గురువారం చోటుచేసుకుంది ఎస్ఐ సన్నీ బాబు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి..? అల్లు గంగరాజు (30), గొర్రెల కోసం ఊరు శివారులో ఉన్న చెట్టు పైకెక్కి గెడ కత్తితో కొమ్మ లు నరుకుతుండగా ప్రమాదవశాత్తు కత్తి తెగిపడి తన చేతి పై పడింది..! పడడంతో తీవ్ర గాయం కావడంతో చెట్టుపై నుంచి కిందిపడి తీవ్రంగా గాయపడ్డాడు. గాయపడిన వ్యక్తిని తన సోదరుడు నాగేశ్వరరావు, కుటుంబ సభ్యులు కాకినాడ జిల్లా తుని ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. మృతుడు సోదరుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఎస్సై సన్నీబాబు కేసు నమోదు చేస్తున్నారు.

## రేషన్ బియ్యం అక్రమ రవాణాపై దృష్టి సారించండి..

చోడవరం, డిసెంబర్ 5, ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా చోడవరం సమీపంలోని వెంకన్నపాలెం వద్ద ఉన్న శ్రీ వాసవి రైస్ మిల్లు నుంచి రేషన్ బియ్యం అక్రమ రవాణా అవుతున్న విషయంపై అనకాపల్లి డి.ఎస్.పి.కి. ఫిర్యాదు చేసినట్టు ప్రముఖ నిర్మాత నట్టి కుమార్ తెలిపారు. చోడవరంలోని పూర్ణా థియేటర్ లో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో ఆయన మాట్లాడారు. అనకాపల్లి జిల్లా ఇంకా చుట్టు పక్కల ప్రాంతాల రేషన్ షాపుల నుంచి కిలో పది రూపాయల చొప్పున రేషన్ బియ్యాన్ని అక్రమంగా తీసుకుని వచ్చి వాసవి రైస్ మిల్లుల్లో రీ సైక్లింగ్ చేసి, వాటిని కాకినాడ పోర్టుకు బ్లాక్ మార్కెట్‌లో తరలిస్తున్నారని చెప్పారు. ఇటీవల కాకినాడ పోర్టులో దొరికిన రేషన్ బియ్యంలో కూడా శ్రీ వాసవి రైస్ మిల్లు పాత్ర ఉంటుందని ఆయన వివరించారు. ఈ బ్లాక్ మార్కెట్ వెనుక శ్రీ వాసవి రైస్ మిల్లు యజమానులైన పూసర్ల సందీప్, దీపక్ లు ఉన్నారని ఆయన ఆరోపించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రేషన్ బియ్యం పేదలకు అందాలని ఆశిస్తే, వీళ్ళు బ్లాక్ మార్కెట్ ద్వారా అక్రమ రవాణా చేస్తున్నారని, గతంలో వీరిపైన, ఈ రైస్ మిల్లు పైన అనేక కేసులు కూడా నమోదయ్యాయని ఆయన వివరించారు. వీరి అక్రమ రవాణా గురించి చాలా కాలంగా ఫిర్యాదులు చేస్తూనే ఉన్నానని, ఇటీవల డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రులు నారా లోకేష్, నాదెండ్ల మనోహర్, అనకాపల్లి కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఆర్డీవో, ఎమ్మార్వో తదితర అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగిందని ఆయన చెప్పారు. అలాగే బుధవారం అనకాపల్లి ఎస్.పి.కి కూడా ఈ రైస్ మిల్లు అక్రమ రవాణాపై ఫిర్యాదు చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఆ మేరకు అనకాపల్లి డి.ఎస్.పి. తన నుంచి స్టేట్ మెంట్ రికార్డు చేయడం జరిగిందని ఆయన చెప్పారు. అక్రమ రవాణాపై సమగ్రంగా దర్యాప్తు జరిపి, వారిపై రౌడీ షీట్ ఓపెన్ చేయాలని పోలీస్ అధికారులకు విజ్ఞప్తి చేశానని తెలిపారు.

## ఆ.. బావిలో మట్టి తీయించరా...



నక్కపల్లి,డిసెంబర్ 5, ప్రభాతవార్త:

నలుగురికి ఉపయోగపడే మంచినీటి బావిలో ఉన్న మట్టిని బయటికి తీయకుండా కాల క్షేపం చేస్తున్నారని, ఇది చాలా దారుణం అని తేజ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు దూల పల్లి నాగేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రికి ఈ బావి విష యమై ఫిర్యాదు చేయగా తూతూ మంత్రంగా బయటికి నీరు తోడి అందులో ఉన్న చెత్త తీసి చేతులు దులుపుకున్నారే తప్ప పూర్తిస్థాయిలో మట్టి తీయలేదని, ఎన్నో సంవత్సరాలుగా మట్టి ఉండిపోయిందని, తక్షణమే ఎండిఓ, ఈవో పిఆర్‌డి, గ్రామ కార్యదర్శి కలుగజేసుకొని మట్టిని తీసివేయాలని ప్రజలు మంచినీళ్లు తాగే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. స్పందించకపోతే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని గురువారం చెప్పారు.

## మంచినీటి కోసం ఆ గ్రామ ప్రజలు ఎదురుచూపులు..

నక్కపల్లి,డిసెంబర్ 5, ప్రభాతవార్త



గత పది రోజులుగా ఆ గ్రామానికి మంచినీరు లేక ఆ గ్రామ ప్రజలు పడుతున్న ఇబ్బందులను అధికారులు పట్టించుకోకపోవడం పట్ల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని అమలా పురం శివారు మూలపర్ర గ్రామంలో ఈ మంచి నీటి కొరత ఏర్పడింది..! ప్రతిరోజు కోటవురట్ల మండలం గొట్టివాడ ప్రాజెక్టు నుంచి త్రాగునీరు గ్రామాలకు వచ్చేది అటువంటిది పది రోజులుగా రాకపోవడంతో ఆ గ్రామస్తులు మంచినీరు కోసం పడరాని పాట్లు పడుతున్నారు. అటు పాఠశాల విద్యార్థులు త్రాగడానికి నీరు లేక అవస్థలు పడుతున్న పరిస్థితి ఇటువంటి పరిస్థితి ఏర్పడినప్పటికీ ప్రజాప్రతినిధులు గాని అధికారులు గాని స్పందించకపోవడం దారుణమైన చర్యని మాజీ సర్పంచ్ సురకాసుల రామలక్ష్మి, వైఎస్ఆర్సిపి జిల్లా యువనాయకులు గోవిందు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో మంచినీరు కోసం చేతి బోరు కూడా లేదని, స్కీం లో వచ్చిన నేల బావి నుంచి నీటిని వాడుకుంటున్నారని, వారు చెప్పారు. తక్షణమే అధికారులు స్పందించాలని కోరారు.

## ఉపాధి పనులు ప్రారంభం..



నక్కపల్లి,డిసెంబర్ 5, ప్రభాతవార్త

మండలంలోని బుచ్చిరాజుపేట పంచాయితీ పరిధిలో ఉపాధి హామీ పనులు గురువారం ప్రారంభించారు. ఈ పనులను సర్పంచ్ కాళ్ళ శ్రీను ఆధ్వర్యంలో మండల టిడిపి అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, మాజీ జెడ్పిటిసి కురందాసు నూకరాజు, ప్రారంభించారు. ఎనిమిది లక్షల నిధులతో కొత్తగా చెరువును ఏర్పాటు చేయడం జరిగిందని దానికి సంబంధించిన పనులు ప్రారంభం అవుతున్నా యని చెప్పారు. ఈ కార్యక్రమానికి టిడిపి నాయకులు గెట్టం గణేష్, మనబాల కొండబాబు, గోవింద్, లోవరాజు, దేవుళ్ళు, సత్తిబాబు, బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ఎలమంచిలి నియోజకవర్గం ప్రథమ స్థానమే లక్ష్యం

అనకాపల్లి, డిసెంబర్ 5, ప్రభాతవార్త



సభ్యత్వ నమోదు కార్యక్రమం జిల్లాలో ఎలమంచిలి నియోజకవర్గం ప్రథమ స్థానం సాధించడమే లక్ష్యంగా ముందుకు వెడతామని గవర కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు అన్నారు. యలమంచిలి నియోజక వర్గంలో ఇప్పటి వరకు టీడీపీ సభ్యత్వ నమోదు 2'06'479 జరిగిందని అన్నారు. ఇంకా ఈ పెర్సెంటేజ్‌ను ఇంకా ఎక్కువ చేయుటకు నియోజక వర్గం ఇంచార్జి, రోడ్ డవలప్ మెంట్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరావు సహకారంతో లక్ష్యాన్ని సాధించ డానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు. జిల్లాలో ఎక్కువ సభ్యత్వాలు నమోదు చేసిన నియోజకవర్గంగా మంచి పేరు తీసుకువస్తామని తెలిపారు.

## మంత్రి నాదెండ్ల మనోహర్‌ను కలిసిన తోట నగేష్

నక్కపల్లి,డిసెంబర్ 5, ప్రభాతవార్త



అరకు పర్యటనలో భాగంగా గురువారం విశాఖపట్నం వచ్చిన రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మాత్యులు నాదెండ్ల మనోహర్ ను మర్యాద పూర్వకంగా మాజీ జిల్లా గ్రంథాల సంస్థ చైర్మన్, జనసేన పార్టీ నాయకులు తోట నగేష్ కలసి ఘనంగా సత్కరించారు. ఆ సమయం లో మాజీ మంత్రి, అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణను తోట నగేష్ కలిశారు. ఆయనతోపాటు మంచిని కలిసిన వారిలో ప్రముఖ న్యాయవాది ఎర్ర లచ్చన్న ఉన్నారు.

## టీచింగ్ లెర్నింగ్ సెంటర్‌ను ప్రారంభించిన ఎం.ఇ.ఓ రాజులు



ఎటపాక, డిసెంబర్ 5 ప్రభాతవార్త

ఒలబ్ కంపెనీ వారి సామాజిక కార్యక్రమాలల్లో భాగంగా నెల్లిపాక ప్రాథమిక పాఠశాలలో టీచింగ్ లెర్నింగ్ సెంటర్‌ను మండల విద్యాధికారి సరియం రాజులు గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సెంటర్ ద్వారా పిల్లలకు సులభమైన పద్ధతిలో బోధన అందించడం విద్యార్థుల నైపుణ్యాలను మెరుగు పర్చడంతో పాటు వారికి ఆట పాటలతో నాణ్యమైన విద్య ను అందించడం ఈ కంపెనీ ముఖ్య ఉద్దేశ్యం అని అన్నారు. విద్యార్థుల బోధనకు ఒక వాలంటీర్‌ను కూడా నియమించారు అని అన్నారు. విద్యార్థులకు లైబ్రరీ పుస్తకాలు,చాట్స్,మాట్స్,చైర్స్,అలాగే బోధన సామాగ్రి నీ అందజేశారు అని అన్నారు.అలాగే ఎర్ర గుంట ప్రాథమిక పాఠశాల లో కూడా గతం ఒక సెంటర్ ను ప్రారంభించారు అని తెలిపారు. ఏజన్సీ ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మెరుగైన విద్యను అందచడం కోసం ఇంకా ఓలబ్ కంపెనీ వాళ్ళు ఇటువంటి సామాజిక కార్యక్రమాలు చేపట్టాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కోర్స భద్రమ్మ, గ్రామ పంచాయతీ కార్యదర్శి, ప్రత్యూష్, కంపెనీ కో ఆర్డినేటర్,బుచ్చిబాబు, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కీర దోసకాయలకు గిరాకీ

డుంబ్రిగుడ రూరల్, డిశంబర్ 5, ప్రభాతవార్త



మండలంలోని మారుమూల పంచాయతీ సొవ్వ, దేముడు వలస గ్రామంలో గిరిజన రైతులు పండించిన కీరదోసకు భలే గిరాకీ ఉంది. గురువారం గ్రామాల్లో సేకరించిన కీరదోసకాయలను అరకు వారపు సంతల శుక్రవారం విక్రాయులకు తరలించారు. 50 కిలోల బస్తా కీర దోసకాయలను రూ, 1200 నుంచి, 1300 వరకు వ్యాపారులు కొనుగోలు చేస్తున్నారని దీంతో గిరిజన రైతులు ఆర్థికంగా లాభాలు పొందుతున్నామని పలువురు గిరిజన రైతులు అంటున్నారు.

## 7న తల్లిదండ్రుల సమావేశం

డుంబ్రిగుడ రూరల్, డిశంబర్ 5, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు డుంబ్రిగుడ కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో సమావేశం నిర్వహిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ భవాని అన్నారు. గురువారం ఆమె మాట్లాడుతూ 7న జరగవలసిన తల్లిదండ్రుల సమావేశానికి విద్యార్థుల తల్లిదండ్రులందరూ హాజరుకావాలని ఆమె కోరారు.

## ఏజెన్సీలో పోస్టల్ సేవలు విస్తరించండి..



పాడేరు, డిసెంబర్5,ప్రభాతవార్త

గిరిజన ప్రాంతంలో పోస్టల్ సేవలను మరింత విస్తరించాలని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్ చెప్పారు. ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించాలని అన్నారు. గురువారం ఆయన కార్యాలయంలో పోస్టల్ అధికారులతో సమావేశ మయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోస్టల్ అధికారులకు తగిన సహాయ సహకారాలు అందిస్తామని జిల్లాలో అదనంగా ఆధార్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. 18 వేల మందికి ఇంకా ఆధార్ కార్డులు జారీ చేయవలసి ఉందన్నారు. పోస్టాఫీసుల ద్వార కేంద్ర, రాష్ట్ర నగదు బదిలీ పథకాలు లబ్దిదారులకు అందించడానికి లబ్దిదారులకు పోస్టల్ ఖాతాలు ప్రారంభించాలని చెప్పారు. జిల్లాలో గ్రామ్ సడక్ సర్వే పూర్తి చేసామని, రానున్న రెండు, మూడేళ్లలో పూర్తి స్థాయిలో మారు మూల గ్రామాలకు రహదారులు నిర్మాణాలు పూర్తి చేస్తామన్నారు. కర్నూలు రీజన్ పోస్టు మాస్టర్ జనరల్ ఉపేంద్ర మాట్లాడుతూ ప్రజలకు ఉపయోగపడే విధంగా కేంద్ర ప్రభుత్వం అనేక పోస్టల్ పథకాలను అమలు చేస్తుందన్నారు. జిల్లాలో 434 పోస్టాఫీసులు ఉన్నాయన్నారు. ఖాతాదారుల ప్రభుత్వ పథకాలు పొందడానికి ఖాతాలను మ్యాపింగ్ చేస్తున్నామన్నారు. కిసాన్ సమ్మాన్, సుకన్య సమృద్ధి యోజన, పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్సు, పాస్ సేవా కేంద్రాలు, ఆధార్ కార్డు నమోదు సేవలు అందిస్తున్నామన్నారు. పోస్టల్ పొదుపు ఖాతాలు, నేషనల్ సేవింగ్ సర్టిఫికేట్ల జారీ గురించి వివరించారు. పోస్టల్ ఖాతా దారులకు మరింత మెరుగైన సేవలను అందిస్తామన్నారు. ఈ సమావేశంలో అనకాపల్లి పోస్టల్ అధికారి కె.శ్రీనివాస్, పాడేరు పోస్టల్ ఇనస్పెక్టర్ వై. దిలీప్, సిపిఓ, కె.ఎస్.ఆర్. కె.పట్నాయక్, పోస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ రహదారుల నిర్మాణ పనులు వేగవంతం చేయండి..



పాడేరు, డిసెంబర్ 5,ప్రభాతవార్త

అల్లూరి జిల్లాలో జాతీయ రహదారుల నిర్మాణాలకు నిర్మాణాలు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎ. పేర్కొన్నారు. భూములు కోల్పోయిన రైతులకు పరిహారం చెల్లింపులు చేయాలన్నారు. గురువారం కలెక్టరేట్ నుండి సబ్ కలెక్టర్లు, జాతీయ రహదారి అధికారులు, రహదారుల భవనాలు శాఖ అధికారులతో జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. క్షేత్ర స్థాయిలో సమస్యల పరిష్కారంపై ఆరాతీసారు. 51 ఇ రహదారి నిర్మాణంలో సమస్యలు లేవని, అందరికి చెల్లింపు చేయడం జరుగుతోందని జాతీయ రహదారి అధికారులు వివరించారు. రంపచోడవరం, చింతూరు డివిజన్లలో జాతీయ రహదారి 30 లో చిన్న చిన్న సమస్యలున్నాయని కొద్దిరోజులో చెల్లింపులు పూర్తి చేస్తామని ఇంజనీరింగ్ అధికారులు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూములు కోల్పోయిన రైతులకు చెల్లింపులు చేయాలని సూచించారు. ఆర్ ఓ ఎఫ్ ఆర్ భూములు కోల్పోయిన రైతులకు పరిహారం చెల్లించడానికి సబ్ కలెక్టర్లు ప్రతిపాదనలు పంపించాలని దానిని ప్రభుత్వానికి పంపిస్తామని కలెక్టర్ చెప్పారు. భూ సేకరణపై పోలీసులు, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా క్షేత్ర పర్యటనలు చేసి రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో పాడేరు, రంపచోడవరం సబ్ కలెక్టర్లు సౌర్యమన్ పటేల్, కల్పశ్రీ జాతీయ రహదారి, రహదారులు భవనాల శాఖ ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మావోయిస్టు వారోత్సవాలతో అద్భుతాలేవి?

గూడెంకొత్తవీధి డిసెంబర్ 5 ప్రభాతవార్త



మావోయిస్టు వారోత్సవాలతో ప్రజలకు ఒరిగిందేమి లేదని గిరిజనుల మనుగడ గిరిజనుల అభివృద్ధిని అడ్డుకోవడమే మావోయిస్టు పార్టీ వారోత్సవాల లక్ష్యమని గిరిజన విద్యార్థి సంఘం నాయకులు అన్నారు. గురువారం జీకేవీధి వారపు సంతలో మావోయిస్టులకు వ్యతిరేకంగా భారీ ర్యాలీ నిర్వహిం చారు. అభివృద్ధిని అడ్డుకోవడమే లక్ష్యంగా మావోయిస్టు పార్టీలు పని చేయడం మారుమూల గిరిజన ప్రాంత ప్రజలకు తీరని నష్టమని ఇన్ఫార్మర్ల నెపంతో గిరిజనులను హత్య చేయడం సరి కాదని గిరిజన విద్యార్థి సంఘం నాయకులు అన్నారు. అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న గిరిజన మారుమూల గ్రామాలలో ఇప్పుడిప్పుడే అభివృద్ధి కార్యక్రమాలు కార్యరూపం దాల్చుతుంటే వారోత్సవాల పేరుతో అభివృద్ధిని అడ్డుకోవడం సమంజసం కాదన్నారు. సాంకేతికంగా అభివృద్ధి చెందుతున్న దేశంలో ప్రజలకు మభ్యపెట్టే ఆలోచన మావోయిస్టులు చేయడంపై వ్యతిరేకించారు. గ్రామము దేశము అభివృద్ధి పదంలో నడవాలంటే ప్రతి ఒక్కరూ బాధ్యతయుతంగా ఉండాలన్నారు.చట్ట వ్యతిరేక మావోయిస్టు కార్యకలాపాలకు దూరంగా ఉండాలని అనుమానిత వ్యక్తులు గ్రామాలలో సంచరిస్తే సమాచారం అందించాలని ఎస్సై అప్పలసూరి ప్రజలకు సూచించారు. ప్రలోభాలకు గురై ఆవేశంతో నిర్ణయాలు తీసుకుని జీవితాలు నాశనం చేసుకోవద్దని యువతకు పిలుపునిచ్చారు. మారుమూల గ్రామాల యువత కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## దేవీపట్నం మండలంలో ప్రశాంతంగా ముగిసిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు

దేవీపట్నం, డిసెంబర్ 5, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా దేవీపట్నం ఉభయ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో స్వతంత్ర అభ్యర్థులుగా ఐదుగురు పోటీలో నిలవడం జరిగినది వీరిలో ప్రధానంగా గంధం నారాయణరావు, పులుగు దీపక్, డాక్టర్ కవల నాగేశ్వరరావు, నామన వెంకట లక్ష్మి, బొర్ర గోపి మూర్తి స్వతంత్ర అభ్యర్థులుగా పోటీలో నిలవడం జరిగినది దేవీపట్నం మండలంలో మొత్తం 58 మంది ఓటర్లు ఉండగా 40 మంది పురుషులు 18 మంది స్త్రీలు ఓటర్లు కలరు. అత్యంత కట్టుదిట్టమైన భద్రత మధ్య మండల స్థాయి అధికారులు ఆధ్వర్యంలో పూర్తి పోలీస్ పందోబస్తు సమక్షంలో ఇంచుమించు అసెంబ్లీ ఎన్నికల మాదిరిగానే ఎన్నికలు జరిపించడం జరిగినది ఈ ఎన్నికల ఏర్పాట్లకు దేవీపట్నం తహసిల్దార్ ( మండల రెవెన్యూ అధికారి) కే సత్యనారాయణ, రంపచోడవరం సిఐఆర్జె రవికుమార్, దేవీపట్నం మండలం ఎంపీడీవో డిఎన్ రత్నకుమారి, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కే. షరీఫ్, ఎంఈఓ శిరసం బాలు దొర ఇతర రెవెన్యూ సిబ్బంది పోలీస్ బందోబస్తు సమక్షంలో ఇందుకూరుపేట హైస్కూల్ గ్రౌండ్లో ఎన్నికలు నిర్వహించడం జరిగినది ఎం సురేష్ ఆధ్వర్యంలో ప్రెసిడింగ్ (పోలింగ్ బూత్ ఆఫీసర్) అధికారిగా వ్యవహరించడం జరిగినది. ఉదయం 8 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు జరిగిన పోలింగ్‌లో మొత్తం 58 మంది ఓట్లకు 54 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోవడం జరిగినది.దీనిలో పురుషులు 37 మంది మహిళలు 17 మంది ఓట్లు వేయడం జరిగినది ఎటువంటి అవాంఛనీయ చర్యలు జరగకుండా రంపచోడవరం సిఐ ఆర్ జె రవికుమార్ ఆధ్వర్యంలో పూర్తి పోలీసు బందోబస్తు నిర్వహించడం జరిగినది. పోలింగ్ అనంతరంఓటింగ్ బాక్సులనుభద్రతా మధ్య ఆర్టీసీ బస్సులో రంపచోడవరం తరలించడం జరిగినది.

## ఈనెల 7న తల్లిదండ్రులు - ఉపాధ్యాయుల మెగా సమావేశం



పాడేరు డిసెంబరు 5, ప్రభాతవార్త

తలిదండ్రులు ఉపాధ్యాయుల మెగా సమావేశం ఈనెల 7వ తేదీన ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ వెల్లడించారు. కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో గురువారం విలేఖరులతో సమావేశమై మాట్లాడారు. జిల్లాలోని 3124 పాఠశాలల్లో మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్ నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. పేరెంట్స్ టీచర్ల మీట్లో విద్యార్థుల విద్యా ప్రమాణాలుపై చర్చించడం జరుగుతుందన్నారు. తలిదండ్రులకు ఇప్పటికే సమాచారం అందించడం జరిగిందన్నారు. తలిదండ్రులు మెగా మీటు హాజరు కావాలని పిలుపు నిచ్చారు. విద్యా వ్యవస్థలో ప్రమాణాలు మెరుగు పరచడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాలతో పాటు విద్యా ప్రమాణాలు మెరుగు పరచడానికి పటిష్టమైన చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. విద్యా భివృద్ధిలో తలిదండ్రుల భాగస్వామ్యం చేయడం జరుగుతోందన్నారు. జిల్లాలో 99 వేల మందికి సెప్టెంబరు, అక్టోబరులో బేస్ లైన్ ఎగ్జామ్ నిర్వహించడం జరిగిందన్నారు. 25 శాతం మంది పిల్లలకు తెలుగు, ఇంగ్లీషు, గణితంలో చదవడం, రాయడం రావడం లేదని గుర్తించామని అన్నారు. ఇటువంటి నేపథ్యంలో బోర్డు నిర్వహించే పరీక్షలలో విఫలమవుతున్నారని అన్నారు. పిల్లలకు 1,63,886 మంది విద్యార్థులను నమోదు చేయడం జరిగిందన్నారు. విద్యార్థులు స్వయంగా ఆహ్వానం పత్రాలను తయారు చేసి తలిదండ్రులకు పంపించడం జరిగిందని చెప్పారు. పేరెంట్స్ టీచర్ల మీటింగ్లో ఉపాధ్యాయులు విద్యార్థుల విద్యా ప్రమాణాలపై తలిదండ్రులకు వివరిస్తారని అన్నారు. అనంతరం తలిదండ్రులకు వివిధ రకాల పోటీలు నిర్వహిస్తారన్నారు. జిల్లాలో మార్గదర్శిని కార్యక్రమాన్ని నిర్వహించి వివిధ ఉన్నత తరగతులు, ఉద్యోగావకాశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించడం జరుగుతోందన్నారు. విద్యార్థలకు విద్యా ప్రగతి పత్రాలు ప్రోగ్రెస్ కార్డుల స్థానంలో విద్యార్థులకు సమగ్రమైన విద్యా ప్రగతి పత్రాలు (హొలిస్టిక్ కార్డులు) అందిస్తారిని చెప్పారు. ప్రోగ్రెస్ కార్డులో కొన్ని మార్పులను ప్రగతి పత్రాలు రూపొందించారని వివరించారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అందిస్తారన్నారు. లోపలి పేజీలలో క్యూ ఆర్ కోడ్ పొందు పరిచారని అన్నారు. విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలు గుర్తించడానికి ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థుల బ్లడ్ గ్రూపు, ఎత్తు, బరువును నమోదు చేస్తారన్నారు. పాఠశాలలకు స్టార్ రేటింగ్ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించి ఆయా పాఠశాలలకు స్టార్ రేటింగ్ ఇస్తారన్నారు. తక్కువ స్టార్ రేటింగ్ సాధించిన పాఠశాలలపై ప్రత్యేక దృష్టి పెడతారని అన్నారు. పాఠశాలల్లో ఉన్న మౌలిక సదుపాయాలకు స్టార్ రేటింగి ఇస్తారని పేర్కొన్నారు. విద్యార్థులకు సంపూర్ణ విద్యా ప్రమాణాలు మెరుగు పరచడానికి తగిన చర్యలు తీసుకుంటారన్నారు. పాఠశాలల అభివృద్ధికి తలిదండ్రులు సలహాలు స్వకరించి వాటిని అమలు చేయడానికి ఆదేశాలలు జారీ చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమం అమలు చేయడానికి మండల ప్రత్యేకాధికారులను నియమిస్తామన్నారు. పిల్లలకు అందిస్తున్న మిడ్ డే మీల్సు తలిదండ్రులకు అందిస్తామని చెప్పారు. జిల్లా విద్యా శాఖాధికారి బ్రహ్మాజీ రావు, పి.యం. ఆర్. సి సి.ఎం. జ్ఞాన ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల భూములు ఇళ్లకు పట్టాలు పంపిణీ చేయాలి...

పాడేరు,డిసెంబర్5, ప్రభాతవార్త



రాష్ట్రంలోని పేదల ఇళ్లకు భూములకు పట్టాలు పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్వహిం చనున్న రెవెన్యూ సదస్సుల్లో దీనికే అధిక ప్రాధాన్యత నివ్వాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు డిమాండ్ చేశారు గురువారం ఈ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాము సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు లేనటువంటి రైతులు వేల సంఖ్యలో ఉన్నారని, అలాగే గ్రామాల్లోనూ పట్నాల్లో కూడా ఇళ్ల పట్టాలు లేని వారు లక్షల సంఖ్యలో ఉన్నారని అన్నారు. ఇటీవల ప్రభుత్వం తెచ్చిన భూ దురాక్రమణ చట్టం దుర్మార్గమైనదని పేదవాళ్లను ఖాళీ చేయించి కార్పొరేట్ కంపెనీలకు అప్పగించే దురుద్దేశంతోనేనని విమర్శించారు. పేదల ఇళ్లకు భూములకు రక్షణ కల్పించి రెవెన్యూ సదస్సులో వీరికి పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు రెండున్నర ఎకరాల మాగాణి ఐదు ఎకరాల లోపు మెట్ట భూమికి ఈ చట్టం నుంచి మినహాయింపు నివ్వాలని ఆయన డిమాండ్ చేశారు. గ్రామాల్లో ఉండే రెవెన్యూ భూముల వివాదాలను గ్రామ సభలో పరిష్కరించాలని అన్నారు చుక్క భూముల పేరుతో రైతుల భూములకు పట్టాలు ఇవ్వకుండా వేధింపులకు గురి చేస్తున్న వంటి ఘటనలపై సుమారు 12 లక్షల మంది రైతుల దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయని వీటి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

### పివిటిజి గిరిజనుల పట్ల వివక్ష ..

అల్లూరి జిల్లాలోని 1600 గ్రామాల్లో జీవిస్తున్న పివిటిజి తెగల గిరిజనుల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పక్షపాత ధరణి మీ నిర్లక్ష్యాన్ని అవలంబిస్తున్నాయని ఆయన విమర్శించారు. 2006 సంవత్సరంలో వచ్చిన అటవీ భూముల హక్కుచట్టం కింద పూర్తిస్థాయిలో పట్టాలు ఇంకా పంపిణీ కాలేదని అన్నారు అలాగే టైగర్ జోన్ ఎన్విరాన్మెంట్ పేరుతో ఇంకా గిరిజనులని పోడు భూముల నుంచి ఖాళీ చేయించే ప్రయత్నాలు కూడా జరుగుతున్నాయన్నారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి అటవీ భూముల హక్కు పత్రాలు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. పీఎం జన్ మన్ పథకం కింద పివిటిజీలకు గృహ నిర్మాణానికి 2లక్షలు ఇస్తే సరిపోదని 5లక్షల రూపాయలు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు.

### అదాని నుంచి పోర్టులకు విముక్తి కల్పించాలి.......


అదాని పేరు ఎత్తడానికి ఈ రాష్ట్ర ప్రభుత్వం వణుకిపోతోందని అదానీ కంపెనీ పోర్టులు విద్యుత్తు హైవేలు పేరుతో రాష్ట్రాన్ని కబ్జా చేస్తోందని గత ప్రభుత్వం చేసిన తప్పుల్ని సరిదిద్దాలని ఆయన కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఆదానీ చేతుల్లోంచి పోర్టులకు విముక్తి కల్పించి ప్రభుత్వమే వాటిని నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు.

### ఉక్కు ప్రైవేటీకరణపై విశాఖ సభలో సీఎం స్పష్టమైన ప్రకటన చేయాలి..

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కే.లోకనాథం మాట్లాడుతూ నేడు విశాఖపట్నం వస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంపై స్పందించి ఈ సభలో దీనిపై ఒక స్పష్టమైన ప్రకటన చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే గిరిజన డీఎస్సీ నిర్వహించడం కోసం జీవో నెంబర్ 3 పునరుద్ధరణ కోసం ఇచ్చిన హామీల అమలుపై సీఎం ఒక స్పష్టతను ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు సిపిఎం అల్లూరి జిల్లా కార్యదర్శి అప్పల నరస మాట్లాడుతూ జిల్లాలోని నాన్ షెడ్యూల్డ్ ఏరియాలో ఉన్న గ్రామాలను ఐదవ షెడ్యూల్ లోకి మార్పు చేసి వాటిని రెవెన్యూ గ్రామాలుగా గుర్తించాలని డిమాండ్ చేశారు అలాగే పిసా కమిటీ ఎన్నికలు పదేళ్ల నుంచి జరగలేదని దీనిపై ప్రభుత్వం తక్షణమే స్పందించి ఎన్నికల నిర్వహణకు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామసభల ఆమోదం లేకుండా ఏజెన్సీలో మద్యం దుకాణాల కేటాయింపు జరిగిందని ఇది పిసా కమిటీకి విరుద్ధమని ఆయన అన్నారు 20 రోజులుగా దీక్షలు చేస్తున్న గురుకుల ఔట్సోర్సింగ్ టీచర్ల పట్ల ప్రభుత్వ వైఖరి దుర్మార్గమని వెంటనే వీరిని కాంట్రాక్ట్ టీచర్లుగా గుర్తించి రెగ్యులరైజేషన్కు చర్యలు తీసుకోవాలని త్వరలో నిర్వహించే డీఎస్సీ నుంచి ఈ పోస్టులను మినహాయించాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సురేంద్ర పాల్గొన్నారు.

## మామిడి రాజుకు ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్ పరామర్శ

వి.ఆర్.పురం, డిశంబర్ 5, ప్రభాతవార్త



ప్రముఖ రైతు, తెలుగుదేశం పార్టీ నాయకులు మామిడి.రాజును, ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్ పరామర్శించారు. గురువారం జమాల్ ఖాన్ వి.ఆర్.పురం మండలంలో పర్యటించారు. పర్యటనలో భాగంగా మండలంలోని తెలుగుదేశం పార్టీ ప్రముఖ నాయకులను ఆయన కలుసుకున్నారు. ఇందులో భాగంగా ఇటీవల తీవ్ర అస్వస్థతకు గురై, ఒక దశలో మృత్యువాత పడినట్లు వదంతులు వ్యాపించినా, తద్వారా కోలుకున్న మామిడి.రాజు ఇంటికి ఖాన్ వెళ్ళారు. రాజు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. మృత్యుంజయుడివని రాజును ఆయన అభి నందించారు. ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలని సూచించారు.తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ జడ్.పి.టి.సి ముత్యాల రామారావు, గొంది చంద్రయ్య, రెడ్డిమళ్ళ శ్రీనివాస్‌రావు, మామిడివంశీ, పాఠశాల చైర్మన్ శంకర్, సాల్మన్ రాజు, శ్రీరామ్, కృపారావు పాల్గొన్నారు.

## మఖానా సాగు చేపట్టే రైతులకు ఐ.టి.డి.ఎ సంపూర్ణ సహకారం

వి.ఆర్.పురం, డిశంబర్ 5, ప్రభాతవార్త



ప్రపంచ వ్యాప్తంగా ఇప్పుడు రైతులు పండిస్తున్న మఖాన పంటసాగుపై ఉత్సాహం ఉండి చేపట్టే రైతులకు, చింతూరు ఐ.టి.డి.ఎ ద్వారా సం పూర్ణ సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నామని, చింతూరు ఐ.టి.డి.ఎ పిఒ అపూర్వ భరత్ స్పష్టం చేశారు. గురువారం పిఒ అపూర్వ భరత్ నేషనల్ రిసెర్చ్ సెంటర్ ఫర్ మఖాన వ్యవసాయ శాస్త్ర వేత్తలు డా.ఇందుశేఖర్ సింగ్ (ప్రిన్సిపాల్ సైన్సిస్టు), డా.పడాల. వినోద్ కుమార్ (ప్రిన్సిపాల్ సైన్సిస్టు), స్థానిక రైతులతో కలిసి మండలంలోని పలు వ్యవసాయ చెరువులు, పంటపొలాలకు పరిశీలించి, మట్టి నమూనాలను సేకరించారు. పిఒ అపూర్వ భరత్ రైతులతో మాట్లాడారు. రైతులకు అధిక లాభాలు తెచ్చిపెట్టే మాఖాన పంట ప్రపంచ వ్యాప్తంగా సూస్తే, భారతదేశంలోనే 90% పండిస్తున్నారని ఆయన అన్నారు. మఖాన సాగులో బీహార్ మొదటి స్థానంలో, ఉత్తర్ ప్రదేశ్, పచ్చింబెంగాల్ రెండవ స్థానంలో ఉన్నాయన్నారు. ఇతర ఈశాన్య రాష్ట్రాల్లోను ఈ పంట సాగుకు రైతులు పోటీ పడుతున్నారని అన్నారు.




## శ్రీ మత్స్య లింగేశ్వర స్వామి వారిని దర్శించుకున్న పాడేరు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి అభిషేక్

పాడేరు,డిసెంబర్5, ప్రభాతవార్త



హుకుంపేట మండలం మఠం పంచాయతీలోని ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్య క్షేత్రం మత్స్య గుండం స్వయంభూ శ్రీ మత్స్య లింగేశ్వర స్వామి వారిని గురువారం పాడేరు ఐటీడిఏ ప్రాజెక్ట్ అధికారి వీ. అభిషేక్ దర్శించుకుని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం 4 కోట్ల 50 లక్షల రూపాయల తో మఠం జంక్షన్ నుంచి మత్స్య గుండం వరకు విస్తరణ చేస్తున్న రోడ్డు నిర్మాణ పనులను నాణ్యత గా చేపట్టాలని గుత్తేదారుకు పలు సూచనలు చేసారు, ఈ కార్యక్రమం లో పంచాయతీ సర్పంచ్ శాంత కుమారి, ఆలయ కమిటీ సభ్యులు మత్స్య కొండ బాబు,గోపాల పాత్రుడు,ఏం రామ్ బాబు నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణాలు వేగవంతం చేయండి..

ముంచంగిపుట్టు డిసెంబర్ 5, ప్రభాతవార్త



అదనపు పాఠశాల భవన నిర్మాణాలను వేగంగా పూర్తి చేయాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వి. అభిషేక్ ఆదేశించారు. ముంచంగిపుట్టు మండలంలోని కిలగాడ ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో ఆర్టికల్ 275 నిధులు రూ.1 కోటి 30 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న అదనపు పాఠశాల భవన నిర్మాణపు పనులను గురువారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్మాణపు పనులలో పటిష్టమైన నాణ్యతలు పాటించాలని ఆదేశించారు. నిర్దిష్టమైన గడువు లోగా అదనపు పాఠశాల భవనాన్ని పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. అనంతరం 9వ తరగతి విద్యార్థులకు సాంఘిక శాస్త్ర పాఠ్యాంశాలను బోధించారు. మార్గదర్శిని కెరీర్ గైడెన్స్ పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఈఈ కె వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్లో విక్రయించిన ధరను కాఫీ రైతులకు చెల్లిస్తాం..

పాడేరు, డిసెంబర్5, ప్రభాతవార్త



గిరిజన రైతులను సేకరించిన కాఫీని బహిరంగ మార్కెట్లో విక్రయించిన ధరను కాఫీ రైతులకు చెల్లిస్తామని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ వెల్లడించారు. గురువారం కలెక్టరేట్లో విలేఖరులతో మాట్లాడుతూ కాఫీ పళ్లు వస్తున్నాయని చెప్పారు. కాఫీ కి ముందుగా ఎఫెక్స్ కమిటీ నిర్ణయం మేరకు పళ్లుకు కిలోకు రూ.44లు పార్చిమెంటుకు రు.285లు చెల్లించడానికి నిర్ణయించిందన్నారు. ఈ ఏడాది 2 వేల టున్నుల కాఫీ పళ్లను సేకరించడానికి లక్ష్యంగా నిర్దేశించామని అన్నారు. కాఫీ రైతులకు కాఫీ ధర తక్కువ చెల్లిస్తారని అపోహ పడకూడదన్నారు. మంచి ధరను చెల్లిస్తామన్నారు. జిసిసి అధికారులు సంతలకు వెళ్ల కుండా రైతుల దగ్గరకు పెల్లి కాఫీ సేకరిస్తారన్నారు. నామ మాత్రం రుసుముతో వారపు సంతల్లో పార్చెమెంట్ తేమ పరిశీలనకు స్టాల్స్ ఏర్పాటు చేస్తామన్నారు. తేమ శాతం పరిశీలన అనంతరం కాఫీని విక్రయించాలని రైతులకు సూచించారు.

## పులి పట్ల ఆందోళన వద్దు..జాగ్రత్తలు పాటించండి..

రాజవొమ్మంగి, డిసెంబరు 5, ప్రభాతవార్త



బోర్నగూడెం గ్రామ పరిసర అటవీ ప్రాంతంలో కూడా చిరుతపులి సంచరిస్తున్నదని పాద ముద్రలు వెలుగులోకి రావడంతో రాజవొమ్మంగి అటవీ సంరక్షణాధికారి జి.ఉషారాణి ప్రజలకు అవగాహన సదస్సును గురువారం నిర్వహించారు. ఉపాధి పని వెళ్లివస్తూ కట్టెలు కోసం వెళుతుండగా పాదముద్రలు కన్పించాయని, స్వయంగా ఎవరూ చూడలేదని స్థానికులు రేంజర్ ఉషారాణికి తెలిపారు. ముఖ్యంగా అడవులు పోడు వ్యవసాయం వలన అంతరించిపోతున్న తరుణంలో వన్యప్రాణులు జనవాసాల్లోకి వచ్చే అవకాశం ఉందని, అడవుల్లోకి ఎవరూ వెళ్లవద్దని అవగాహనను కల్పించారు. పొలాల్లో పశువులను కట్టవద్దని సూచించారు. చిరుతపులి కదలికలు ఉంటే నేరుగా అటవీశాఖ అధికారులకు తెలిపితే వెంటనే తగుచర్యలు తీసుకోవడానికి అవకాశం ఉంటుందని ఆమె అన్నారు. ఉషారాణి, సెక్షన్ ఆఫీసర్ కె బాలాజీ, బీట్ ఆఫీసర్ కె. రామకృష్ణ, స్థానికులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీకి 80 శాతం పోలింగ్...

రాజవొమ్మంగి, డిసెంబరు 5, ప్రభాతవార్త



ఉమ్మడి జిల్లాల ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల పోలింగ్ మండలకేంద్రంలో ప్రశాంతంగా ముగిసింది. రాజవొమ్మంగి సి.ఐ. సన్యాసి నాయుడు పర్యవేక్షణలో పోలీసులు బందోబస్తు విధులను నిర్వహించారు. రాజవొమ్మంగి యం.పిపి.పాఠశాల పోలింగ్ కేంద్రంలో 121 మంది ఓటర్లకు 96 మంది ఓటు హక్కును వినియోగించుకొని 80 శాతం ఓటింగ్ జరిగిందని పోలింగ్ ఆఫీసర్ చక్రధర్ తెలిపారు. రాజవొమ్మంగి పి.హెచ్.సి డా.సుస్మ ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. బస్సులో బ్యాలెట్ బాక్సులను తరలించారు. ప్రశాంతంగా పోలింగ్ ముగిసింది. నలుగురు ఎన్నికల సిబ్బంది విధులను నిర్వహించారు. ఈకార్యక్రమంలో తహసీల్దారు అల్లు సత్యనారాయణ, సి.ఐ. సన్యాసినాయుడు, ఎస్.ఐ నరసింహమూర్తి, ఎస్.బి. హెడ్ కానిస్టేబుల్ దుర్గారావు, విఆర్వో లు సూర్యాకాంతం, ద్రాక్షాయనీరావు, పంచాయితీ కార్యదర్శులు శిరీష, కిషోర్, వంశీకృష్ణ, హెడ్ కానిస్టేబుల్ రమణ, వైద్య సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు.

## 120 కిలోల గంజాయి స్వాధీనం..

చింతపల్లి, డిసెంబర్ 5 ప్రభాతవార్త:



చింతపల్లి మండలం లోతు గడ్డ బ్రిడ్జి వద్ద 120 కేజీల గంజాయి పట్టుబడిందని అన్నవరం ఎస్సై జి. వీరబాబు తెలిపారు. ముందస్తు సమాచారంతో గురువారం లోతు గడ్డ బ్రిడ్జి వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా నలుగురు వ్యక్తులు 120 కేజీల గంజాయితో పట్టుబడ్డారని చెప్పా రు. గంజాయిని తరలిస్తున్న వారిలో జి.మాడుగుల మం డలం చింతగొప్పు గ్రామానికి చెందిన వారు ముగ్గురు కాగా, చింతపల్లి మండలం లోతుగడ్డ పంచాయతీ లింగాల గుడి గ్రామానికి చెందిన వారు ఒకరు అని తెలిపారు. కాగా తమిళనాడు రాష్ట్రానికి చెందిన వ్యక్తి పరారీలో ఉన్నట్లు ఆయన తెలిపారు. పట్టుబడిన గంజాయి విలువ సుమారు 6 లక్షల రూపాయలు ఉంటుందని అన్నవరం ఎస్సై జి. వీరబాబు చెప్పారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చింతపల్లి సిఐ ఎం. వినోద్ బాబు తెలిపారు.

## రాజ్మా పంటకుగిరి రైతులు బీమా తప్పని సరిగా చేయించుకోవాలి..

చింతపల్లి, డిసెంబరు 5, ప్రభాతవార్త



గిరిజన రైతులు రాజ్మా పంటకు తప్పనిసరిగా బీమా చేయించుకోవాలని స్థానిక ఎంపీపీ కోరాబు అనూష దేవి , జెడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య అన్నారు. గురువారం ఎంపీపీ, జెడ్పీటీసీ సభ్యులు స్థానిక విలేకరులతో మాట్లా డుతూ కొన్నేళ్లగా రాజ్మా పంటను వాణిజ్య పంటగా పరిగణించి బీమా సదుపాయం కల్పించలేదన్నారు. ప్రస్తుతం 2024 రబీ పంటల్లో భాగంగా రాజ్మా పంటకు ప్రభుత్వం ప్రత్యేక బీమా పథకం వర్తింపజేసిందన్నారు. బీమా చేయించుకుంటే ప్రకృతి వైపరిత్యాల వల్ల పంటకు నష్టం జరిగితే పరిహారం పొందే అవకాశం ఉంటుందన్నారు. రైతులు మీసేవా కేంద్రాలకు వెళ్లి ఈనెల 15తేదీలోగా బీమా చేయించుకోవాలన్నారు. రైతులు రూ.300 నగదు ఎకరానికి చెల్లించాల్సి వుంటుందన్నారు. రైతులు సాగు ధ్రువీకరణ పత్రం, పట్టాదారు పాస్ పుస్తకం, బ్యాంక్ ఖాతా, ఆధార్ కార్డును తీసుకొని వెళ్లి ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని ఆదివాసీ రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ఆశ్రమ పాఠశాలలో జాతీయస్థాయి సామర్థ్య పరీక్షలు



రాజవొమ్మంగి, నవంబరు 5, ప్రభాతవార్త

వాతంగి గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలను జాతీయస్థాయి సర్వేలో ఎంపిక చేయడం జరిగింది. ఎన్.పి.ఇ.ఆర్.టి ద్వారా ఆరోతరగతి విద్యార్థి నులకు అన్ని సబ్జెక్టులులో కలిపి 100 మార్కులుతో రూపొందించిన ప్రశ్నపత్రాలతో నాలుగో తేదీన (ఎన్.ఏ.ఎస్) పరీక్షలను నిర్వహించారు. ఈపరీ క్షలకు పర్యవేక్షణ విధులను ఏకలవ్య పాఠశాల ఉపాధ్యాయులు హుస్సేన్, ఇన్విజిలేటర్లుగా ఎస్.అప్పారావు, కోటం సత్తిబాబు వ్యవహరించారు. ఆరోతరగతి తొమ్మిది మంది విద్యార్థులకు మాత్రమే ఈ పరీక్షలను నిర్వహించడం జరిగిందని ఆశ్రమ పాఠశాల ప్రదానోపాధ్యాయురాలు గూడెం దుర్గాభవాని తెలిపారు. మండల విద్యాధికారి కె.వి.వి. సత్యనారాయణదొర పరీక్షా కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. పరీక్షాపత్రాలను ఎటపాక నవోదయ పంపడం జరిగింది. యం.ఇ.ఓ కె. వి.వి.సత్యనారాయణదొర, ఆశ్రమ పాఠశాల ప్రదానోపాధ్యాయురాలు గూడెం దుర్గాభవాని, సి.ఆర్పీ కె.ఆదినారాయణరెడ్డి, టీచర్స్ మల్లీశ్వరి,వరహాలమ్మ, కన్నయమ్మ, సుదర్శిని, బాలకృష్ణ, చంద్రబోస్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాల్లో పూర్వ ప్రాథమిక విద్యాబోధన..

చింతపల్లి, డిసెంబరు 5, ప్రభాతవార్త



అంగన్వాడీ కేంద్రాల్లో మూడేళ్లు పైబడిన బాలబాలికల కు పూర్వ ప్రాథమిక విద్యాబోధన అందిస్తున్నట్టు ఐసీడీఎస్ సీడీపీవో జీవీ రమణ అన్నారు. గురువారం రాజుపాకలు, కృష్ణాపురం, చింతలూరు అంగన్వాడీ కేంద్రాల్లో 'ఎర్లీ చైల్డ్ కేర్ ఎడ్యుకేషన్ లో భాగంగా బాలబాలికల తల్లులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీడీ పీవో మాట్లాడుతూ ప్రతి అంగన్వాడీ కేంద్రంలో కార్యకర్తలు బాలబాలికలకు క్రమంగా పూర్వ ప్రాథమిక విద్య బోధన చేస్తున్నారన్నారు. విద్యార్థి విద్యాభ్యాసానికి అంగన్వాడీ కేంద్రాల్లో పునాది వేయడం జరుగుతుందన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో పూర్వ ప్రాథమిక విద్య నేర్చుకున్న విద్యార్థులు ఐదేళ్ల తరువాత పాఠశాలలో చేరిన సమయంలో వివిధ అంశాల్లో చురుగ్గా ఉంటున్నారన్నారు. ముందుగానే అక్షరాలు, చదవడం, రాయడం నేర్పించడం.. వల్ల పాఠశాలల్లో విద్యాభ్యాసం సులబమవుతుందన్నారు. ఈనేపధ్యయంలో తల్లులు క్రమంగా పిల్లలను అంగన్ వాడీ కేంద్రాలకు పంపించాలని చెప్పారు. విద్యార్థులకు పూర్వ ప్రాథమిక విద్యతోపాటూ పోషకాహారం సైతం అందించడం జరుగుతుందన్నారు. సూపర్వైజర్లు గౌహర్ ఉన్నీపబేగం, సత్యవతి, విజయకుమారి, గౌరి, అప్పలనర్సమ్మ పాల్గొన్నారు.

## టీడీపీ సభ్యత్వం వల్ల అనేక లాభాలు

ముంచంగిపుట్టు, డిసెంబర్ 5, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం బంగారమెట్ట, దారేల పంచాయతీల్లో గురువారం టిడిపి సభ్యత్వం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ డివిజన్ నాయకులు దారేలా సర్పంచ్ పాంగి .పాండురంగ స్వామి మాట్లాడుతూ ప్రతి కార్యకర్త తెలుగుదేశం పార్టీ సభ్యత్వం చేసుకోవాలని అదేవిధంగా సభ్యత్వం వలన లాభాలను ప్రజలకు వివరించవలసిన బాధ్యత కార్యకర్తల మీద ఉందని ఆయన అన్నారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వం చేసుకుంటే సాధన మరణానికి, రోడ్డు ప్రమాదాలు, ఎటువంటి ప్రమాదాలు జరిగిన భీమా వర్తిస్తుందని ఆయన అన్నారు.సభ్యత్వం చేయించిన కార్యకర్తలకు పార్టీలో మరింత గుర్తింపు లభిస్తుందని ఉత్సాహంతో సభ్యత్వం చేయించాలని టిడిపి డివిజన్ నాయకులు దారెల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి కోరారు .ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు సామర్ల బాబూజీ కిల్లో లైకోన్ దారెల వైస్ సర్పంచ్ మధు చవిత్య గోపాలం సహదేవ్ సోనాదోర్ సత్తి తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికలు

రంపచోడవరం, డిసెంబర్ 5, ప్రభాతవార్త



తూర్పు, పశ్చిమగోదావరి ఉమ్మడి జిల్లాల ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికలు ప్రతిష్టాత్మకమైన పోలీసు బందోబస్తు మధ్య ప్రశాంతమైన వాతావరణంలో ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించడం జరిగిందని రంపచోడవరం సబ్ కలెక్టర్, శాసనమండలి ఎన్నికల ఏఆర్ఓ కె.ఆర్. కల్పశ్రీ పేర్కొన్నారు. ఈసందర్భంగా రంపచోడవరం సబ్ కలెక్టర్ కల్పశ్రీ మాట్లాడుతూ చింతూరు డివిజన్, రంపచోడవరం డివిజన్లో 12 పోలింగ్ స్టేషన్లలో ప్రశాంతంగా శాసనమండలి ఎన్నికలు నిర్వహించడం జరిగిందని అదేవిధంగా 88.70 శాతం పోలింగ్ జరిగిందని ఆమె తెలిపారు. ఎటపాక మండలంలో 10 ఉపాధ్యాయ ఓట్లుండగా 10 మంది ఉపాధ్యాయులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. కూనవరం మండలంలో 41 మంది ఉపాధ్యాయ ఓట్లు ఉండగా 40 మంది ఉపాధ్యాయులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. చింతూరు మండలంలో 37 మంది ఉపాధ్యాయ ఓట్లు ఉండగా 33 మంది ఉపాధ్యాయులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. వి ఆర్ పురం మండలంలో 23 మంది ఉపాధ్యాయ ఓట్లుండగా 22 మంది ఉపాధ్యాయులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. మారేడుమిల్లి మండలంలో 37 మంది ఉపాధ్యాయ ఓట్లుండగా 35 మంది ఉపాధ్యాయులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. వై.రామవరం లోయర్లో 34 మంది ఉపాధ్యాయుల ఓట్లుండగా 27 మంది ఉపాధ్యాయులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. వై.రామవరం అప్పర్లో 3 ఉపాధ్యాయ ఓట్లు ఉండగా 3( ముగ్గురు) ఉపాధ్యాయులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. అడ్డతీగల మండలంలోని 98 మంది ఉపాధ్యాయ ఓట్లు ఉండగా 85 మంది ఉపాధ్యాయులు ఓటు హక్కు వినియోగించుకున్నారు.రాజవొమ్మంగి మండలంలో 121 మంది ఉపాధ్యాయ ఓట్లుండగా 96 మంది ఉపాధ్యాయులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. గంగవరం మండలంలో 51 మంది ఉపాధ్యాయ ఓట్లు ఉండగా 50 మంది ఉపాధ్యాయులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. రంపచోడవరం మండలంలో 124 మంది ఉపాధ్యాయులకు ఓట్లు ఉండగా 110 మంది ఉపాధ్యాయులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. దేవీపట్నం మండలంలోని 58 మంది ఉపాధ్యాయ ఓట్లు ఉండగా 54 మంది ఉపాధ్యాయులు ఓటు హక్కు వినియోగించుకున్నారని సబ్ కలెక్టర్ తెలిపారు. రంపచోడవరం డివిజన్లోని, చింతూరు డివిజన్లోని మొత్తం 12 పోలింగ్ కేంద్రాలలో 637 ఓట్లకు గాను 565 మంది ఉపాధ్యాయులు తమ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని అదేవిధంగా మొత్తం 88.70 శాతం ఓట్లు పోల్ అవ్వడం జరిగిందని ఆమె తెలిపారు. అదేవిధంగా ఈరోజు ఉదయం రంపచోడవరం జూనియర్ కాలేజీ లో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాన్ని సబ్ కలెక్టర్ పరిశీలించడం జరిగింది. సబ్ కలెక్టరు వెంట రంపచోడవరం తాసిల్దార్ రామకృష్ణ డిప్యూటీ తాసిల్దార్లు సత్యనారాయణ, త్రిమూర్తులు, శ్రీధర్, శివ, ఆర్ ఐ.జిలాని తదితరులు పాల్గొన్నారు.

## మెగా పేరెంట్స్ డే కార్యక్రమాన్ని విజయవంతం చేయండి..

గూడెంకొత్తవీధి, డిసెంబర్ 5 ప్రభాతవార్త



మండలంలో పెదవలస పాఠశాలలో 7వ తారీఖున నిర్వహించే మెగా పేరెంట్స్ డే కార్యక్రమాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు అందరు హాజరై విజయ వంతం చేయాలని పెదవలస బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అప్పారావు కోరారు. అల్లూరి సీతారామ రాజు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, ఐటీడీఏ పిఓ అభిషేక్ ఆదేశాల మేరకు మెగా పేరెంట్స్ డే కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులతో ఉపాధ్యాయులు సమావేశమై విద్యార్థుల భవిష్యత్తు అంశాలపై చర్చించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు తప్పనిసరిగా హాజరుకావాలని ఉదయం 9 గంటల నుండి కార్యక్రమం ప్రారంభిస్తామన్నారు. డిప్యూటీ వార్డెన్ శ్రీనివాస, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ మృత్తిక దినోత్సవం..

చింతపల్లి, డిసెంబర్ 5, ప్రభాతవార్త



ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం, సేంద్రియ వ్యవసాయ పాలిటెక్నిక్ చింతపల్లిలో ప్రపంచ మృత్తిక దినోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని స్థానిక సహ పరిశోధనా సంచాలకులు డా.ఆళ్ల అప్పలస్వామి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేల యొక్క ప్రాముఖ్యత విశిష్టత, పంటల, అధిక దిగుబడులు పొందుటకు చేయి విధివిధానాలను గురించి వివరించారు. ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ కె .భయపరెడ్డి మాట్లాడుతూ నేల యొక్క సంరక్షణ పద్ధతులు భవిష్యత్ తరాలకు నేలను ఎలా పరిరక్షించుకోవాలని విషయంపై పలు సూచనలు అందించారు. మృత్తిక శాస్త్రం శాస్త్రవేత్త పి. జోగారావు మాట్లాడుతూ గిరి రైతులు నేలను కాపాడుకునే పద్ధతుల గురించి మరియు ప్రపంచ మృత్తిక దినోత్సవం యొక్క చరిత్ర, డిసెంబర్ 5 సంవత్సరం యొక్క నేపథ్యం నేల సంరక్షణ కొరవడం పర్యవేక్షించడం మరియు నిర్వహించడం తదితర విషయాల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ పి బాల హుస్సేన్ రెడ్డి, బి ఎన్ సందీప్ నాయక్ మరియు టీచింగ్ అసోసియేట్ టీచింగ్ అసిస్టెంట్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు పాడేరులో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పర్యటన

పాడేరు,డిసెంబర్5,ప్రభాతవార్త



ఈ నెల 6వ తేదీ శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పాడేరు పర్యటించనున్నారని జనసేన పార్టీ పాడేరు, అరకు పార్లమెంట్ ఇన్చార్జి డా.వంపూరు గంగులయ్య తెలిపారు. మంత్రి నాదెండ్ల మనోహర్ విశాఖపట్నం నుంచి రోడ్డు మార్గంలో శ్రీ మోద కొండమ్మ అమ్మవారి పాదాలకు చేరుకుని అక్కడ అమ్మవారు దర్శనం అనంతరం మినుములూరు గ్రామం మంత్రి చేరుకుని డీఆర్ డిపో పరిశీలించనున్నారు. మిను ములూరు గ్రామంలో డ్వాక్రా మహిళలతో ఇష్టాగోష్టి కార్యక్రమంలో మంత్రి పాల్గొంటారన్నారు. అక్కడ నుండి నేరుగా పాడేరు జనసేన పార్టీ జిల్లా కార్యాలయానికి చేరుకుని జనసేన కార్యకర్తలతో ఆత్మీయ పలకరింపు తర్వాత పాడేరు జిసిసి డివిజనల్ కార్యాలయాన్ని పరిశీలించనున్నారు. అనంతరం పాడేరు, శ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఆలయం సందర్శించి అమ్మవారి దర్శనం అనంతరం భోజన విరామం అనంతరం పాడేరు పిఎంఆర్సి మంత్రి నాదెండ్ల ప్రెస్ మీట్ నిర్వహించనున్నారని గంగులయ్య తెలిపారు. కావునా మంత్రి పర్యటనను జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు, జన సైనికులు హాజరై విజయవంతం చేయాలనీ డా. గంగులయ్య కోరారు.

## గిరిజన మ్యూజియంలో నూతన బోట్ షికారును ప్రారంభించిన పిఓ అభిషేక్

అరకులోయ, డిసెంబర్ 5, ప్రభాతవార్త



అరకులోయలోని ప్రముఖ సందర్శిత ప్రాంతమైన గిరిజన మ్యూజియంలో గురువారం నూతన బోట్ షికారును ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి వి.అభిషేక్ ప్రారంభించారు. మ్యూజియంలో పర్యటించి ప్లాస్టిక్ని నిషేధించాలని సూచించారు. తాగునీటి బాటిల్స్ను మ్యూజియం లోపలికి అనుమతించవద్దని చెప్పారు. అనంతరం పద్మాపురం గార్డెన్లో పర్యటించి అక్కడ ఏర్పాటు చేస్తున్న విద్యుత్ దీపాలను పరిశీలించారు. విద్యుత్ దీపాల ఏర్పాట్లను త్వరగా పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మ్యూజియం క్యూరేటర్ మురళి, పద్మాపురం గార్డెన్ మేనేజర్ బొంజుబాబు, ఏఈ అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

## 5,177 పోగ్రాస్ కార్డులు ఉపాధ్యాయులకు అందజేత

రాజవొమ్మంగి, డిసెంబరు 5, ప్రభాతవార్త



మండలంలో గల 100 పాఠశాలల ఉపాధ్యాయులకు 5,177 హెలీ స్టిక్ పోగ్రాస్ కార్డులను యం.ఇ.ఓ.కె. వి.వి.సత్యనారాయణ దొర పంపిణీ చేశారు. గురువారం రాజవొమ్మంగి మండల విద్యాశాఖాధికారి కార్యాలయం వద్ద కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా యం.ఇ.ఓ సత్యనారాయణ దొర మాట్లాడుతూ ఈ విద్యాసంవత్సరంలో ఇప్పటివరకూ జరిగిన ఎఫ్.ఏ..1, ఎఫ్.ఏ..2 పరీక్షలల్లో విద్యార్థులకు వచ్చిన మార్కులు వివరాలను పోగ్రాస్ కార్డులో నమోదు చేసి తల్లిదండ్రులకు అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఏడో తేదీన జరిగే మెగా పేరెంట్స్ సమావేశంలో విద్యా ప్రగతిపై తెలియజేయడం జరుగుతుందన్నారు.తల్లిదండ్రులు సమావేశానికి భారీ ఎత్తున హాజరు అయ్యేలా చూడాలని అన్నారు. మండలంలో 29 పాఠశాలలకు వచ్చిన టి.వి.లను యం.ఇ.ఓ ఉపాధ్యాయులకు అందించారు. యం.ఇ.ఓ కె.వి.వి.సత్యనారాయణదొర, సిఆర్పీలు డి.శ్రీనివాస్, సి.హెచ్. సతీష్, విష్ణువర్ధన్, మంగరాజు, ఆదినారాయణరెడ్డి, సిబ్బంది ఉష, సుజాత, ఏసుబాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం పేద గిరిజనులకు సక్రమంగా అందించాలి

డుంబ్రిగుడ రూరల్, డిశంబర్ 5, ప్రభాతవార్త



ప్రభుత్వం అందిస్తున్న రేషన్ బియ్యంను గిరిజనులకు సక్రమంగా అందించాలని అరకు సర్పంచ్ శారదా అన్నారు. గురువారం రేషన్ బియ్యంను ఇంటింటికి సరఫరా చేస్తున్న వాహనాన్ని తనిఖీ చేసి సరఫరా పై హారతిశారు. ఆమె పరిశీలించి ఆమె చేతుల మీదుగా రేషన్ బియ్యంను పేద గిరిజనులకు అందజేశారు. ప్రతినెల ఇంటింటికి బియ్యం అందించాలని ఆదేశించారు.


## జిల్లా పరిషత్లో జరిగే మీటింగుకు హాజరు అవ్వడం వల్ల ప్రజలకు అందుబాటు లేను పంచాయతీ సెక్రటరీ వి.శ్రీధర్

చింతపల్లి, డిసెంబర్ 5, ప్రభాతవార్త



స్థానిక ఎంపీడీవో ఆదేశాల మేరకు విశాఖపట్నం జిల్లా పరిషత్లో జరిగే మీటింగుకు హాజరు అవ్వడం వల్ల గురువారం తాను పంచాయతీ ప్రజలకు అందుబాటులో లేనని పంచాయతీ సెక్రటరీ వి.శ్రీధర్ తెలిపారు. మండలంలోని తాజంగా పంచాయితీలు పంచాయతీ సెక్రటరీ అందుబాటులో లేకపోవడంలో అనేక ఇబ్బందులు పడుతున్నట్టు ఆరు మూల గిరిజన గ్రామ ప్రజలు చేసిన ఫిర్యాదు మేరకు ఆయనపై విధంగా స్పందించారు. జనన ధ్రువపత్రాలకోసం, వివిధ రకాలైన సమస్యలపై తాజంగి పంచాయతీ కార్యాలయానికి వచ్చిన వారికి ఆయన పత్రిక ముఖంగా చెప్పారు. విశాఖపట్నం జిల్లా పరిషత్లో సమావేశంలో పాల్గొన్న కారణంతో తాను అందుబాటులో లేనని ఆయన చెప్పారు. గురువారం వారపు సంత కావడంతో అనేకమంది గిరిజనులు కార్యాలయానికి వచ్చి తమ వినుతులు వినిపించే అవకాశం ఉందని అయితే, తప్పనిసరి పరిస్థితులలో విశాఖపట్నంలో జరిగే మీటింగ్కు హాజరు కావలసి వచ్చింది అని ఆయన చెప్పారు. గిరి ప్రజలకు తాను ఎప్పుడు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. మీటింగుకు హాజరైన కారణం చేతనే తాను కార్యాలయంలో అందుబాటులో లేనని ఈ విషయాన్ని పంచాయతీ ప్రజలందరూ గమనించవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

## మఖానా సాగు చేపట్టే రైతులకు ఐ.టి.డి.ఎ సంపూర్ణ సహకారం



వి.ఆర్.పురం, డిశంబర్ 5, ప్రభాతవార్త

ప్రపంచ వ్యాప్తంగా ఇప్పుడు రైతులు పండిస్తున్న మఖాన పంటసాగు పై ఉత్సాహం ఉండి చేపట్టే రైతులకు, చింతూరు ఐ.టి.డి.ఎ ద్వారా సంపూర్ణ సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నామని, చింతూరు ఐ.టి.డి.ఎ పిఓ అపూర్వ భరత్ స్పష్టం చేశారు. గురువారం పిఓ అపూర్వ భరత్ నేషనల్ రిసెర్చ్ సెంటర్ ఫర్ మఖాన వ్యవసాయ శాస్త్రవేత్తలు డా. ఇందుశేఖర్ సింగ్ (ప్రిన్సిపాల్ సైన్సిస్టు), డా. పడాల.వినోద్ కుమార్ (ప్రిన్సిపాల్ సైన్సిస్టు), స్థానిక రైతులతో కలిసి మండలంలోని పలు వ్యవసాయ చెరువులు, పంటపొలాలకు పరిశీలించి, మట్టి నమూనాలను సేకరించారు. ఈ సంధర్భంగా పిఓ అపూర్వ భరత్ రైతులతో మాట్లాడారు. రైతులకు అధిక లాభాలు తెచ్చి పెట్టే మాఖాన పంట ప్రపంచ వ్యాప్తంగా సూస్తే, భారతదేశంలోనే 90% పండిస్తున్నారని ఆయన అన్నారు. మఖాన సాగులో బీహార్ మొదటి స్థానంలో, ఉత్తర్ ప్రదేశ్, పచ్చింబెంగాల్ రెండవ స్థానంలో ఉన్నాయన్నారు. ఇతర ఈశాన్య రాష్ట్రాల్లోను ఈ పంట సాగుకు రైతులు పోటి పడుతున్నారని అన్నారు.

### మఖానా సాగు కొరకు 49. చెరువులు, కుంటల గుర్తింపు......

వి.ఆర్.పురం, కూనవరం రెండు మండలాల్లోని వివిధ గ్రామాల్లో చింతూరు ఐ.టి.డి.ఎ పిఓ అపూర్వ భరత్ ఆధ్వర్యంలో పర్యటించిన శాస్త్రవేత్తలు 49. చెరువులు, కుంటల గుర్తించారు. సాగుకు అనుకూలంగా ఉన్నయో, లేవో నిర్ధారించు కునేందుకు ఆయా చెరువులు, కుంటల నుండి వారు మట్టి నమూనాలను సేకరించారు. పరిశోధనలు అనంతరం పైలెట్ ప్రాజక్ట్ క్రింద రైతులను ప్రోత్సహించి, మఖాన సాగు చేపట్టటం జరుగుతుందని శాస్త్రవేత్తలు వెల్లడించారు. పర్యటనలో స్థానిక వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బంది, రెవెన్యూ అధికారులు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## నేటి నుంచి రెవెన్యూ సదస్సులు జయప్రదం చేయండి..

నక్కపల్లి,డిసెంబర్5,ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా నెల రోజులు పాటు అన్ని గ్రామాల రెవెన్యూ పరిధిలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో రెవిన్యూ సదస్సులు నిర్వహించనున్నామని, ఈ సదస్సులు శుక్రవారం నుంచి ప్రారంభం అవుతున్నాయని, జనవరి ఏడో తేదీ వరకు జరుగుతాయని, వీటిని జయ ప్రదం చేయాలని తాసిల్దార్ ఆర్. నరసింహ మూర్తి గురువారం తెలిపారు. మండలంలోని దేవవరం శివారు చిన్న రాంబద్ర పురం గ్రామం నుంచి సదస్సులు ప్రారంభమవుతాయని ఆయన చెప్పారు. రైతులు వారి భూములకు సంబంధించిన ఎటువంటి సమస్యలున్న ఆ సదస్సు దృష్టికి తీసుకురావచ్చుని కోరారు. రెవిన్యూ అధికారులు అందరూ ఒక రోజంతా గ్రామంలో ఉండి రైతుల సమస్యలపై చర్చించడం జరుగుతుందని చెప్పారు. ఆయనతోపాటు ఉప తాసిల్దార్ అన్నాజీ రావు, సర్వేర్ సత్తిబాబు, ఆర్ఐ కన్నబాబులు ఉన్నారు.

## ఘనంగా సిహెచ్ఆర్ఎస్ఎన్ రాజు జన్మదిన వేడుకలు...

నక్కపల్లి, డిసెంబర్ 5, ప్రభాతవార్త



టిడిపి సీనియర్ నాయకులు ఉపమాక దేవస్థానం మాజీ చైర్మన్ సిహెచ్ఆర్ఎస్ ఎన్ రాజు (పెంకుల రాజు) పుట్టినరోజు వేడుకలను అభిమానులు, టిడిపి కార్యకర్తలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఆయన ఇంటికి వెళ్లి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో టిడిపి నాయకులు మీగడ సత్యనారాయణమూర్తి, అడ్డూరి లోవరాజు, వెదుళ్ళ పాపారావు కక్కిరాల సురేష్, కొత్త శ్రీనివాసరావు, దేవవరపు లోవరాజు, నరేష్ ,అల్లాడ తాతారావు, సన్యాసిరావు తోపాటు బీసీ సంఘం నాయకులు కోసూరి శ్రీనివాసరావు, ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు సత్తిపండు, పచ్చిపులుసు నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## పేట వీవర్స్ కాలనీలో సెల్టవర్ సమస్యపై చర్యకు ఆదేశం



పాయకరావుపేట, డిసెంబర్ 5, ప్రభాతవార్త

పట్టణంలోని వీవర్స్ కాలనీలో నూతనం గా నిర్మించ తలపెట్టిన సెల్ టవర్ ఏర్పాటుపై పరిశీలించిన మీదట తదుపరి చర్యకు ఆదేశిం చినట్లు ఈఓపిఆర్ఆర్డి సిహెచ్ చంద్రశేఖర రావు తెలిపారు. పట్ట ణంలో గల వీవర్స్ కాలనీ కొబ్బరి తోటలో క్రొత్తగా నిర్మించనున్న సెల్ టవర్ ఏర్పాటును నిలుపుదల చేయాలని ఆ కాలనీ వాసులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈవో పిఆర్ డి చంద్రశేఖర రావు గురువారం స్థానిక పంచాయతీ కార్యదర్శి సిహెచ్ వర్మతో కలిసి సమస్యాత్మక స్థలాన్ని పరిశీలించారు.ఆ తర్వాత ఆయన అక్కడి పరిశీలించిన మీదట ఈ సమస్యపై చుట్టుప్రక్కల కాలనీ వాసుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు.దీనిపై పూర్తిస్థాయిలో పరిశీలించిన మీదట తగు రీతిన చర్య తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శి వర్మను ఆదేశించినట్లు ఈవో పి ఆర్డి చంద్రశేఖర రావు తెలిపారు.

## శ్రీరాంపురం పంచాయతీలో పారిశుద్ధ్య సమస్య పరిష్కారం

పాయకరావుపేట డిసెంబర్ 5,ప్రభాతవార్త



మండలంలోని శ్రీరాంపురం పంచాయతీలో గల రహదారిలో తలఎత్తిన పారిశుద్ధ్య సమస్య పరిష్కరించినట్లు పిఓపిఆర్డి చంద్రశేఖర రావు తెలిపారు. ఆ గ్రామపంచాయతీ వాసుల నుంచి ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన ఫిర్యాదుల మేరకు మండల చాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి విస్తరణాధికారి,(ఈఓపిఆర్ఆర్డి) సిహెచ్ చంద్రశేఖర రావు పారిశుద్ధ సమస్య ఉన్న పంచాయతీ రహదారిని పంచాయతీ కార్యదర్శి వై సత్యనారాయణతో కలసి గురువారం పరిశీలించారు. ఆ గ్రామంలో పారిశుద్ధ్య సమస్య తలె త్తిన పంచాయతీ రహదారిని పరిశీలిం చిన మీదట అక్కడ శానిటేషన్ పనులకు ఆదేశించినట్లు ఈఓపిఆర్ఆర్డి సిహెచ్ చంద్రశేఖర రావు తెలిపారు.

## బీటీ రోడ్కు శంఖుస్థాపన చేసిన మంత్రి నాదేండ్ల మనోహర్



అనకాపల్లి, డిసెంబర్ 5, ప్రభాతవార్త

అనకాపల్లి టౌన్ బిటి రోడ్డు వెడల్పు, పటిష్ట పరుచుట కొరకు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి శ్రీ నాదెండ్ల మనోహర్ గురువారం సాయంత్రం శంఖుస్థాపన చేశారు. అనకాపల్లి టౌన్ పరిధిలో విజయవాడ విశాఖపట్నం రాష్ట్ర రహదారి అయినా ఏ.ఎం.ఎ. ఎల్. కళాశాల వంతెన నుంచి శారదా నది వంతెన వరకు సుమారు కిలోమీటర్ పరిధిలో గల బి.టి. రోడ్డు వెడల్పు, పటిష్ట పరుచుటకు 2 కోట్ల 70 లక్షల పనిని అనకాపల్లీ శాసనసభ్యులు కొనతల రామకృష్ణ, జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ తో కలిసి అనకాపల్లి టౌన్ ఏ.ఎన్.ఎల్. కళాశాల వంతెన దగ్గర శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం జాహ్నవి, అనకాపల్లి రెవిన్యూ డివిజనల్ అధికారి షేక్ ఆయుషా, జిల్లా రహదారులు మరియు భావనల శాఖ ఈ.ఈ.రమేష్, డి .ఈ .కాంతారావు, తదితరులు పాల్గొన్నారు.

## అనకాపల్లి జిల్లా రెవెన్యూ అధికారిగా సత్యనారాయణరావు బాధ్యతలు స్వీకరణ

అనకాపల్లి, డిసెంబర్ 5, ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా రెవిన్యూ అధికారిగా వైఎస్వికెజి ఎస్ ఎల్ సత్యనారాయణరావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈయన అన్నమయ్య జిల్లా రెవిన్యూ అధికారిగా విధులు నిర్వహిస్తూ సాధారణ బదిలీల్లో భాగంగా అనకాపల్లి జిల్లాకు బదిలీపై వచ్చారు.

## పేకాట శిబిరంపై పోలీసులు దాడి- కేసు నమోదు

నక్కపల్లి, డిసెంబర్ 5, ప్రభాతవార్త

ఎస్. రాయవరం మండలం జీవి పాలెం శివార్ కొండపై గుట్టు చప్పుడు కాకుండా పేకాట ఆడుతున్న శిబిరంపై గురువారం ఎస్సై విభూషణరావు ఆధ్వర్యంలో దాడి చేశారు. ఈ దాడిలో ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి 9600 నగదును స్వాధీన పరుచుకుని కేసు నమోదు చేశారు.

## కూటమి ప్రభుత్వ పాలనలోనే అభివృద్ధి : ఎమ్మెల్యే

శృంగవరపుకోట, డిసెంబర్ 5 ప్రభాతవార్త :



కూటమి ప్రభుత్వ పాలనలోనే అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే కోళ్లలలితకుమారి తెలిపారు. గురువారం మండలంలోని సీతంపేట గ్రామంలో ఐదు లక్షల నిధులతో సిసి రోడ్లు, డ్రైనేజీలతో సహ పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే కోళ్ళ శంకుస్థాపన చేశారు. అనంతరం కోళ్ళ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసి ఆరు నెలల్లో కూటమి ప్రభుత్వం పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందని ఎన్నికల్లో ఇచ్చిన హామీలు మేరకు సూపర్‌సిక్స్ పథకాలను కూడా ఒక్కొక్కటిగా అమలు చేస్తుందని తెలిపారు. గడిచిన అయిదేళ్ళ వైసిపి పాలనలో ప్రజలు అన్ని విధాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నేతృత్వంలో అభివృద్ధితో పాటు సంక్షేమ పథకాలన్నీ ప్రజలకు నేరుగా చేరుతాయని ఆమె తెలిపారు. ఇక సంక్రాంతి నాటికి పాట్ హోల్ ఫ్రీస్టేట్‌గా ఆంధ్రప్రదేశ్ తయారవుతుందని ఆమె తెలిపారు. ఇంకా పలు సమస్యలను గ్రామస్తులు కోళ్ళ దృష్టికి తీసుకెళ్ళగా త్వరలో పరిష్కరిస్తామని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ పార్టీ అధ్యక్షుడు జీఎస్ నాయుడు, మాజీ ఎంపిపి రెడ్డి వెంకన్న, క్లస్టర్ ఇన్‌చార్జి ఐ.శ్రీనురాజు, ఐఔటిడిపి రాష్ట్ర కార్యదర్శి సి.హెచ్ కిరణ్, జడ్పీటీసీ అభ్యర్థి బీశెట్టి అరుణ, టీడీపీ నాయకులు కె.వాసు, ఎ.చెల్లయ్య కాళి, పి.రాజు కూటమి నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## రాజకీయ దుమారం లేపుతున్న సినీ ఫ్లెక్సీలు

చీపురుపల్లి, డిసెంబర్ 5 ప్రభాతవార్త :

చీపురుపల్లి పట్టణంలో అల్లు అర్జున్ నటించిన పుష్ప-2 సినిమా విడుదల సందర్భంగా స్థానికంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభిమానులు నాయకుల ఫొటోలతో ఏర్పాటు చేసిన పలు ఫ్లెక్సీలు చీపురుపల్లిలో రాజకీయ దుమారం రేపాయి. మాజీ మంత్రి జగన్మోహన్‌రెడ్డి ఫొటతోపాటు, మాజీ ఎం.పి బెల్లాన చంద్రశేఖర్ పొటోలు కులపుతూ అల్లు అర్జున్ అభిమానులు థియేటర్ వద్ద ఏర్పాటు చేసిన పలు ఫ్లెక్సీలు రాజకీయ చర్చకు దారి తీశాయి. మాకు అండగా నువ్వు నిలబడ్డావ్, నీకు అండగా మేముంటాం అంటూ జగన్ పేరుతో ఒక నినాదాన్ని ముద్రిస్తూ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ పూర్తిస్థాయిలో అల్లు అర్జున్ వైపు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నిలబడినట్లు స్పష్టమవుతుందంటూ పలువురు అభిప్రాయపడుతున్నారు. గడచిన అసెంబ్లీ ఎన్నికలో మెగాస్టార్ ఫ్యామిలీకి వ్యతిరేకంగా సినీ హీరో అల్లు అర్జున్ వైసిపి తరపున పోటీ చేసిన ఒక ఎమ్మెల్యేకు మద్దతు ఇవ్వటంతో పాటు మెగా ఫ్యామిలీకి దూరంగా ఉండటంతో వైసిపి శ్రేణులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటున్నామంటూ పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. వైఎస్సార్ సిపిపి నాయకులు ఇప్పిలి అనంతరం, జడ్పీటీసీ వలిరెడ్డి శ్రీనివాసునాయుడు, తదితర వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పుష్ప-2 సినిమా విడుదల సందర్భంగా చీపురుపల్లిలోని వంశీ విష్ణు థియేటర్ వద్ద బెనిఫిట్‌షో సందర్భంగా వందలాది మంది అభిమానులు మధ్య కేకును కట్ చేసి పుష్ప-2 సినిమా వడుదల వేడుకలు ఘనంగా నిర్వహించారు.

## శ్రీ నల్లమారమ్మ ఆలయ నిర్మాణానికి విరాళాలు

రామభద్రపురం, డిసెంబర్ 5 ప్రభాతవార్త :



శ్రీ నల్లమారమ్మ ఆలయ నిర్మాణ నిమిత్తం మామిడి వలస గ్రామ వాడ బలిజి కులస్తులకు ఎమ్మెల్యే బేబినాయన 30 వేలు రూపాయలు విరాళం ఇచ్చారు. అదేవిధంగా టీడీపీ పార్టీ రాష్ట్ర కార్య నిర్వహాక కార్యదర్శి చింతల రామకృష్ణ పది వేలరూపాయలు, మామిడివలస గ్రామ నాయకులు నడుపూరి సురేష్ ఐదు వేల రూఆయలు విరాళం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## స్వయం సహాయక సంఘాలు లక్ష్య సాధనలో పురోగమించాలి



గరివిడి, డిసెంబర్ 5 ప్రభాతవార్త

స్వయం సహాయక సంఘాల మహిళలు లక్ష్యాలను నిర్దేశించుకుని లక్ష్య సాధనకు పాటుపడాలని వెలుగు ప్రాంతీయ సమన్వయ కర్త బి.బంగారమ్మ సూచించారు. తమ గ్రామాలు అభివృద్ధి ఆపై తమ కుటుంబ సంక్షేమమే ధ్యేయంగా ప్రణాళికలు సిద్దం చేసుకుని అందుకు అనుగుణంగా పనిచేయాలని ఆమె కోరారు. గ్రామ సంఘాల నుంచి వచ్చిన ఇద్దరు టాట్‌లుగా వ్యవహారించి గ్రామస్థాయిలో సంఘాలు ప్రతినిధులకు చైత్య పరచాలని బంగారమ్మ కోరారు. గత వారం రోజులుగా స్థానిక వెలుగు మండల సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన విజన్ బిల్డింగ్ శిక్షణా తరగతులు గురువారం జరిగిన ముగింపు సభలో పాల్గొన్న బంగారమ్మ పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో పలువురు ఎపిఎం పి.నారాయణరావు, జిల్లా టాట్ ఎంపి ఎంలు పద్మ, అరుణ ఉమామహేష్‌లతో పాటు లక్ష్మి, ఆదినారాయణ, సత్యనారాయణ రామునాయుడు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి రెవెన్యూ సదస్సులు

పార్వతీపురం, డిసెంబర్ 5 ప్రభాతవార్త :



జిల్లాలో రెవెన్యూ సదస్సులను ఈ నెల 6వ తేదీ నుంచి వచ్చే జనవరి 8వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ, గిరిజన సంక్షేమశాఖ మంత్రి గుమ్మిడి సంద్యారాణి అన్నారు. రెవెన్యూ సదస్సులపై జిల్లా అధికారులు, మండల అధికారులతో గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో మంత్రి సమీక్షించారు. గ్రామస్థాయిలో భూములకు సంబందించి సమస్యలు పరిష్కరించే ప్రాథమిక ఉద్దేశ్యంతో ప్రభుత్వం రెవెన్యూ సదసుసలను నిర్వహిస్తోందని పేర్కొన్నారు. ఈ సదస్సుల సందర్భంగా సంబందితశాఖాధికారుల బృందం ప్రతి రెవెన్యూ గ్రామాన్ని సందర్శించి ఫ్రీహోల్డ్, సెక్షన్ 22ఎకు సంబందించిన భూ ఆక్రమణ సమస్యలతో ప్రభావితమైన వారి నుంచి ముందుస్తు సమాచారంతో వినతులను స్వీకరించడం జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ జిల్లా షెడ్యూల్‌ను ఖరారు చేసి గ్రామ మండలస్థాయిలో పిటిషన్ల స్వీకరణ, పరిష్కార విధానాన్ని పర్యవేక్షించి సకాలంలో ఆయా ఫిర్యాదుల పరిష్కారానికి చర్యలు తీసుకుంటారని తెలిపారు. రెవెన్యూ సదస్సుల సందర్భంలో స్వీకరించే ఫిర్యాదలన్నింటినీ రియల్ టైమ్ గవర్నెస్ సొసైటీ రూపొందించిన గ్రీవెన్స్ రిడ్రెనల్ పోర్టల్లోని ప్రత్యేక విండోలో ఆన్‌లైన్లో పొందుపరిచి ఉంచడం జరుగుతుందని చెప్పారు. కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి మాట్లాడుతూ ఆర్ఒఎస్ఆర్ పట్టాలపై దృష్టిసారించి అవగాహన కల్పించాలన్నారు. పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర మాట్లాడుతూ డి.పట్టా భూములు వ్యవహారంపైన ఒకే భూమికి బహుళ రిజిస్ట్రేషన్ల పైన దృష్టి సారించాలన్నారు. పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ మాట్లాడుతూ గ్రామ కంఠాఉ ఇనాం భూముల సమస్యలు ఉన్నాయని వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. జిల్లా కలెక్టర ఎ.శ్యామ్‌ప్రసాద్ మాట్లాడుతూ జిల్లాఓ రెవెన్యూ సదస్సులను విజయవంతంగా నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. ఈ సమావేశంలో పార్వతీపురం సబ్‌కలెక్టర్ అశంతోష్ శ్రీవాస్తవ, పాలకొండ సబ్ కలెక్టర్ ఎస్.యశ్వంత్‌కుమార్‌రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి కె.హేమలత, మండల నోడల్ అధికారులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు

మక్కువ, డిసెంబర్ 5 ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని చెముడు వెళ్ళే రహదారిలో బైరి సాగరం వద్ద రోడ్డుకు ఆనుకుని ఉన్న చెత్తను జెసిబి సాయంతో పారిశుద్ధ్య పనులను నిర్వహించారు. అనంతరం స్థానిక ఎస్సీ కాలనీకి వెళ్ళి దారిలో మొత్తం పిచ్చి మొక్కలు కప్పి వేయడంతో అటువైపు వెళ్ళి పాదచారులు వాహన చోదకులు ఇబ్బందులు పడేవారు. ఎస్సీ కాలనీకి వెళ్ళే రహదారిలో తుప్పలను తొలగించి రహదారిని శుభ్రపరించారు. స్థానిక ఎగ్జిక్యూటివ్ ఆఫీస్ కంది సురేష్ పారిశుద్ధ్య పనులను దగ్గరుండి పర్యవేక్షించారు. పారిశద్ధ్య పనుల గురించి ఈవో మాట్లాడుతూ మండల అభివృద్ధి అధికారి డిడి స్వరూపారాణి, మండల విస్తరణ అధికారి దీపకుమార్, సూచన ప్రకారం గ్రామంలో పూర్తిస్థాయిలో పారిశుద్ధ్య పనులు నిర్వహించామని ఆయన అన్నారు.

## కురుపాం పోలీస్టేషన్ సందర్శించిన డిఐజి



కురుపాం, డిసెంబర్ 5 ప్రభాతవార్త :

కురుపాం పోలీస్టేషన్‌ను విశాఖ రేంజ్ డిఐజి గోపినాథ్‌జట్టి గురవారం సందర్శించారు. రికార్డులను పరిశీలించారు. ఈ ప్రాంత లా అండ్ ఆర్డర్ కోసం వివరాల అడిగి తెలుసు కున్నారు. ఎస్.ఐ బి.నారాయణరావు, డిఐజి గోపీనాద్ జట్టిని సాదారంగా ఆహ్వానం పలికి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ నేలల దినోత్సవం



పాచిపెంట, డిసెంబర్ 5 ప్రభాతవార్త :

నేలలపై శ్రద్ధ చూపడం నేలను పరిరక్షించుకోవడం అనే ఐక్యరాజ్యసమితి నినాదంతో ప్రపంచ నేలల దినోత్సవం గురువారం జరుపుకుంటున్నామని వ్యవసాయ అధికారి కె.తిరుపతిరావు అన్నారు. మండలంలో పాంచాలి, మాతుమూరు గ్రామాలలో ప్రపంచ నేలల దినోత్సవం సందర్భంగా గురువారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడతూ నేల నుంచి ఆహారం తయారవుతుందని నేలను పరిరక్షించుకుంటే ఆరోగ్యవంతమైన జీవనం గడపవచ్చని ఇనుమలోపం ఉన్న నేలలో పంటలను తినడం వల్ల ఎనీమియా రక్తహీనత కలుగుతుందని మట్టి పరిక్ష ఫలితాలను బట్టి భారతదేశ హరిత విప్లవ పితాహాహుదు డాక్టర్ ఎం.ఎస్ స్వామినాదన్ నిరూపించారన్నారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులక క్విజ్ పోటీలు జడ్పీహైస్కూల్ కొత్తవలస ప్రత్యేక అధికారిగా పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ జూనియర్ అసిస్టెంట్ పి.కృషా ఝున, పి.నిర్మల గ్రామ వ్యవసాయ సహాయకులు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి పండగను విజయవంతం చేయాలి : మంత్రి

సాలూరు, డిసెంబర్ 5 ప్రభాతవార్త :



సాలూరు పట్టణంలో కొలువైన శ్రీ శ్యామాంబ అమ్మవారి పండుగ పదేళ్లకు ఒకసారి జరగడం ఆనవాయితీగా వస్తుందని ఈ మేరకు 2025 మే నె 18,19,20 తేదీలో జరగబోవు అమ్మవారి పండుగ అందరం కలిసి విజయవంతంగా జరుపుదామని మంత్రి సంద్యారాణి స్పష్టం చేశారు. గురువారం ఉదయం శ్రీ శ్యామలాంబ ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక సమావేశం దర్మకర్త యువరాజు విక్రమచంద్ర సన్యాసిరాజు అధ్యక్షత కమిటీ సభ్యులు నిర్వహించగా మంత్రి పాల్గొన్నారు. ఆమె మాట్లాడతూ పార్టీలకు అతీతంగా అందరం కలిసి అమ్మవారి పండుగ జరిగేందుకు కృషి చేయాలన్నారు. ముఖ్యంగా నీటి సమస్య విద్యుత్ సమస్య లేకుండా చూసుకోవాలన్నారు. అలాగే ట్రాఫిక్ సమస్య లేకుండా పోలీస్‌శాఖకు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యుల పేర్లు వివరాలు వెల్లడించారు. మాజీ టీడీపీ ఎమ్మెల్యే భంజ్‌దేవ్, సూరిబాబు, నిమ్మాది చిట్టి, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



గరుగుబిల్లి, డిసెంబర్ 5 ప్రభాతవార్త :

సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తమంగా ఉండాలని విశాఖరేంజ్ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ జనరల్ గోపీనాద్ జట్టి అన్నారు. మండల కేంద్రం పోలీస్‌స్టేషన్ పనితీరున గురువారం పార్వతీపురం మన్యం జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ ఎస్.వి మాదవరెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ తనిఖీలలో భాగంగా పోలీస్టేషన్‌లోని రిసెప్షన్ కేంద్రం, రికార్లును కంప్యూటర్ రూమ్, ప్రాపర్టీ భద్రపరిచే రూమ్‌ను పరిశీలించారు. ముఖ్యమైన రికార్డు నిర్వహణకు క్షుణ్ణంగా పరిశీలించి రికార్డులు నిర్వహణ సక్రమంగా ఉండాలని సూచించారు. అనంతరం డిఐజి గోపినాద్‌జట్టి మాట్లాడుతూ సైబర్ నేరాలు కేసుల ఎక్కువగా నమదవుతున్నాయని ఇలా రోజురోజుకి నేరాలు స్వబావం మారుతూ వస్తుందన్నారు. దీని నుంచి ప్రజలను రక్షించాలంటే పోలీస్ వ్యవస్థ ఎప్పటికప్పుడు దాని మీద పై చేయి సాధించేలా అన్ని రకాలుగా సంసిద్ధమై ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పాలకొండ డిఎస్పీ పి.రాంబాబు, చినమేరంగి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ టి.వి తిరుపతిరావు, స్పెషల్ బ్రాంచ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రంగనాధం, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన గర్భిణీలకు పౌష్టికాహారం అందిస్తున్న ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిణి

పాచిపెంట, డిసెంబర్ 5 ప్రభాతవార్త :



మారుమూల గిరిజన ప్రాంతాల నివసిస్తున్న గిరిజనుల సౌకర్యార్థం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేరసిన వైసిపి భవనంలో పాచిపెంట మండలం గిరిజన గర్భిణీలకు ఐసిడిఎస్ ప్రాజెక్ట అదికారిణి బి.అనంతలక్ష్మి పౌష్టికాహారాన్ని అందజేశారు. ఐదు మంది గర్భిణీకి వారికి ఒక్కొక్క గర్భిణీకి 25 గుడ్లు ఐదు లీటర్ల పాలు ప్యాఎట్ల బాల సంజీవని కిట్స్, రెండు కేజీలు గోధుమ పిండి రెండు కేజీలు రాగి పిండి ఒ కేజి ఎండు ఖర్జురం, తదితరులు అందజేసినట్లు తెలిపారు. ప్రతిరోజు సదస్సు మాత్రలు క్రమం తప్పకుండా వేసుకోవాలని పరిశు భ్రత పాటించాలని కోరారు.

## ఈ నెల 6 నుంచి గ్రామ రెవన్యూ సదస్సులు

మెరకముడిదాం, డిసెంబర్ 5 ప్రభాతవార్త :

మండలంలోని ఈ నెల 6 నుంచి వచ్చేనెల 8వ తేదీ వరకు సుమారుగా 33 రోజులు రెవెన్యూ గ్రామ సదస్సులు నిర్వహించడం పడుతుందని తహశీల్దార్ ఆజురఫీజాన్ తెలిపారు. రైతులు ఆన్‌లైన్ చేసిన అప్లికేషన్లకు రెవెన్యూ సదస్సుల్లో రశీద్ కూడా ఇవ్వడం జరుగుతుందని 45 రోజుల్లో పరిష్కారం చూపడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ నోడ్ ఆఫీసర్, తహశీల్దార్, డిప్యూటీ తహశీల్దార్ రీసర్వే డిటి, సర్వేర్లు పాల్గొంటారు.

## ఉపాధ్యాయుడు ఇజాజ్ అహ్మద్ కుటుంబాన్ని ఆదుకోవాలి

గరివిడి, డిసెంబర్ 5 ప్రభాతవార్త :



రాయచోటి సమీపం కొత్తపల్లి ఉర్దూ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయునిగా పని చేస్తున్న ఇజాజ్ అహ్మద్‌పై విద్యార్థులు దాడి చేసి హతమార్చడాన్ని ఉపాధ్యా సంఘాలు ఖండించాయి. దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఇజాజ్ కుటుంబాన్ని ఆదుకోవాలని జిల్లా ప్యాప్టోనాయకులు డిమాండ్ చేశారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని వారు కోరారు. ఇజాజ్ అహ్మద్ సంఘటనపై ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు స్థానిక మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో నిరసన తెలిపారు. నిరసనలో జిల్లా ఫ్యాప్టో నాయకులు డి.రాము మీసాల రవికుమార్, ముదునూరు రఘు,నారాజు, ఎ.సత్యశ్రీనివాస్, మీసాల వెంకటరమణ తదితరులు మాట్లాడుతూ ఉపాధ్యాయుడు మృతి చెంది 24 గంటల గడచిన ప్రభుత్వం ప్రభుత్వాధికారులు స్పందించకపోవడం దారుణమన్నారు. ఉద్యోగుల పట్ల ఉదాసీన వైఖరి అవలంచడం విచారకరమన్నారు. సమగ్ర దర్యాప్తు జరిపి ఇజాజ్ కుటుంబాన్ని ఆదుకోవాలని ఉపాధ్యాయ సంఘ నాయకులు ప్రభుత్వంకి విన్నవించారు.

## సమస్యలు పరిష్కారం లేని మండల సర్వసభ్య సమావేశాలు ఎందుకు

గరుగుబిల్లి, డిసెంబర్ 5 ప్రభాతవార్త :



మండల పరిషత్ సర్వసభ్య సమావేశం గురువారం మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో నిర్వహించమైంది. ఈ సమావేశమును మండల పరిషత్ అధ్యక్షుడు ఉరిటి రామారావు అధ్యక్షతన జరిగింది. రైతు పండించిన ధాన్యముకు గిట్టుబాటు ధర లేదని దళారీలచే మిల్లర్స్ వ్యత్యాసం ఉండటవల్ల రైతులు ఆందోళన చెందుతున్నారు. తేమశాతం తేడా ఉండటం వలన మిల్లర్స్ చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయంలో పలువు ఎంపిటిసి సభ్యులు, సర్పంచ్‌లు సమస్యల పరిష్కరించలేని మండల సర్వసభ్యసమావేశాలు ఎందుకు అని నిలదీశారు. అలాగే ఎంఇఓ మాట్లాడుతూ మండలంలో ప్రైమరీ పాఠశాలను విలీనం చేసి మోడల్ ప్రైవేటు పాఠశాలగా ప్రభుత్వం రూపొదిద్దుతుందని తెలిపారు. ఎంపిపి ఉరిటి రామారావు మాట్లాడుతూ రైతులకు ఉపయోగకరం లేని ఉపాధి పనులు ఎందుకని ఎపిఓఎం గౌరి నాదుడుని నిలదీశారు. ప్రభుత్వ నిధులను రైతులకు ఉపయోగపడేలా ఉపాధి పనులు కల్పించాలని పలువురు సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో జి.పైడితల్లి, పాము బాల, ఈవోపిఆర్‌డి ఎల్.గోపాలరావు పాల్గొన్నారు.

## నేటి నుంచి రెవెన్యూ సదస్సులు : తహశీల్దార్

లక్కవరపుకోట, డిసెంబర్ 5 ప్రభాతవార్త :



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆదేశాలు మేరకు అన్ని రెవెన్యూ గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు ఈ నెల 6వ తేదీ నుంచి జనవరి 4వ తేదీ వరకు అన్ని గ్రామాల్లో నిర్వహించడానికి షెడ్యూల్ ఖరారు చేయడం జరిగిందని తహశీల్దార్ ప్రసాద రావు తెలిపారు. గురువారం తహశీల్దార్ కార్యాలయంలో గ్రామ విఆర్‌ఒలు పంచాయతీ సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులతో జరిగిన సమావేశంలో రెవెన్యూ సదస్సులు ఏవిధంగా నిర్వహించాలో ఎవరిని దృష్టిల్లో ఉంచుకని సదస్సు నిర్వహించాలనే విషయాలను తహశీల్దార్ సవివరంగా తెలియజేశారు.

పార్వతీపురం మన్యం విజయనగరం

వార్త

25 Glorious years

## గొట్లాంలో రెవెన్యూ సదస్సులు ప్రారంభించనున్న మంత్రి కొండపల్లి

విజయనగరం, డిసెంబర్ 5 ప్రభాతవార్త ప్రతినిధి :

భూములకు సంబంధించిన సమస్యలు పరిష్కరించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం డిసెంబర్ 6వ తేదీ నుంచి నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను మంత్రి కొండపల్లి శ్రీనివాస్ లాంఛనంగా ప్రారంభించనున్నారు. విజయనగరం జిల్లా గజపతినగరం నియోజకవర్గ పరిధిలోని బొండపల్లి మండలం గొట్లాంలో శుక్రవారం ఉదయం ఆయన ఈ సదస్సులను ప్రారంభిస్తారు. కలెక్టర్ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ పాల్గొంటారు.

## రాజీయే రాజమార్గం : గజపతినగరం కోర్టు జడ్జి కనకలక్ష్మి

గజపతినగరం, డిసెంబరు 5 ప్రభాతవార్త



చిన్న చిన్న తగాదాలను రాజీ మార్గం ద్వారా పరిష్కరించుకోవాలని, ఇదే రాజ మార్గమని స్థానిక కోర్టు మెజిస్ట్రేట్ బి.కనక లక్ష్మి అన్నారు. గురువారం తన చాంబర్‌లో న్యాయవాదులతో సమావేశం నిర్వహించారు. ఈ నెల 14న నిర్వహించనున్న మెగా లోక్ అదాలత్‌లో చిన్న చిన్న కేసులు పరిష్కరించు కోవాలని సూచించారు. ఈ సమావేశంలోబార్ అసోసియేషన్ అధ్యక్షుడు బీటు సూర్యారావు,సహాయ కార్యదర్శి జెర్రిపోతుల జగదీష్, పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

## నేటి నుంచి గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు

నెల్లిమర్ల, డిసెంబరు 5 ప్రభాతవార్త :



ఈ నెల 6వ తేదీ శు క్రవారం నుంచి వచ్చే నెల 6వతేదీ వరకు మండలంలోని అన్ని గ్రామాల్లోనూ రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ బి.సుదర్శనరావు చెప్పారు. ఆయన తన కార్యాలయంలో గురువారం విలేకర్లతో మాట్లాడారు. 6వ తేదీన రామతీర్థంలో ఈ సదస్సులు ప్రారంభం అవుతాయని అన్నారు. అదే రోజు డి.నెలివాడలో కూడా సదస్సు జరుగుతుందని అన్నారు. 7న తంగుడుబిల్లి , గొర్లెపేట , 9న కొండవెలగాడ, 10న పారసాం, 11న నెల్లిమర్లలోని బయిరెడ్డి సూర్యనారాయణ కళ్యాణ మండపం, 12న సతివాడ, 13న గుషిణి, 16న అలుగోలు, 17న బొప్పడాం, 18న ఒమ్మి, 19న జరజాపుపేట,20న సారిపల్లి , నీలంరాజుపేట, 21న మల్యాడ, 23న వల్లూరు, పెదతరిమి, 26న సీతారామునిపేట, 27న టెక్కలి, 28న ఎల్.ఎన్.పురం, 30న గరికిపేట, మొయిద విజయరాంపురంల్లోనూ సదస్సులు జరుగుతాయని అన్నారు. జనవరి 2న పూతికపేట, తమ్మాపురం, 3న కోరాడపేట, దన్నానపేట, 4న ఎస్.ఆల్తిపాలెం,ఎటి అగ్రహారం, 6న పినతరిమి,మదుపాడ గ్రామాల్లో నిర్వహిస్తామని అన్నారు. ప్రజల నుంచి వచ్చిన వినతులను స్వీకరించి వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టనున్నట్లు తహసీల్దార్ సుదర్శనరావు చెప్పారు

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాబ్ మేళా నేడు

నెల్లిమర్ల, డిసెంబరు 5 ప్రభాతవార్త

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 6వ తేదీన స్థానిక సికెఎం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి జి.ప్రశాంత్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్ఎస్‌సి, ఇంటర్, ఐటిఐ డిప్లొమో, ఏదైనా డిగ్రీ పూర్తి చేసిన 18-35 సంవత్సరాల మధ్య గల యువతీ యువకులు ఈ జాబ్ మేళాకు హాజరు కావచ్చని ఆయన తెలిపారు. ఆసక్తి గల నిరుద్యోగ యువతీయువకులు శుక్రవారం ఉదయం 9 గంటలకు ఆధార్, వయసు, విద్యార్హతల సర్టిఫికేట్‌లు, ఒక పాస్‌ఫొటోతో హాజరు కావాలని ఆయన సూచించారు. ఈ జాబ్ మేళాకు హెటిరో ఫార్మా స్యూటికల్స్, బిఎఫ్ఐఎల్ ఫైనాన్స్ తదితర బహుళ జాతి కంపెనీల ప్రతినిధులు హాజరవుతారని ఆయన తెలిపారు. వివరాలకు 8790500572,9988853335 నంబర్లకు సంప్రదించాలని ఆయన సూచించారు.

## భూమి పరిరక్షణకు ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి : భూసార పరీక్ష కేంద్రం ఎడి భానులత

గజపతినగరం,డిసెంబరు 5 ప్రభాతవార్త



భూమి పరిరరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని విజయనగరం భూసార పరీక్ష కేంద్రం సహాయ సంచలకులు భానులత అన్నారు. మండలంలోని కాలంరాజుపేటలో గురువారం ప్రపంచ నేలదినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భానులత మాట్లాడుతూ సమిష్టి జీవ జాలం భూమి పైనే ఆధార పడి ఉందని అన్నారు. నేలలో ఉండే పోషకాలను బట్టి మానవ ఆరోగ్యం ఆధారపడి ఉందని అన్నారు. అధిక దిగుబడి వంగడాలలో రైతులు వాడడంతో పాటు అధిక దిగుబడి లక్ష్యంతో ఎక్కువ ఎరువుల వినియోగిస్తున్నారని ఫలితంగా భూమి ఆరోగ్యం తగ్గిపోయే ప్రమాదం ఉందని అన్నారు. దీని వల్ల భావితరాలు ఇబ్బంది పడే పరిస్థితి ఉందని అన్నారు. వ్యవసాయ పరిశోదన కేంద్రం శాస్త్రవేత్త అనూరాధ మాట్లాడుతూ పోషక యాజమాన్యం, నత్రజని, భాస్వరం, పొటాష్ ఎరువుతలో పాటు సమగ్ర పోషక యాజమాన్యం పాటించాలని అన్నారు. ఎరువుల, పురుగు మందులు విచక్షణ రహితంగా వినియోగించడం వల్లనే అవి భూమిలోనికి చేరి ఆహార పదార్థాల ద్వారా కేన్సర్ విస్తరిస్తున్నదని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గేదెల ఈశ్వరరావు, వ్యవసాయ అధికారి చంద్రకళ, జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయాధికారి గోవిందమ్మ, మండల వ్యవసాయాధికారి ధనలక్ష్మి గ్రామ వ్యవసాయ సహాయకుడు మస్తాన్ వలి, ఎపిసిఎన్ఎఫ్ సిబ్బంది రైతులు పాల్గొన్నారు .ఈ కార్యక్రమంలో భాగంగా పలు అంశాలకు సంబంధించిన బ్రోచర్‌ను అధికారులు ఆవిష్కరించారు

## రెవిన్యూ సదస్సులు జయప్రదం చేయండి ఆర్‌డిఓ

బొబ్బిలి, డిసెంబర్ 5 ప్రభాతవార్త



డివిజన్‌పరిదిలో జరుపు రెవిన్యూ సదస్సులు జయప్రదం చేయండి అని బొబ్బిలి రెవిన్యూడివిజనల్ అధికారి రామ మోహనరావు తెలియజేసారు. గురువారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన డివిజనల్‌స్థాయి సమావేశంకు ముఖ్యఅతిగా విచ్చేసిన ఆర్‌డిఓ రామమోహనరావు మాట్లాడుతూ రెవిన్యూ సదస్సులు ప్రభుత్వం నిర్వహిస్తుందని దీనిపై ప్రజలు రెవిన్యూ సమస్యలుపై గ్రామ స్థాయిలో పరిస్కరిస్తారని అన్నారు. గ్రామ రెవిన్యూ సమస్యలకు ప్రజా ప్రతినిధులు , అధికార్లు హాజరు కావాలని అన్నారు.దీనిపై గ్రామస్థాయిలో సమస్యలు ఉంటే అక్కడ పరిస్కరిస్తారని లేని పక్షంలక్షంలో పరిస్కారం జరుగుతుందని అన్నారు. ఈకార్యక్రమంలోఎంపిపి శంబంగి లక్ష్మి, ఎంపిడిఓ రవికుమార్, ఇతర మండాలకు చెందిన అధికార్లు ,ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## శ్రీరామ పాదుకల పట్టాభిషేకం కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యండి

బొబ్బిలి, డిసెంబర్ 5 ప్రభాతవార్త



బొబ్బిలి పట్టణంలో జరుగు శ్రీరామ పాదుకులకు పట్టాభిషేకం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే బేబీనాయన తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యాలని ఆయన పిలుపునిచ్చారు. గురువారం స్థానిక రాజా కళాశాలలో నిర్వహించనున్న ఈకార్యక్రమం ముందుగా బొబ్బిలి కోటలో చిన జీయర్ స్వామి ఆధ్వర్యంలో ప్రారంభమై 9 గంటల సమయంలో కోటనుంచి ఊరేగింపుగా రెండు కోటల మధ్య నుండి అంబేద్కర్ బొమ్మ మీదుగా రాజా కళాశాల మైదానం చేరుకుంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సుమారు 10 వేల మంది భక్తులకు హాజరవుతారని పేర్కొన్నారు. సమన్వయంతో, సమిష్టి కృషితో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం : విజయనగరం ఎమ్మెల్యే అదితి



విజయనగరం, డిసెంబరు 5 ప్రభాతవార్త ప్రతినిధి

ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించే విషయంలో ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యా శాఖా మంత్రి నారా లోకేష్ సానుకూలంగా స్పందించారని విజయ నగరం ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయ లక్ష్మీ గజపతి రాజు తెలిపారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఆమె ఒక ప్రకటనలో వివరించారు. 2014-19 సంవత్సరాల మధ్య తెలుగుదేశం ప్రభుత్వం ఇంటర్ విద్యార్థులకు కూడా మధ్యాహ్న భోజనం అందించిన విషయాన్ని ఉటంకిస్తూ తాను ప్రభుత్వానికి లేఖ రాసినట్లు ఆమె తెలిపారు. అదే తరహాలో ఇప్పుడు కూడా ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించాలని కోరుతూ తాను ముఖ్యమంత్రి చంద్రబాబుకి, మంత్రి లోకేష్‌కి లేఖ రాశానని, దీనికి ఇరువురూ సానుకూలంగా స్పందించారని అదితి వివరించారు.

# నాటుసారా విక్రయాలు చేపడుతున్న వ్యక్తి అరెస్ట్.

రేగిడి, డిసెంబరు,5 ప్రభాతవార్త



రేగిడి ఆమదాల వలస మండలంలో రాజాం, ప్రోహిబిషన్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఆర్.జైభీమ్ నాటు సారా అమ్మకాలపై దాడులు జరిపి నాటు సారా ప్యాకెట్లను అమ్ముతుండగా 38 సారా ప్యాకెట్లతో మీసాల దోలపేట గ్రామానికి చెందిన తాడివలస రవి అను వ్యక్తిని పట్టుకొని అతనిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించడం జరిగింది. సీఐ జైభీమ్ మాట్లాడుతూ ఎవరైనా అక్రమంగా నాటుసారా తయారు చేసినా, అమ్మినాఅటువంటి వారిపై కఠిన చర్యలు తప్పవని, వారిపై మాకు తగిన సమాచారం ఇవ్వాల్సిందిగా కోరడమైనది.

# రెవెన్యూ సదస్సుల ఏర్పాట్లు పూర్తి

**అర్జీదారుని గౌరవించి ఆప్యాయంగా పలకరించి అర్జీని స్వీకరించాలి -ప్రజలకు సేవలు అందించే భాద్యత మనపై ఉంది : జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్**

శ్రీకాకుళం, డిసెంబరు,5, ప్రభాతవార్త




రేపటి నుండి 2025 జనవరి 8వ తేదీ వరకు నిర్వహించనున్న రెవెన్యూ సదస్సులను విజయ వంతం చేయాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో రెవెన్యూ సదస్సుల నిర్వ హణ, ఏర్పాట్లపై పత్రికా సమావేశంలో జిల్లా కలె క్టర్ మాట్లాడుతూ ఈనెల 6వ తేదీ నుండి జనవరి, 8వ తేదీ వరకు జరగనున్న రెవెన్యూ సదస్సులలో అర్జీదారుని గౌరవించి, ఆప్యాయంగా పలకరించి అర్జీని స్వీకరించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రెవెన్యూ సదస్సుల నిర్వహణ ద్వారా గ్రామాల్లో దీర్ఘ కాలికంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారానికి ఒక చక్కటి అవకాశమన్నారు. రెవిన్యూ సదస్సులలో గ్రామ స్థాయిలో ఉన్న సామాజిక సమస్యలు, వ్యక్తిగత సమస్యలను పూర్తి స్థాయిలో నిబద్ధతతో క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. అధికారులు ప్రోటోకాల్ పాటించాలని, ప్రజా ప్రతినిధులను, రైతు సంఘాల నాయకులను ఆహ్వానించాలని అన్నారు. గ్రామంలోని ప్రజలకు తాసిల్దారు ద్వారా రెవిన్యూ సదస్సులకు ఆహ్వానం వెళ్లాలని చెప్పారు. గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించేందుకు ప్రణాళిక బద్ధంగా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు.

# రాజ్యసభలో భారతీయ వాయువన్ విధేయక్ బిల్లుకు ఆమోదం

**పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడును ప్రత్యేకంగా అభినందించిన సభ్యులు మంత్రిగా శాఖా పరమైన విషయాలపై అనర్గళంగా మాట్లాడిన తీరుకు సభలో చప్పట్ల జోరు కురిపించిన సహచర ఎంపీలు. తన స్థానం వద్ద కలుసుకున్న మంత్రిని ప్రత్యేకంగా అభినందించిన మాజీ ప్రధాని దేవగౌడ**

శ్రీకాకుళం, డిసెంబరు,5, ప్రభాతవార్త



దాదాపు 90 ఏళ్ల క్రితం నాటి ఇండియన్ ఎయిర్ క్రాఫ్ట్ యాక్ట్ 1934 స్థానంలో భారతీయ వాయువన్ విధేయక్ బిల్లు 2024 ను కేంద్ర పౌర విమానయాన శాఖామంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు రాజ్యసభలో గురువారం ప్రవేశ పెట్టారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వంతో పాటు కేంద్ర కేబినెట్ మంత్రిగా ఆయన ప్రవేశపెట్టిన తొలి బిల్లుగా ఇది రికార్డు సృష్టించింది. ఆగస్టు 8న లోక్‌సభ ఈ బిల్లుకు ఆమోదం పలుకగా.. తాజాగా పెద్దల సభలో కూడా ఆమోదం లభించింది. ఈ బిల్లు ప్రక్రియ ఆశాంతం కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు చూపించిన చొరవ, అనర్గళంగా మాట్లాడిన తీరు తోటి పార్లమెంట్ సభ్యులను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ సందర్భంగా మాజీ క్రీడాకారిని, రాజ్యసభ సభ్యురాలు పీటీ ఉషా, సుధా మూర్తి సహా పలువురు సభ్యులు ఆయన సీటు వద్దకు వెళ్లి, అభినందలు తెలియజేశారు. ఇదిలా ఉండగా... వైసీపీకి చెందిన రాజ్యసభ సభ్యులు కూడా రామ్మోహన్ నాయుడు గారి సీటు వద్దకు వచ్చి ప్రత్యేకంగా అభినందించారు. కనీసం పేపర్ కూడా చూడకుండా రామ్మోహన్ నాయుడు చేసిన ప్రసంగాన్ని మాజీ ప్రధానమంత్రి, జనతా దళ్ (సెక్యులర్) వ్యవస్థాపకులు హెచ్ డీ దేవగౌడ ఆశాంతం ఆసక్తిగా తిలకించారు. రామ్మోహన్ నాయుడు, దేవగౌడ స్థానం వద్దకు వెళ్లి కాళ్లకు నమస్కరించి సూచనలు తీసుకున్నారు. మంత్రిగా శాఖకు సంబంధించిన అంశాలపై పట్టు సాధించిన తీరును ఆయన ప్రత్యేకంగా అభినందించారు. గతంలో జనతా ప్రభుత్వంలో దివంగత కింజరాపు ఎర్రన్నాయుడు కేంద్ర మంత్రిగా కనీసం పేపర్ కూడా చూడకుండా చేసే ప్రసంగాలపై అప్పటి ప్రధానిగా ఆసక్తిగా గమనించే వాళ్ళమని. ఇప్పుడు ఆయన కుమారుడు సైతం అదే తరహాలో ఏకధాటిగా ప్రసంగించడం తండ్రిని గుర్తు చేస్తుందని దేవగౌడ గుర్తు చేసుకున్నారు.

# సుడా ఛైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన కొరికాన రవి కుమార్

**అందరి సహకారంతో సుడాను అభివృద్ధి పథంలో నడిపిస్తా -సుడా ఛైర్మన్ కొరిగాన రవి కుమార్**

శ్రీకాకుళం, డిసెంబరు,5, ప్రభాతవార్త




అందరి సహకారంతో శ్రీకాకుళం పట్టణ అభివృద్ధి సంస్థ(సుడా)ను అభివృద్ధి పథంలో నడిపిస్తానని నూతనంగా సుడా ఛైర్మన్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన కొరిగాన రవి కుమార్ వెల్లడించారు. శ్రీకాకుళం పట్టణ అభివృద్ధి సంస్థ (సుడా) అధ్యక్షులుగా కొరికాన రవి కుమార్ చే 80 అడుగుల రోడ్డులో గురువారం సుడా కార్యదర్శి ఎం. విజయలక్ష్మి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుడా ఛైర్మన్ గా నియమించిన రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. సుడాను అత్యంత పారదర్శకంగా తీర్చి దిద్దుతానన్నారు. కేంద్ర, రాష్ట్ర మంత్రులు, జిల్లా ప్రజా ప్రతినిధుల సహాయ సహకారాలుతో సుడాను అభివృద్ధి పథంలో నడుపుతానన్నారు. పాలకొండ శాసన సభ్యులు నిమ్మక జయకృష్ణ మాట్లాడుతూ సుడా ఛైర్మన్ కొరిగాన రవి కుమార్ పై సుడాను అభివృద్ధి చేయాల్సిన భాద్యత రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రులు ఉంచారన్నారు. గ్రామాల అభివృద్ధి, సంక్షేమం అన్ని సమానంగా అభివృద్ధి జరుగుతుందని పేర్కొ న్నారు. జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించాలని సుడా ఛైర్మన్ ను కోరారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అదిరోహించాలన్నారు. ఈ సందర్భంగా ఆయన ఛైర్మన్ ను అభినందించారు. స్థానిక శాసన సభ్యులు గొండు శంకర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ హయాంలో సుడా అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. సుడా తరఫున శ్రీకాకుళం జిల్లాలో లే అవుట్లు వేయాలని కోరారు. సూడాను అభివృద్ధి పథంలో నడిపించాలని చెప్పారు. ఈ సందర్భంగా సూడా ఛైర్మన్ కు అభినందనలు తెలిపారు. పాతపట్నం మాజీ శాసన సభ్యులు కలమట వెంకటరమణ మాట్లాడుతూ సుడాను విజయ పథంలో నడిపించాలని, శాఖ నుండి నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేయాలని కోరుతూ అభినందనలు తెలిపారు. ప్రమాణ స్వీకారానికి హాజరైన శాసన సభ్యులు మామిడి గోవిందరావు, గొండు శంకర్, నిమ్మక జయకృష్ణ, పాతపట్నం మాజీ శాసన సభ్యులు కలమట వెంకటరమణ, మార్క్ ఫెడ్ రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నెపు రామకృష్ణ, కళింగ కార్పొరేషన్ సభ్యులు రవి బాబ్జీ, వివిధ కార్పొరేషన్ డైరెక్టర్లు, డిసిసిబి మాజీ అధ్యక్షులు డోల జగన్మోహన్, సుడా ఎపిఓ కృష్ణ, ఇతర ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# పట్టణంలో ట్రాఫిక్ రద్దీ పై ఆరా..

**విస్తృతంగా వాహన తనిఖీలు చేపట్టాలి -శ్రీకాకుళం పట్టణంలో ముఖ్య కూడళ్ళు, రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ అకస్మిక తనిఖీలు చేపట్టిన... జిల్లా ఎస్పీ శ్రీ కెవి మహేశ్వర రెడ్డి**

శ్రీకాకుళం, డిసెంబరు,5, ప్రభాతవార్త



శ్రీకాకుళం పట్టణంలో గల ట్రాఫిక్ రద్దీ, సమస్యలపై జిల్లా ఎస్పీ శ్రీ కెవి మహేశ్వర రెడ్డి ఐపీఎస్ గారు ఆరా తీసి, పట్టణ పరిధిలో నలువైపులా విస్తృతంగా వాహన తనిఖీ లు చేపట్టాలని సంబంధిత పోలీసు అధికారులకు జిల్లా ఎస్పీ సూచించారు. గురువారం సాయంత్రం జిల్లా ఎస్పి శ్రీకాకుళం పట్టణంలోని డే అండ్ నైట్,రామలక్షణ, ఏడు రోడ్లు,అరసవల్లి మిల్లు జంక్షన్ తో పాటు, శ్రీకాకుళం రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. ఈ క్రమంలో జిల్లా ఎస్పీ సాయంత్రం పూట శ్రీకాకుళం పట్టణంలో గల ట్రాఫిక్ సమస్యలు,ట్రాఫిక్ రద్దీ పై ఆరా తీశారు.పట్టణంలోకి వచ్చే వెళ్లే వాహనాలు రాకపోకలు, వాహనాలు పార్కింగ్,ట్రాఫిక్ సమస్యలకు గల కారణాలను పరిశీలించారు. ఇందులో భాగంగా పోలీస్ అధికారులు సిబ్బంది నిర్వహిస్తున్న వాహన తనిఖీల సరళిని పరిశీలించి ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి, డ్రంక్ అండ్ డ్రైవ్ చేపట్టి మద్యం సేవించే వాహనాలను నడిపే వారిని, మైనర్ డ్రైవింగ్, లైసెన్స్ లేని వారిని గుర్తించి కేసులు నమోదు చేయాలని సూచించారు. రోడ్డు భద్రత ,ట్రాఫిక్ నియమాలు పాటించిన వారిపై చట్టపరమైన జరిమానాలు విధించి ప్రమాదం నివారణ చర్యలు, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని అధికారులు ను ఆదేశించారు. టూ టౌన్ పోలీస్ స్టేషన్ తనిఖీ. గురువారం సాయంత్రం జిల్లా ఎస్పీ శ్రీకాకుళం రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ ఆకస్మికంగా తనిఖీ చేసి సిబ్బంది పనితీరు వివరాలపై ఆరా తీసి,పలు ముఖ్యమైన రికార్డులు నిర్వహణ క్షుణ్నంగా పరిశీలించి, పోలీస్ స్టేషన్ నకు వచ్చే ఫిర్యాదు దారుల పట్ల మర్యాద పూర్వకంగా వ్యవహరించి వారి సమస్యను పరిష్కరించాలని సూచించారు.జిల్లా ఎస్పీ తోపాటు రూరల్ సర్కిల్ సీఐ పైడిపు నాయడు, ట్రాఫిక్ సిఐ నాగరాజు,ఎస్సైలు హరికృష్ణ, సొంతోష్ ఉన్నారు.

# గుర్తు తెలియని జంతువు దాడి..25 గొర్రె పిల్లలమృతి

**గొర్రె పిల్లలను చిత్రవద చేసి చంపేసాయి .. మందపై దాడికి రోధిస్తున్న గొర్రెల కాపరులు**



ప్రభాతవార్త..కాశీబుగ్గ

పలాస రూరల్: ఉద్దాన ప్రాంతం నీలావతి గ్రామంలో గుర్తు తెలియని జంతువు గొర్రె పిల్లలను చంపేసిన సంఘటన. గురువారం సాయంత్రం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే మాకన్నపల్లి గ్రామానికి చెందిన గొర్రెల కాపరులు చిన్ననిలావతి గ్రామంలో ఉన్నటువంటి తోటల్లో మందలు వేస్తున్నారు. వారనయ్య అని పిలిచే ప్రాంతంలో గొర్రెల మందను గత కొన్ని రాత్రులుగా బసవేసి ఉన్నారు. ఎప్పటిలాగే గురువారం ఉదయం కొంత మంది గొర్రెల కాపరులు గొర్రెలను, మేకలకు మేతకు తోలుకు వెళ్ళారు. గొర్రెలు, మేకల పిల్లలు (లేగకొదాలు) వద్ద కాపలాకు ఒక వ్యక్తిని సైతం ఉంచారు. రాత్రి భోజనాల నిమిత్తం అవసరమైన వంట సామాగ్రిని తీసుకురావడానికి, వంటకు అవసరమైన నీటి కోసం వెళ్ళిన సమయంలో ఎత్తైన వలలోపుకు గుర్తు తెలియని జంతువు చొరబడింది. చిన్నా పెద్దా తేడా లేకుండా చిద్రవద చేసేశాయి. పొట్టెలు పిల్లలు, ఆడ లేగకొదాలు పేగులు బయటకు వచ్చేసి, పీకలు కొరికి ఘోరంగా చంపిపడేసింది. పలాస మండలం మాకన్నపల్లి పంచాయతీకి చెందిన దాసరి ఆదినారాయణ. మద్దిల లచ్చయ్య, సాలిన కామయ్యకు చెందిన సుమారు ఇరవైఐదు గొర్రె పిల్లలు ఉన్నాయి. ఏడాదంతా కష్టపడ్డ కష్టం ఒక్కసారిగా క్రూరమృగాల బారిన పడిపోయాయని ఆవేదన వ్యక్తం చేస్తూ రోధిస్తున్నారు. ఇటీవల నీలావతి, మాకన్నపల్లి గ్రామంలో గుర్తు తెలియని జంతువు సంచరిస్తున్న విషయం తెలిసిందే ఆవులను, దూడలను చంపేసిన సంఘటనలు జరిగి మూడు రోజులు జరగక ముందే ఇలా జరగడంపై అందరూ భయాందోళనకు గురవుతున్నారు. మూగజీవాలపై దాడులు చేస్తున్న గుర్తు తెలియని జంతువును కనిపెట్టాలని స్థానికులు కోరుతున్నారు. మూడు. రోజులు క్రితం. ఆవులను చంపిన జంతువు అడుగుజాడలు చూస్తే చిరుత పులిగా బావిస్తున్నారు. ఒకే సారి 25 జీవులను కోల్పోయిన గొర్రెల కాపరులకు జరిగిన అన్యాయానికి ప్రభుత్వం స్పందించి ఆదుకోవాలని వారు కోరుతున్నారు.

# వికలాంగులకు కృత్రిమ అవయవాలు

కంచిలి, డిసెంబర్ 5 ప్రభాతవార్త



స్వచ్ఛంద సంస్థలు వికలాంగులకు ఉచితంగా కృత్రిమ అవయవాలు అందజేయడం ఎంతో గొప్ప విషయమని మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ మాదిన రామారావు అన్నారు. గురువారం కంచిలి మండలం శాసనాం గ్రామంలో దివ్యాంగుడు దేవరాజుకు శ్రీగురుదేవ చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో కృత్రిమ అవయవాన్ని అందజేశారు. నిరుపేదలకు ట్రస్ట్ అందిస్తున్న సేవలు కోసం కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎర్రయ్య, ఎమారస్వామి, మోహన్, హిమేష్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పర్యటన

సీతంపేట, డిసెంబర్ 5 ప్రభాతవార్త



రాష్ట్ర గిరిజన స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి శుక్రవారం సీతంపేట మన్యంలో పర్యటించనున్నారని ఐటీడీఏ పీఓ సి.యశ్వంత్‌కుమార్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు ఐటీడీఏ మీటింగ్ హాల్‌లో జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తారు. అనంతరం స్థానిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. ముక్కిడి పోలమ్మ వీడీవీకేను సందర్శించి జిల్లా అధికారులతో సమీక్ష ఉంటుందని దీనికి సంబంధించి పూర్తి సమాచారంతో అధికారులు హాజరు కావాలని పీఓ తెలిపారు.

# విశాఖ రేంజ్ డీఐజీ ఆకస్మిక తనిఖీ

సీతంపేట, డిసెంబర్ 5 ప్రభాతవార్త



సీతంపేట పోలీస్ స్టేషన్‌ను విశాఖ రేంజ్ డీఐజీ గోపీనాథ్‌శెట్టి ఆకస్మిక తనిఖీ చేపట్టారు. వార్షిక తనిఖీలో భాగంగా పాలకొండ డివిజనల్ పరిధిలో ఉన్న పోలీస్‌స్టేషన్లను తనిఖీ చేశారు. గురువారం సీతంపేట పోలీస్‌స్టేషన్‌ను సందర్శించిరు. స్టేషన్ పరిసరాలు నూతనంగా నిర్మిస్తున్న బ్యారాక్ పనులను పరిశీలించారు. అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ గంజాయి మాదక ద్రవ్యాలు నివారణపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంకల్పం కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున ప్రజలకు యువతకు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం పాలకొండ పోలీస్‌స్టేషన్ సందర్శించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మన్యం జిల్లా ఎస్పీ మాధవరెడ్డి, పాలకొండ డిఎస్పీ రాంబాబు, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ చంద్రమౌళి, సీతంపేట ఎస్సై అమ్మన్నరావు తదితరులు పాల్గొన్నారు.

# మహిళ మెడలో పుస్తెలతాడు చోరీ

కోటబొమ్మాళి, డిసెంబర్ 5 ప్రభాతవార్త

మండలం నారాయణవలస సంత సమీపంలో గురువారం సాయంత్రం నారాయణవలస గ్రామానికి చెందిన రావాడ అప్పలమ్మ మెడలో ఉన్న పుస్తెలతాడు (సుమారు 2 తులాలు) అపహరణకు గురైంది. అప్పలమ్మ నారాయణవలస సంతకు ఇంటికి సరుకులు కొనుగోలు చేయడానికి వెళ్లి తిరిగి వస్తుండగా నారాయణవలస సివిల్ సప్లయ్ గొడౌన్ వద్దకు వచ్చే సరికి వెనుక నుంచి ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు మోటార్ సైకిల్‌పై వచ్చి తన మెడలో ఉన్న పుస్తెలాడు తెంచుకుని పరారయ్యారని, తాను కేకలు పెట్టినప్పటికీ వేగంగా వెళ్లిపోయారని అప్పలమ్మ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. ఈ మేరకు స్థానిక ఎస్సై వి.సత్యనారాయణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

# నేలను సంరక్షించుకోవడం మన అందరి బాధ్యత

**-వ్యవసాయాధికారి కె.త్రినాథ్‌స్వామి**

ఆముదాలవలస, డిసెంబర్ 5 ప్రభాతవార్త



కృషి విజ్ఞాన కేంద్రం ఆముదాలవలసలో ప్రపంచ నేల దినోత్సవం ఘనంగా గురువారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న శ్రీకాకుళం జిల్లా వ్యవసాయాధికారి కె.త్రినాథస్వామి ప్రపంచ నేల దినోత్సవం సందర్భంగా మాట్లాడుతూ అతి విలువైన సహజ సంపద అయిన నేలను సంరక్షించుకోవాలని రైతులను కోరారు. ఈ సందర్భంగా నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవడం మన అందరి బాధ్యత అని చెప్పారు. వ్యవసాయ పరిశోధనా స్థానం రాగోలు అధిపతి డాక్టర్ కె.ఉదయబాబు మాట్లాడుతూ పంట మార్పిడి చేస్తూ నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం విస్తరణ శాస్త్రవేత్త డాక్టర్ జి.ఎస్.రాయ్, వ్యవసాయ పాలిటెక్నిక్ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సీపాన నీలవేణి సహాయ వ్యవసాయ సంచాలకులు భవాని శంకర్, కృష్ణారావు, ఆముదాలవలస భూసార పరీక్ష కేంద్రం సహాయ వ్యవసాయ సంచాలకులు సత్యవతి, ఆముదాలవలస వ్యవసాయ పరిశోధనా స్థానం శాస్త్రవేత్త డాక్టర్ బి.జ్యోతిబసు కృషి విజ్ఞాన కేంద్రం మత్స్య శాస్త్రవేత్త డాక్టర్ సిహెచ్.బాలకృష్ణ, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు, వ్యవసాయ పాలిటెక్నిక్ విద్యార్థులు, సాగర్‌మిత్ర, గ్రామ మత్స్య సహాయకులు మరియు అభ్యుదయ రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# రెవెన్యూ సదస్సులను విజయవంతం చేయండి

వీరఘట్టం, డిసెంబర్ 5 ప్రభాతవార్త



ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండలంలో ఈ నెల 6వ తేదీ నుంచి జనవరం 8వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులను నిర్వహించనున్నామని వీటిని ప్రజలు రైతులు పూర్తిగా విజయవంతం చేయాలని తహశీల్దార్ చందక సత్యనారాయణ కోరారు. గురువారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఆయన నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. రెవెన్యూకి సంబంధించిన అంశాలను సదస్సులో ప్రస్తావిస్తే వాటిని పరిష్కరించే విధంగా రెవెన్యూ సిబ్బంది కృషి చేస్తారన్నారు. భూ సమస్యలు, ఇతర సమస్యలకు సంబంధించి ఎవరైనా రెవెన్యూ సదస్సులో ధరఖాస్తు చేస్తే వాటిని పరిష్కరించే విధంగా చర్యలు చేపడతామన్నారు. గ్రామాల్లో ఉన్న భూసమస్యలను ఈ సమావేశాలు దృష్టికి తీసుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ లక్షుంనాయుడు, వీఆర్వోలు, సర్వేయర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేడు బిటివాడ ఫీడర్ పరిధిలో విద్యుత్‌కు అంతరాయం

వీరఘట్టం, డిసెంబర్ 5 ప్రభాతవార్త

ఈ నెల 6వ తేదీన 11 కెవి బిటివాడ ఫీడర్ నందు ట్రాన్స్‌ఫార్మర్ నిర్వహణ మరియు చెట్లు తొలగించుట,ఇతర పనుల నిమిత్తం బీటీవాడ ఫీడర్ పరిధిలో పనులు చేయుట వలన విద్యుత్‌కు అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ ఈఈ టీజీకే.మూర్తి గురువారం విలేకర్లకు తెలిపారు. ఫీడర్ పరిధిలో ఉన్నటువంటి అన్ని గ్రామాలకు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడుతుందని అన్నారు. కావున బీటీవాడ ఫీడర్ పరిధిలో విద్యుత్ అంతరాయం కలుగుతుంది. కావున విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

శ్రీకాకుళం వార్త



# వీరఘట్టంలో ఐస్ క్రీమ్ వ్యాన్ బోల్తా... తప్పిన పెను ప్రమాదం

వీరఘట్టం, డిసెంబర్ 5 ప్రభాతవార్త



మండల కేంద్రం వీరఘట్టంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ సమీపంలో ప్రధాన రహదారిపై గురువారం తెల్లవారుజామున ఐస్‌క్రీమ్ వ్యాను బోల్తా పడింది. దీంతో రోడ్డు పక్కన ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఈ వ్యాన్ ఢీకొట్టడంతో ఎల్.టి. హెచ్‌టి విద్యుత్ లైన్లు కట్ అవ్వడంతో పాటు విద్యుత్ స్తంభం విరిగిపోయింది. అయితే ఆ సమయంలో సమీపంలో ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదమే తప్పినట్లు అయ్యింది. అయితే విషయం తెలుసుకున్న విద్యుత్ సిబ్బంది వెంటనే మరమ్మతులు జరిపించి ఉదయానికి విద్యుత్ సరఫరాను అందుబాటులోకి తీసుకొచ్చారు.

# 2.0 కొత్త ప్రోగ్రాం సర్వే ప్రారంభం

రేగిడి, డిసెంబర్ 5 ప్రభాతవార్త



2.0 కొత్త ప్రోగ్రాం సర్వే ప్రారంభించడం జరిగిందని హౌసింగ్ డిప్యూటీ ఎడ్యుకేటివ్ ఇంజనీర్ ఎన్.జె.రత్నాకర్ తెలిపారు. ఈ మేరకు ఆయన స్థానిక హౌసింగ్ కార్యాలయంలో స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన 2.0 కొత్త ప్రోగ్రాం సర్వే గత వారం రోజుల క్రితం ప్రారంభించడం జరిగిందని ఈ సర్వే ఈ నెలాఖరు నాటికి పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. నూతన గృహం నిర్మించుకోనున్న వారికి రాష్ట్ర ప్రభుత్వం లక్ష రూపాయలు ఇస్తుందని, కేంద్ర ప్రభుత్వం లక్ష యాభై వేలు ఇస్తుందని తెలిపారు. అయితే ఈ వివరాలు ప్రధానమంత్రి ఆవాస్ యోజన అర్బన్ 2.0 అనే యాప్‌లో నమోదు చేసుకోవాలని దీనిపై పూర్తి వివరాలు త్వరలో రానున్నాయని తెలిపారు. భార్యభర్తలు ఇద్దరు ఆధార్ కార్డులు, బ్యాంక్ అకౌంట్, రేషన్‌కార్డు, ఇన్‌కం సర్టిఫికేట్, కుల ధృవీకరణపత్రం, ల్యాండ్ పొజిషన్ సర్టిఫికేట్ ఖచ్చితంగా ఉండాలని తెలిపారు. ప్రభుత్వం నుంచి పూర్తి సమాచారం వచ్చిన వెంటనే ప్రజలకు పూర్తి సమాచారంతో అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రత్నాకర్‌తో పాటు వర్క్ ఇన్‌స్పెక్టర్ బలగ శివ, డీఈఓ చీమల నారాయణరావులు ఉన్నారు.

# నేల ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలి : మండల వ్యవసాయాధికారి దానకర్ణుడు

మెళియాపుట్టి, డిసెంబర్ 5 ప్రభాతవార్త



నేల ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలని మండల వ్యయసాయాధికారి దానకర్ణుడు రైతులను కోరారు. మెళియాపుట్టి మండలం ఇల్లయపురం గ్రామంలో ప్రపంచ నేల దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులకు నేల సంరక్షణలో భాగస్వామ్యం కావాలని కోరారు. నేల సారవంతంగా ఉంచాలి కోరారు. నేల సారవంతంగా ఉన్నప్పుడే పంటలు బాగా పండి అధిక దిగుబడులు వస్తాయని సూచించారు. కావున రైతులు రసాయనిక ఎరువులు అవసరానికి మించి వాడకూడదని సూచించారు. అలాగే నేలకి అవసరమైన సేంద్రీయ ఎరువులను విధిగా ప్రతి సీజన్‌లో అందించాలని తెలియజేశారు. సేంద్రీయ ఎరువులతో పాటు జీవన ఎరువులను కూడా వాడాలని కోరారు. ముఖ్యంగా రైతులు పంట పొలాల్లో సేంద్రీయ కర్బనం తక్కువగా ఉందని కనుక రైతులు విధిగా సేంద్రీయ ఎరువులు వాడుకోవాలని సూచించారు. అలాగే ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూసార పరీక్షలు రైతులు విధిగా చేయించుకోవాలని తెలియజేశారు. రైతు సేవా కేంద్రాల ద్వారా గ్రామ వ్యవసాయ సహాయకులు మట్టి నమూనాలు సేకరించి భూసార పరీక్షా కేంద్రాలకి పంపించి ఉచితంగా పరీక్షలు జరిపి భూసార పరీక్షా ఫలితాలను అందిచడం జరుగుతుందని తెలియజేశారు. భూసార పరీక్షలు ఆధారంగా రైతులు ఎరువులు వాడాలని కోరారు. అనంతరం రైతులకు భూసార పరీక్షలు ఫలితాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జనార్ధనరావు, గ్రామ వ్యవసాయ సహాయకులు ప్రకాష్, షన్ముఖరావు, పలువురు రైతులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు పనులకు భూమిపూజ ప్రారంభించిన ఎంపీపీ, వైస్ ఎంపీపీ

కొత్తూరు, డిసెంబర్ 5 ప్రభాతవార్త



కొత్తూరు మండలం మాకవరం గ్రామంలో మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు ఎస్.సావిత్రి, లోతుగెడ్డ తులసీ వరప్రసాదరావులు సంయుక్తంగా గురువారం సీసీ రోడ్డుకి భూమిపూజ చేశారు. పల్లెపండుగ వారోత్సవాలను ప్రారంభించిన లోతుగెడ్డ తులసీ వరప్రసాదరావు వాటికి శంకుస్థాపన పనులు చేపట్టారు. ఎన్డీఏ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత గ్రామాల్లో మౌళిక సదుపాయాలు పెద్దఎత్తున కల్పించేందుకు మునుపెన్నడూ జరగని విధంగా గ్రామ పంచాయతీల అభివృద్ధికి వారం రోజుల పాటు నిర్వహించిన పల్లెపండుగ వారోత్సవాలను లోతుగెడ్డ తులసీ వరప్రసాదరావు, ఎమ్మెల్యే మామిడి గోవిందరావు సూచనల మేరకు కొత్తూరు మండలంలోని మాకవరం మొదలగు గ్రామాల్లో బిటిరోడ్డు నిర్మాణానికి లోతుగెడ్డ తులసివరప్రసాదరావు శంకుస్థాపన చేశారు. ఈ మేరకు లోతుగెడ్డ తులసి వరప్రసాదరావు మాట్లాడుతూ నియోజకవర్గంలో సీసీ రోడ్లు, బిటిరోడ్లు, నీటి సంరక్షణ ట్రెంచులు, గోకులాలను పెద్దఎత్తున అన్ని గ్రామాల్లో నిర్మించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, ఎన్డీఏ కూటమి నాయకులు, సర్పంచ్, ఎంపీటీసీ, మాజీ సర్పంచ్‌లు, టీడీపీ నాయకులు, లోతుగెడ్డ తాతబాబు, కొయిలాపు సంజీవరావు, చీకటి వీర్రాజు, ముగితి నారాయణరావు, వాడవలస చంద్రరావు, గోల వెంకటరావు, పొత్రకొండ భీమరాజు, పొత్రకొండ యుగం, చీకటి రవిలతో పాటు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రేగిడి పశువైద్య కేంద్రానికి తాళాలు

**మూగజీవుల వైద్యానికి ఇబ్బందులు -గంటల కొద్దీ నిరీక్షించిన రైతులు**

రేగిడి, డిసెంబర్ 5 ప్రభాతవార్త



రేగిడి మండల కేంద్రంలో ఉన్న పశువైద్య కేంద్రానికి గురువారం తాళాలు వేసి ఉండడంతో మూగజీవాల వైద్యానికి వచ్చిన రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పశువైద్య కేంద్రం పశువైద్యాధికారితో పాటు దిగువస్థాయి సిబ్బంది గైర్హాజరుతో మూగజీవాల వైద్యానికి వచ్చిన వెంకంపేట గ్రామానికి చెందిన ఎస్.సాయిరాం, ఈ.ఆదినారాయణ కొన్ని గంటల కాలం నిరీక్షించడంతో మధ్యాహ్నం వరకు వైద్యాధికారితో పాటు సిబ్బంది రాకపోవడంతో నిరాశగా వెనుతిరిగారు. తాను తీసుకు వచ్చిన మూగజీవానికి పొట్ట సమస్య కారణంగా తీసుకు రావడంతో వైద్యం అందక కడుపు ఉబ్బి మూగజీవంతో ఇబ్బంది పడ్డారు. తమ ప్రాణంతో సమానంగా మూగజీవి అయిన కుక్కపిల్లను చూసుకుంటున్నామని కడుపు ఉబ్బి విలవిలలాడుతుంటే కన్నీరు కారుస్తున్న పరిస్థితి ఉందని కొన్ని గంటల కాలం నిరీక్షించడం జరిగిందని అయినా ఏ ఒక్కరూ రాకపోవడంతో తమ ప్రాణంతో సమానంగా చూసుకుంటున్న మూగజీవికి ఏమైనా జరిగితే అధికారులు బాధ్యత అని స్థానిక విలేకర్ల ముందు వాపోయారు. ప్రతిరోజు ఇదే పరిస్థితి నెలకొందని స్థానికులు చెబుతున్నారు. అడిగే వారు లేరనే కదా విధులకు డుమ్మాకొడుతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదే సమస్య మళ్లీ ఎదురైతే సిబ్బంది తీరు మారకుంటే అధికారులకు ఫిర్యాదులు చేస్తామని రైతులు చెబుతున్నారు.

# రెవెన్యూ సదస్సులు విజయవంతం చేయాలి

ఇచ్ఛాపురం, డిసెంబర్ 5 ప్రభాతవార్త




రాష్ట్ర ప్రభుత్వం మీభూమి మీహక్కు పేరుతో ఈ నెల 6 నుంచి జనవరి 6వరకు నిర్వ హిస్తున్న రెవెన్యూ సదస్సులు విజ యవంతం చేయాలని తహశీల్దార్ వెంకటరావు కోరారు. వీఆర్వోలు గ్రామకార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. శిక్షణ అందించారు. ఈ కార్యక్రమంలోడిప్యూటీ తహశీల్దార్ శ్రీహరి, సిఎస్‌డిటి సంతోష్ పాల్గొన్నారు.

6- 12pg 9 Cheli.qxd:6- 12pg 9 Cheli.qxd 1/1/02 5:58 AM Page 1



# పుస్తకాలే ఆమె నేస్తాలు




చదువుల వైను ప్రోత్సహిం లైబ్రరీ కట్టించింది. అంత ఆలోచిస్తున్న ఆమెకు ఓనమాలే తెలియును. పైగా రైతు కూలీ ఆమె కర్ణాటకలోని మంటూడ రేవేల జనాభా ఉన్న చిన్న గ్రామమది. ప్రైముడి స్కూలు మాత్రమే ఉంది. పైచదువులు కావాలంటే దూర ప్రయాణాలు చేయాల్సిందే. ఇంత మారు వెళ్లలేక, ప్రభుత్వోద్యోగాలకు ప్రయత్నిద్దామన్నా సరైన మెటీరియళ్లు కొనుక్కునే స్థోమత లేక చాలా మంది చిన్నచిన్న పిల్లలకు అంకితమైపోతున్నారు. ఇలాగైతే ప్రజలు, మన తల మారేదెటా? అందుకే లైబ్రరీ ఉంటే వాళ్లకి ప్రోత్సాహకరంగా అనుకుంటాం అనే గ్రామం పంచాయతీ ముందు ఉంచింది మల్లవ్వ కానీ వాళ్లు నిధులు లేమన్నారు. నావికామె నిరాశపడలేదు. రెండుసార్లు గ్రామపంచాయతీ సభ్యురాలిగా పనిచేసిన ఆమెకు దాన్ని ఉపయోగించింది. ఊళ్లో గుడికి సంబంధించి ఖాళీ స్థలముంది. గతంలో ఒక చెక్కగని కట్టించారు. అని ఖాళీగా ఉంది అది తనకిమ్మని అడిగింది. మల్లవ్వ ఆమె ఆలోచన విన్నవాళ్లు ఒప్పుకొన్నారు. తన సొంత డబ్బు రూ.1.2 లక్షలతోపాటు మరికొందరు దాతలనుంచి సేకరించిన నిధులతో మరో గది కట్టించింది. విద్యార్థులు కూర్చొని చదువుకునేలా తీర్చిదిద్దారు. చదువు పూర్తిచేసినవారు, వేరే ఊళ్లో స్థిరపడిన వారినుంచి మెటేరియట్ పుస్తకాలు సేకరించింది. తన కృషి ఫలించి ఈ ఏడాదే లైబ్రరీ అనుకూలంగా. పోటీపరీక్షలకు సిద్ధమవుతున్న ఊరి పేద విద్యార్థులకు ఎంతగానో సాయ పడుతోంది. ఈమెకు ముగ్గురు పిల్లలు ఆర్థిక కారణాల రీత్యా వాళ్లు ఉన్నత చదువులు చదవలేకపోయారు. ఆ లోటు మనసులో ఉండిపోయింది. అందుకే తన ఇంట్లో అడుగుపెట్టిన కోడలిని చదువుపై ప్రోత్సహిస్తోందామె. అన్నట్టు ఈ లైబ్రరీ నిర్వహణ కోసం ప్రత్యేకంగా బృందాన్ని ఏర్పాటు చేసిందామె. అరచేతిలో టెక్నాలజీ ఉండగా పుస్తకాలు అవసరమేముంది అనేవారు చాలామంది. కానీ మొబైళ్లు ఎంత సమాచారమిచ్చినా... పుస్తక విలువను ఎవరూ తగ్గించలేదు అంటోన్న ఆమె ఆలోచనకూ పట్టుదలకూ ఆశ్చర్యపోతున్నారంతా. ఒక చదువులేని మహిళ దాని విలువను గుర్తించి ఇంతలా పాటుపడటం... అభినందించాల్సిందే కదూ! ▫

**సంస్థను పెట్టడం ఎవరివల్ల అవుతుందేమో కానీ, వ్యవస్థ నిర్మించడానికి మాత్రం తలోచేయి వేయాల్సిందే. నాటక రంగానికి సంబంధించి అలాంటి వ్యవస్థను నిర్మించేందుకు. ప్రయత్నించారు హారిక వేదుల, అందుకోసం 'మనం' అంటూ కళాకారుల్లో స్ఫూర్తి నింపుతున్నారు. ఇంతకీ ఆమె ఎందుకు చేస్తున్నారంటే...**



# కళాకారుల శిక్షణ, రిహార్సల్ కోసం..

నాది ఇంజినీరింగ్ నేపథ్యం. అమెరికా వెళ్లి ఇంజినీరింగ్ మేనేజ్‌మెంట్‌లో ఎం.ఎస్. చేశా. మార్కెటింగ్ ఇంటెలిజన్స్‌లో అనలిస్ట్‌ల ఉద్యోగం చేశా. కానీ ఆ కెరియర్ సంతృప్తినివ్వలేదు. ఎందుకంటే, నా ఆలోచనలన్నీ నాటకరంగం చుట్టూ తిరిగేవి. దాంతో ఏడాదికే ఉద్యోగం మానేసి తిరిగి ఇండియా వచ్చా. నాటక రంగంలోకి పూర్తి స్థాయిలో అడుగుపెట్టా. 2010 నుంచీ ఇందులోనే కొనసాగుతున్నా. నటిగా మొదలుపెట్టి... రచన, దర్శకత్వం, ఇప్పుడు నిర్మాతగానూ మార. 'డ్రామాణన్' నాటక బృందంలో సభ్యురాల్ని. 'పాష్ పోరీస్' పేరుతో 2016లో వచ్చిన ఒక వెబ్ సిరీస్‌లోనూ నటించా. నాకో పాప... తనకు అయిదేళ్లు. పిల్లలకు మ్యాథ్స్, సైన్స్ చదువులు అవసరమే. వాటితోపాటే సృజనాత్మకత ఉంటే వారిలోని అనవసర భయాలూ, అనుమానాలూ చాలావరకూ పోతాయి. చాలా చిన్న వయసులోనే ఈ రంగంలోకి వస్తే వ్యక్తిగత జీవితంలో, కెరియర్‌లో ఉన్నతంగా ఎదగగలరు కూడా. అందుకు నేనే ఉదాహరణ.

వైజాగ్లో పుట్టిన నేను... మధురై, జాంబియా(ఆఫ్రికా)ల్లో పెరిగా, నాకు చాలా బిడియం, నలుగురిలో కలిసేదాన్ని కాదు. నేనేమీ చేయలేనను కునేదాన్ని. కానీ స్కూల్లో నాటకాలవైపు ప్రోత్సహించారు. అలా ఓసారి ఆడిషన్సివెళ్తే... ప్రధాన పాత్ర చేసే అవకాశం వచ్చింది. దానికి బహుమతీ వచ్చింది. అప్పట్నుంచీ నా ప్రవర్తన మారింది. మా పాప భవిష్యత్తు గురించి ఆలోచించినప్పుడు హైదరాబాద్‌లో సృజనాత్మక రంగాలను ప్రోత్సహించడానికి నిర్ణయానికి వచ్చా. అందుకోసం వి అజ్ కలెక్టివ్ను 2023లో ప్రారంభించా. ముందుగా నాకు పరిచయం ఉన్న నాటక రంగంతో దీన్ని మొదలుపెట్టా.

అలా ప్రారంభమైందే ఖిమనం థియేటర్ ఫెస్టివల్. పదేళ్ల కిందట నాకు ఎలాంటి అవకాశాలంటే బావున్ననుకునేదాన్నో.... దీనిద్వారా వాటిని కల్పిస్తున్నా.

**నెలరోజుల పండగ...** 'మనం'తో నాటక రంగంపై ఆసక్తి ఉండే వ్యక్తులను ఒక దగ్గరకు తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నాను. నాటకం అంటే నటులు, దర్శకులే కాదు. రచయితలు, గాయకులు, సంగీతం అందించేవాళ్ళు, లైట్, స్టేజ్ సెట్ చేసేవాళ్లు ఎందరో ఉంటారు. ప్రతి ఒక్కరికీ వీటిలో ఏదో ప్రతిభ ఉంటుంది. దాన్ని బయటపెట్టేలా స్ఫూర్తి నింపడమే 'మనం' ఉద్దేశం. ఏదో ఒకరోజు నాటకం ఉంటే వస్తారు. చూస్తారు, వెళ్తారు. కానీ మేం నెలరోజులపాటు దీన్ని చేస్తుంది. నాటకాలతోపాటు వర్క్‌షాప్లు, ప్యానల్ డిస్కషన్లు పెడుతున్నాం. దాంతో చర్చ మొదలవుతుంది. అనుబంధాలు పెరుగుతాయి. అప్పుడే ఆసక్తుల్ని స్వేచ్ఛగా చెప్పగలరు. 'కలిసి చూద్దాం. కలిసి చేద్దాం. మాట్లాడదాం...' అనేలా 'మనం'ను తీర్చిదిద్దాం. వయసు, భాష, ఆడమగా తేడాలేవీ అందర్నీ కలిపేలా చేస్తున్నాం. హైదరాబాద్ చిల్డ్రన్స్ థియేటర్ ఫెస్టివల్ వాళ్లనీ దీన్లో భాగం చేశాం. ఆల్మండ్ హౌస్ ఫౌండేషన్ దీనికి మద్దతిస్తోంది. ఈసారి టుగెదర్ వి బిలాంగ్ అనే దీన్ని తెచ్చాం. ఆడవాళ్లూ, మగవాళ్లూ ఒకరి గురించి మరొకరు ఎలా ఆలోచిస్తారు. ఏట మాట్లాడుకుంటారు.. ఈ థీమ్డ్ ఈసారి నాటకాలు ఉండేలా రూపొందించాం. కన్నడ, హిందీ. ఇంగ్లిష్.. ఇలా భిన్న భాషలూ, ప్రాంతాలకు చెందిన ప్రదర్శనలు ఉన్నాయి.

నగరవ్యాప్తంగా పలు వేదికలపై నవంబరు 15 నుంచి డిసెంబరు 15 వరకూ వివిధ తేదీల్లో వీటిని ప్రదర్శిస్తున్నాం. ప్రాజెక్ట్ డార్లింగ్, ఊర్మిళ, షికార్, హి, ద ఘోస్ట్ ఆఫ్ ది మోంట్రెన్స్... లాంటి నాటకాలు ఈసారి ఉన్నాయి.మొదటి ఎడిషన్‌కి స్పందన బాగా వచ్చింది. ఈసారి కూడా అన్ని వయసులవాడూ పెద్ద ఎత్తున వస్తున్నారు. స్థానికంగా అద్భుతమైన నాటకాన్ని అభివృద్ధి చేయాలనే మా ప్రయత్నం. ఖివి అజ్ హౌస్ఖి పేరుతో బంజారాహిల్స్‌లో ఒక వేదిక తెస్తున్నాం. ఇక్కడ శిక్షణకు, రిహార్సల్ చేయడానికి, ప్రదర్శనలు ఇవ్వడానికి... అవకాశం ఉంటుంది. దీన్ని కళాకారులు కేరాఫ్ అడ్రస్. మార్చాలనేది నా లక్ష్యం. ▫

**ఓ చిన్ని ప్రాణాన్ని ఈ లోకంలోకి తీసుకొస్తున్నామన్న అనుభూతి అమ్మలకు ప్రత్యేకం. దాన్ని మాటల్లో వర్ణించడమూ కష్టమే! పైగా తొమ్మిది నెలల ప్రయాణంలో ఎన్నెన్ని మధురానుభూతులు? అందుకే ప్రపనమవ్వడం ఆలస్యం తల్లి పాత్రలోకి ఒదిగిపోతాం. మరి నాన్నలు వాళ్లకే చిన్నారి రాక గురించి ఎన్నెన్నో కలలుంటాయి. కానీ పాపాయిని పెట్టుకోవాలన్నా... వాళ్లకు సంబంధించిన పమలు చేయాలన్నా తడబడుతుంటారు. ఈ దంపతుల మధ్య చిన్ని గొడవలు. వాటికి అస్కారం ఉండొద్దంటే...**

తొమ్మిది నెలలు ఓ ప్రాణాన్ని కడుపులో మోయడం అంత సులువేమీ కాదు. శారీరకంగా, మానసికంగా ఎన్నో ఇబ్బందులు. అందుకే తల్లి మీద అందరూ ప్రత్యేక శ్రద్ధ పెడతారు. నిజానికి ఈ సమయంలో ఏమవుతోందో తెలియక నాన్నలూ కాస్త ఒత్తిడి, ఆందోళనలకు పెరుగుతారు. అందుకే ప్రయాణాన్ని కలిసి సాగించాలంటారు

# నాన్నలు సిద్ధం కావాలి!



నిపుణులు. అంటే మరేమీ లేదు. అమ్మ పాత్రలో ఒదగడం మనకు మాత్రం పుట్టుకతో వచ్చిన విద్యా ఏంటి? తీపి కబురు చెప్పినప్పట్నుంచీ అమ్మ. అత్త బామ్మ... ఇలా ఎవరో ఒకరు మా అప్పుడూ అంతే అంటూ తమ అనుభవాలను చెబుతారు. దీంతో ఆందోళన తగ్గి, మనమూ కాస్త నెమ్మదిస్తాం ఏదైనా సందేహమొచ్చినా పెద్దవాళ్ల దగ్గరో, వైద్యుల ద్వారానో నివృత్తి చేసుకుంటాం. అయితే వీటన్నింటిలో మీవారి భాగస్వామిని చేయండి. ఒక్కో నెలలో వచ్చే మార్పులు, ప్రసవమయ్యే తీరు, పిల్లల విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వగైరా అన్నీ కలిసి తెలుసుకోండి పాపాయి కదలిక తెలిసినా, తొలిసారి తన్నినా...

ప్రతి ఒక్కరూ అనుభూతి చెందేలా చేయండి. ఇక వైద్యులను కలవడం, స్కానింగ్ సమయాల్లోనూ వారి తోడు ఉండాల్సిందే పిల్లలను ఇలా పెంచడం... వారి భవిష్యత్తును తీర్చిదిద్దడం అని మాట్లాడుకోండి.ప్రసవమయ్యే వరకూ ఒకెత్తయితే... ఆ తరువాత మరొకెత్తు. వాళ్లకి డైపర్లు మార్చడం, నిద్రపుచ్చడం, స్నానం చేయడం ఇలా ఉంటుందా? దాదాపుగా ఈ పనులన్నీ తల్లిపైనే పడతాయి. నిద్రలేమితో శారీరకంగానే కాదు మానసిక సమస్యలూ తలెత్తుతాయి. ఈ ప్రభావం దాంపత్య బంధంపైనా పడుతుంది. తీరా బిడ్డ పుట్టాక నన్ను పటించుకోవట్లేదు అన్న ఫిర్యాదు దంపతులిద్దరికీ నుంచీ వస్తుంది. అందుకే దాని గురించీ మాట్లాడు పిల్లల పనులు ఎ పంచుకుంటూనే ఇద్దరూ కలిసి ఎలా సమయం గడపాలోఎ చర్చించుకోండి. ఇది నాన్నలను సిద్ధం చేసినట్లే అవదు. మీ దాంపత్యంలో మరింత దగ్గరితనం తెస్తుంది. మరి మీరూ కాబోయే నాన్నని సిద్ధం చేస్తారా?

**ఉద్యోగం కోసం దరఖాస్తు చేసుకున్న సౌమ్యకు తప్ప, మిగిలిన స్నేహితులందరికీ ఫోన్ ఇద్కు పిలుపొస్తుంది. కారణం... ఆమె రెజ్యూమె పేలవంగా ఉండటమే. అందుకే నెన్నెంతో శ్రద్ధాసక్తులతో మీరేంటో తెలిసేలా రూపొందించాలి.**

నియామకంలో పలురకాల అంశాలకు సంస్థ ప్రాముఖ్యతనిస్తుంది. అయితే ఈ ఎంపిక ప్రక్రియలో రెజ్యూమె పాత్ర చాలా ముఖ్యం. వేలాదిమంది దరఖాస్తు చేసినా కొద్దిమందిని మాత్రమే తర్వాతి దశకు ఎంపిక చేయడంలో ఇది అత్యంత కీలకం. అందుకే అందరిలోనూ ప్రత్యేకంగా మన దరఖాస్తు కనిపించాలి. అడిగిన వివరాలు ఇస్తూనే ప్రత్యేకమైన సంస్థ విషయాలకూ ప్రాధాన్యతనివ్వాలంటున్నారు కెరియర్ నిపుణులు. ముందుగా ఉద్యోగవివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలి. ఆ తర్వాత సంస్థ నైపుణ్యాలు, అనుభవాలను తెలుసుకోవాలి. దానికి తగినట్లుగా అర్హతలను జోడిస్తూ రెజ్యూమెను మలుచు కోవాలి. ఇందులో మీరు పొందుతున్న సమాచార మంతా తేలికగా గుర్తించేలా ఉండాలి.

# మీ రెజ్యూమె ప్రత్యేకం



సులభంగా అర్థమయ్యే డిజైన్ ఎంచుకోవాలి. స్పష్టమైన ఫాంట్, అక్షరాలు పొందికగా, వాక్యాలు, పదాల మధ్య సమానమైన ఖాళీ ఉండేలా జాగ్రత్తపడాలి. మీ అనుభవాన్ని వివరిస్తూ టూకీగా ప్రారంభంలోనే మీగురించి చెప్పే రెజ్యూమె కంపెనీకి మీరెంత ఉపయోగపడతారో మొదట్లోనే అర్థమయ్యేలా చేస్తుంది. అలాగే మీరు దరఖాస్తు చేస్తున్న ఉద్యోగానికి సరిపడా మీకున్న నైపుణ్యాలను సవివరంగా పొందుపరచాలి. జనుభవం గురించి వివరించేటప్పుడు గత సంస్థలో బృందాన్ని నడిపించాను. అయిదుగురితో కూడిన బృందానికి నాయకత్వం వహించానని చెప్పడం బాగుంటుంది. మీకు జేటాయించిన సమయంలో పూర్తిచేసిన ప్రాజెక్టుల వివరాలు, ఆదా చేసిన ఖర్చులు వంటివాటిని సంఖ్యల్లో స్పష్టంగా రాస్తే మీ విజయాలు ప్రత్యేకంగా కనిపిస్తాయి. సమస్య పరిష్కారంలో మేపాత్రనీ ఒక్కతాటిపై మీరు నడిపించిన తీరువంటివి మీకు అందరి కమ్యూనికేషన్ స్కిల్స్‌ను వివరిస్తాయి. సంస్థ అభివృద్ధికి సాయపడేలా మీకున్న సామర్థ్యాని అదనపు కోర్సులు, ఎన్జీవోలో మీరు అందించిన ఒక తలను తెలియ జేయాలి ఇవన్నీ మీ జవరాలకీ చోటివ్వాలి. ఇవన్నీ మీ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవడానికి ఎలా ఉపయోగపడానడయో కూడా చెబితే మంచిది. ▫

# ఒత్తిడి చిత్తు చేయాలంటే !

**కారణంగా సౌందర్యంపై ఇంతలా పడుతుంది కాబట్టి ఇలాంటి మానసిక సమస్యలకు దూరంగా ఉండకూడదని నిపుణులు ఈ చిన్న చిట్కాను పాటించాలి.**


- ఖాళీగా ఉంటే ఏవేవో ఆలోచనలతో మనసంతా అయోమయంగా ఉంటే ఇలాంటప్పుడు ఏపరైతే ఇష్టంగా చేయాలంటే ఆ పనిలో మారిపోమంటున్నారు నిపుణులు.
- మనం రోజూ తీసుకునే ఆహారం ద్వారా కూడా ఒత్తిడిని అదుపు చేసుకోవచ్చని చెబుతున్నారు నిపుణులు. ఈ క్రమంలో డార్క్ చాక్లెట్ గుడ్లు, ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు ఎకునకవగా ఉండే చేపలు, చామొమైల్ టీ.. వంటివి చక్కగా పనిచేస్తాయట! వీటిలో ఉండే పోషకాలు యాంటీ ఆక్సిడెంట్లే అందుకు ప్రధాన కారణమంటున్నారు నిపుణులు.



ఒత్తిడిని కలుగజేసే కార్టిసాల్ హార్మోన్ స్థాయుల్ని అదుపులో ఉంచడంలో వ్యాయా మం, యోగా, ధ్యానం.. వంటివి చక్కగా దోహం చేస్తాయంటున్నారు నిపుణులు. అందుకే రోజూ ఉద యం లేదా సాయంత్రం ఓ అరగంట పాటు మీకు నచ్చిన వ్యాయామాలు చేస్తే ఒత్తిడికి దూరంగా ఉండచ్చంటున్నారు.

- ఒత్తిడిగా అనిపించినప్పుడు కుటుంబ సభ్యులు, ఫ్రెండ్స్ మీ మనసుకు నచ్చిన వారితో కాసేపు సమయం గడిపి చూడండి. మంచి ఉపశమనం లభిస్తుంది. ఈ చిట్కాలన్నీ పాటించినా ఒత్తిడి ఆందోళన చేస్తే మాత్రం వెంటనే మానసిక నిపుణులను సంప్రదించచదు ఉత్తమురా మొదట్లోనే సమస్య నుంచి దచ్చు కాబట్టి ఇతర సమస్యలలో కూరుకుపోకుండా జాగ్రత్తపడండి. ▫

# రాత్రి పూట ఇవి మాత్రం తినరాదు..



వివిధ కారణాల వల్ల కొందరు రాత్రిపూట భోజనం బాగా లేటుగా ఉంటారు. కొందరు ఇంట్లో ఉండి కూడా అర్ధరాత్రి వరకు భోజనం చేయ కుండా.. టీవీ చూస్తూ,కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ సమయాన్నిగడి పేస్తారు. మరికొందరైతే అర్ధరాత్రి వరకు ఫ్రెండ్‌తో చాట్ చేస్తూ.. నిద్ర రాకుండా మధ్యమధ్యలో స్నాక్స్, బిస్కట్స్.. స్టాకింగ్ లాగించేస్తుంటారు. ఇలా రాత్రుళ్లు ఆలస్యంగానో లేక టైంపాస్కో ఆహారం తినడం వల్ల తీసుకున్న ఆహారం సరిగ్గా జీర్ణమవ్వదు సరికదా.. శరీరంలో అనవసరమైన కొవ్వులు, క్యాలరీలు చేరి క్రమంగా బరువు పెరగడం, నిద్రలేమి.. వంటి పలుఆరోగ్య సమస్యల బారిన పడే అవకాశం ఉంటుంది. ఈ రాత్రులు ఆలస్యంగా తినకూడని కొన్ని ఆహార పదార్థాలగురించి తెలుసుకుందాం రండి..

**తీపి పదార్థాలు.**తీపి పదార్థాలు తినడం వల్ల నిద్రొస్తుందనే భావన చాలామందిలో ఉంటుంది. అందుకేపడుకోవడానికి ముందు ఏదైనా స్వీటో లేదంటే చాక్లెటో, ఐస్క్రీమో.. ఇలా ఏదో ఒకటి తినేసి పడుకుంటారు. కానీచక్కెరలు ఎక్కువగా ఉంటే ఇలాంటి పదార్థాలు లేట్‌నెట్స్ తినకపోవడమే ఉత్తమం. ఒకవేళ తిన్న వాటిలోని చక్కెర రక్తంలోకి చేరిపోయి శరీరంలో శక్తిని క్షీణింపజేస్తుంది. అలాగే ఇవి నిద్రాభంగం కలిగించే అవకాశం కూడా లేకపోలేదు. కాబట్టి ఇలాంటి చక్కెరలు అధికంగా ఉండే ఆహార పదార్థాలను రాత్రిళ్లు తినకపోవడమే మంచిది

**.కొవ్వులు నిండినవి..**పిజ్జా, బర్గర్, ఐస్క్రీమ్స్, కేక్స్ వంటి కొవ్వులు అధికంగా ఉండే ఆహార పదార్థాలు తినడం వల్ల కడుపు నిండుగా అనిపించేలా చేస్తుంది. దీనివల్ల ఒక్కోసారి జీర్ణవ్యవస్థ మందగించి ఆహారం సరిగ్గా జీర్ణం కాదు. దీంతో మరుసటి రోజు ఉదయం బద్ధకంగా అనిపిస్తుంటుంది. కాబట్టి రాత్రుళ్లు ఇలాంటి పదార్థాలకు దూరంగా ఉండడం మంచిది.



**కెఫీన్ అధికంగా...** కూల్డ్రింక్స్ నిమ్మజాతి పండ్లతో తయారు చేసిన రసాలు.. వంటి అనుత్వం ఎక్కువగా ఉండే ఆహార పదార్థాలను రాత్రిళ్లు తీసుకోకపోవడమే మంచిది. ఎందుకంటే ఇందులో ఉండే ఆమ్ల గుణాలు జీర్ణవ్యవస్థలోకి చేరి పలు జీర్ణ సంబంధిత సమస్యలకు దారితీసే అవకాశం ఉంటుంది. కాబట్టి వీటిని రాత్రిపూట తీసుకోకపోవడమే ఉత్తమం. అలాగే నైటిషిఫ్ట్ పనిచేసేవారికి పని ఒత్తిడి, తలనొప్పి.. వంటి వాటి నుంచి ఉపశమనం కాఫీలు, టీలు ఎక్కువగా తాగుతారు. ఇందులో ఉంటే కెఫీన్ కడుపులోకి చేరి జీర్ణవ్యవస్థలో అమత్వం మరింతగా పెంచే అవకాశం ఉంటుంది. ఇది కూడా ఆరోగ్యకరం కాదు. కాబట్టి వీటిని పదే పదే తాగకుండా జాగ్రత్తపడటం మంచిది.

**ప్రొటీన్లు ఎక్కువయ్యా?**

కొంతమంది రాత్రి పడుకునే ముందు చికెన్, మటన్.. వంటి పదార్థాల్ని ఫుల్గా తినేసి పడుకుంటారు. ఇలా ప్రొటీన్లు అధికంగా ఉండే ఆహార పదార్థాలు ఎక్కువ మొత్తంలో తిని పడుకోవడం వల్ల కడుపు నిండుగా ఉండి ఉన్నట్లు అనిపిస్తుంది. అలాగే జీర్ణక్రియ కూడా సాఫీగా సాగక అజీర్తి సమస్య ఎదురవ్వవచ్చు. కాబట్టి రాత్రిపూట ఇలాంటి ఆహార పదార్థాలు ఎంత తక్కువగా తింటే అంత మంచిది. అలాగే ఎక్కువ మసాలాలతో తయారు చేసిన స్పైసీ ఫుడ్స్ జోలికి కూడా వెళ్లకపోవడం ఉత్తమం. అలాగే పండ్ల ఫ్లేవర్స్ తయారు చేసిన పెరుగు కూడా రాత్రుళ్లు తినడం అంత శ్రేయస్కరం కాదు. ఎందుకంటే ఇందులో అధికంగా ఉండే చక్కెరలు ఆరోగ్యానికి హాని చేస్తాయి. కాబట్టి దీనికంటే మామూలుగా మనం ఇంట్లో తయారు చేసుకునే పెరుగు తీసుకోవడం చాలా మంచిది. ▫

# మహాశక్తి స్వరూపిణి

భక్తుల పాలిట కరుణార్ద్రహృదయ అయిన రాజరాజేశ్వరీదేవి దశమినాటి జాబిలిలా ప్రకాశిస్తూ శ్రీమాతగా, శ్రీమహా రాణిగా స్తుతులు అందుకుంటున్నాయి. శ్రీమత్ సింహాసనేశ్వరిగా దర్శనమిచ్చి విశ్వశాంతిని వికసింపజేస్తోంది, విజయాలు చేకూరుస్తోంది. అందుకే దేవీనవరాత్రుల్లో మహానవమి, విజయ దశమి తిథులకు అంత ప్రాముఖ్యత వచ్చింది. ఆచార సంప్రదాయాలను అనుసరించి నవమి నాడు నవదుర్గలలోని సిద్ధిదాత్రిని, దశమినాడు రాజరాజేశ్వరీ మాతను అర్చిస్తుంటారు. అమ్మవారి భక్తులు.ముగురమ్మల మూల పుటమ్మ చాల పెద్దమ్మనవరాత్రి ఉత్సవాల్లో తొమ్మిదో రోజు మహా నవమి మహోత్సవం. దుర్గాదేవి రూపమైన సిద్ధిధాత్రిని ఈ రోజున ఆరాధిస్తారు. దుర్గా మాత ఈ అవతారం లోనే మహిషా సురుణ్ణి మట్టి కరిపించి లోకానికి కల్యాణం చేకూర్చింది. భక్తుల కోర్కెలను సిద్ధింప చేస్తుంది. అందుకే ఆ చల్లని తల్లిని.. 'అమ్మలగన్నయమ్మ ముగ్గురమ్మల మూలపుటమ్మ'అంటూ స్తుతిస్తాం. ఆ ముగ్గురమ్మలే మహాకాళి, మహాలక్ష్మి, మహాసరస్వతి స్వరూపాలుగా పూజలు అందుకునే తల్లులు. పెద్దమ్మ అంటే మహాశక్తి స్వరూపిణి అని అర్థం. అండపిండ బ్రహ్మాండా లంతట నిండిపోయిన శక్తిస్వరూపమే ఆమె. ఈ శక్తి స్వరూపిణి సమస్త జీవరాశుల్లోనూ ఇమిడి ఉంటుంది. సృష్టి ప్రారంభంలో అవత రించిన దివ్యశక్తి త్రిమూర్తులైన బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులను సృజించింది. లక్ష్మి, సరస్వతులను సృష్టించి విష్ణువు, బ్రహ్మలకు ఇచ్చింది. ఈ జగన్మాతను ఆరాధించే శివయ్య సకల సిద్ధులనూ పొందాడు. తనలో సగం చేసుకుని శివుడు అర్ధనారీశ్వరుడు అయ్యాడు. శివుని శరీరంలో ఎడమ వైపున ఉంటే తల్లే సిద్ధిదాత్రీ దేవి అన్నది సాధకుల విశ్వాసం. ఆ శక్తిస్వరూపిణి అతీంద్రియ శక్తులను సైతం సిద్ధింప

ఆధ్యాత్మికం

# చిక్కుడు చిక్కీ

**పల్లీ చిక్కీ, నువ్వుల చిక్కీ లాంటివి అందరికీ తెలుసు కానీ చిక్కుడు గింజలతో కూడా చిక్కీ చేస్తారు. ఇది గోదారోళ్ల వంటకం. ఈ చిక్కు గింజలతో చిక్కీ రుచి మామూలుగా ఉండదు. మరి తెలుసుకుందాం..**

గోదావరి జిల్లాల్లో దేశవాళి చిక్కుడు పాదులు ఉంటాయి. కాయలు ముదిరిన తర్వాత కోసి, గింజలు తీస్తారు. ఇవి సోయాబీన్స్ లానే ఉంటాయి. ఈ చిక్కుడు గింజల్ని ముందు నానబెట్టి, ఆనక ఎండబెట్టి పొట్టు తీయాలి. బెల్లం ముదురు పాకం పట్టి, అందులో దొరగా వేయించిన చిక్కుడు పప్పు, కాస్త యాలకుల పొడి వేసి కలపాలి. ఒక పళ్లెంలో కాస్త నెయ్యి రాసి, చిక్కుడు పాకాన్ని సమంగా సర్ది, ముక్కలుగా కట్ చేయాలి. కప్పు గింజలకు కప్పున్నర బెల్లం పడుతుంది. ఇది రుచికి రుచి, పోషకాలు



మెండు, పిల్లలు ఇష్టంగా తినే ఈ చిరుతిండి బాలింతలు, గర్భిణులకూ చాలా మంచిది. ఇది శక్తిని పెంచుతుంది. ఎముకలను దృఢంగా చేస్తుంది. నడుమునొప్పి తగ్గుతుంది. హృద్రోగాలు, క్యాన్సర్లను కూడా నిరోధిస్తుంది. ఊబకాయం రాదు ఎంత మంచిదో కదా! నచ్చితే మీరూ ప్రయత్నించండి. ▫

# క్యాబేజీ రోలర్

మిగతా కూరగాయలన్నింటినీ తరగడం ఒకెత్తు. కానీ క్యాబేజీ, క్యాలీఫ్లవర్ లాంటి వాటిని సన్నగా కట్ చేయడం మరొకెత్తు. ఆ శ్రమ లేకుండా మల్టీ ఫంక్షన్ రోలర్‌ను తీసుకురండి. క్యాబేజీని శుభ్రం చేశాకె రెండు చిన్న ముక్కలుగా చేసుకుని పై భాగంలో ఉన్న బాస్కెట్‌లో వేసి,హ్యాండిల్‌ను తిప్పితే సరి. సన్నని ముక్కలుగా బయటకు వచ్చేస్తాయం. అవికూడా మనకు కావాల్సిన ఆకారాల్లో వచ్చే బ్లేడ్‌లను ఏర్పాటుచేసుకునే వీలూ ఉంటుంది. దీంతో బంగాళాదుంపలు, క్యారెట్ సొరకాయ.. లాంటి ఇతర కూరగాయలూ కట్ చేయొచ్చు.



తెర

మహేష్ బాబు, నాగార్జున, రవితేజ వంటి ప్రముఖ కథానాయకులతో ఎన్నో విజయవంతమైన సినిమాలను అందించిన ఇనావర్స్ సినిమా ఫ్యాక్టరీ మరియు రాస ఎంటర్‌టైన్మెంట్ సంయుక్తంగా రూపొందిస్తున్నా నూతన చిత్రం ఏ రోజైతే చూశానో నిన్ను. ఈ చిత్రం ద్వారా ఇద్దరు బాలనటులు నూతన నాయకానాయికలు పరిచయమవు తుండటం విశేషం. స్క్రీన్‌ప్లే మరియు విజువల్ ఎఫెక్ట్స్‌లో సుపరిచితుడైన రాజు బొనగాని దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఏ రోజైతే చూశానో నిన్ను చిత్రం ద్వారా చెక్, బుర్రకథ, రంగ రంగ వైభవంగా వంటి సినిమాల్లో చైల్డ్ హీరోగా

## 'ఏ రోజైతే చూశానో నిన్ను' షూటింగ్ షురూ



నటించి మెప్పించిన భరత్ రామ్ హీరోగా పరిచయ మవుతు న్నాడు. అలాగే ఈ చిత్రం ద్వారా ఒక యువ ప్రతిభావంతురాలను హీరోయిన్‌గా పరిచయం చేస్తున్నారు. చార్లీ 777, జాగ్వార్‌లాంటి పలు కన్నడ చిత్రాల్లో నటించి బాలనటిగా మంచి గుర్తింపు తెచ్చుకున్న ఐశ్వర్య గౌడ ఏ రోజైతే చూశానో నిన్ను చిత్రం ద్వారా తెలుగు తెరకు హీరోయిన్‌గా పరిచయమవుతోంది. ఈవిషయాన్ని తాజాగా నిర్మాతలు అధికారికంగా ప్రకటించారు. ఈ డిసెంబర్‌నెలలోనే ఏ రోజైతే చూశానో నిన్ను షూటింగ్ ప్రారంభంకానుంది. భరత్ రామ్,ఐశ్వర్య గౌడలను హీరో హీరోయిన్లుగా పరిచయం చేస్తూ రూపొందిస్తున్న ఈ చిత్రం, అన్ని వర్గాల ప్రేక్షకులు మెచ్చేలా ఉంటుందని చిత్ర బృందం తెలిపింది. ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలను త్వరలో వెల్లడించనున్నారు.

# నందమూరి తనయుడితో ఆదిత్య 369 సీక్వెల్



లెజెండరీ యాక్టర్ నందమూరి బాలకృష్ణ పవర్ ఫుల్ పెర్ఫార్మెన్స్, కమాండింగ్ స్క్రీన్ ప్రెజెన్స్‌కు చిరునామా. సంగీతం శ్రీనివాసరావు దర్శకత్వం వహించిన 1991 సైన్స్ ఫిక్షన్ ఆదిత్య 369 ఎన్‌బికె ఐకానిక్ చిత్రాలలో ఒకటి. శ్రీ కృష్ణ దేవరాయలుగా బాలకృష్ణ పాత్ర ప్రేక్షకులపై చెరగని ముద్ర వేసింది. ఈ చిత్రం ఎవర్ గ్రీన్ క్లాసిక్. ఒక ఎక్స యిటింగ్ డెవల ప్మెంట్‌లో డిసెంబర్ 6, 2024న ప్రసారం కానున్న అన్‌స్టాపబుల్ విత్ ఎన్‌బికె (సీజన్ 4) ఆరవ ఎపిసోడ్ సందర్భంగా బాలకృష్ణ ఆదిత్య 369కి సీక్వెల్‌ను అనౌన్స్ చేశారు. ఆదిత్య 999 మ్యాక్స్ పేరుతో ఈ సీక్వెల్ అఫీషియల్ గా వర్క్‌లో వుంది. ఈ మోస్ట్ అవైటెడ్ టైమ్‌ట్రావెల్ సాగాలో నెక్స్ట్ చాప్టర్ కోసం అభిమానుల్లో ఎక్స‌యిట్మెంట్‌ని క్రియేట్ చేసింది. ఆదిత్య 999 మ్యాక్స్‌లో బాలకృష్ణ తనయుడు నందమూరి మోక్షజ్ఞ లీడ్ రోల్‌లో నటించనున్నారు. బాలకృష్ణ స్క్రిప్ట్‌లో నిమగ్నమై ఉన్నారు. సీక్వెల్ మోడరన్ సినిమాటిక్ ఎలిమెంట్స్‌ని యాడ్ చేస్తూ లెగసీని ముందుకు తీసుకెళుతోంది.

అన్‌స్టాపబుల్ విత్ ఎన్‌బికె అప్ కమింగ్ ఎపిసోడ్‌లో బాలకృష్ణ తన ఆదిత్య 369 అవతార్‌లో కనిపిస్తారు, సీక్వెల్ గురించి మరిన్ని వివరాలను వెల్లడించడంతో పాటు ఆదిత్య 999 మ్యాక్స్ మేకింగ్ సంబంధించిన ప్రత్యేక గ్లింప్స్ అందిస్తుంది. డిసెంబరు 6, 2024న ఎపిసోడ్ ఆహాలో ప్రసారం అవుతోంది, బాలకృష్ణ, అతిథులు నవీన్ పోలిశెట్టి, శ్రీలీలతో కాండిడ్ మూమెంట్స్‌ని ప్రామిస్ చేస్తుంది. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఆదిత్య 999 మ్యాక్స్‌లోని అన్ని ఇన్ సైడ్ డీటెయిల్స్ కోసం ఈ ఎక్స‌యిటింగ్ ఎపిసోడ్‌ని మిస్ అవ్వకండి.

## అందంతో కనువిందు చేస్తున్న శ్రద్ధ శ్రీనాథ్



ప్రస్తుతం తెలుగులో ఇతర భాషల నుంచి వచ్చిన ముద్దుగుమ్మలు ఎంతోమంది ఉన్నారు. అలాంటి వారిలో శ్రద్ధా శ్రీనాథ్ ఒకరు. యూటర్న్ మూవీతో శ్రద్ధాశ్రీనాథ్ కెరీరే మారిపోయింది. తక్కువ బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ మూవీ దేశవ్యాప్తంగా ఫేమస్ అయ్యింది. అలా కన్నడలో బ్యాక్ టు బ్యాక్ అవకాశాలు దక్కించుకుంటూ తమిళ ఇండస్ట్రీలో అడుగుపెట్టింది శ్రద్ధా శ్రీనాథ్. తమిళంలో కూడా కన్నడ లాగానే పేరు సంపాదించుకుంది. అప్పుడే తనకు జెర్సీతో తెలుగులో డెబ్యూ చేసే అవకాశం లభించింది. శ్రద్ధా శ్రీనాథ్ హీరోయిన్‌గా తన కెరీర్ ప్రారంభించి ఇంకా పదేళ్లు కూడా అవ్వ లేదు. అయినా అప్పుడే సౌత్‌లో ఎన్నో సినిమాల్లో నటించి ఫేమ్ దక్కించుకుంది. సినిమాల్లో మాత్రమే కాదు, సోషల్ మీడియాలో కూడా శ్రద్ధా శ్రీనాథ్ చాలా యాక్టివ్‌గా ఉంటుంది. తాజాగా ఒక బ్లూ డ్రెస్‌లో ఫోటోలు షేర్ చేసింది.

## కన్నడ హీరో రిషబ్ శెట్టి 'కాంతార'

కన్నడ హీరో రిషబ్ శెట్టి కాంతార చిత్రంతో ఒక్కసారిగా ఇండియన్ బాక్సాఫీస్ దగ్గర సెన్సేషన్ క్రియేట్ చేశాడు. ఈ సినిమా బాక్సాఫీస్ దగ్గర బ్లాక్‌బస్టర్ హిట్‌గా నిలవడమే కాకుండా వసూళ్ల పరంగా కూడా సాలిడ్‌కలెక్షన్స్ రాబట్టింది. ఇక ఇప్పుడు కాంతార2తో మరోసారి ఇండియన్ బాక్సాఫీస్ వద్ద సరికొత్త రికార్డులు క్రియేట్ చేసేందుకు రిషబ్ శెట్టి రెడీ అవుతున్నాడు. దీంతో పాటు ఆయన తెలుగులో జై హనుమాన్ మూవీలో కూడా నటిస్తున్నాడు. ఇలా పాన్ ఇండియా చిత్రాలతో సందడి చేయబోతున్న రిషబ్ శెట్టి, ఇప్పుడు మరో క్రేజీ ప్రాజెక్టును అనౌన్స్ చేశాడు. ఛత్రపతి శివాజీ మహారాజ్ చిత్రాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కించేందుకు రిషబ్ శెట్టి సిద్ధమయ్యాడు. ఈ సినిమాను సందీప్ సింగ్ డైరెక్ట్ చేయనున్నాడు. ఈ మేరకు అనౌన్స్‌మెంట్ పోస్టర్‌తో అందరినీ అవాక్కయ్యేలా చేశాడు రిషబ్‌శెట్టి. ఈ ప్రెస్టీజియస్ ప్రాజెక్టులో రిషబ్ శెట్టి శివాజీ మహారాజ్ పాత్రలో ఎలాంటి యాక్షన్‌ను తీసుకొస్తాడా అని అభిమానులు ఆసక్తిగా చూస్తున్నారు.



హీరో రిషబ్ శెట్టి

## అవనీత్ కౌర్ నయా లుక్



## దీపక్ సరోజ్ కొత్త చిత్రం ప్రారంభం

ఎన్నో సినిమాలలో బాల నటుడిగా అలరించి సిద్ధార్థ రాయ్ సినిమాతో హీరోగా మారి ప్రేక్షకులను అలరించాడు దీపక్ సరోజ్. ఆయన హీరోగా రొమాంటిక్ కల్ట్ లవ్ స్టోరీ జానర్ సినిమా ప్రారంభమైంది. శ్రీ లక్ష్మీనరసింహ ఆర్ట్స్ ప్రొడక్షన్ నెంబర్ వన్ సినిమా పూజా కార్యక్రమాలతో వైభవంగా ప్రారంభమైంది. హరీష్ గదగాని దర్శకుడిగా పరిచయమవుతున్న ఈ చిత్రంతో తన్నీరు హరిబాబు నిర్మాతగా మారుతున్నారు. దీక్షిక, అనైరా హీరోయిన్లుగా నటిస్తున్న ఈ చిత్రంలో రఘుబాబు, హైపర్ ఆది, సత్య, యూట్యూబర్ పుంజు, యాదమ్మ రాజు, రచ్చ రవి వంటి వారు ఇతర కీలక పాత్రలలో నటిస్తున్నారు. అతిరథ మహారథుల సమక్షంలో ఈ చిత్రాన్ని సినిమా ఆఫీసులో వైభవంగా పూజా కార్యక్రమాలతో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దర్శకులు వేణు ఊడుగుల, ప్రదీప్ మద్దాలి, కమిటీ కుర్రాళ్ళు ఫేమ్ యదు వంశీ, క ఫేమ్ సుజిత్ సందీప్, సందీప్ సరోజ్, భరత్ పెద్దగాని, ఉదయ్ శర్మ, వంశీ చాగంటి, హైపర్ ఆది, రచ్చ రవి హాజరయ్యారు. పూజా కార్యక్రమాల అనంతరం ఈ సినిమా స్క్రిప్ట్‌ని ప్రదీప్ మద్దాల, యదువంశీ అందించగా వేణు ఉడుగుల క్లాప్ కొట్టారు. సుజిత్ కెమెరా స్విచ్ ఆన్ చేయగా ఫస్ట్ షాట్‌కి సందీప్ డైరెక్షన్ చేశారు. పూజా కార్యక్రమాల అనంతరం డైరెక్టర్ మాట్లాడుతూ అందరికి నమస్కారమండి, ఈ పూజా కార్యక్రమం కొచ్చినందుకు అందరికీ కృతజ్ఞతలు. నా పేరు హరీష్ ఇది నా మొదటి సినిమా. కథచెప్పగానే నిర్మాత వెంటనే మొదలు పెడదాం అన్నారు. ఆయనకు జీవితాంతం రుణపడిఉంటా. ఈకథ ఒప్పుకున్నందుకు మా హీరో దీపక్, హీరోయిన్ అనైరా ఇద్దరికీ థాంక్స్ చెబుతున్నాను. ఇక్కడికి వచ్చిన గెస్టులు వేణుకి, వంశీకి, సందీప్ సుజిత్‌కు, ప్రదీప్‌కి చాలా థాంక్స్. ఇది కంప్లీట్ లవ్ జానర్ సినిమా. రొమాంటిక్ కాల్ టు లవ్‌స్టోరీగా ఈ సినిమాని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నాం. జనవరిలో మొదలు పెట్టి ఏప్రిల్‌లో ముగించాలని ప్లాన్ చేస్తున్నాము.



ఆశీర్వదించడానికి వచ్చిన అందరికీ చాలా థాంక్స్ ఉన్నారు. హీరో దీపక్ సరోజ్ మాట్లాడుతూ గుడ్‌మార్నింగ్ అందరికీనమస్కారం నాన్నోయ్ రైలుతెమ్మన్నాను తెచ్చావా? అన్న ఆఅబ్బాయిని నేనే. సిద్ధార్థ రాయ్ సినిమాకి మంచి రెస్పాన్ ఇచ్చారు. నా పేరు దీపక్ సరోజ్.నాన్న రైలు డైలాగు ఎప్పుడూ ఎందుకు చెబుతానంటే.. నేను ఆ డైలాగ్ ద్వారానే తెలుగు ప్రేక్షకుల మనసుల్లో నిలిచి పోయాను. ఈ సినిమా డైరెక్టర్ హరీష్ ఒక మంచి ప్రేమ కథతో వస్తున్నారు. నేను మంచి కథకోసం చూస్తున్న ప్పుడు ఈ కథ విన్నాను నేను కచ్చితంగా చెప్పాల్సిన కథ అనిపించింది. టీం కూడా చాలా మంచి టీం అనూప్ రూబెన్స్ సంగీతం అందిస్తున్నారు. అనూప్ రూబెన్స్ ఇప్పటి వరకు ఎంత మంచి సంగీతం ఇచ్చారో మనకు తెలుసు. ఆయన నా సినిమాకి సంగీతం అందించడం నా అదృష్టం. మా నిర్మాత హరిబాబు ఇది మొదటి సినిమానే అయినా ఆయన చాలా కాలం ఇక్కడ ఉంటారని నాకు అనిపించింది.

## 29వ యూరోపియన్ యూనియన్ ఫిల్మ్ ఫెస్టివల్

ప్రపంచంలోని వివిధ జాతులు, భాషలు, సంస్కృతులు, భావోద్వేగాలను తెలుసుకునేందుకు ఫిల్మ్ ఫెస్టివల్స్ ఎంతగానో దోహదం చేస్తాయని పలువురు వక్తలు అన్నారు. 29వ యూరోపియన్ యూనియన్ ఫిల్మ్ ఫెస్టివల్ హైదరాబాద్ ఫిలిం క్లబ్ నిర్వహణలో డిసెంబర్ 6 నుండి 15 వరకు పది రోజులపాటు హైదరాబాద్‌లోని ప్రసాద్ ల్యాబ్స్ ప్రివ్యూ థియేటర్‌లో జరగనున్నది. ఈ సందర్భంగా స్థానిక శ్రీ సారధీ స్టూడియోస్‌లో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో పాల్గొన్న తెలుగు ఫిలిం డైరెక్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వీరశంకర్ మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా ఉన్న వివిధ భాషలకు చెందిన ఫిల్మ్ ఫెస్టివల్స్ రెగ్యులర్‌గా జరగాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇలాంటివాటికి తెలుగు చలనచిత్ర పరిశ్రమ సహకారంతో పాటు ముఖ్యంగా ప్రభుత్వ సహకారం అత్యంత ఆవశ్యకం. ఎలాంటి వాటికి సహకారం అందించాలన్న ఆలోచన తెలంగాణ సినిమాటోగ్రఫీ శాఖ చేస్తే బావుంటుంది. ఇంతవరకు వారు ఆ దిశగా ఎలాంటి ప్రయత్నం చేస్తున్నట్లు కనిపించలేదు. మా దర్శకుల సంఘం తప్పకుండా ఫిల్మ్ ఫెస్టివల్స్‌కు మా వైపు నుంచి సంపూర్ణ సహకారం అందిస్తాం అని అన్నారు. మరో అతిథిగా పాల్గొన్న సీనియర్ దర్శకుడు రేలంగి నరసింహారావు మాట్లాడుతూ, గతంలో ఎన్.టి. రామారావు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ప్రభుత్వ సారథ్యంలో జరిపిన అంతర్జాతీయ చలన చిత్రోత్సవం నభూతో నభవిష్యతి అన్నట్లు జరిగింది. ప్రైవేట్ సంస్థ అయినప్పటికీ హైదరాబాద్ ఫిల్మ్ క్లబ్ ఎన్నో వ్యయప్రయాసలకోర్చి, గత యాభై ఏళ్లుగా అంకిత భావంతో వివిధ దేశాలకు చెందిన సినిమాలను తీసుకుని వచ్చి, ఫిలిం ఫెస్టివల్స్ రెగ్యులర్‌గా నిర్వహిస్తూనే ఉంది. ఈ కోవలోనే రెండు రాష్ట్ర ప్రభుత్వాలు ఫిల్మ్ ఫెస్టివల్స్ నిర్వహణకు పూనుకోవాలి అనిఅన్నారు. హైదరాబాద్ ఫిల్మ్ క్లబ్ ప్రెసిడెంట్ కె.వి.రావు మాట్లాడుతూ,



ఈ నెల 6వ తేదీ నుంచి 15వ తేదీ వరకు పది రోజుల పాటు హైదరాబాద్‌లోని ప్రసాద్ ల్యాబ్‌లో యూరోపియన్ యూనియన్‌లోని వివిధ దేశాలకు చెందిన 29 భాషల్లో అవార్డులు గెలుచుకున్న 24 చిత్రాలను ప్రదర్శిస్తాం. ఐరోపా సినిమాటిక్ విండోను అందించడం, ఖండంలోని అత్యుత్తమ చిత్రాలను ప్రదర్శించడం, క్రాస్‌కల్చరల్ అవగాహన పెంపొందించడం కోసం ఈ ఫెస్టివల్ ఎంతగానో ఉపయోగపడుతుంది అని అన్నారు. హైదరాబాద్ ఫిల్మ్ క్లబ్ సెక్రటరీ ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ, మా ఫిల్మ్ క్లబ్ 50 ఏళ్ళు పూర్తి చేసుకుని, ఈ యేడాది గోల్డెన్ జూబిలీ ఇయర్‌లోకి ప్రవేశించింది. మేము నిర్వహిస్తున్న ఏడవ యూరోపియన్ యూనియన్ ఫిల్మ్ ఫెస్టివల్ ఇది. ఫెస్టివల్స్ నిర్వహణలో మాకు శ్రీ సారధీ స్టూడియోస్ అందిస్తున్న సహకారం మరువలేనిది. ఈ ఫెస్టివల్ లోని అన్ని చలనచిత్రాలు ఆంగ్ల ఉపశీర్షికలను కలిగి ఉంటాయి. ఎలాంటి డెలిగేట్ పాస్ లు లేకుండా ప్రేక్షకులకు అందరినీ ఆహ్వానిస్తున్నాం. ఈ ఫిల్మ్ ఫెస్టివల్ లైనప్‌లో లా చిమెరా, బాన్, జిమ్స్ స్టోరీ, యానిమల్, యాన్ ఐరిష్ గుడ్‌బై, అఫైర్, రిస్టోర్ పాయింట్ వంటి మరెన్నో ప్రశంసలు పొందిన చిత్రాలు ఉన్నాయి అని అన్నారు. హైదరాబాద్ ఫిల్మ్ క్లబ్ ఫిల్మ్ ఫెస్టివల్స్ కు స్ఫూర్తి దాయకంగా నిలుస్తుందని, ఇదే ప్రెస్ మీట్‌లో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్ సోదరుడు, కరీంనగర్ ఫిల్మ్ సొసైటీ ప్రెసిడెంట్ పొన్నం రవిచంద్ర, తెలుగు ఫిల్మ్ డైరెక్టర్స్ అసోసియేషన్ సెక్రటరీ సుబ్బారెడ్డి పేర్కొన్నారు.

## 'వికటకవి' సిరీస్‌ను ఆదరిస్తోన్న ప్రేక్షకులకు ధన్యవాదాలు

డిఫరెంట్ కంటెంట్‌తో వెబ్ సిరీస్, సినిమాలతో ప్రేక్షకులను మెప్పిస్తోన్న ఓటీటీ జీ5. ఈమాధ్యమం నుంచి సరికొత్త వెబ్ సిరీస్ వికటకవి నవంబర్ 28 నుంచి స్ట్రీమింగ్ అవుతోన్న సంగతితెలిసిందే. నరేష్ అగస్త్య, మేఘా ఆకాష్ ప్రధాన పాత్రల్లో ప్రముఖ నిర్మాణ సంస్థ ఎస్.ఆర్.టి.ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై ప్రొడ్యూసర్ రామ్ తాళ్లూరి ఈ సిరీస్‌ను నిర్మించారు. డైరెక్టర్ ప్రదీప్ మద్దాలి దీనికి దర్శకత్వం వహించారు. తెలంగాణ బ్యాక్‌డ్రాప్‌తో రూపొందుతోన్న మొట్ట మొదటి డిటెక్టివ్ వెబ్ సిరీస్ ఇదే. విడుదలైన కొన్ని గంటల్లోనే సిరీస్ 100 మిలియన్ స్ట్రీమింగ్ మినిట్స్ సాధించటం విశేషం. ఈ సందర్భంగా మంగళవారం ఏర్పాటు చేసిన సక్సెస్‌మీట్‌లో, దర్శకుడు ప్రదీప్ మద్దాలి మాట్లాడుతూ, వికటకవి సిరీస్‌ను ఆదరిస్తోన్న ప్రేక్షకులకు హృదయపూర్వక ధన్యవాదాలు. ఈ సిరీస్ అప్పుడే 100 మిలియన్స్ స్ట్రీమింగ్ మినిట్స్‌ను రీచ్ కావటం చాలా సంతోషాన్నిచ్చింది. ఈ జర్నీలో నాకు అండగా నిలిచిన జీ5 టీమ్‌కు థాంక్స్. అలాగే మా రైటర్ తేజకి, నా టీమ్‌కు థాంక్స్. వికటకవి సిరీస్‌ను డైరెక్ట్ చేయాలనుకున్నప్పుడు మేకర్స్ అనుకున్న ఔట్ పుట్‌ను ఎక్కడా తగ్గనీయకుండా అనుకున్న బడ్జెట్‌లో సిరీస్‌ను పూర్తి చేయటానికి అందరూ ఎంతో సపోర్ట్ చేశారు. మా సినిమాటోగ్రాఫర్ షోయబ్, ఎడిటర్ సాయి బాబు, కాస్ట్యూమ్ డిజైనర్ గాయత్రి, ప్రొడక్షన్ డిజైనర్ కిరణ్, వి.ఎఫ్.ఎక్స్ నాగుగారికి అందరికీ థాంక్స్ అన్నారు. ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ సాగర్ మాట్లాడుతూ వికటకవి సిరీస్‌ను ఓ డిఫరెంట్‌గా రాసిన మా రైటర్ తేజ దీనికి తొలి హీరో. తను మూడేళ్లు ఈ కంటెంట్ కోసమే ఆలోచిస్తూ ఉండేవాడు. తను రాసిన దాన్ని సిల్వర్ స్క్రీన్‌పై అలాగే తీసుకొచ్చి ప్రాణం పోసిన వ్యక్తి దర్శకుడు ప్రదీప్‌గారు. ప్రొడక్షన్ వేల్యూస్ అంటే ఎస్.ఆర్.టి అని మరో సారి వికటకవి ప్రూవ్ చేసింది. మేమేంటో ప్రూవ్ చేసుకునే అవకాశం ఇచ్చిన జీ5 యాజమాన్యానికి థాంక్స్ అన్నారు. నిర్మాత రజనీ తాళ్లూరి మాట్లాడుతూ తేజ రాసిన కథ నచ్చడంతో జీ5 వంటి పెద్ద సంస్థ ముందుకొచ్చింది. సపోర్ట్ చేసిన యాజమాన్యానికి సందర్భంగా స్పెషల్ థాంక్స్. ప్రదీప్ మద్దాలి చాలా ప్లానింగ్‌తో, కాన్ఫిడెంట్‌గా పూర్తి చేశారు. నరేష్ అగస్త్య డౌన్ టు ఎర్త్ పర్సన్. రఘు కుంచెగారు చక్కటి రోల్ చేస్తున్నారు. సపోర్ట్ చేసిన ఎంటైర్ టీమ్‌కు థాంక్స్ అన్నారు. హీరో నరేష్ అగస్త్య మాట్లాడుతూ, జీ5 వారు నిర్మించిన పసుపు కుంకుమ సీరియల్‌తో నా కెరీర్ 2013లో స్టార్ట్ అయ్యింది. ఈ 11 ఏళ్ల ప్రయాణం మరచిపోలేను. అలాగే ఎస్ఆర్‌టి బెస్ట్ ప్రొడక్షన్ హౌస్. నటీనటులతో పాటు మంచి టెక్నికల్ టీమ్ కూడా కుదిరడటంతో మంచి కంటెంట్ ఉన్న సిరీస్‌ను ప్రేక్షకులకు అందించాం. ఇంత తక్కువ సమయంలోనే 100 మిలియన్ స్ట్రీమింగ్ మినిట్స్ సాధించటం చాలా ఆనందంగా ఉంది. వికటకవి సిరీస్‌ను ఆదరిస్తోన్న ప్రేక్షకులకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు అన్నారు. మ్యూజిక్ డైరెక్టర్ అజయ్ అరసాడ మాట్లాడుతూ వికటకవి సిరీస్ 100 మిలియన్ స్ట్రీమింగ్ మినిట్స్ రీచ్ కావటం ఓ టీమ్ మెంబర్‌గా ఎంతో సంతోషాన్నిస్తోంది. పని చేసే అవకాశం ఇచ్చిన



జీ5, ఎస్ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్స్ వారికి, దర్శకుడు ప్రదీప్, రైటర్ తేజకు థాంక్స్. నరేష్ అగస్త్య టైటిల్ పాత్రను పోషించిన తీరు చక్కగా ఉంది. తనకు మాత్రమే సూట్ అయ్యే క్యారెక్టర్ అనేంత బాగా పాత్రలో ఒదిగిపోయారు. సపోర్ట్ చేసిన అందరికీ థాంక్స్ అన్నారు. రైటర్ తేజ దేశ్‌రాజ్ మాట్లాడుతూ తెలంగాణ డిటెక్టివ్ సిరీస్ రాసిన తొలి రైటర్ ఎవరంటే, నేనే రాశానని గర్వంగా చెప్పుకునేలా వికటకవి సిరీస్ ఉంది.

## సమంత ఆసక్తికర పోస్ట్

పనిచేయడం నిజంగా గొప్ప గౌరవం, అంటూ రాజ్ అండ్ డీకేతో పని చేయడం తనకు ప్రేరణనిచ్చిందని తెలిపారు. ఈ సిరీస్ ప్రస్తుతం అమెజాన్ ప్రైమ్ వేదికగా ప్రసారం అవుతోంది. అలాగే సమంత మరో ఆసక్తికరమైన వీడియోను షేర్ చేశారు. అబ్బాయి, అమ్మాయి మధ్య జరిగిన కుస్తీ పోటీలో అబ్బాయిని ఓడించిన అమ్మాయి వీడియోను షేర్ చేస్తూ ఈ అమ్మాయిలాగా పోరాడండి అనే క్యాప్షన్ ఇచ్చారు. ఈ వీడియో అభిమానుల మధ్య వైరల్ అవుతూ చర్చనీయాంశంగా మారింది. ప్రత్యేకంగా సమంత పోరాటభావం, ఆత్మవిశ్వాసం గురించి అభిమానులు ప్రశంసిస్తున్నారు. గేమ్ ఛేంజర్ టికెట్స్ విషయంలో ఏం చేస్తారో? సమంత తన తండ్రిని కోల్పోయిన బాధలో ఉన్నప్పటికీ, ఆ సందర్భంలో తండ్రి చెప్పిన ప్రేరణాత్మక మాటలు తన జీవితంపై ఎంతో ప్రభావం చూపాయని చెప్పిన సమంత, నటిగా రాణించిన తర్వాత తల్లిదండ్రులు తనపై గర్వించారని గుర్తుచేశారు. ఈ విషాదం మధ్య తన ప్రాజెక్టులతో ముందుకు సాగుతున్నారు. ప్రస్తుతం సమంత వెబ్‌సిరీస్‌లు, సినిమాలతో బిజీగా ఉన్నారు. సిటడెల్: హనీ బన్నీ రిలీజ్ కాగా, మా ఇంటి బంగారం సినిమా కోసం సిద్ధమవుతున్నారు. అలాగే, రక్త్ బ్రహ్మాండ అనే మరో వెబ్‌సిరీస్‌పై కూడా ఆమె పని చేస్తున్నారు. ఈ ప్రాజెక్టులు సమంత కెరీర్‌కు మరింత బూస్ట్ ఇవ్వనున్నాయి.

పిఎం సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్‌గా ఉండే సమంత, తాజాగా చేసిన ఇన్‌స్టా పోస్ట్‌లు ఎప్పటికప్పుడు వైరల్ అవుతూనే ఉన్నాయి. అందులోనూ నాగచైతన్య వివాహం సమయంలో ఆమె సోషల్ మీడియాలో ఎలా స్పందించినా కూడా హాట్ టాపిక్‌గా మారుతున్నాయి. ఇక లేటెస్ట్‌గా ఆమె మరో ఆసక్తికరమైన పోస్ట్ చేయడం కూడా ట్రెండ్ అవుతోంది. ఇటీవల తన వదిన నికోల్ జోసఫ్ పెట్టిన పోస్ట్‌ను సమంత షేర్ చేశారు. ప్రపంచంలో మంచి వదినలు కూడా ఉంటారు. మా వదినను ఎప్పటికీ ప్రేమిస్తాను అనే నికోల్ మాటల్ని షేర్ చేసిన సమంత లవ్ యూ అంటూ స్పందించారు. ఈ ఏడాది సెప్టెంబరులో జరిగిన సోదరుడు డేవిడ్ వివాహ వేడుకలో సమంత పాల్గొని ఎంతో సంతోషంగా కనిపించింది. పుష్ప 2 బాస్ డైలాగ్ మార్చేశారు..! ఇన్‌స్టాగ్రామ్‌లో స్టైలీ ఫొటోలతోపాటు, స్ఫూర్తిమంతమైన పోస్టులు షేర్ చేయడం సమంతకు కొత్తేం కాదు. తాజాగా, సిటడెల్: హనీ బన్నీ టీమ్‌తో పనిచేసిన అనుభవాన్ని పంచుకున్నారు. ఇంత గొప్ప టీమ్‌తో కలిసి



6-12pg10.qxd:6-12pg10.qxd 1/1/02 5:54 AM Page 1



ఆట



# తొలి వన్డేలో ఆస్ట్రేలియా విజయం

## 100 పరుగులకే భారత్ మహిళా జట్టు ఆలౌట్




**ఢిల్లీ:** ఆస్ట్రేలియా పర్యటనలో భారత్ మహిళా జట్టుకు తొలి రోజే ఓటమి ఎదురైంది. తొలి వన్డేలో 5 వికెట్ల తేడాతో భారత్‌పై ఆస్ట్రేలియా విజయం సాధించింది. గురువారం జరిగిన తొలి వన్డేలో ఆతిథ్య ఆస్ట్రేలియా దూకుడు ప్రదర్శించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ మెగాన్ షట్ 6.2-1-19-5 దెబ్బకు 34.2 ఓవర్లలోనే 100 పరుగలకు ఆలౌట్ అయింది. కిమ్ గార్త్, అష్లే గార్డనర్, అన్నాబెల్, సదర్‌ల్యాండ్, అలానా కింగ్ తలో వికెట్ తీశారు. భారత్ ఇన్నింగ్స్‌లో జెమీమా రోడ్రిగెజ్ 42 బంతుల్లో 23 పరుగులు, ఒక ఫోర్‌తో టాప్ స్కోరర్‌గా నిలిచింది. ఇక హర్లీన్ డియోల్ 34 బంతుల్లో 19 పరుగులు, 3 ఫోర్లు, హర్మన్‌ప్రీత్ కౌర్ 31 బంతుల్లో 17 పరుగులు, 2 ఫోర్లు, రిచా ఘోష్ 35 బంతుల్లో 14 పగులతో రెండంకెల స్కోర్లు చేశారు. అలాగే ప్రియా పూనియా 17 బంతుల్లో 3 పరుగులు, స్మృతి మంధన 10 పరుగుల్లో 8 పరుగులు, దీప్తి శర్మ 4 బంతుల్లో 1 పరుగు, సైమా ఠాకోర్ 18 బంతుల్లో 4 పరుగులు, టిటాస్ సాధు 4 బంతుల్లో 2 పరుగులు, ప్రియా మిశ్రా ఒక్క పరుగు కూడా చేయకుండా వైఫల్యం చెందారు. కాగా 101 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన ఆస్ట్రేలియా ఆడుతూ పాడుతూ విజయ తీరాలక చేరింది. ఓపెనర్ల ఫొబ్ లిచ్‌ఫీల్డ్ 29 బంతుల్లో 35 పరుగులు, 8 ఫోర్లు చేయగా, జార్జియా వాల్ 42 బంతుల్లో 46 పరుగులు, 6 ఫోర్లు, ఒక సిక్స్‌తో నాటౌట్‌గా రాణించడంతో ఆ జట్టు కేవలం 16.2 ఓవర్లలోనే 5 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని చేరుకుంది. ఆస్ట్రేలియాను మధ్యలో రేణుకా సింగ్ 2-0-45-3, ప్రియా మిశ్రా 2-0-11-2తో భయపెట్టారు అయితే తహిళ మెక్‌గ్రాత్ 4 పరుగుల నాటౌట్ సాయంతో జార్జియా వాల్ ఆస్ట్రేలియాను విజయతీరాలకు చేర్చింది. ఆస్ట్రేలియా ఇన్నింగ్స్‌లో ఎల్లిస్ పెర్రీ 1 వికెట్, బెత్ మూనీ 1 పరుగు, అన్నా బెల్ సదర్ ల్యాండ్ 6 పరుగులు, అష్లే గార్డనర్ 8 పరుగులతో తక్కువ స్కోర్లకే ఔటయ్యారు. ?ఇక ఈ సిరీస్‌లో రెండో వన్డే బ్రిస్బేన్ వేదికగా ఈ నెల 8వ తేదీన జరగనుంది.

# భారత్‌దే ఆసియా కప్

## పాక్‌ను మట్టికరిపించి మూడో టైటిల్ కైవసం

**ఢిల్లీ:** ఆసియాకప్ జూనియర్ హాకీలో భారత జట్టు వరుసగా తమ ఖాతాలో మూడో టైటిల్‌ను వేసుకుంది. సూపర్ ఫామ్‌ను కొనసాగించిన ఈ జట్టు ఫైనల్స్‌లో చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌ను 53తో మట్టికరిపించింది. ఇక అర్జిత్ నాలుగు గోల్స్‌తో భారత్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఈ మ్యాచ్‌లో భారత్ తరఫున అర్జిత్ 4వ నిముషంలో, 18వ నిముషంలో, 47వ నిముషంలో, 54వ నిముషలంల నాలుగు గోల్స్ కొట్టగా, దిల్‌రాజ్ సింగ్ 19వ నిముషంలో ఓ గోల్ సాధించాడు. అయితే ఈ టోర్నీలో అర్జీత్ మూడు పెనాల్టీ కార్నర్‌లను గోల్స్‌గా మలిచాడు. అంతేకాకుండా ఓ ఫీల్డ్ గోల్ చేశాడు. మరోవైపు పాకిస్థాన్ జట్టులో సుఫియాన్ 30వ నిముషంలో, 39వ నిముషంలో రెండు గోల్స్ చేయగా, హనన్ షాహిద్ 3వ నిముషంలో ఒక గోల్ కొట్టాడు. అయితే అంతకు



ముందు రోజు జరిగిన రెండో సెమీఫైనల్స్‌లో భారత్ 3-1 గోల్స్‌తో మలేసియాపై ఘన విజయం సాధించింది. భారత్ తరఫున దిల్‌రాజ్ సింగ్ 10వ నిమిషంలో, రోహిత్ 45వ నిమిషంలో, శార్దానంద్ తివారి 52వ నిమిషంలో చెరో గోల్ తమ ఖాతాలో వేసుకున్నారు. ఇక మలేసియా తరఫున అజీముద్దీన్ 57వ నిమిషంలో ఏకైక గోల్‌ను సాధించాడు. దీంతో భారత్ ఖాతాలో ఒక రేర్ రికార్డు నమోదు అయింది. ఈ టోర్నమెంట్‌తో భారత్‌కు ఇది అయిదో టైటిల్ కావడం విశేషం. అంతకుముందు 2004, 2008, 2015, 2023లో విజేతగా నిలిచింది. కొవిడ్ కారణంగా 2021లో ఈ టోర్నీ జరగలేదు. దీంతో ఇప్పటివరకు అత్యధికసార్లు ఈ టైటిల్ గెలిచిన జట్టుగా భారత్ రికార్డుకెక్కింది. ఇక టీమ్‌ఇండియా తర్వాత పాకిస్థాన్ ఈ ట్రోఫీని మూడు సార్లు అందుకుంది. కాగా ఈ ట్రోఫీ గెలిచిన సందర్భంగా భారత్ హాకీ ప్లేయర్లు, సిబ్బందికి హాకీ ఇండియా భారీ నజరానా ప్రకటించింది. ఒక్కో ఆటగాడికి 2 లక్షల రూపాయలు ఇవ్వనున్నట్లు ప్రకటించింది. అంతేకాకుండా సిబ్బంది ఒక్కొక్కరికి 1లక్ష రూపాయల రివార్డును ఇవ్వాలని నిర్ణయించికున్నట్లు పేర్కొంది.




# ఐసిసికి తలనొప్పిగా ఛాంపియన్స్ ట్రోఫీ

## కొలిక్కిరాని పిసిబి, బిసిసిఐ మధ్య చర్చలు

## పాకిస్థాన్ ప్రతిపాదనకు భారత్ నో

## నిర్వహణపై కొనసాగుతోన్న ప్రతిష్టంభన

**ఢిల్లీ:** వచ్చే ఏడాది పాకిస్థాన్ వేదికగా జరగాల్సి ఉన్న ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) ఛాంపియన్స్ ట్రోఫీ ఈ టోర్నీపై ఇంకా ప్రతిష్టంభన నెలకొన్నది. పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పిసిబి), భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) మధ్య ఛాపియన్స్ ట్రోఫీ మ్యాచ్‌లను నిర్వహించే విషయమై జరుగుతున్న చర్చలు ఇప్పట్లో కొలిక్కి వచ్చేలా కనిపించడం లేదు. పాకిస్థాన్‌కు టీమిండియాను పంపేది లేదని గతం నుండి బిసిసిఐ స్పష్టం చేస్తూ వస్తోంది. కానీ హైబ్రిడ్ మోడల్‌లో టీమిండియా ఆడే మ్యాచ్‌లను నిర్వహించాలని చెప్పింది. చివరకు ఐసీసీజోక్యంతో ఎట్టకేలకుహైబ్రిడ్ మోడల్‌లో నిర్వహించేందుకు అంగీకరించిన పాకిస్థాన్ మళ్లీ మెలిక పెట్టింది. ఇదే సమయంలో ఐసీసీఎదుట పలుడిమాండ్లను పెట్టింది. భారత్‌లో భవిష్యత్‌లో జరుగబోయే టోర్నీల్లో ఆడేందుకు తాము కూడా వెళ్లమని, ఆ మ్యాచ్‌లను కూడా హైబ్రిడ్ మోడల్‌లోనే నిర్వహించాలని పట్టుబడుతున్నది. అయితే పాకిస్థాన్ చేస్తున్న ఈ డిమాండ్లను భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు తిరస్కరించింది. భద్రతా కారణాల దృష్ట్యా ఛాంపియన్స్ ట్రోఫీకోసం టీమిండియాను పాక్ పంపేందుకు నిరాకరిస్తున్నట్లు స్పష్టంచేసింది. భారత్‌లో భద్రతాపరమైన ముప్పు లేనందున తమదేశంలో జరిగే ఐసీసీ ఈవెంట్స్‌కిహైబ్రిడ్ మోడల్‌ని అంగీకరించేది లేదంటూ పాకిస్థాన్ క్రికెట్ బోర్డు డిమాండ్‌ను భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు తోసిపుచ్చింది. ఈ విషయంలో ఐసీసీకి స్పష్టమైన సందేశం బిసిసిఐ పంపింది. దాంతో ఛాంపియన్స్ ట్రోఫీ నిర్వహణ వ్యవహారం ప్రస్తుతం ఐసీసీకి తలనొప్పి వ్యవహారంగా మారింది. కాగా రాబోయే కాలంలో భారత్ పలు ఐసీసీ టోర్నీలకు ఆతిథ్యం ఇవ్వబోతున్నది. శ్రీలంకతో కలిసి మహిళల వన్డే ప్రపంచకప్-2025, 2026లో టీ20 వరల్డ్ కప్‌కి ఆతిథ్యం ఇవ్వనున్నది. అలాగే 2029 ఛాంపియన్స్ ట్రోఫీ, 2031 వన్డే ప్రపంచకప్ భారత్‌లోనే జరగాల్సి ఉంది. ఈ క్రమంలో ప్రస్తుత సంక్షోభానికి ముగింపు పలికేందుకు సామరస్యపూర్వకమైన పరిష్కారాన్ని కనుగొనేందుకు అటు ఐసీసీ, ఇటు బిసిసిఐ ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే త్వరలోనే ఐసీసీతో భారత్ క్రికెట్ బోర్డు సమావేశం అయ్యే అవకాశాలు ఉన్నాయి. ఇక ఛాంపియన్‌షిప్ ట్రోఫీ నిర్వహణ విషయమై తెగే వరకూ పాకిస్థాన్ మొండి వైఖరి అవలంబించినట్లయితే చివరి అస్త్రంగా ఈ వ్యవహారంలో ఐసీసీ కీలక నిర్ణయం తీసుకోవచ్చని సమాచారం. వచ్చే ఏడాది జరగాల్సిన ఈ ఛాంపియన్స్ ట్రోఫీకి ఆతిథ్యం ఇచ్చే హక్కులను పాకిస్థాన్ క్రికెట్ బోర్డు నుండి తప్పించే ఆలోచనలో ఐసిసి ఉన్నట్లు తెలుస్తోంది.




# వరల్డ్ చెస్ డ్రా

## గుకేష్, లిరెన్ మధ్య తారస్థాయి పోటీ

**ఢిల్లీ:** ప్రపంచ చెస్ ఛాంపియన్‌షిప్ ఫైనల్లో భారత గ్రాండ్‌మాస్టర్ డి గుకేష్, చైనాకు చెందిన డింగ్ లిరెన్ మధ్య పోరు ఉత్కంఠగా కొనసాగుతోంది. ఇద్దరూ గేమలను డ్రా చేసుకోవడంలో పోటీ పడుతున్నారు. చివరికి ఫైనల్‌లో వరుసగా నాలుగో గేమ్ డ్రా కావడం గమనార్హం. తాజాగా ఇద్దరి మధ్య జరిగిన ఎనిమిదో గేమ్ 51 ఎత్తుల్లో మరోసారి డ్రాగా ముగిసింది. ఇద్దరి మధ్య మొత్తం 14 గేములు జరుగుతాయి. ?ఇప్పటికి ఎనిమిది గేములు పూర్తయ్యాయి. ఇద్దరూ 4 పాయింట్లతో సమ ఉజ్జీగా ఉన్నారు. మొదటి 7.5 పాయింట్లు సాధించిన ప్లేయర్ విశ్వ విజేతగా నిలుస్తాడు. చెన్నైకు చెందిన 18 ఏళ్ల గుకేశ్ మూడో గేమ్‌లో నెగ్గాడు మిగిలిన ఆరు గేములు డ్రాగా ముగిశాయి. తొమ్మిదో రౌండ్ గేమ్ ఫలితం వచ్చేసరికి రాత్రి మరింత సమయం పట్టనుంది. ఇక ఇద్దరు ఆటగాళ్ల మధ్య జరిగిన రెండో,నాలుగో,ఐదో, ఆరో గేమ్‌లు కూడా డ్రా అయ్యాయి. చైనాకు చెందిన 32 ఏళ్ల లిరెన్ తొలి గేమ్‌ను గెలుపొందగా, 18 ఏళ్ల గుకేశ్ మూడో గేమ్‌ను గెలుచుకున్నాడు. 7వ గేమ్ సమయంలో, తెల్ల కాయిన్స్‌తో ఆడుతున్న గుకేశ్ పటిష్ట స్థితిలో ఉన్నప్పటికీ, చైనీస్ స్టార్ అద్భుతమైన డిఫెన్స్ చేయడంతో డ్రాగా ముగిసింది. 72 మూవ్స్ తర్వాత, గుకేశ్ ఒక బంటుతో ముందున్నాడు. ఈ డ్రా గేమ్ తర్వాత ఇద్దరు ఆటగాళ్లు తలో 3.5 పాయింట్లతో సమంగా నిలిచారు. 7వ మ్యాచ్ 5 గంటల 20 నిమిషాల పాటు సుధీర్ఘంగా సాగింది. చివరి మ్యాచ్ నాలుగు గంటలకు పైగా సాగింది. గుకేష్ చివరి వరకు ఒక అడుగు ఆధిక్యంలో ఉన్నప్పటికీ, అతను దానిని సద్వినియోగం చేసుకోలేకపోయాడు. కాగా 14 గేమ్‌ల మ్యాచ్‌లో 7.5 పాయింట్లు సాధించిన మొదటి ఆటగాడు మ్యాచ్ గెలిచి ప్రపంచ ఛాంపియన్‌గా నిలుస్తాడు.



# మాస్టర్స్ టోర్నీలో ప్రిక్వార్టర్స్‌కు ప్రియాంశు, తన్వి



**ఢిల్లీ:** గువాహాటి మాస్టర్స్ టోర్నీలో టాప్ సీడ్ ప్లేయర్లు ప్రియాంశు రజావత్, తన్విశర్మ ప్రికార్వర్ట్స్‌లోకి ప్రవేశించారు. పురుషుల సింగిల్స్ పోరులో ప్రియాంశు 22-20, 21-14తో ఆర్యపై విజయం సాధించాడు. ఇక మహిళల సింగిల్స్‌లో తన్విశర్మ 21-18, 21-14తో తాన్య హేమంత్‌పై గెలిచి ముందంజ వేసింది. వలిశెట్టి శ్రియాంశి 21-19, 21-14తో ఉన్నతి హుడాపై గెలిచింది.

# లావాదేవీల్లో రూపే కార్డు కొత్త ట్రెండ్!

**న్యూఢిల్లీ, డిసెంబరు 5:** రూపే క్రెడిట్ కార్డ్‌లపై యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) ద్వారా ప్రాసెస్ చేసిన లావాదేవీలు 2025 ఆర్థిక సంవత్సరం మొదటి ఏడు నెలల్లో ఆర్థిక మంత్రిత్వ శాఖ డేటా ప్రకారం 2024ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే రెట్టింపు అయ్యాయి. రూపే అనేది భారతదేశానికి సంబంధించిన సొంత చెల్లింపు నెట్‌వర్క్ వ్యవస్థ. ఇది ప్రభుత్వ మద్దతుతో నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ) ద్వారా 2012లో ప్రారంభించారు. రూపే క్రెడిట్ కార్డ్ జూన్ 2017లో ప్రారంభించారు. అప్పటి నుంచి 2024 అక్టోబర్ వరకు రూ.63,825.8 కోట్ల విలువైన 750 మిలియన్ల లావాదేవీలు జరిగాయి. 2024 ఆర్థిక సంవత్సరంలో యూపీఐ రూపే క్రెడిట్‌కార్డ్ లావాదేవీలు రూ. 33,439.24 కోట్ల విలువైన 362.8 మిలియన్లుగా నమోదయ్యాయి. కాబట్టి 2025 మొదటి ఏడు నెలల్లో దాదాపు రెండింతలు పెరిగింది. 2023 ఆర్థిక సంవత్సరంలో రెండోభాగంలో మొత్తం రూ.134.67 కోట్లతో 0.86 మిలియన్ లావాదేవీలను నమోదు




చేసింది. దాదాపు ఐదు సంవత్సరాల తర్వాత సెప్టెంబరు 2022లో యూపీఐ రూపే క్రెడిట్ కార్డ్‌లను లింక్ చేయడానికి అపెక్స్ పేమెంట్స్ బాడీ ప్రోగ్రామ్‌ను రూపొందించింది. వినియోగదారులు బిజినెస్ చెల్లింపులు చేయడానికి యూపీఐ యాప్‌లలో తమ రూపే క్రెడిట్ కార్డ్‌లను లింక్ చేయవచ్చు. టైర్॥ నగరాలతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో కూడా క్రెడిట్ కార్డుల చెల్లింపులను చేరువ చేసేందుకు యూపీఐ ద్వారా క్రెడిట్ కార్డు లావాదేవీలను అందుబాటులోకి తీసుకొచ్చారు. యూపీఐ చెల్లింపులు చేసే వినియోగదారులకు అదనపుక్రెడిట్ సదుపాయాన్ని అందించే యూపీఐ అనుసంధానించబడిన రూపే క్రెడిట్ కార్డ్‌ను ప్రవేశపెట్టామని ఇటీవల కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ సహాయమంత్రి పంకజ్ చౌదరి రాజ్యసభ్యలో పేర్కొన్నారు. యూపీఐ లింక్ చేసిన రూపే క్రెడిట్ కార్డ్‌లపై వ్యాపారి తగ్గింపు రేటు, ఇంటర్‌చేంజ్ ఫీజు చిన్నవ్యాపారులకు రూ.2,000వరకు ఎలాంటి చార్జీలు లేవని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలోనే క్రెడిట్ కార్డు యూపీఐ చెల్లింపులు పెరిగాయని పేర్కొంటున్నారు.

# వాణిజ్యం

## లక్ష డాలర్లకు బిట్‌కాయిన్!

**ముంబై, డిసెంబరు 5:** క్రిప్టోరెన్సీ బిట్ కాయిన్ విలువ ఏకంగా 1,00,000కు పెరిగింది. అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ఎన్నిక సందర్భంగా కొన్నాళ్లుగా ఇది భారీగా ర్యాలీ చేస్తున్న విషయం తెలిసిందే. గత నాలుగు వారాల్లోనే సైతం పెరిగింది. దీని దూకుడు అర్థం చేసుకోవచ్చు. క్రిప్టో కరెన్సీ విషయంలో నిబంధనలను పంచుకుంటానని ట్రంప్ ఇచ్చిన కొన్ని గంటల్లోనే ఇది 1,00,000 డాలర్ల మార్కును దాటింది. ఒక దశలో అత్యధికంగా 1,00,512ను తాకింది. మడ్‌రెక్స్ సిఇఒ ఈ పరిమాణాలపై స్పందిస్తూ, బిట్ కాయిన్ దూకుడు వెనక మస్క్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫీషియన్సీ సామర్థ్యం కట్టబెట్టడం వంటి కారణాలు ఉన్నాయి. దీంతో పాటు అమెరికా సెక్యూరిటీస్ అండ్ ఎక్ఛేంజ్ కమిషన్ చైర్మన్‌గా పాల్ అట్కిన్‌కు ట్రంప్ బాధ్యతలు అప్పగించడం వంటివి కలిసొచ్చాయి. దీంతో క్రిప్టో అనుకూల పాలసీలు వస్తాయన్న అంచనాలు బలపడ్డాయి.



భవిష్యత్తులో బిట్‌కాయిన్ 1,20,000 డాలర్లకు కూడా చేరే అవకాశం ఉంది అని పేర్కొన్నారు. గతంలో పాల్ అట్కిన్ గతంలో జార్జ్ డబ్ల్యు బుష్ హయాంలో కూడా ఎస్ఇసి బాధ్యతలు నిర్వహించారు. ఆ తర్వాత పదవిని వీడాక అమెరికాలో మార్కెట్ నియంత్రణ చాలా తీవ్రంగా ఉందని న్యాయపోరాటం చేశారు. తాజాగా మళ్లీల ఆయనకే ట్రంప్ ఎస్ఇసి పగ్గాలు అప్పజెప్పడం విశేషం. అమెరికా ఎన్నికల రోజున బిట్‌కాయిన్ విలువ 69,374 డాలర్లుగా ఉంది. రెండేళ్ల క్రితం 17వేల డాలర్ల దిగువకు జారిపోయిన ఈ క్రిప్టో కరెన్సీ ఇప్పుడు లక్ష డాలర్లను దాటేయడం విశేషం.

# విశాల్ మెగామార్ట్ రూ.8వేల కోట్ల ఐపిఒ

**న్యూఢిల్లీ, డిసెంబరు 5:** గురుగావ్ ప్రధాన కార్యాలయంలో దేశవ్యాప్తంగా సూపర్‌మార్ట్‌ను నిర్వహిస్తున్న విశాల్ మెగా మార్ట్ తొలి పబ్లిక్ ఇష్యూకు రానుంది. మార్కెట్ నుంచి రూ.8 వేల కోట్లు సమీకరిం చేందుకు ఉద్దేశించిన ఈ ఐపీఓ డిసెంబరు 11న ప్రారంభమై 13న ముగియనుంది. యాంకర్ఇన్వెస్టర్లకు డిసెంబరు 10న బిడ్డింగ్ విండో తెరుచుకోనుంది. ధరల శ్రేణి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. ఈ ఐపీఓ పూర్తి ఆఫర్ ఫర్ సేల్ రూపంలో జరగనుంది. ప్రమోటర్ సంస్థ అయిన సమయత్ సర్వీసెస్ ఎల్ఎల్పీ.. ఇష్యూ ద్వారా తన వాటాలను విక్రయించనుంది. ప్రస్తుతం విశాల్ మెగామార్ట్‌లో ఆ సంస్థకు 96.55 శాతం వాటా ఉంది. తాజా షేర్లు జారీ చేయడం లేదు. అంటే మార్కెట్ నుంచి సమీకరించిన నిధులు మొత్తం వాటాదారులకే చేరనున్నాయి. ఇష్యూ కోసం కాన్ఫిడెన్షియల్ మార్గంలో సెబీకి పబ్లిక్ దరఖాస్తు చేసుకోగా, సెప్టెంబర్ 25న గ్రీన్ సిగ్నల్ లభించింది. మధ్య, దిగువ మధ్యతరగతి స్థానానికి విశాల్ మెగామార్ట్ వివిధ నగరాల్లో నెలకొల్పింది. 2024 జూన్ 30 నాటికి దేశవ్యాప్తంగా 626 దుకాణాలు ఉన్నాయి. మొబైల్ యాప్, వెబ్‌సైట్ ద్వారానూ విక్రయాలు జరుపుతోంది. తమ రిటైల్ స్టోర్లలో ఇన్‌హౌస్‌తో పాటు థర్డ్ పార్టీ బ్రాండ్లనూ విక్రయిస్తోంది. దుస్తులు, జనరల్ ఉత్పత్తులు, ఎఫ్ఎమ్‌సీజీ ఉత్పత్తులు ఈ స్టోర్లలో లభిస్తాయి. కోటాక్ మహీంద్రా కేపిటల్, ఐసిఐసిఐ సెక్యూరిటీస్, ఇంటెన్సివ్ ఫిస్కల్ సర్వీసెస్, జెఫ్రీస్ ఇండియా, జెపి మోర్గాన్ ఇండియా, మోర్గాన్ స్టాన్లీ ఇండియా ఈ పబ్లిక్ ఇష్యూకు బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నాయి.




# హ్యుండయ్ ధరల షాక్



**న్యూఢిల్లీ, డిసెంబరు 5:** ప్రముఖ కార్ల తయారీ కంపెనీ హ్యుండయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ (హ్యుండయ్) ఉత్పత్తికి షాక్ ఇచ్చింది. జనవరి 1 నుండి తమ కార్ల ధరలను పెంచినట్లు ప్రకటించారు. అన్ని మోడళ్లపై రూ.25 వేల వరకు పెంపు (హ్యుండయ్ ధరల పెంపు) కనిపిస్తుంది. ఉత్పత్తి వ్యయం, లాజిస్టిక్ ఖర్చులు పెరగడంతో పాటు, మారకం విలువ ప్రభావంతో ఈ పెంపు చేపడుతున్నట్లు హ్యుందాయ్ గురువారం ఓ ప్రకటనలో ప్రదర్శించారు. ఉత్పత్తి వ్యయంతో పెరిగిన పెంపు నిర్ణయం తప్పలేదని, దీనితో కొంత భాగం వస్తువులకు బదలాయించినట్లు హ్యుండయ్ ఇండియా ఓల్టైమ్, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ తరుణ్ గార్ తెలిపారు. మోడల్‌ను బట్టి ఈపెంపు ఉంటుందని తెలుస్తుంది. ముఖ్యంగా 2025లో విడుదలయ్యే అన్ని కార్లపైనా ఈ ధరల ప్రభావం ఉండదు. దేశీయంగా హ్యుండయ్ సంస్థ గ్రాండ్ ఐ10 నియోస్ నుంచి ఐయోనిక్ 5 ఈవీ వరకు రూ.5.92 లక్షల నుంచి రూ.46,05 లక్షల వరకు వివిధ మోడల్ కార్లను విక్రయిస్తోంది. ఇప్పటికే ఆడి, బీఎండబ్ల్యూ, బెంజ్ కంపెనీలు ధరల పెంపును ప్రకటించాయి. మరిన్ని కంపెనీలు సైతం ఆ దిశగా అడుగులు వేసే అవకాశం ఉంది.

# జొమాటో షేర్ రికార్డ్

**ముంబై, డిసెంబరు 5:** స్టార్టప్ కంపెనీ జొమాటో ఇంట్రాడేలో షేర్లు రికార్డు సృష్టించాయి. తొలిసారిగా కంపెనీ షేర్ల ధర ఒక్కోటి రూ.304.65 స్థాయికి చేరుకుంది. మధ్యాహ్నం సమయంలో స్టాక్ ధర ఒక్కోటి రూ.299.20 వద్ద ఎన్ఎస్ఈలో కొనసాగుతున్న సంగతి తెలిసిందే. దీంతో కంపెనీ మార్కెట్ క్యాప్ ప్రస్తుతం రూ.2.85 లక్షల కోట్లుగా ఉంది. దీంతో కంపెనీ షేర్లు తమ సరికొత్త 52 వారాల గరిష్ఠ ధరను చేరుకున్నాయి. ఈ క్రమంలోనే బ్రోకరేజ్ కంపెనీలు తమ బులిష్ వ్యూ గురించి వెల్లడించాయి. ఈ క్రమంలో రానున్న సమీప భవిష్యత్తులో కంపెనీ షేర్ల ధర ఒక్కోటి రూ.335 స్థాయికి చేరుకుంటుందని టార్గెట్ ధరను ప్రకటించింది. స్విగ్గితో పోలిస్తే జోమాటోకు అధిక నగరాల్లో కవరేజ్ ఉందని బ్రోకరేజ్ పేర్కొంది. అయితే ఇదే క్రమంలో స్విగ్గీకి హైఫ్రీక్వెన్సీ యూజర్లు ఉండగా జొమాటో మాత్రం రెస్టారెంట్ గ్రాస్ ఆర్డర్ వ్యాల్యూ పరంగా స్విగ్గీ కంటే ముందు వరుసలో ఉందని బ్రోకరేజ్ వెల్లడించింది. టెక్నికల్స్ పరిశీలించినప్పుడు సైతం జొమాటో స్టాక్స్ సమీప భవిష్యత్తుతో పాటు దీర్ఘ కాలంలోకూడా బులిష్ మెమెంటం కలిగి ఉండటంతో ఇన్వెస్టర్లు ప్రస్తుతం కంపెనీ షేర్లను కొనుగోలు చేయటానికి ఆసక్తి చూపుతున్నారు. వాస్తవానికి కంపెనీ పనితీరును పరిశీలిస్తే స్టాక్ మార్కెట్లో గడచిన ఏడాది కాలంలో ఇన్వెస్టర్లకు 154 శాతానికి పైగా రాబడిని అందించింది. అలాగే రెండేళ్ల కాలంలో తన ఇన్వెస్టర్లకు 353శాతం మల్టీ బ్యాగర్ రాబడులను అందించి పెద్ద సంచలనంగా మారింది. అలాగే గడచిన యేడాది కాలంలో కంపెనీ షేర్లలో ఓలటాలిటీ తక్కువగా ఉండటంతో పాటు స్థిరంగా ముందుకు సాగింది. ఇదే క్రమంలో మరో బ్రోకరేజ్ సంస్థ సీఎల్ఎస్ఏ కంపెనీ షేర్లపై గతంలో అందించిన ఔట్ పెర్ఫామ్ రేటింగ్ కొనసాగిస్తూ టార్గెట్ ధరను రూ.370కి పెంచటం గమనార్హం. వాస్తవానికి జొమాటో వేగవంతమైన వృద్ధి స్టాక్ టార్గెట్ ధరను అప్ గ్రేడ్ చేయటానికి ప్రధాన కారణంగా బ్రోకరేజ్ వెల్లడించింది.




# లాభాల్లో స్టాక్ సూచీలు

**ముంబై, డిసెంబరు 5:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు గురువారం భారీ లాభాల్లో ముగిసాయి. గురువారం కొనుగోళ్ల మద్దతుతో సూచీలు రాణించాయి. ముఖ్యంగా అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు, విదేశీ ఇన్వెస్టర్ల కొనుగోళ్లు లాభాలకు కారణమయ్యాయి. ఆరంభంలో సూచీలు కాస్త నష్టాల్లోకి జారుకున్నా, తర్వాత బలంగా పుంజుకున్నాయి. ముఖ్యంగా ఐటి షేర్లు. ఉదయం సెన్సెక్స్ 81,182.74 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. తర్వాత కాసేపు నష్టాల్లోకి జారుకుంది. ఇంట్రాడేలో 80,467.37 పాయింట్ల వద్ద కనిష్టానికి చేరింది. తర్వాత మళ్లీ పుంజుకొని దాదాపు 1300 పాయింట్లు మేర లాభపడి 82,317.74 పాయింట్ల వద్ద ఇంట్రాడే గరిష్టానికి చేరింది. చివరికి 809.53 పాయింట్లు పెరిగి 81,765.86 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 240.95 పాయింట్లు పెరిగి 24,708.40 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.84.72గా ఉంది. ఇండస్ ఇండ్ బ్యాంకు, ఏసియన్‌పెయింట్స్, ఎన్‌టిపిసి వంటి షేర్లు మినహా అన్ని షేర్లూ లాభాల్లో ముగిసాయి. ముఖ్యంగా టిసిఎస్, ఇన్ఫోసిస్, టైటాన్, భారతీ ఎయిర్‌టెల్, బజాజ్ ఫైనాన్స్ వంటి షేర్లు లాభపడ్డాయి.




అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 72.51 డాలర్ల వద్ద ట్రేడవగా, బంగారం ఔన్సు 2671 డాలర్ల వద్ద కొనసాగింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.